“




ప్రెషర్ కుక్కర్స్ డీలర్ నైన నేను, ఏది భద్రతగల కుక్కర్గో ఏది మరింత భద్రతాయుక్తమైనదో చెప్పగలను **అయితే వాటి అన్నింటిలోను** అత్యంత భద్రమైనది న్యూ ప్రెస్టీజ్ కనుక మీరు మీ శ్రీమతికి న్యూ ప్రెస్టీజ్ ని కొని పెట్టారంటే, మీకు ఆమెపట్ల మిక్కిలి మక్కువ కలదని నిరూపిస్తున్నారన్న-మాట మరియు ఆమె శ్రేయస్సుకే అత్యధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నారన్న మాట-సర్వదా

న్యూ ప్రెస్టీజ్ ఎంత భద్రమైనదో చూడండి


100% SAFE

నూటికి నూరు పాళ్ళు భద్రతను చేకూర్చే అద్వితీయమైన గాస్కెట్ రిలీజ్ సిస్టం (జి ఆర్ ఎస్) ఒక్క న్యూ ప్రెస్టీజ్ కి మాత్రమే కలదు 'వెయిట్ వెంట్'



పూడుకొనిపోయినట్లయితే, కుక్కర్ లోపల మితిమించిన ఒత్తిడి ఏర్పడుతుంది ఇది కుక్కర్ కు అత్యంత సమిపములో వున్న వ్యక్తికి ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

న్యూ ప్రెస్టీజ్ **అయితే**, మితిమీరి ఏర్పడిన సీటి ఆవిరి జి ఆర్ ఎస్ ను బయటకు నెట్టుతుంది తత్ఫలితంగా జి ఆర్ ఎస్ ఆవిరిని



భద్రంగా, రూఢిగా క్రిందికి విడిచిపెడుతుంది గాస్కెట్ ను ఒక స్పూన్ **తో లోపలికి నెట్టండి**

అంతే, ప్రెషర్ కుక్కర్ తిరిగి వినియోగానికి సిద్ధంగా వుంటుంది న్యూ ప్రెస్టీజ్ **అయితే** ఎన్నడూ అణుమాత్రంకూడా ప్రమాదం వుండదు అందుచేతనే ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి అది అత్యంత భద్రమైనది- సర్వదా ”

భార్యపై నిజమైన ప్రేమగలవారు ప్రెస్టీజ్ వద్దని ఎట్లా అంటారు



ప్రెస్టీజ్

Prestige
25
SILVER JUBILEE
1984-85

ttk తయారి.

న్యూ ప్రెస్టీజ్ ఒక్కటి మాత్రమే 100% భద్రమైనది న్యూ ప్రెస్టీజ్ ఒక్కదానికి మాత్రమే జి.ఆర్.ఎస్. కలదు

MAA (S) TTP 3B TEL 85



సీరియల్స్

నటి కల్పన ముఖ చిత్రంతో వెలువడిన ఆంద్ర సచిత్ర వార పత్రిక అత్యంత మనోహరంగా ఉంది డి యస్ పి విజయ్ వేయి పడగలు సీరియల్సు బావున్నాయి ప్రేమ సాగర మథనం సీరియల్ రసవత్తరంగా సాగుతోంది

-టి యస్ కృష్ణమోహన్ అనకాపల్లి

★ ★ ★

వేయిపడగలు సీరియల్ చాలా వుత్సుకతని కల్గిస్తున్నది యిదివరలో గ్రంథం చదివినప్పుడు కల్గిన అనుబూతి కంటే ప్రస్తుత మారిన పరిస్థితులలో సీరియల్‌గా చదువుతుంటే చక్కని ఆనందం కల్గు చున్నది

ఆదూరి సావిత్రి గారి డి ఎస్ పి విజయ్ సీరియల్ సినిమా ఫక్కీలో నడుస్తున్నా పోలీసు శాఖ సమస్యలు దానిలో జొప్పించి చక్కగా వివరించడానికి ప్రయత్నించడం బాగున్నది నిజాయితీ గల ఏ ఆఫీసరు అయిన తప్పనిసరిగా జీవితం ముళ్ళ కంపలపైనే నడవాలనేది సత్యం ప్రభుత్వంలో పై వారి నుండి రక్షణ బదులు వ్యతిరేకతే హెచ్చుగా వుంటుంది స్వార్థపరులు బరి తెగించి దేనికైనా సిద్ధపడతారు మూగ సమాజం మనస్సులో అగ్నిగుండాలు ప్రేలుచున్న ధైర్యము సాహసము లేక సానుబూతితో కళ్ళ నీళ్ళు మాత్రం కారుస్తుంది యీ సీరియల్ వల్ల సాదారణ ప్రజానీకంలో చైతన్యం వస్తే మాత్రం పరిస్థితులు మారగలవు అట్టి ప్రయత్నం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను

వారణాసి సూర్యనారాయణమూర్తి
అమలాపురం

కథలు

కల్పన ముఖ చిత్రంతో వెలువడిన సంచికలో బాబోయ్ తెలుగు కథ చదివాను నిజానికి ఈనాడు పత్రికలలో వచ్చే చాలా తెలుగు కథలు ఎంతగానో బాగుంటున్నాయి ఎక్కడో అక్కడక్కడ కొన్ని కథలు బాబోయ్ అనిపించేలా వున్నా మొత్తంమీద తెలుగు కథా సాహిత్యం దిన దినానికీ కొత్త బాటలు తొక్కుతూ తెలుగు కథ-ఇతర బాషా కథల సరసన తానూ ధైర్యంగా నిలవగలుగుతూంది అయితే ఈ కథలో రచయిత చెప్పినమాదిరి కొన్ని కథలు మాత్రం దెయ్యం పట్టిన కథల్లా వుంటూ 'బాబోయ్ అనిపిస్తున్న మాట మాత్రం వాస్తవం! ఈ బాపతు కథా సాహిత్యంమీద రచయిత(త్రి) తన అయిష్టతను వ్యక్తపరుస్తూ కథ వ్రాయటం బాగానే వుంది కాని కథ పేరు ఇలా కాకుండా మరోలా పెడితే మరింత బాగుండేదేమో!

వక్కలంక రామారావు అనపర్తి

★ ★ ★

నటి కల్పన ముఖ చిత్రంతో వెలువడిన 11 17 సెప్టెంబర్ 87 నాటి పత్రిక శోబాయమానంగా వుంది బాబోయ్ తెలుగు కథ చదివి నేడు కథలు ఏవిధంగా వుంటున్నాయో రచయితలు కథలను సృష్టించడంలో పడుతున్న పాట్లు ఏలాంటివో తెల్పుతూ వ్యంగ్యంగా వుంది కథ ఆపదలో ఆత్మీయుడు గెలుపు నాది కథలు రెండూ బాగున్నాయి

హిమబిందు ఉమా మనోహరి దోర్నకల్

★ ★ ★

అగ్ని సంస్కారం గెలుపునాది కథలు బాగున్నాయి

కలగర రవి పెద పులిపాక

★ ★ ★

11-17 సెప్టెంబర్ 87 కల్పన ముఖచిత్రంతో వెలువడిన మా ఆంద్ర సచిత్ర వార పత్రిక కళకళలాడుతూ మా మనస్సులను ఆహ్లాదపరిచింది అగ్ని సంస్కారం అర్థంకాని మాష్టారు కథలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి

కుమారి పెయ్యేటి చాముండేశ్వరి
శ్రీమతి మైనంపాటి రాజ్యలక్ష్మి చిలకలూరిపేట

వ్యాసాలు

నటి కల్పన ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక రమణీయంగా వుంది చెత్త కాగితాలతో కొత్త ఫర్నిచర్ వ్యాసం ద్వారా అనేక కొత్త విషయములు తెలుసుకొన్నాను అలాగే బారతదేశంలో మధ్యతరగతి శక్తి వ్యాసం విశ్లేషనాత్మకంగా వుంది

-మోదేకుర్తి సత్యనారాయణ అన్నవరం

★ ★ ★

కల్పన ముఖ చిత్రంతో వెలువడిన పత్రికలో సంపత్‌కుమార్‌గారి వ్యాసం చెత్త కాగితాలతో కొత్త ఫర్నిచర్ ఎంతో ఆచరణీయంగా ఉన్నది ఇది ముఖ్యంగా మద్య తరగతి కుటుంబాల వారికి ఎంతో ఉపయోగపడుతుంది

-చామర్తి గణపతి ప్రసాద్ ఖుర్దారోడ్

శీర్షికలు

ఆంద్ర సచిత్ర వారపత్రిక ఇటీవల కాలంలో విబిన్న శీర్షికలతో వెరైటీగా మమ్మల్ని అలరిస్తున్నది చిన్నారి బాలల దీనగాథలు చదువుతుంటే పసిపిల్లలు ఆకథలలో పడుతున్న వ్యదలు కన్నీటిని తెప్పిస్తున్నాయి వరకట్నం మూడాచారాలు ఈకాలం పెళ్ళిళ్ళు ఎలా వున్నాయో వ్యాసాలు తెలుపుతూ వున్నాయి సుమలత సమాదానాలు చలాకీగా చదవడానికి ఆసక్తిగా వున్నాయి

-ఉమామనోహరి దోర్నకల్

★ ★ ★

ఈకాలం పెళ్ళిళ్ళ వ్యాసాలు చదివితే కొందరైనా ఈ పెళ్ళితంతులలో జరిగే లోపాలను సవరించుకుంటారనడంలో సందేహం లేదు

-హిమబిందు నాగినీప్రియ దోర్నకల్

★ ★ ★

కుమారి కల్పన ముఖ చిత్రము యెంతో మనోహరముగావున్నది

వ్యక్తిగతములో బారతరత్న సరిహద్దు గాంధిని అదృశ్యమైన ఆయుధ ప్రతినిది పర్వతారోహణంపై మక్కువగల హులాల్‌బ్రూక్స్ తన 91వ యేట శిఖరమదిరోహించుట నిజమైన జోస్యం హత్యా రాజకీయాలు అర్హుడైన అభ్యర్థి మొదలైనవి యెంతగానో మమ్ముల సంబ్రమాశ్చర్యములతో ముంచినవి

-పెద్దకోట్ల ఆదినారాయణ కర్నూలు

ధర్మపథం

11-17 సెప్టెంబర్ 1987 సంచికలోని శ్రీ బులుసు వెంకట రమణయ్యగారి దర్మపథం చదివాను అందు పఠన పద్ధతి గురించి రచయితగారు క్లుప్తముగ వివరించారు నిజముగా యింటియందు అన్ని గదులు వుంటాయి కాని పఠనకు సంబంధించి ప్రత్యేక గది ఎవరు పెట్టుచున్నారు? మంచి గ్రంథములు యింటిలో వున్నందువలన పిల్లలు వాటిని చదివి మంచి నడవడికలు ఏర్పరచుకొనుటకు ఎంతో అవకాశము వున్నది

బూరేల నారాయణస్వామి హిందూపురం □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)
9-15 అక్టోబర్ '87
శ్రీ ప్రభవ నామ సం. ఆశ్వయుజ బ. విదియ
సంపుటము 80 : సంచిక 7
ముఖ్య సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 2.75
పోస్టులో 6నెలల చందా	రు. 80.60
పోస్టులో 12నెలల చందా	రు. 161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి : జీవిత
(ఫోటో : వి. సత్యమూర్తి)


బహుమతులందుకుంటున్న విజేతలు



ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన "నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాస రచయిత శ్రీ ఎం. ఎస్. కామేశ్వరరావు (ఎడమ వైపు ఉన్న వారు) తమకి లభించిన పోర్టబుల్ బ్లాక్ అండ్ వైట్ టి.వి.ని స్వీకరిస్తున్న దృశ్యం. (ఫోటో : పాండే స్టూడియో)




"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన శ్రీమతి వి. వసంత తమకు లభించిన హెచ్. ఎం. టి. చేతి గడియారాన్ని స్వీకరిస్తున్న దృశ్యం. (ఫోటో : నాగేంద్రరావు)



"నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన శ్రీ ఎ. లక్ష్మీ నరసింహమూర్తి తమకి లభించిన హెచ్.ఎం.టి. చేతి గడియారాన్ని అందుకున్నప్పటి దృశ్యం. శ్రీమతి ఎ. విజయలక్ష్మి నరసింహమూర్తి గారిని కూడా చిత్రంలో చూడవచ్చు. (ఫోటో : ప్రసాద్)

వి.పి.సింగ్‌కి శల్యాసారథ్యం!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో విశ్వనాథ ప్రతాప్‌సింగ్ పదకొండు సంవత్సరాల విద్యార్థి ఆసమయంలో కమ్యూనిస్టులు ఏమి చేశారో తెలుసుకునేంత వయసు ఆయనకు లేదు రణదివేలు డాంగేలు నంబూద్రిపాద్‌లు మహాత్మా గాంధీని ఖండిస్తూ తీర్మానం ఆమోదించడానికి ఏకమయ్యారు హఠాత్తుగా సామ్రాజ్యవాదులు కాకుండా పోయినటువంటి బ్రిటిష్ వాళ్ళు యుద్ధంలో గెలిచేటందుకు సాయపడడం మొదలు పెట్టారు వాళ్ళు కేవలం బ్రిటిష్ వాళ్ళకోసం పని చేయడంతో ఆగిపోలేదు వాళ్ళకోసం గూఢచారులుగా పనిచేసారు వాళ్ల తొత్తులుగా ప్రవర్తించారు ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడయినా ప్రజల్లో జాతీయవాద ధోరణులు తలెత్తుతున్నాయని గుర్తించినప్పుడల్లా కమ్యూనిస్టులు ఈ పాత్రను సహజంగా చేపడతారు

మన జాతీయ నాయకులలో చాలామంది జైలులో ఉన్నప్పుడు బ్రిటిష్ వాళ్ళ నుంచి డబ్బులు తీసుకున్నది కమ్యూనిస్టులు ఒక్కరేకాదు ఎం ఎన్ రాయ్ కూడ డబ్బు తీసుకున్నాడు నా జ్ఞాపకం సరిగ్గానే ఉంటే ఆయన నెలకు దాదాపు 13 వేల రూపాయలు తీసుకున్నాడనుకుంటాను రాయ్ మాజీ కమ్యూనిస్టు మాజీ అయినా కాకపోయినా ఆయన ఒక జాతీయ సంక్షోభం సమయంలో కమ్యూనిస్టు నిర్వహించేటటువంటి మామూలు పాత్రనే నిర్వహించాడు

బారత దేశంలో గాని హంగరీలో గాని చెకొస్లవేకియాలో గాని కమ్యూనిస్టులు జాతీయ నాయకులను వెన్నుపోటు పొడవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు కమ్యూనిస్టులకు ఫాసిస్టులకు పొడవడం చంపడం సహజంగా వస్తాయి స్టాలిన్ తాను ఆదికారంలో ఉన్న 30 పై చిలుకు సంవత్సరాలలో అమాయకులైన స్త్రీలు పిల్లలతో సహా లక్షలాది రైతులను వాళ్ళ కుటుంబాలను చంపించాడు ఇలా చనిపోయిన వారి సంఖ్య రెండుకోట్ల పదిలక్షలని ఇప్పుడు తెలుస్తున్నది కాని సోవియట్ రష్యాలో గాని మన మాస్కో భక్తులు నివసించేటటు వంటి బొంబాయి కలకత్తా సందులలో గాని ఒక్కగానొక్క కమ్యూనిస్టు కైనా లేచి నిలబడి స్టాలిన్‌ను వేలెత్తి చూపే ధైర్యం లేక పోయింది అప్పుడు వాళ్ళకు ఆ విషయం తెలియలేదని వాళ్ళు ఆ తర్వాత అన్నారు ఏమి అజ్ఞానం! భారీ పరిశోధక విభాగాలు కలిగినటువంటి వాళ్ళు, మాస్కోలో ఒక ఎర్రటోపీ కదిలిందంటే అక్కడికి పరుగులు పెట్టేటటువంటి వాళ్ళు తాము తిని, తాగి భగవంతునికి మాత్రమే తెలియగల పనులు చేస్తున్న హోటళ్ళ నుంచి కొన్ని వందల మైళ్ళ దూరంలో స్త్రీలను పిల్లలను దారుణంగా చంపేస్తుంటే తెలుసుకోలేకపోయారు డాంగేకు తెలియదు ఆ మహా సర్వజ్ఞుడు రణదివేకు తెలియదు సరే జ్యోతిబసుకు ఎలాగూ తెలియదనుకొండి కాని ఇరవయ్యవ కాంగ్రెస్‌లో నికిటా కృశ్చేవ్ స్టాలిన్‌ను వ్యతిరేకించి ఆయన దుర్మార్గాలను వివరించడం మొదలు పెట్టిన క్షణాన్నే ఈ మరుగుజ్జులకు జ్ఞాపకం వచ్చాయి స్టాలిన్ తొత్తుల స్థానం నుంచి తెల్లారే సరికల్లా వాళ్ళు కృశ్చేవ్ తొత్తులుగా మారిపోయారు 1942 లో జరిగినటువంటి పద్ధతిలోనే ఇది జరిగింది బ్రిటిష్ తొత్తులుగా పని చేయడానికి వాళ్ళకు ఏ అభ్యంతరమూ లేక పోయింది ఒకసారి తొత్తుగా మారితే ఎల్లప్పుడూ తొత్తుగా వుండవలసిందే ఎన్ని మైళ్ళదూరం పాకవలసి వచ్చినా సరే, ఎన్ని అబద్ధాలు ఆడవలసి వచ్చినా సరే

ఇక ఆ తర్వాత అత్యవసర పరిస్థితి వచ్చింది అప్పుడు కమ్యూనిస్టులు ఏం చేస్తున్నారు? డాంగే ఇందిరాగాంధీని సమర్థించాడు సంజయ్ ముందటికి పాకుతూ పోయాడు ఇది కాస్త అటూ ఇటూగా 1942 పునశ్చరణమే ఎందుకంటే, నియంతతో స్నేహ సంబంధాలు నెరవుతున్న కమ్యూనిస్టులు మినహా ఏమాత్రం ప్రాముఖ్యత ఉన్న వాళ్ళయినా వాళ్ళు అందరూ జైళ్ళలో ఉన్నారు సరిగ్గా ముప్ఫై మూడు సంవత్సరాల క్రితం మరొక నియంతతో శాంతి కుదుర్చుకున్నట్టే కమ్యూనిస్టులు ప్రవర్తించారు

మిగిలిన చోట్లలాగే భారత దేశంలో కూడా కమ్యూనిస్టులు జాతీయ వాదులతో ఎప్పుడూ ఏకీభావానికి రాలేక పోయారు ఎందుకంటే మౌలికంగా వాళ్ళు జాతీయవాద వ్యతిరేకులు జాతీయ వాదమంటే వాళ్ళకు చుక్కెదురు అయితే విస్తారమైన మార్క్సియన్ పదజాలం చాటున వాళ్ళు ఎప్పుడూ దాగి ఉండ గలరు గనుక వాళ్ళెప్పుడూ బహిరంగంగా ఆ మాట చెప్పరు దాని బదులు వాళ్ళు మీరు మతతత్వవాదులనో అభివృద్ధి నిరోధకులనో, ఫాసిస్టువాదులనో అంటారు




లేదా ఈ మాటలన్నీ విఫలమైతే మీరు ఫాసిస్టులని అంటారు కమ్యూనిస్టు పదజాలంలో ఫాసిస్టు అనే మాట దాదాపు అతి ప్రియమైన మాట ఎందుకంటే ప్రపంచంలోని ముఖ్యమైన రాజకీయ బృందా లన్నిటిలోనూ కమ్యూనిస్టులే ఫాసిస్టులతోనూ నాజీల తోను అతి సన్నిహితంగా గడిపారు హిట్లర్ స్టాలిన్‌కు చాలా సంవత్సరాల పాటు మిత్రుడిగా ఉన్నాడు ఇక ఆ మైత్రి కొనసాగడం నిరుపయోగ మని నిర్ణయించుకునే వరకూ వాళ్ళు దాన్ని కొన సాగించారు జర్మన్ కమ్యూనిస్టులు జర్మన్ సోషలిస్టుల మీద గూఢచారులుగా పని చేసి వాళ్ళను గెస్టపోకు పట్టించి ఇచ్చారు బారత కమ్యూనిస్టులు కూడా బారత దేశంలో 1942 లోను అత్యవసర పరిస్థితి కాలంలోను అదే పని చేశారు దాదాపు కచ్చితంగా ఇప్పుడూ అదే పని చేస్తూ ఉండి ఉంటారు పునాది అన్నది లేని వాళ్ళకు మోసం సహజంగా వస్తుంది

కమ్యూనిస్టులు జాతీయ వాదుల ధైర్యాన్ని ద్వేషిస్తారు ఎందుకంటే జాతీయ వాదులను కొనేయడం కష్టం బ్రిటిష్ వాళ్ళలాగా మీరు ఎం ఎన్ రాయ్‌లాంటి ఒక నికార్సయిన మార్క్సిస్టును కొనెయ్య వచ్చు మొత్తానికి ఆయన కమ్యూనిస్టే లెనిన్ స్టాలిన్ తదితరులతో ఎన్నో సంవత్సరాలు పని చేశారు తన స్వంత ప్రజలకు ద్రోహం చెయ్య డానికి ఆయనకు ఏ అభ్యంతరమూ లేదు ఒక

న్యూఢిల్లీ లేఖ

కాంగ్రెస్ వాదికి కూడా దేని గురించీ ఏ అభ్యంతరమూ లేదు గనుక కాంగ్రెస్ వాదులను కూడా కొనెయ్యవచ్చు, కాని మీరు ఒక బి జె పి మనిషిని కొనెయ్యలేరు చివరికి ఒక సోషలిస్టును కూడా ఎస్ ఎం జోషి వంటి మనిషినో ఎన్ జి గోరే వంటి మనిషినో కూడా కొనెయ్య లేరు ఎందుకంటే వీళ్ళందరూ ఈ నేలకు చెందినటు వంటి మనుషులు ఈ దేశపు బంగారు మట్టిలో వాళ్ళ వేళ్ళున్నాయి మార్క్సిజం వంటి కుహనా విదేశీ మతం మిరు మిట్లకు వాళ్ళ కళ్ళు గుడ్డివై పోలేదు జాతీయ వాద పార్టీలతో బృందాలతో వ్యవహరించ వలసి వచ్చి నప్పుడు బారత కమ్యూనిస్టులు బెంబేలు పడడానికి కారణం ఇదే 1942 లోలాగ వాళ్ళు వేవెల్‌తో దోస్తీ కట్టగలరు అత్యవసర పరిస్థితిలో లాగా ఇందిర సంజయ్‌లతో స్నేహం చేయగలరు కాని బి జె పి తో కలిసి ఒకే వేదిక ఎక్కమని అడగండి వాళ్ళు పిచ్చెత్తి పోతారు ఐతే వాళ్ళు ముస్లింలీగ్‌తో కలిసి సంతోషంగా అదికారం పంచుకుంటారనుకోండి

ఐతే కమ్యూనిస్టులకు తెలియని విషయం ఏమంటే తొత్తులు నిర్వచనం రీత్యానే కిరాయి మనుషులు వీళ్ళు వేశ్యల లాంటి వాళ్ళు ఎవరికి అధికార ముంటే వాళ్ళ చేత వాడుకోబడే వాళ్ళు. 1942లో తాము చాలా తెలివైన పని చేశామని డాంగే రణదివేలు అనుకోవచ్చు గాక కానీ వాళ్ళను బ్రిటిష్ వాళ్ళు తమ ప్రయోజనాల కోసం వాడుకున్నారనేది వాస్తవంగా నిలచి పోతుంది ఆ కాలపు పత్రాల నుంచి ఇది స్పష్టమైంది అత్యవసర పరిస్థితి కాలంలో వాళ్ళు ఇందిరాగాంధీ చేత వాడుకో బడ్డారు క్రెమ్లిన్ తైనాతీలను మినహాయిస్తే ప్రపంచంలో అతి తక్కువ మంది స్నేహితులున్నటు వంటి రాజీవ్ గాంధీ చేత ఇప్పుడు వాళ్ళు వాడుకో బడు తున్నారు రాజీవ్‌కు ఊడిగం చేసే పనికి వాళ్ళు క్రెమ్లిన్ ఆదేశం మీద సిద్ధ పడ్డారా తమంతట తామే దిగారా అన్నది అంత ముఖ్యం కాదు వాళ్ళు మరొక సారి వాడుకోబడు తున్నారనేదే వాస్తవంగా నిలిచి పోతుంది యాభై సంవత్సరాల లోపే మూడోసారి వీళ్ళు ఏ జాతీయవాద శక్తులు లేకపోతే దేశం ముక్కలు చెక్కలై పోతుందో ఆ శక్తులకు వ్యతిరేకంగా జాతి శత్రువుల చేత వాడుకో బడు తున్నారు ఇట్లా పదే పదే వాడుకోబడు తున్నారంటే కమ్యూనిస్టుల లోను మొత్తం మీద కమ్యూనిస్టు ఉద్యమం లోనూ ఏదో తలకిందుల వ్యవహారం ఉండి ఉండాలి గత యాభై సంవత్సరాలుగా వాళ్ళు అసహ్యించు కోవడానికి కూడా అర్హత లేనటువంటి లక్ష్యాల కోసం మళ్ళీ మళ్ళీ వాడుకోబడు తున్నారు వీళ్ళు గనుక విశ్వనాద ప్రతాప్‌సింగ్ గారి సహజ మిత్రు లయితే ఆయనని ఇక దేవుడే రక్షించాలి! □



సీరియల్

రేపటి మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

"హల్లో! అని ఎలకరించాడు అనంగ్

హల్లో! శోవమ్మేది?

జరిగింది సగర్వంగా వివరించాడు అది వింటూండగానే మృదుల అమె స్నేహితులు ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు గ్రామవాసులంతా అనంగ్‌ని వెలివేసినట్లు అతనికి ఎదంగా పోయి నిలబడ్డారు

రండి! భోంచేద్దాము ఆకలి దంచేస్తున్నా మీ కోసమే అగాము అంది మృదుల

భోజనమా! వీళ్ళతోనా! కంపరంగా అన్నాడు అనంగ్

మృదుల చుట్టూ వున్న గిరిజనుల్లో చాలామంది రోషంగా చూసారు మృదుల మాత్రం నవ్వుతూ మేమంతా వీళ్ళతోనే తింటాం మీ ఇష్టం మరి అంది బయట ఎండగావున్నా దట్టమైన చెట్లకింద చాలా చల్లగా వుంది అక్కడ ఈతాకుల చాపలు పరుచుకుని భోజనాలకి కూర్చున్నారు మృదుల అమె స్నేహితులు వేరుగా ఒకేచోట కలిసి కూర్చోకుండా గిరిజనులతో కలిసిపోయి వాళ్ళల్లో ఒకరన్నట్టుగా కూర్చున్నారు

అనంగ్ ఒక్కడూ దూరంగా చెట్టు కింద రాతిమీద కూర్చున్నాడు మృదులా వాళ్ళు వాళ్ళతో పాటు బ్రెడ్ జామ్ బిస్కెట్స్ టిన్డ్ ఫిష్ మొదలైనవి తీసుకొచ్చారు అవి మిగిలిన వాళ్ళందరికీ పంచి వాళ్ళు అఫర్ చేసిన జొన్న రొట్టెలు ఒద్దనకుండా తీసుకున్నారు మృదుల స్నేహితురాలు ఒక జొన్నరొట్టె బ్రెడ్ జామ్ బిస్కెట్స్ పేపర్ ప్లేట్‌లో పెట్టి అనంగ్‌కి అందిచ్చింది జొన్నరొట్టె ఒదిలేసి మిగిలినవి తిన్నాడతను భోజనాలు పూర్తయ్యాక తన డైరీ తెరిచి పెన్ చేత్తో పట్టుకుని ఇప్పుడు మీరు ఎదుర్కొంటూన్న సమస్య లేమిటో చెప్పండి అన్నాడు గిరిజనులు ఏ సమాధానమూ చెప్పకుండా మిట్టిమిట్టి చూసారు మృదుల ఫక్కున నవ్వి అయ్యో! రచయితగారూ! తమ సమస్య లేమిటో తెలుసుకోగలిగే దశలో వీళ్ళుంటే సమస్యలు లేకుండానే చేసుకోగలిగేవాళ్ళు నిజంగా వీళ్ళ సమస్యలను తెలుసుకోవాలని మీకుంటే కనీసం వారం రోజులు వీళ్ళతో కలిసి జీవించండి అంతకంటే వేరుమార్గం లేదు అంది టక్కున డైరీ మూసేసి చెట్టుకింద రాతిమీద కూర్చున్నాడు త్వరగా సాయంత్రమై భూషణంగారి జీప్ వస్తే బాగుండుననిపిస్తోందతనికి మృదుల అమె స్నేహితులు గిరిజన స్త్రీలలోంచి తెలివైనవాళ్ళని కొందర్ని సెలక్ట్‌చేసి వాళ్ళకి ప్రత్యేకమైన ట్రైనింగ్ యిప్పించి మిగిలిన వాళ్ళకి చదువు చెప్పే బాధ్యత వాళ్ళ కప్పగించారు లాయర్ యశోదరాదేవి సహకారంతో ఈ రకమైన ప్రాజెక్టు చేపట్టి రెండేళ్ళు దాటింది కొంత అబివృద్ధి సాదించారు కూడా మృదుల అమె స్నేహితులు ప్రత్యేకించి శిక్షణ పొందిన స్త్రీలతో మిగిలిన గిరిజనులకు చదువు చెప్పడంలోని సాదక బాదకాల్ని చర్చిస్తున్నారు ఆ చర్చలలో యేమాత్రం ఆసక్తి కలగలేదు అనంగ్‌కి వీళ్ళల్లో ఆడవాళ్ళు మగవాళ్ళు కలిసి ఒకరిచేతు లొకరు పట్టుకుని డాన్స్‌లు చేస్తారని విన్నాడు అలాంటి డాన్స్ ప్రోగ్రామైనా వుంటే బాగుండుననుకొన్నాడు సాయంత్రం నాలుగు గంటలకి మృదులావాళ్ళు తెచ్చిన పాలపొడి టీ పొడి పంచదారలతో టీలు తయారు చేసుకున్నారు మృదుల అమె స్నేహితులు గిరిజనులలో ఒక బాగంగా కలిసిపోయి ఏవేవో మాట్లాడుకుంటున్నారు అనంగ్‌కి చాలా విసుగ్గా వుంది చీకటి పడుతూంటే రాజభూషణం జీప్ వచ్చింది జీప్ చప్పుడు వినగానే మంత్రం వేసినట్లు గిరిజనులందరూ మాటలు టక్కున ఆపేసారు

రాజభూషణంగారు నన్ను తన ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌కి ఆహ్వానించారు రాత్రి అక్కడ పడుకుని పొద్దున్నే వస్తాను అన్నాడు అనంగ్ మృదులతో సహా ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు అనంగ్ వెళ్ళి జీప్‌లో కూర్చున్నాడు

ఆ నిశ్శబ్దానికి అర్థం ఆ రాత్రే తెలిసిపోయింది అనంగ్‌కి పాతికమంది యువకులు మొహానికి ఒంటికి నల్లగా ఏదో ద్రవం పూసుకుని గెస్ట్‌హౌస్‌మీద కొచ్చి పడ్డారు గార్డ్‌ని చావబాది గెస్ట్‌హౌస్‌లో జొరబడి రాజభూషణాన్ని అతడి ఇంకో ఇద్దరు స్నేహితుల్ని అనంగ్‌ని పడుకున్న మంచాలమీంచి కిందకి లాగి చావ చితగొట్టేసి వెళ్ళిపోయారు అప్పటివరకూ స్కాచ్ విస్కీ విందులు ఆనందించి మత్తుగా పడివున్న ఆ పెద్ద మనుష్యుల్లో ఎవరూ గట్టిగా ప్రతిఘటించలేకపోయారు వాళ్ళ దగ్గిర ఎప్పుడూ రివాల్వర్లు ఉన్నా ఉపయోగించలేక పోయారు తెల్లవారేక పనిలోకి వచ్చిన ఫారెస్టుగార్డ్ ఒంటిమీద తెలివి లేకుండా ఉన్న పెద్ద మనుష్యులనందరినీ జీప్‌లో వేసుకుని కరీంనగర్ హాస్పటల్‌లో చేర్పించారు రాజభూషణం తండ్రి శేషాచలపతి వెంటనే పోలీస్ రిపోర్టు ఇచ్చాడు పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కనుకునూర్‌లో వున్న గిరిజనవాసులనందర్నీ ఆడ మగ తేడా లేకుండా అరెస్టు చేస్తూ వాళ్ళతో పాటు మృదులని అమె స్నేహితుల్ని కూడా అరెస్టు చేశారు శోభమ్మ అమె స్నేహితులు మృదుల అరెస్టు వార్త వెంటనే కరదీపిక కార్యాలయానికి అందజేసారు బొంబాయిలో వున్న లాయర్ యశోధరాదేవి వెంటనే అంధ్రప్రదేశ్ రక్షణ మంత్రికి ట్రంక్‌కాల్ చేసి మృదులని తక్షణం విడిపించమని, లేకపోతే విషయం చాలాదూరం వెళ్తుందని హెచ్చరించింది లాయర్ యశోధరాదేవి పేరు ప్రతిష్ఠలు బారతదేశంలో అందరికీ తెలుసు మృదులలాంటి వ్యక్తిని అరెస్టుచేస్తే ఎంత గంద్రగోళం జరగడానికి అవకాశంవుందో రక్షణమంత్రి తేలిగ్గా ఊహించగలిగాడు వెంటనే ఎస్ పి కి ఫోన్ చేసి మృదులని విడిపించమని తగిన రక్షణలో ఇంటికి పంపమని అర్డర్స్ ఇచ్చాడు ఎస్ పి ఖంగారుపడుతూ ఆ

జరిగిన కథ– 9 డాన్సర్‌గా ఉన్న దేవకిని కలుసుకుని మృదుల స్నేహాన్ని ప్రకటిస్తుంది ఫ్లెమింగ్‌ను మృదుల జూడోతో మట్టి కరిపిస్తుంది ఒక గిరిజన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తుంది గిరిజనుల జీవితం మీద నవల రాస్తానని అనంగ్ మృదులతో పాటు బయల్దేరతాడు మృదుల అరెస్టవుతుంది ఏవేవో ఊహించుకుని భాగవతార్ కంగారు పడతాడు

ఆర్డర్స్ ఎస్. ఐకి పాస్ చేసాడు. అయితే మృదుల మిగిలిన గిరిజనులనందర్నీ విడిపిస్తే తప్ప లాకప్ రూమ్‌లోంచి అడుగు బయటకు పెట్టనని మొండికేసి కూర్చుంది. మృదుల ఆమె స్నేహితులు ఏ థియేటర్‌లోనో కూర్చున్నంత సంబరంగా "పోలీస్ జులుం డౌన్, డౌన్" అనే నినాదాలు చేస్తూ చప్పట్లు కొట్టారు హుషారుగా. మళ్ళీ ఎస్. ఐ. నుంచి ఎస్. పి. కి, ఎస్. పి. నుంచి మినిష్టర్‌కి ఫోన్స్ వెళ్ళాయి. అప్పటికే వ్యవహారం శృతిమించి రాగాన పడిందని అర్థమైంది రక్షణమంత్రికి. "మిగిలిన విషయాలన్నీ నెమ్మదిగా విచారించుకోవచ్చు. మొట్ట మొదట లాకప్ రూమ్‌లో ఉన్న వాళ్ళందర్నీ విడిపించేయండి" అని



ఆజ్ఞాపించాడు మినిష్టర్. మృదుల, ఆమె స్నేహితులతో పాటు గిరిజనులందరూ విడుదలై మృదులకి జేజేలు పల్కారు. జరిగిందేమిటో లోకానికి తెలిసింది. ఒక గిరిజన యువతి అడవుల్లోంచి పుల్లలేరుకు రావడానికి వెళ్ళింది. రాజభూషణం ఆమెను చూసి, "రాత్రి నా గది కొస్తావా? ఇరవై రూపాయ లిస్తాను" అన్నాడు. ఆ అమ్మాయి మాట్లాడకుండా గ్రామానికొచ్చేసి తన వాళ్ళతో జరిగింది చెప్పింది. వాళ్ళంతా సమయం చూసుకుని రాజభూషణానికి బుద్ధి చెప్పారు. దురదృష్టంకొద్దీ అనంగ్ కూడా అందులో చిక్కుకున్నాడు.

మహిళా సంస్థలన్నీ రాజభూషణాన్ని ఛీకొట్టాయి.

"గిరిజనులను అరెస్టు చెయ్యడం కాదు చెయ్యవలసింది. రాజభూషణాన్ని అరెస్ట్ చేసి విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేసాయి. ముఖ్యమంత్రికి మహజర్లు పంపాయి. మృదుల తనతో పాటు గిరిజనులందర్నీ విడిపించినందుకు మహిళా సంస్థలన్నీ పొగిడాయి. అయితే తను పగదీర్చుకోవలసినవారి లిస్టులో మృదుల పేరు ప్రధానంగా చేర్చుకున్నాడు శేషాచలపతి.

* * * * * * * * * *

న్యూస్ పేపర్‌లో వచ్చిన తన ఫోటోను, దానికింద వచ్చిన న్యూస్‌ని సంతృప్తిగా చూసుకుని పేపర్ భాగవతార్‌కి అందించింది మృదుల.

"చూశాను" పొడిగా, కోపంగా అన్నాడు.

"ఇటీజ్ ఏ గ్రేట్ ఎఛీవ్‌మెంట్. లక్కీగా నేను వాళ్ళ మధ్య లేకపోతే పోలీసులు నిష్కారణంగా వాళ్ళని చిత్రహింసలు పెట్టి వుండేవారు."

"నీకు సంతోషంగా వుండేమోకాని నాకు మాత్రం ఇదేమీ బాగులేదు. పోలీస్ లాకప్‌లో - ఒక ఆడది రెండు రోజులు ఉందంటే ఎంత అప్రతిష్ట."

"ఓయుక్కో - బియ్యానికి ఒకటే మంత్రం వల్లించకు భాగవతార్! ఏవేనా నేరాలు చేసి - హత్యలు చేసి - పోలీసు కస్టడీలో ఉంటే అప్రదిష్ట గాని ప్రజా శ్రేయస్సు కోసం జైలు కెళ్తే అప్రతిష్ట రాదు - ప్రతిష్టే వస్తుంది. గాంధీ - నెహ్రూ, పటేల్ - విజయలక్ష్మి పండిట్ - అరుణా ఆసఫ్ అలీ, వీళ్ళంతా ఒకప్పుడు జైళ్ళల్లో వున్నవాళ్ళే. అందువల్ల వాళ్ళకి అప్రతిష్ట వచ్చిందనేవాళ్ళే ఎవరేనా వుంటే అంతకన్న మూర్ఖులు ఎవరూ ఉండరు."

"అవి బ్రిటిష్ పరిపాలనా రోజులు. పోలీసుల్లోనూ డిసిప్లిన్- నిజాయితీ వుండేవి. ఆ రోజుల్లో జైలు కెళ్ళొచ్చామని చెప్పుకోవడానికి ఎవరికీ చిన్నతనంగా వుండేదికాదు. ఈ రోజుల్లో పోలీస్ లాకప్‌లో వుండి వచ్చిన స్త్రీ బ్రోతల్స్‌లో చిక్కుపడి బయటపడ్డ స్త్రీకంటే అధ్వాన్నంగా లజ్జపడవలసి వస్తోంది"

ఎప్పటిలా అల్లరిగా నవ్వింది మృదుల.

"అబ్బో! నీకు చాలా తెలుసే. తెలుగు నవలలు చదువుతున్నావా? అయితే ఒక చిన్న విషయం మర్చిపోతున్నావు. లాకప్ రూమ్స్‌లోనైనా - మాజీ జమిందారీ భవనాలలోనైనా రేప్ చేయబడేది సాధారణంగా దళిత వర్గానికి చెందిన స్త్రీలే. సమాజంలో కొంత పలుకుబడి - డబ్బు - పరువు వున్న ఆడవాళ్ళని - ఏమైనా చేయడానికి వాళ్ళకీ గుండె ధైర్యం చాలదు. అలాంటివాళ్ళు ఏవైనా జరుగుతే ఊరుకుంటారా? విషయం రచ్చకెక్కించి మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే కుదిపేయరా? ఆవగింజంత ఆధారముంటే - గుమ్మిడికాయంత ఊహించేయ గలరు."

అరగంట దీర్ఘంగా ఆలోచించాడు భాగవతార్. ఎంత ఆలోచించినా చదువుకున్న సంపన్న కుటుంబంలోని స్త్రీని పోలీసులు రేప్ చేసిన సంఘటన లేవీ గుర్తుకు రాలేదు.

"అయినా రాజభూషణం ఎంతో మంచివాడు. అతనిని ఎందుకు కొట్టారు దిక్కుమాలిన వాళ్ళంతా?"

"వాళ్ళు దిక్కుమాలినవాళ్ళు కారు. ప్రజల డబ్బు - ప్రభుత్వం డబ్బూ దోచుకు తింటూన్న పందికొక్కులు అసలే కారు. కాయకష్టంతో జీవిస్తూన్న భారత పౌరులు. తమ శ్రమని మరొకరు దోచుకుంటూన్నా సహిస్తూన్న సాత్వికులు." భాగవతార్‌కి చాలా చికాకుగా వుంది. ఇలాంటి మాటలకి అతడు

రేపటి మహిళ

సమాధానం చెప్పలేకపోతున్నారు ఎందుకంటే ఈ ధోరణిలో అతనెప్పుడూ ఆలోచించలేదు ఎంతసేపూ తన పాట కచ్చేరీలూ - డబ్బు - బేంక్ ఎకౌంటులు ఇంతవరకే సాగుతుంది అతని ఊహ

రాజభూషణం మంచివాడు అతన్ని కొట్టడం అన్యాయం అన్నాడు అంతకంటె చెప్పడానికి యేమీ లేదన్నట్టుగా

అతడు మంచివాడని నువ్వెలా చెప్పగలవు?

రెండు నెలల క్రితం కరీంనగర్‌లో నా పాట కచ్చేరీ ఏర్పాటు చేయించి భారీఎత్తున సన్మాన కార్యక్రమం జరిపించాడు

ఫకాలున నవ్వింది మృదుల

"ఎవరైనా మంచివాళ్ళు కావాలీ అంటే నీకు సన్మానం జరిపించాలన్నమాట నీ నిఘంటువులో మంచితనానికి ఇదా అర్థం ఆ వెటకారానికి ముఖం ముడుచుకున్నాడు భాగవతార్

అదికాదు అతడు చేసిన తప్పేముంది? గిరిజన యువతికి ప్రపోజ్ చేసాడు ఇష్టమైతే ఒప్పుకోవాలి ఇష్టం లేకపోతే సారీ చెప్పేసి వెళ్ళిపోవాలి అంతేకాని కర్రలతో కొట్టడం దేనికి?


మన కల్చర్ వేరు - వాళ్ళ కల్చర్ వేరు అవతార్ ఉదాహరణకి మీ రాజభూషణం నాకే ప్రపోజ్ చేసాడనుకో

ఆ నోరు తెరిచాడు భాగవతార్ నవ్వింది మృదుల

తప్పేముంది ఊర్కే ప్రపోజ్ చేసాడు. అంతేకదా! ఇష్టమైతే అతని రూమ్‌కి వెళ్ళిపోయి ఏమీ ఎరగనిదాన్లా వచ్చేస్తాను లేకపోతే సారీ చెప్పేసి నాకలాంటి ఉద్దేశంలేదు బ్రదర్ మనం మామూలుగా స్నేహంగా వుందాం అని షేక్‌హాండ్ ఇచ్చేసి వచ్చేస్తాను వాళ్ళల్లో అలాకాదు పెళ్ళి చేసుకునే ఉద్దేశం లేకుండా ఏ మగవాడు అతదాన్ని ప్రపోజ్ చెయ్యడు ఇష్టంలేకపోతే బాహాటంగా విడిపోతారు తెరచాటు బాగవతాలుండవు ఒకవేళ ఎవరైనా అలా ప్రవర్తిస్తే వాళ్ళ సమాజంలో దానికి చాలా కఠినమైన శిక్ష వుంటుంది

కాని నిష్కారణంగా నువ్వు చిక్కుల్లో ఇరుక్కుంటావు బెదిరిస్తున్నట్టు చూపుడువేలు ఆడించాడు

నాకేం భయం. నన్ను కాపాడేందుకు పెద్ద హీరోవి నువ్వున్నావుగా, మృదుల తన్ని ఉడికిస్తోందని అర్థమైంది భాగవతార్‌కి నిస్సహాయమైన కోపం. వికృతరూపంలో బయటపడి టేబిల్‌మీద పేపర్‌వెయిట్ చేతులోకి తీసుకుని నేలమీదకి విసిరికొట్టాడు అది అప్పుడే తలుపులు తెరుచుకుని లోపలికొస్తున్న మృదుల తల్లిదండ్రుల కాళ్ళముందు ముక్కలు ముక్కలుగా పగిలింది ఇద్దరూ ఒకరి మొఖం ఒకరు చూసుకున్నారు



నవ్వు తప్ప తనకు మరొకటి చేతకానట్టు అప్పుడు కూడా నవ్వుతూనే మమ్మీ! డాడీ! గాజు పెంకులు తొక్కకుండా జాగ్రత్తగా రండి మేమిద్దరం యేంటో చక పేపర్ వెయిట్‌తో బాల్ ఆడుకుంటున్నాము చీర కుచ్చెళ్ళు ఎత్తి పట్టుకుని బాగవతార్‌ని నిరసనగా చూస్తూ మృదుల పక్కన వచ్చి కూర్చుంది చూడామణి తండ్రి మాత్రం మర్యాద కోసం భాగవతార్ పక్కన కూర్చున్నాడు. తల్లి మృదుల బుగ్గమీద ముద్దు పెట్టుకుని కంగ్రాట్స్ మృదూ! ఇంత ధైర్యంగా నిలబడగలవని నేనూహించలేదు ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ అంది తండ్రి ఆప్యాయంగా, నువ్వేమీ స్ప్లెయిన్ కాలేదుకదా! అన్నాడు

తల్లిదండ్రులు మృదులని ఇలా ఎంకరేజ్ చెయ్యడం భాగవతార్‌కి ఏమీ నచ్చలేదు చిరాగ్గా ఏమిటండీ! పెద్దవాళ్ళు మీరైనా బుద్ధిచెప్పకుండా, ఇంకా కంగ్రాట్స్ అంటారేంటి అక్కడ అడవుల్లో కాని- పోలీసు స్టేషన్‌లో కాని ఏదేనా ప్రమాదంలో ఇరుక్కుంటే ఏం చెయ్యగలిగేవాళ్ళం అన్నాడు

మృదుల తల్లికి ఒళ్ళు మండింది నిజమేనండీ! ఈ రోజుల్లో ఏ ప్రమాదం ఎక్కడ పొంచి వుంటుందో ఎవరూ ఊహించలేకపోతున్నారు ఆమధ్య అండగా నిలిచి కాపాడవలసిన భర్తే కట్టుకున్న ఇల్లాల్ని లేనిపోని అనుమానాలతో గొంతు నులిమి చంపేసాడట' అంది

మొహం తెల్లగా పాలిపోయింది భాగవతార్‌కి గుటక మింగాడు మృదుల తల్లి అంతటితో ఊరుకోలేదు

అదీగాక మృదులకి నేనేం బుద్ధి చెప్పగలను? తరాలు మారుతూంటే అంతరాలు మారుతున్నాయి యువతరంలో ఎవరికి వాళ్ళే తమ నిర్ణయాలు తాము తీసుకుంటున్నారు అన్నీ వుండి నిన్ను పెళ్ళి చేసుకుంటా నన్నప్పుడు బుద్ధి చెప్పగలిగానా? ఇప్పుడు చెప్పడానికి

దిమ్మరబోయినట్టు పిచ్చిచూపులు చూసాడు బాగవతార్

మమ్మీ! తల్లిని మందలించింది మృదుల,

'నేను తీసుకున్న నిర్ణయం మంచిదనే ఇప్పటికీ నా నమ్మకం మిగిలినవన్నీ ఏవి ఎలా వున్నా మా యిద్దరికీ ఒకరిమీద ఒకరికున్న ప్రేమానురాగాలు, నమ్మకము చాలు నాకు

మరోసారి గుటక మింగాడు భాగవతార్ మృదుల తండ్రి కల్పించుకుని, నువ్వు సుఖంగా వుండటం కంటే మాకేం కావాలి మృదూ! నీ కెప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే ఇంటికి ఫోన్ చెయ్యి, ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌నికదా! నన్ను చాలామంది గౌరవిస్తారు '

'థేంక్స్ డాడీ' కాని ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించుకోవడం కంటె ప్రజాశక్తి నిరూపించుకోవడమే నాకిష్టం. అందుకే ప్రయత్నిస్తాను ఎప్పుడూ

మృదుల తండ్రి భాగవతార్ వైపు తిరిగి చూసారుగా ఎలా మాట్లాడుతోందో?" అన్నాడు నిస్సహాయంగా మాట్లాడాలని అతని ప్రయత్నం. కానీ అతని కంఠంలో గర్వమే కనిపించింది

మృదుల తల్లిదండ్రుల ధోరణి చూసి తల పట్టుకున్నాడు భాగవతార్ భరించలేక 'ఆధునికత పేరుతో ఇంత విచ్చలవిడిగా తిరగడం ఎవరికీ మంచిదిగాదు అన్నాడు నిరసనగా

మృదుల తండ్రికి కోపం వచ్చింది

'మనం చేస్తున్న దేమిటండీ? ఆధునికత పేరుతో క్లబ్స్‌కి వెళ్ళడంలేదూ మన సంస్కృతికి ఏమాత్రం సరిపడని హాట్ డ్రింక్స్ తీసుకోవడం లేదూ ఒక్కొక్కసారి తప్ప తాగి నలుగురులోనూ నోటికొచ్చినట్టు మాట్లాడటం లేదూ -అర్ధ నగ్నంగా - త్రీ ఫోర్త్స్ నగ్నంగా నాట్యాలు చేసే కేబరే డాన్సర్‌ల ఒంపు సొంపులు, సిగ్గు - బిడియం వొదిలేసి తనివితీరా చూసి ఆనందిస్తాము. ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలన్నీ పనికిరాగా లేందీ స్త్రీలు కూడా పురుషులతో సమానంగా, ఆ మాటకొస్తే వాళ్ళ కంటె ఎక్కువగా ముందడుగు వేసి సమాజ శ్రేయస్సు కోసం పాటు పడడం పనికిరానిదౌతుందా?"

మాట్లాడలేకపోయాడు భాగవతార్. సమాజంలో ప్రముఖు లనేకమంది అతనిని పార్టీల కాహ్వానిస్తుంటారు. సగటున వారాని కొక పార్టీ అటెండ్ అవుతూంటాడు ప్రతి పార్టీలోనూ కేబరేడాన్స్‌లు వున్నా, లేకపోయినా హాట్ డ్రింక్స్ మాత్రం వుంటాయి. మృదుల, ఆమె స్నేహితులు తీవ్రంగా నిరసిస్తున్న రాజభూషణమే ఎన్నో పార్టీలిచ్చాడు భాగవతార్‌కి

వెళ్ళొస్తాము అని లేచాడు మృదుల తండ్రి మృదుల తల్లికి మాత్రం అప్పుడే లేవాలని లేదు బంగారు బొమ్మలాంటి తన కూతురు పోయి పోయి ఈ నడి వయసు పాటలు పాడేవాడిని పెళ్ళి చేసుకోవడం ఆమెకేమాత్రం ఇష్టం లేదు తన క్కాబోయే అల్లుడు ఐ ఎ ఎస్ ఆఫీసర్ అయితే బాగుండునని ఆమె చాలా కలలు కంది కర్నాటక సంగీతంలో ప్రవేశం - అభిరుచి రెండూ లేని ఆవిడ బాగవతార్‌ని ఏమాత్రం గౌరవించలేకపోయింది ఇప్పుడు బాగవతార్ లోలోపల ఉడుక్కుంటూంటే ఆవిడకి లోలోపల చాల సంబరంగా వుంది బర్గ లేవడంవల్ల విధిలేక లేచి మృదూ! వాళ్ళ మాటలకి - వీళ్ళమాటలకి భయపడి ఇరవై కూడా రాకుండా అరవై నిండిన ముసలమ్మలాగ అయిపోకు మన తప్పొప్పులు నిర్ణయించే అధికారం మన అంతఃకరణకితప్ప ఎవరికీ లేదు నువ్వెవరినీ లక్ష్యపెట్టక్కరలేదు అన్నిటికీ నీకు నేనున్నాను అని మృదులని కౌగలించుకొని బుగ్గమీద ముద్దు పెట్టుకుని బాగవతార్‌వైపు తిరిగి చేతులు జోడించి బర్గ వెనకాల బయటికి నడిచింది మృదుల కూడా వాళ్ళ వెంట కాంపౌండ్‌గేట్ వరకూ వెళ్ళింది కూర్చున్న చోటు నుంచి కదల్లేదు బాగవతార్! వీళ్ళూ - వీళ్ళ ప్రేమలు పళ్ళు నూరుకున్నాడు ఇప్పుడే లండన్ విమానం దిగొచ్చినట్టు కౌగలించుకోవడాలు బుగ్గలమీద ముద్దు పెట్టుకోవడాలు బర్గకి అణుకువగా వుండి చెప్పినట్టు వినమని బోధించడానికి మారుగా ఎవర్నీ లక్ష్యపెట్టొద్దు దేనికీ భయపడొద్దు అని దుర్బోధలు

ఆ వీడియోలో సొట్టకాలు వాడెవడో కనిపెట్టి ఎలాగైనా ఇద్దరికీ సంబంధం వున్నట్టు లోకం ముందు బుజావు చేసి అప్పుడు చూడాలి ఆ అమ్మగారి మొహం

* * * * * * * * * * * * *

టేబిల్‌మీది ఉత్తరాల కట్టలోంచి ఒక్కొక్క ఉత్తరమే చదివి చింపి చెత్తబుట్టలో పారేస్తున్నాడు బాగవతార్ ఉత్తరాల్లో చాలావరకు ఫాన్ మెయిలే ముఖ్యమైనవాటికి ఎప్పటికప్పుడు సమాధానాలు వ్రాసి ప్రక్కన పెడుతున్నాడు తరువాతి ఉత్తరం చదివి ఆశ్చర్యంతో మరోసారి చదివాడు అది రాజభూషణం దగ్గర్నుంచి హైదరాబాద్‌లో ఉన్న తన బంగళాలో రాబోయే సోమవారంనాడు ఏర్పాటు చేస్తున్న పార్టీకి రమ్మని ఆహ్వానం ఆ ఉత్తరం మృదుల అతడ్ని ఎలా ఎటాక్ చేసిందో తెలిసిన తరువాత అతని దగ్గర్నుంచి ఇలాంటి స్నేహపూర్వకమైన ఆహ్వానాన్ని ఆశించలేదు బాగవతార్ జరిగింది ఇంత త్వరలో మర్చిపోయాడా రాజభూషణం? అది అతని స్వబావం కాదు బహుశా జరిగిందాన్లో మృదుల తప్పేమీ లేదని అంతా ఆ ట్రైబల్స్ చేసిందేనని గ్రహించి వుంటాడు అతనిది కూడా మృదుల తల్లికున్నలాంటి మోడ్రన్ కల్చరేమో?

ఈ సంజాయిషీ బాగా నచ్చింది బాగవతార్‌కి అతడికి రాజభూషణం స్నేహాన్ని - అతడి పార్టీలనీ వదులుకోవడం ఎంతమాత్రం ఇష్టం లేదు ఎందుకంటే అతడిచ్చే పార్టీలకి ఐ ఏ ఎస్ ఆఫీసర్లు - ఐ పి ఎస్ ఆఫీసర్లు డాక్టర్లు ఇంజనీర్లు - బిజినెస్ మేగ్నెట్స్ అందరూ వస్తారు ఇదివరలో చాలాసార్లు ఇలాంటి పార్టీలలోనే ప్రముఖులు కొందరు అతడి ప్రోగ్రామ్స్ రెండు మూడు బుక్ చెయ్యడం జరిగింది అంచేత వెంటనే అతడి ఆహ్వానాన్ని అంగీకరిస్తున్నట్టు సమాధానం రాసేసాడు రాజభూషణం పార్టీలకి అలా ఏక్సెప్టెన్స్ లెటర్స్ వెళ్ళాలి ఏర్పాట్లు భారీ ఎత్తున జరుగుతాయి కాబట్టి అతిధులని ముందుగా అంచనా వేసుకోవడం చాలా అవసరం

బాగవతార్ ఎక్కడికి వెళ్తున్నా మృదుల వివరాలు అడగదు అతడు చెప్తే వింటుంది కాని ఆరా తీస్తున్నట్టు ప్రశ్నల వర్షం కురిపించదు ఎక్కడికి వెళ్తున్నారు? ఎప్పుడెళ్తున్నారు ఎప్పుడొస్తున్నారు అని మాత్రం అడుగుతుంది అయితే మృదుల అడగకపోయినా భాగవతార్ తన ప్రయాణ వివరాలన్నీ చెప్తాడు ఎందుకంటె సాధారణంగా అవన్నీ సన్మానాలకి సంబంధించినవే అయివుంటాయి ఈసారి మాత్రం అతడు మృదులకి ఏమీ చెప్పదల్చుకోలేదు


ఆరోజు సోమవారం సాయంత్రం నేనో పార్టీకి వెళ్తున్నాను అన్నాడు మృదులతో సర్టిఫైడ్ గర్ల్స్ స్కూల్‌లో బాలికా నేరస్థుల ఏక్టివిటీస్‌కి సంబంధించి తీసిన వీడియో కెసెట్ టీ వి స్క్రీన్‌మీద ప్రొజెక్టు చేసుకుంటోంది మృదుల టీ వి స్క్రీన్ మించి దృష్టి మరల్చకుండానే ఎప్పుడొస్తున్నారు? అంది

రాత్రి బాగా పొద్దు పోవచ్చు! నాకోసం ఎదురు చూడకుండా భోజనం చేసేసి పడుకో అన్నాడు

ఓ కే

మృదులకి ఏమీ చెప్పకూడదనుకున్న బాగవతార్‌కి ఆమె వివరాలేమీ అడగకపోవడం చాలా నిరుత్సాహం కలిగించింది తెచ్చిపెట్టుకుందామన్నా ఉత్సాహం రావడం లేదతనికి డ్రైవర్‌కి రాజభూషణం ఎడ్రస్ చెప్పి కార్లో బయలు దేరాడు రాజభూషణం ఇల్లు జూబ్లీహిల్స్ ప్రాంతంలో వుంది నగరానికి దూరంగా విసిరేసినట్టున్న ఆ ప్రాంతం పోష్ డ్ లొకేలిటీగా ప్రసిద్ధి కెక్కింది పెద్ద పెద్ద కొండలమధ్య అక్కడి బంగళాలు రక రకాలుగా ఫ్రంట్ ఎలివేషన్స్‌తో చూసినకొద్దీ చూడాలనిపించేట్టుగా ముచ్చటగా వుంటాయి

రాజభూషణం బంగళా ఏదో జమీందారీ దివాణం అంత పెద్దదిగా ఉంటుంది విశాలమైన కాంపౌండు. కుడివైపున కాంపౌండ్ లోపలికి మూడు కారు గేరేజిలు, ఎడమ వైపున ప్రత్యేకించి నాటిన ఇంపోర్టెడ్ గ్రాస్‌తో పెరిగిన ఆకుపచ్చని కార్పెట్‌లా తోచే మెత్తని లాన్స్- లాన్స్ పక్కనుంచి కొంచెం ఎత్తుగా ఉన్న కొండ మీదికి అందంగా కట్టిన మెట్లు- మెట్లకి రెండు వైపులా కోన్‌షేప్స్‌లో లైట్ బ్లూకలర్ ఎలక్ట్రిక్ బల్బులు మెట్లెక్కగానే సిమెంట్ కుదురు



లోపల చిరుపూల జల్లుల్లా నీళ్ళు విరజిమ్మే వాటర్ ఫౌంటిన్ తరువాత ఒక క్రమంలో పెంచుతోన్న అత్యంత అపురూపమైన గులాబీ రకాలు ఇది మనుష్యులు నివసించే ఇల్లా లేక ఏదైనా ఇంద్రలోకమా - అని భ్రమ కల్గిస్తూంటుంది ఆ వాతావరణం పూల మొక్కలు దాటి వెళ్ళాక పెద్ద బాల్కనీ- బాల్కనీలో రెండు సోఫాసెట్లు- అది దాటాక చాలా విశాలమైన డ్రాయింగ్‌రూమ్ డ్రాయింగ్‌రూమ్‌లో అటూ మొత్తం పది సోఫాసెట్లు అమర్చి ఉన్నాయి సైడ్ టేబిల్స్ మీద మూడు జతల చక్కని బ్రాంజ్ ఫ్లవర్‌వేజ్‌లు వాటిల్లో అప్పుడే తోటలో వికసించి కళకళలాడుతున్న తాజా పువ్వులు అందంగా అమర్చి ఉన్నాయి పైన జంటగా వేళ్ళాడుతున్న నాలుగు జతల షాండిలియార్స్ గదిని వెండికాంతులతో నింపుతున్నాయి గదిలో ఒక వైపున పికాసో పెయింటింగ్- మరొకవైపు అజంతా తైలవర్ణ చిత్రానికి డూప్లికేట్ తైలవర్ణ చిత్రం మరోవైపు రవివర్మ గంగావతరణ తైలవర్ణ చిత్రం- ఇంకో వైపు మోనాలిసా ప్రతికృతి కళ- వైభవము- దర్పా- వీటన్నిటితో పాటు అధికారదర్పమూ కూడా ఉట్టిపడుతూంటుంది ఆ హాల్లో ఎర్రటి బెల్టస్ ధరించిన తెల్లని యూనిఫారమ్‌లలో వున్న నౌకర్లు- అతి నెమ్మదిగా మాట్లాడుతూ ఎవరికేం కావాలో కనుక్కుంటున్నారు

కాంపౌండ్ గేటు దగ్గర వున్న గూర్ఖా వాడు ఒక్కొక్కర్నీ విజిటింగ్ కార్డ్


రేపటి మహిళ

చూసికాని లోపలికి పోనీయడంలేదు

బాగవతార్ హాల్లోకొచ్చేసరికి అప్పటికే జనం నిండివున్నారు హాల్లో అతన్ని చూడగానే రాజభూషణం మాట్లాడుతున్నది మధ్యలో ఆపేసి అతనిదగ్గరకొచ్చి షేక్‌హాండ్ ఇచ్చి మీ రొచ్చినందుకు నాకు చాలా సంతోషం అన్నాడు కూర్చోడానికి సోఫా చూపిస్తూ వచ్చిన వాళ్ళందర్నీ పరీక్షగా చూడసాగాడు బాగవతార్ ఏండెటో వున్నాడు సాధారణంగా బాగవతార్ వెళ్ళే పార్టీలన్నిటికీ ఏండెటోకి కూడా ఆహ్వానం వస్తుంది మరోవైపు చూసి ఉలిక్కిపడి కళ్ళు నులుముకుని మరోసారి చూసాడు అక్కడ ప్లాస్టిక్ ముఖాలు తొడుక్కున్న మగవాళ్ళు- ఆడవాళ్ళు ప్రేక్షకుల్లో కలిసిపోయి నవ్వుతూ తిరుగుతున్నారు అలా ప్లాస్టిక్ ముఖాలు తొడుక్కున్న వాళ్ళల్లో ఆధునికంగా అలంకరించుకున్న వాళ్ళు- సాదాసీదాగా వున్నవాళ్ళు కూడా ఉన్నారు

డ్రాగన్ ముఖాలు- బేతాళుడి ముఖాలు- నరసింహమూర్తి ముఖాలు- ఎలుగుబంటి ముఖాలు- ఇలా ఇంచుమించు అన్ని ముఖాలు భయంకరంగానే ఉన్నాయి ఆ ముఖాలతో తలలు అటూ యిటూ కదిలిస్తూ మాట్లాడుతూ మిగిలిన వాళ్ళని నవ్విస్తున్నారు వాళ్ళతో చాలా మంది గొంతునుకూడా మార్చి మాట్లాడుతున్నారు అతిథుల్లో కొందరు ఆ ప్లాస్టిక్ ముఖాలు తొలగించడానికి ప్రయత్నిస్తే వాళ్ళు తప్పించుకు పోతున్నారు బాగవతార్‌కి మృదుల ప్రయివేట్ రూమ్‌లో సొరుగ్స్‌కి తగిలించివున్న ప్లాస్టిక్ ముఖాలు గుర్తొచ్చాయి అవీ యివీ ఒకటేనా ఇలాంటి ప్లాస్టిక్ ముఖాలు ఇంకా ఎందరో వాడుతారా? ఇంట్లో సరదాకి తొడుక్కోడమే కాక బయట పార్టీలకి కూడా తొడుక్కొస్తారా? ఎంత ప్రయత్నించినా వాళ్ళ నుంచి దృష్టి మరల్చుకోలేక పోతున్నాడు ఆ ప్లాస్టిక్ ముఖాల వెనక అసలు ముఖాలు ఊహించుకోలేక సతమతమైపోతున్నాడు డ్రాగన్ ముఖం తొడుక్కున్న వ్యక్తి బాగవతార్ పక్కన ఖాళీగా ఉన్న కుర్చీలో వచ్చి కూర్చున్నాడు ఆ రావటంలో అతడు కుంటుతూ నడుస్తున్నట్టు కనిపించింది అలర్ట్ అయ్యాడు బాగవతార్ ఇతడు కుంటుతున్నాడు వీడియోలో మృదులతో గడిపిన వ్యక్తి కూడా కుంటుతూనే నడిచాడు అతడూ ఇతడూ ఒకడేనా? అతడ్ని వెనకనించి చూసాడు ఇతడ్ని వెనక నుంచి చూస్తే అయిడెంటిఫై చెయ్యగలడేమో? మృదుల దగ్గర వున్న డ్రాగన్ ముఖం- ఈ డ్రాగన్ ముఖం ఒకటేనా? ఏమిటో ఏదీ గుర్తురావడంలేదు నెమ్మదిగా పక్కన కూర్చున్న ఆసామీ వైపు జరిగి సార్! మీ పరిచయ భాగ్యం కలిగిస్తారా? అడిగాడు అతి మర్యాదగా ఐయామ్‌ది డ్రాగన్ హ హ్హా- హ్హా అన్నాడు ఆ పెద మనిషి గొంతు కూడా కర్ణకఠోరంగా వుండి అప్రయత్నంగా చెవులు మూసుకున్నాడు బాగవతార్ మరోసారి పలకరించడానికి భయం వేసింది కొంచెం దూరంలో ఏండెటో ఉక్క బోయడంవల్ల కాబోలు బూట్లు తీసేసి మేజోళ్ళతో కాళ్ళు ముందుకి జాపుకున్నాడు మడమ కింద సొట్టవున్నట్టు అనుమానం తోచింది అతడి పాదాలనే పరీక్షగా చూస్తున్న బాగవతార్‌కి అయితే అది మేజోడు ముడతో- కాలిసొట్టో ఎలా తెలుసుకోవడం? డ్రింక్ సిప్ చేస్తూ ఏడెంటో పక్కగా వచ్చి రుమాలు సరిగా అతడి కాళ్ళ దగ్గర పడేలా కిందకి జార్చాడు ఏండెటో చూడకుండా తరువాత రుమాలు తీసుకోవడానికా అన్నట్టు కిందకు ఒంగి ఏండెటో మడమ దగర మేజోడు మీద చేత్తో తడిమాడు ఓవర్ డోస్‌లో డ్రింక్ తీసుకుని ఒంటిమీద తెలివి లేకుండా ఉన్న ఏండెటో కాలిని ఏదో ఎట్టుకున్నట్టు అయి ఉడ్చి తన్నాడు అబ్బా! అని అరుస్తూ అల్లంత దూరానికి ఎగిరి పడ్డాడు బాగవతార్ కంటిమీద మోపైన దెబ్బ తగిలి కన్ను బాగా వుబ్బి- కళ్ళల్లోంచి నీళ్ళు కారాయి కన్ను తెరచి చూడలేక పోయాడు ఏండెటో బాగవతార్ దగ్గరగా వచ్చి సారీ! మీరనుకోలేదు ఏదో ఎలకో అనుకున్నాను కన్ను బాగా ఉబ్బింది మీ మొహం చూడానికి ఏం బాగాలేదు ఇందాక ఇది తొడుక్కోండి అని ప్లాస్టిక్ పందిమొహం అందిచ్చాడు

(ఇంకా ఉంది)



సతీ సహగమనం మానవతకు మచ్చ



అంతరించిపోయినట్టు కనిపించిన దురాచారం మళ్ళీ ఒకసారి కుబుసం విడిచి 18 సంవత్సరాల రూప్ కన్వర్‌ను కాటేసింది. రూప్‌కన్వర్ సజీవంగా దహనమై పోయింది.

మరణించినది ఒక వ్యక్తి కాదు. ఒకటిన్నర శతాబ్దాల సంస్కరణోద్యమ సాంప్రదాయం తీవ్ర విఘాతానికి గురయింది.

యుగకర్త రాజా రామ మోహనరాయ్ అహర్నిశలు శ్రమించి, జీవితమంతా ధారపోసి ప్రచారం చేసిన ఆదర్శం భగ్నమయి పోయింది

స్త్రీకి స్వంతంగా, స్వతంత్రంగా వ్యక్తిత్వం లేదని, జీవితం లేదని, భర్త మరణిస్తే మరణం తప్ప ఆమెకు గత్యంతరం లేదని కాలం చెల్లిన సాంఘిక ధర్మం రూప్ కన్వర్‌ను మంటలకు ఎరజేసింది భర్త చితిమీద ఆమె అగ్నికి ఆహుతి అయిపోయింది

రాజస్థాన్‌లోని సికర్ జిల్లా దేవ్‌రాల గ్రామంలో సుంబేర్‌సింగ్ ఒక పాఠశాల ఉపాధ్యాయుడు అయన కొడుకు మాన్‌సింగ్‌కు 1987 జనవరి 17న వివాహమైంది ఎనిమిది నెలల తర్వాత మాన్‌సింగ్ మరణించగా ఆయన దహనం సందర్భంగా భార్య రూప్ కన్వర్ చితిమీదకెక్కి తన చుట్టూ కర్రలు పరచుకొని మరదిని నిప్పంటించమని కోరి ఆ మంటల్లో మాడి మసైపోయింది ఆ సమయాన అక్కడ దాదాపు 90 మంది ఉన్నారని ఒక అంచనా సెప్టెంబర్ 4న గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోయిన ఈ సంఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా అనేకమందిని కలవరపరుస్తున్నది

మత విశ్వాసాలు చట్టం సాంఘిక పరిస్థితులు వంటి ఎన్నో అంశాలు ఇమిడి ఉన్న ఈ ఉదంతం సెప్టెంబర్ 16న జరిగిన చున్రీ ఉత్సవంతో ఇంకా తీవ్ర స్థాయికి పెరిగిపోయింది మహాసతి రూప్ కన్వర్' పేరుతో ఈ దురాచారాన్ని సమర్థించి ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్న వాళ్ళు చితి దగ్గర ఒక ఆలయాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తుండగా ప్రభుత్వం తన చట్టాన్నే సక్రమంగా అమలు చేయలేక పోతున్నది

1811లో జరిగిన మొదటి సతీ సహగమనం ఏమి సాధించిందో ఆ విజయాన్ని 176 ఏళ్ల తర్వాత జరిగిన ఈ సతీసహగమనం అపహసిస్తున్నది రాజారామ మోహనరాయ్ అన్న చనిపోయి వదిన బలవంతంగా చితి మీదికి ఎక్కించబడినప్పుడు ఆయన తీవ్రంగా చలించి పోయాడు సతీసహగమనం ఎందువల్ల దురాచారమో స్త్రీలను వ్యక్తులుగా చూడక పోవడానికి సమానమో రుజువు చేస్తూ అటు శాస్త్రాల నుంచి ఇటు ప్రజాస్వామిక సాంప్రదాయాల నుంచి అయన ఉదాహరణలు చూపించాడు అయన కృషి

(74 వ పేజీ చూడండి)

సతి బొమ్మ ఒక్కొక్కటీ రు 7ల చొప్పున దీనిని అక్కడి మూఢ బక్తులు కొనుక్కున్నారట!



తానొకటి తలిస్తే గోడిదేవి మరొకటి

"అత్తయ్యా నే వెళ్ళొస్తాను

వరండాలో కూర్చుని సుందరమ్మతో కబుర్లు చెబుతూన్న బాస్కరాంబతో అంది కమల

ఊఁ తల త్రిప్పకుండానే మూలిగినట్లు అంది బాస్కరాంబ

ఎక్కడికేమిటి ఇంట్లో కాలు నిలవక ఎక్కడికో అక్కడికి ఏదో వంక దీర్ఘం తీస్తూ బాస్కరాంబ సుందరమ్మతో అంటూన్న ఆ మాటలు గేటు దాటుతూన్న కమలకు వినిపించి మనస్సు చివుక్కుమంది తను ఎప్పుడో గాని యిల్లు కదలనే కదలదు అయినాసరే ఎప్పుడైనా వెళ్ళక వెళ్ళక వెళ్ళినా ఏదో ఒకటి అనకుండా ఆవిడ వుండలేదు తన మనస్సు చివుక్కుమనేట్లుగా మాట్లాడితేనేగానీ ఆమెకు తృప్తిగా వుండదేమో మరి!

కమల స్నేహితురాలు రాజేశ్వరికి కొడుకు పుట్టి నాలుగు నెలలయింది ఇన్నాళ్ళు వెళ్ళటానికి వీలవలేదు చూసి వద్దామని ఆ రోజు బయలు దేరింది ఇంటికి దగ్గర్లోనే వున్న షాపులో రెడీమేడ్ డ్రెస్సు ఒకటి కొని అరగంట బస్సులో ప్రయాణం చేసి రాజేశ్వరీ వాళ్ళుండే కాలనీకి చేరుకుంది

కమలను చూస్తూనే రాజేశ్వరి మొహం ఆనందంతో వెలిగిపోయింది

హాయ్ కమలా నే కలగంటున్నానా! లేక నిజంగానే వచ్చావా? అంది రాజేశ్వరి వేళాకోళంగా

స్నేహితురాలిని చూడగానే కమల మనసుకూడా కలత తీరి తేటపడినట్లయింది

ఏం చేయమంటావే వద్దామని రోజూ అనుకుంటున్నా ఏదో ఆటంకం ఆపైన ఒకే వూళ్ళో వుంటున్నాం అనే మాటేగానీ మీరిమూల, మేమేమో ఆమూల అయ్యాం సంజాయిషీ చెబుతున్నట్లుగా అంది కమల

గదిలో స్టాండు ఉయ్యాలలో పడుకున్న బాబు దగ్గరికి వెళ్ళి చూసింది అపుడే పాలు తాగేడేమో కాళ్ళూ చేతులు కదిలిస్తూ బోసినవ్వులు నవ్వుతూన్నాడు

బాగా ఆడుకుంటున్నాడే! అయితే బుద్ధిమంతుడే అన్నమాట అమ్మను విసిగించడు అంది కమల బాబు బుగ్గల్ని తాకుతూ

పగలంతా యిలా బుద్ధిమంతుడి ఫోజులో వుంటాడా రాత్రయ్యేసరికి అవతారం మార్చేసి రాక్షసుడిలా రాగలాపన ప్రారంభించి విసిగించేస్తాడు తెలుసా! నవ్వుతూ రాజేశ్వరి అంది

వీళ్ళ మాటలకు రాజేశ్వరి అత్తగారు రాదమ్మ లోపలినుండి వచ్చింది

ఎన్నాళ్ళకు వచ్చావమ్మా కమలా అంటూ ఆదరంగా పలకరించి కుశల ప్రశ్నలువేసింది మీరిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వుండండి నే టిఫిన్ చేస్తాను అంటూ రాదమ్మ లోపలకి వెళ్ళిపోయింది

కాస్సేపటిలో నే రాజీ వచ్చి టిఫిన్ తీసుకువెళ్ళు అంటూ రాదమ్మ వంటింటినుండి కేకవేసింది

మనమే అక్కడ కూర్చుని తిందాం పద అని కమల అనేసరికి యిద్దరూ వంటగదిలోకి వచ్చారు అక్కడే కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ పకోడీలు తిన్నారు

పకోడీలు చాలా బాగున్నాయి అత్తయ్య గారూ మీకు నేనివ్వాళ పని కల్పించాను అంది కమల

ఇందులో కష్టమేముందమ్మాయ్? నేను ఏదో అప్పుడప్పుడూ యిలా చేస్తున్నానంతే వంటపని పూర్తిగా నీ స్నేహితురాలే తీసేసుకుంది నా కంతా కాళీయే మనవడితో ముద్దూముచ్చట్లే పని అన్నా రావిడ

అవునే కమలా అత్తయ్య కమ్మగా రుచిగా వాళ్ళకిది యిష్టం వీళ్ళకిది యిష్టం అంటూ నాలుగు రకాలు వండిపెడ్తుంటే యింట్లో వాళ్ళందరి శాల్తీలు పెరిగిపోతున్నాయి విపరీతంగా డైటింగు చేయాల్సిన అవసరం వచ్చింది అందుకని వంటఛార్జీ నే తీసుకునేసరికి ఆటోమేటిక్‌గా మామూలుగా అయిపోయారు అందరూ మూడు వారాల్లోనే! నవ్వింది రాజేశ్వరి

వీళ్ళ మావగారు మాత్రం కోడలు వంట వచ్చిందగ్గర్నుండే తను శుభ్రంగా తినగలుగుతున్నానని అంటున్నారు రాధమ్మ అంది

అంతా నవ్వుకున్నారు

అత్తా కోడళ్ళిద్దరూ అంత స్నేహంగా ఆదరంగా వుటుంన్నందుకు కమలకు ఎంతో ముచ్చటగా ఆనందంగా అనిపించింది ఇంట్లో యిలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం వుండటం ఎంత అదృష్టం అనుకుంది

కాపీ కప్పులు తీసుకుని యిద్దరూ హాల్లోకి వచ్చి కూర్చున్నారు కాఫీ త్రాగుతూ అక్కడ టీపాయ్ మిదున్న వార పత్రికని యధాలాపంగా తిరగేసింది కమల అది రెండువారల క్రితం సంచిక

అందులో ఒక కథని చూసి రచయిత్రి పేరు చూసి ఏయ్ రాజీ నువ్వు వ్రాసిందేగా? అంది ఆనందంగా? అంతకమునుపు రాజేశ్వరి నాలుగైదు కదలు వ్రాసింది

చిరునవ్వుతో అవునన్నట్లుగా తలాడించింది రాజేశ్వరి

చూశావా నీ కథ పత్రికలో వచ్చినట్లు నాకు చెప్పనేలేదుకదూ అంది నిష్టూరంగా

అలా అనకపోతే నువ్వే చూసి నీ అబిప్రాయం చెబుతావని నేను ఎదురుచూశానని అనుకోవచ్చుగా?

సరేతే! నా కెలా తెలుస్తుంది? నే నీమధ్య ఎపుడో గానీ పుస్తకాలే చదవటం లేదు

అదేం? వీక్లీలు మంత్లీలు ఏవీ వదలకుండా చదువుతావుగా? ఆశ్చర్యంగా అంది రాజేశ్వరి

కమల నిటూర్చింది

అవన్నీ ఒకానొక స్వర్ణయుగం నాటి రోజులలోని సంగతి నువ్వు చెప్పేది

ఇప్పుడేమైందేమిటి? అంత తీరుబడి లేదా?

చేసే పనీ వుండదు తీరుబడీ వుండదు అన్నట్లుంటుంది నా పరిస్థితి అంది కమల నిరాసక్తంగా తను కాళీగా కూర్చుని పుస్తకాలు తిరగెయ్యటం అత్తగారికి అసలు యిష్టం వుండదు కోడలు అంటే పని పాటలలోనే ఎప్పుడూ నిమగ్నమై వుండాలని ఆమె అబిప్రాయం అందుకే అవసరం కాకపోయినా కిటికీలు తుడవమనో ఏదో సర్దమనో పురమాయిస్తుంటూందెప్పుడూ పనుల వరకే అయితే తనకంత యిబ్బంది అనిపించకపోవునేమో పైగా ఎప్పుడూ సూటీపోటీ మాటలు తిరస్కారం!

చదువులు పరీక్షలు శెలవులు స్నేహితులు ఎడతెగని కబుర్లు సినిమాలు, షికార్లు, హుషారుగా పరుగులు పెట్టినట్లు గడిచిపోయిన ఆ బంగారు రోజులెక్కడ ! వంటా వడ్డనా పిల్లలు అత్తవారింట్లో అదుపాజ్ఞలూ బాధ్యతలతో బరువెక్కిపోతూన్న ఈ రోజులేమిటి! నిట్టూరుస్తూ అన్న కమల మొహంలో నిరాశా నిస్పృహలు తారట్లాడాయి

అలా అంటే నే నొప్పుకోను వేటికవే మంచిరోజులు ప్రతీ వయసులోనూ కొన్నికొన్ని చికాకులు కొన్నికొన్ని ఆనందాలు వుంటాయి అసలు జీవితమంటేనే అంతేకదా! మన చికాకుల్ని వీలైనంత తేలికపరుచుకుని వున్న అవకాశాలతోనే ఆనందంగా బ్రతకటానికి ప్రయత్నం చేయాలి!

మనం చదువుకునే రోజుల్లో అబ్బ ఈ పరీక్షల గొడవ ఎప్పటికి వదులుతుందో అనుకునే వాళ్ళం కదా, అర్థరాత్రి వరకూ మేలుకుని చదవాల్సి వచ్చినపుడు మనకపుడే అదే పెద్ద వర్రీగా వుండేది ఏదైనా పిక్నిక్ ప్రోగ్రాంకానీ, పిక్చరుప్రోగ్రాంకానీ పెట్టుకున్నప్పుడు యింట్లోవాళ్ళు ఏదో కారణంతో వద్దంటే 'అన్నింటికీ అభ్యంతరాలు చెబుతారు అని విసుక్కునేవాళ్ళం కాదా?


ఇప్పుడూ కొన్ని బాధ్యతలున్నా ఆనందాలు లేవూ? శ్రీవారితో ముద్దు ముచ్చట్లు నాయిల్లు

సంసారం అని తీర్చిదిద్దుకునే ఆనందం కొంత చికాకున్నా పిల్లల అలనాపాలనాతో పొందే మమకారం యివన్నీ సంతోషాన్ని కలిగింటం లేదా? అవన్నీ వదిలేసి ఈరోజుల్లో నిన్ను చికాకుపెట్టే విషయాల్నే తలుచుకుని నిరాశగా మాట్లాడుతున్నావు అవునా? మండు టెండల్లో నేగా మనకిష్టమైన మల్లెపూలూ మామిడిపళ్ళూ దొరికేది మరి!

"సరేలే.. మొత్తానికి రచయిత్రివనిపించావు! నీకు యింట్లో పనేమైనా వుంటే చూసుకో ముందు ఈ కథ చదవనీ నన్ను.

జాజి మొగ్గలు కోసుకొద్దామని పెరట్లోకి వెళ్ళింది రాజేశ్వరి తిరిగి రాజేశ్వరి వచ్చేసరికి కమల కథ పూర్తి చేసి బావుంది అంటూ ఆనందంగా అభినందించింది ఇరుగు పొరుగు వున్న ఇద్దరు స్త్రీల మధ్య వయసు ప్రసక్తి వచ్చి అది చిలికి వాళ్ళ స్నేహాన్ని దెబ్బతీసి శత్రుత్వాన్ని ఎలా కలిగించింది వ్యంగ్యంగా హాస్యంగా వ్రాయబడిన కథ అది

ఇంతలో పోస్ట్ రావడంతో రాజేశ్వరి వెళ్ళి కవరు తీసుకుని చదువుకుంటూ లోపలకు వచ్చింది ఆ కవరుని చదువు అంటూ కమల ఒళ్ళో పడేసింది



అదేమిటే నీ ఉత్తరం నె చదవటమెందుకూ అంటే ఫర్వాలేదు చదువు అంది రాజేశ్వరి

ఆ ఉత్తరం రాజేశ్వరి వ్రాసిన కథను చదివి ఒకమ్మాయి వ్రాసింది పత్రిక వాళ్ళు పంపించారు

శ్రీమతి రాజేశ్వరి గారికి–

పత్రికలో మీరు వ్రాసిన వయసు ముచ్చట కథానిక చదివాను, నాకు బాగా నచ్చింది మేం నాలుగు పోర్షన్లున్న యింట్లో ఒక బాగంలో అద్దెకుంటున్నాం మా నాలుగిళ్ళ చావిడిలోని ఆడవాళ్ళ గురించి తెలిసి ఈ కథ వ్రాశారా అనిపించింది కానీ ఆడవాళ్ళలో చాలామందిలో అటువంటి మనస్తత్వం వుంటుందిగా' మీ చుట్టు ప్రక్కల వాళ్ళని గమనించే మీరూ ఈ కథ వ్రాసి వుంటారని అనుకుంటున్నాను

మా ప్రక్క వాటాలో వుండే ఆమెకి కాలేజీలో చదివే పిల్లలున్నారు అందుకని ఆమెది పెద్ద వయసను కుంటారేమోనని ఆమెకు బయం అందుకే ఎవరు క్రొత్తగా పరిచయమైనా ముందు ఆమె చెప్పే విషయం ఒకటే నాకు పదమూడవ ఏటే పెళ్ళయింది పద్నాలుగో ఏడే మా పెద్దాడు పుట్టాడు

వాడికిప్పుడు పదహారేళ్లే' అని చెప్పుకొస్తూ౦టుంది. కానీ నవ్వొచ్చే సంగతేమిటంటే మళ్లీ ఆమెకి మాత్రం ఇరవై ఏడేళ్లే అంటుంది! మొదటిసారి నన్ను 'మీ కెన్నేళ్ళు' అనడిగితే 'ముప్పై' అని చెప్పాను. 'అబ్బా' ముప్ఫై వున్నాయా, నాకంటే మీరే పెద్ద వారన్నమాట!!' అంది ఆశ్చర్యాన్ని అభినయిస్తూ! నిజంగా ఆమెకి ఇరవై ఏడేళ్ళే అయినా ఇంకో మూడేళ్ళకి ముప్ఫై రావాల్సిందేగా! సహజంగా పెరిగే వయసుకి అదేదో తప్పయినట్లు ఫీలవటం దేనికో అర్థంకాదు.

ఎదుటి వాళ్ళకంటే చిన్నవాళ్ళు కావటమనేది ఓ గొప్ప క్వాలిఫికేషను అనుకుని ఆనందపడేవాళ్ళని చూస్తే ఏమనుకోవాలో అర్థంకాదు. మా చివరి పోర్షనులో వుండే ఆమె కూడా అంతే. 'పేరుకి నేను పెద్ద కోడల్ని. కానీ మా తోడికోడళ్ళిద్దరికంటే నేనే చిన్నదాన్ని. నాకేమో చిన్న వయసులోనే పెళ్ళయింది. అంటూ ఆమెదీ అదే వరస. సందర్భం రాకపోయినా, మనం అడగకపోయినా చెప్పుకొస్తుంటారు కొంతమంది.

ఇంకొందరు ఎదుటివాళ్ళ వయసు అడిగి ఆ తర్వాత ఆమె వెనక ఆమె అబద్ధం చెప్పిందని నిరూపించటానికి తెగ తాపత్రయ పడిపోతూంటారు అనవసరంగా! అందుకే మనవాళ్ళు ఆడవాళ్ళ వయసు, మగవాళ్ళ సంపాదనా అడగకూడదన్నారు. అనవసరంగా అబద్ధాలు చెప్పించటం ఎందుకని కాబోలు!



తానొకటి తలిస్తే....

ఆడవాళ్ళ కాలక్షేపం కబుర్లలోని ఇలాంటి అనవసర సంభాషణలు ఒక్కోసారి ఎలా మనస్పర్థలు పెంచుతాయో మీ కథలో హాస్యంగా తెలియ చెప్పారు. చాలామంది ఆడవాళ్ళకిది కనువిప్పు అవుతుందని అనుకుంటున్నాను. అందుకే మిమ్మల్ని అభినందించాలని ఈ ఉత్తరం వ్రాశాను.

ఇట్లు,

జయంతి.

"అబ్బా! ఈవిడే ఒక కథలా చాలా పెద్ద ఉత్తరం వ్రాసిందే! అభిమాని ఉత్తరం అన్నమాట. దాచుకో జాగ్రత్తగా" అంది కమల.

కాసేపు కూర్చున్నాక 'ఇకనే వెళ్తాస్తానే. ఆలస్యమవుతూంది' అంటూ లేచింది కమల.

"అప్పుడేనా, చాలా రోజులకు వచ్చావు. ఇంకాసేపు వుండాల్సిందే" అంటూ రాజేశ్వరి బలవంత పెట్టింది.

"ఇదిగో, ఇపుడే వెళ్తే అష్టోత్తరంతో సరిపోతుంది. ఇంకా ఆలస్యమైతే నాకు సహస్ర నామపూజ తప్పదు తెలుసా?" హాస్యంగా అంది. అంతలోనే ఏదో ఆలోచన వచ్చిన దానిలా కూర్చుని "రాజీ నువ్వో కథ వ్రాయాలే!" అంది.

"నేను కొన్ని సంఘటనలు చెబుతాను. మా యింట్లో జరిగిన మా అత్తా కోడళ్ళ గొడవలే అవి. వాటిని యధాతథంగా కాకుండా వాటి ఆధారంతో కథగా మలచి వ్రాయాలి నువ్వు.

ఒక సమస్యని అత్తగారు కోడలికయితే ఒక విధంగానూ, కూతురికయితే ఒక విధంగానూ ఎందుకు తేడాగా మాట్లాడతారో నాకు అర్థం కాదు. మా అత్తగారు తన కూతురి ఇంటికి అత్తగారి బంధువులు అస్తమానూ వస్తూంటారని చాకిరీతో సతమతమై పోతూందని విచారిస్తూ వుంటుంది. మళ్ళీ నేను కాస్సేపు ఖాళీగా కూర్చుంటే ఆమెకి ఇష్టం ఉండదు. పైగా నేను తన కొడుకు సంపాదనని అన్యాయంగా అనుభవించటానికి వచ్చిన మనిషిలా చులకన భావం. ఎప్పుడూ ఏదో సూటీ పోటీ మాటలనందే ఆమెకి తృప్తిగా వుండదు మరి.

ఏదైనా ఎదురు సమాధానం చెబితే పెద్దలను



ఎదిరించటమా అంటూ పెద్ద రాద్ధాంతం జరిగిపోతుంది అందుకే నేను ఆమె సాదింపులను మౌనంగా భరించటం మనసులో బాదపడటం ఆయనకి ఎటూ చెప్పలేని పరిస్థితికదా!! నన్ను సమర్థించి మాట్లాడితే అది అవమానంగా, ఆమె ఇంకా రెచ్చి పోయి గొడవ మరీ పెద్దదవుతుంది అందుకని నేనే బరించాలి

నిజానికివి చిన్న చిన్న గొడవలులాగే కనుపిస్తాయి కానీ మనసుని ఎంత చికాకు పరుస్తాయో చెప్పలేను మా అత్తగారి ఎదుటపడి అడిగే వీలు ఎలాగూ లేదు కాబట్టి నామనసులోని సంఘర్షణ అర్థమయ్యేట్టు నేను ఎంత వేదననుబవిస్తున్నానో తెలిసేట్టుగా నువ్వు కథని వ్రాయాలి

రాజేశ్వరి రెండు క్షణాలు ఆలోచిస్తూ కూర్చుంది

సరే అలాగే వ్రాస్తాను నీ అనుబవాలు చెప్పు అంది

తనకి విపరీతంగా మనస్తాపం కలిగించిన కొన్ని సంఘటనలను చెప్పింది కమల ఆ అనుబవాల ఇన్స్పిరేషన్‌తో కథ వ్రాస్తానని, కమలకి చూపించాక ఏ పత్రికకయినా పంపిస్తానని అంది రాజేశ్వరి

రాజేశ్వరికథ ఎప్పుడు వ్రాస్తుందా అని ఎదురు చూస్తోంది కమల కమల అత్తగారు బాస్కరాంబ పత్రికలవీ దొరికితే బాగానే చదువుతూంటుంది రోజంతా ఆమెకి కాలక్షేప స్నేహితురాలు సుందరమ్మకి తను చదివిన కథల గురించి కూడా చెబుతూంటుంది సుందరమ్మకి చదువురాదు కాబట్టి బాస్కరాంబ చెప్పే కథలని కబుర్లని శ్రద్ధగా వింటూంటుంది

అందుకే కమల రాజేశ్వరి కథ ఎప్పుడు పత్రికలో వేస్తుందా అది చదివి అత్తగారు ఎలా ఫీలవుతుందో అని ఎంతో ఆతురతగా ఎదురు చూస్తోంది

ఓ వారం తర్వాత రాజేశ్వరి వచ్చి కమలకు తను వ్రాసిన కథ చూపించింది కమలకు బాగా నచ్చింది ఆ రోజే పత్రికకు పంపిస్తానని ప్రచురింపబడినప్పుడు తెలియ జేస్తానని చెప్పి వెళ్ళింది రాజేశ్వరి

ఒక నెల తర్వాత రాజేశ్వరి తను వ్రాసిన కథ 'ఆలోచించండి' పత్రికలో ఆ వారం ప్రచురింపబడిందని కబురు చేసింది కమల వెంటనే పత్రిక తెప్పించింది

ఆ కథ చదివాక అత్తగారి ఆలోచనలు ఎలా వుంటాయోనని రకరకాల ఊహాగానాలు చేసింది కమల 'కమలా అనాలోచితంగా నీకు ఇంత వేదనని కలిగిసు న్నానని అనుకోలేదు సుమా అంటుందా? లేకపోతే 'కమలా ఈ కథ నాకు కనువిప్పు కలిగించింది అంతా మన కథలాగే వుంది నువ్వుకూడా ఆ కోడలులా బాధ పడివుంటావని ఇప్పుడే గ్రహించాను ఈ రోజునుండీ నాకు నువ్వు కూతురుతో సమానం చిన్న చిన్న గొడవలు మన మధ్య రాకూడదసలు' అంటుందా

చాలా ఉద్విగ్నతతో ఎదురు చూస్తోంది కమల

ఇ·వేమన·పద్యాలు



పాముకన్న లేదు పాపిష్టి జీవంబు
యట్టి పాము జెప్పినట్టు వినును
ఇలను కపటమతికి యెట్లు దెల్పగవచ్చు
విశ్వదాభిరామ వినురవేమ

అత్తగారు నిద్రలేచే సమయానికి కనుపించేట్టుగా పత్రిక పెట్టింది పుస్తకాలు కొంటే ఆమె ఒప్పుకోదు కానీ ఇరుగు పొరుగు దగ్గర్నుండి తెప్పించి చదవటం అలవాటే

బాస్కరాంబ మద్యాహ్నం మూడు గంటలకి నిద్రలేచాక పత్రిక కనుపిస్తే తీసుకుని వరండాలోకి వచ్చింది కోడలు ఇచ్చిన కాఫీ తాగుతూ చదివింది ఇంతలో సుందరమ్మ వచ్చింది బాస్కరాంబ పత్రిక చదవటం చూసి 'ఏ కథలు బాగున్నాయి వదినా' అంటూ ప్రక్కనే చతికిలబడింది

ఆ మాటలతో వంట గదిలోని పని వదిలి అక్కడికి చేరింది కమల ఎంతో టెన్షన్‌గా వుంది తలుపు ప్రక్కగా నిలబడింది వళ్ళంతా చెవులు చేసుకుని

'ఆలోచించండి అనే కథ చాలా బావుంది సుందరమ్మా ఈకథలో కోడలు జానకి అత్తగారి గయ్యాళితనంవల్ల ఎలా మూగబాధ అనుబవించిందో చదువుతూంటే కళ్ళు చెమర్చాయి నిజంగా నాకు! మా కోడలు ఏదో చిన్న మాట అంటేనే మనమేదో ఆవిడని హింసించేస్తున్నట్టుగా మొహం పెట్టేస్తుంది ఈ కథని మా కోడలితో చదివిస్తేగానీ, నేను తనని ఎంత బాగా చూసుకుంటున్నానో లోకంలో ఎంతెంత కష్టాలు పడేవాళ్ళున్నారో అపుడుగానీ తెలిసిరాదు బాస్కరాంబ చెబుతోంది

వింటూన్న కమల షాక్ తగిలిన దానిలా బిగుసుకు పోయింది! ఇదేమిటి ఇలా జరిగింది? తానొకటి తలిస్తే అత్తగారు మరొకటి తలుస్తుందా ?' □



సి. హెచ్ ఏ ఆర్ ఖర్గపూరు

★ ప్రపంచంలో సత్యానికి చోటు దొరుకుతుందా?

● వినే వాడు- నమ్మేవాడు వుంటే ఎందుకు దొరకదు!

ఎస్ ఎస్ కె వరంగల్

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను ఇంట్లో వాళ్ళు మా మరదల్ని చేసుకో మంటున్నారు

● మరదలికి చెప్పండి- యింకో అమ్మాయిని ప్రేమించానని ఆమే మిమ్మల్ని వద్దంటుంది! (లేక అలా అనేస్తుందని భయమా?)

ఎమ్ ఎస్ ఏ కొత్తగూడెం

★ స్వాతంత్ర్య దినోత్సవం నాడు మనస్ఫూర్తిగా జండాని నమస్కరించే వారు ఎంత మంది?

● దానివల్ల లాబపడిన రాజకీయవాధులంతా మనస్ఫూర్తిగా నమస్కరించ రంటారా?!

ఎమ్ వి కే ఆర్ సికింద్రాబాదు

★ అసత్యపు విలువ?

● నిజం బయటపడేంత వరకూ- అమూల్యమే!

ఎన్ ఆర్ బి హైదరాబాదు

★ మీ జీవితంలో ఇంతవరకూ ఏదైనా మంచిపనంటూ చేశారాండీ?

● లేదయ్యా! అయినా చేసిన వాళ్ళు చెప్పుకుంటారా?!

ఎం వీ. ఎన్ శ్రీకాకుళం

★ పూర్ బ్రాహ్మిన్స్ కాపీ పంపాను మీ అభిప్రాయం?

● పూర్ బ్రాహ్మిన్స్! మీ కెందుకంత కోపం? సాటి బ్రాహ్మణ్ని సాటి బ్రాహ్మడే గౌరవించని రోజులివి!! బ్రాహ్మడు బ్రాహ్మడికి సాయం చేశాడను కుంటాడని- బ్రాహ్మడు సాయం చెయ్యడు అదే ఇతర కులస్తులని చూడండి ఒక్క వ్యక్తి ఉన్నత స్థితిలోకి వస్తే- తన వాళ్ల నందరినీ పైకి లాగడానికే ప్రయత్నిస్తాడు ఆ పని చేయడానికి సిగ్గు పడడు మనని మనం గౌరవించు కోనప్పుడు ఎదుటివాడు గౌరవించడం లేదని బాద పడడంలో అర్థం లేదు అందుకే క్రూడ్ హాస్యానికి బ్రాహ్మణ విగ్రహం పని కొస్తోంది- ఆవేశపడడం వల్ల ప్రయోజనము లేదు ఈ లోకువకి కారణాలు ఆలోచించండి

టి ఎం సోంపేట

★ మీరు ఇచ్చే సమాదానాలలో ఎక్కువగా మగవారిపై కోపం ద్వేషంతో కూడి వుంటాయి మగవారంటే మీకు ద్వేషమా?

● కాలంతో పాటు తాను మారి మారిన తన సాటి మనిషిని- మారినందుకు తప్పుపట్టే- సంకుచితులైన మగవారంటే కోపం ఒకొక్కప్పుడు జాలి కూడా ద్వేషం దేనికి?! అబిప్రాయ బేధం వున్నంత మాత్రాన నేను ఎవరినీ ద్వేషించను ఈ సంగతి మగవారే చెప్తారు కూడా

ఎన్ బి తేజ్‌పూరు

★ నాయకులు ప్రజలకు యిష్టం లేకున్నా హిందీ తప్పనిసరి అంటున్నారు హిందీ తప్పనిసరి అయితే అప్పుడు అంతా హిందువులు ఉండాలి కదా?

● హిందీ మాట్లాడే వాళ్ళు హిందువులనా మీ భావం? హిందూ మతాన్ని అవలంబించే వారు హిందువులు బాషకి మతానికి ముడి లేదు

కె వి ఆర్ ఖర్గపూరు

★ ఏ పరమాచార్యుల వారో ప్రతి హిందువైన వ్యక్తి వారంలో ఏదో ఒక రోజున దేవాలయానికి వెళ్లి తీరాలని శాశించా లన్న మితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను

● పది మంది వూహలు కలిస్తే కదిలితే- నే ఏదైన పనికి నాంది పల్కడం జరుగు తుంది.

★ ఎన్నో ఏండ్లుగా హిందూమతం ఆటు పోట్లకు తట్టుకుని జీవించింది- దీనికి కారణం?

● ఎవరి పట్లా కక్ష లేకపోవడం, ఎవరేమన్నా క్షమించగల ఔదార్యం కల్గి వుండడం రెండో కారణం

ఎం ఆర్ డి బళ్లారి

★ కె రా గారూ మీరు చిన్నప్పుడు కూడా ఇలాగే కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడేవారా? లేక రచయిత్రి అయ్యాక అలవాటైందా?

● నా కెప్పుడూ నంగిరిగా మాట్లాడడం అలవాటు లేదు

★ మీరు పెదమామయ్య అంటూంటారు ఆయన ఎవరు? ఏం చేసే వారు?

● పెదమామయ్యే ఏం చేసేవాడు కాదు!

★ మీ రే వుద్దేశ్యంతో కలం చేపట్టారు?

● ఫలానా అని చెప్పలేను కాని మొదట్నుంచీ చెప్పదంటు రాయడం అలవాటు కాక పోడానికి కారణం గోరాశాస్త్రి పిచ్చి పిచ్చి కథలు రాస్తే వేళాకోళం చేసి హేళన చేసి నల్గురి మధ్యా పైకి చదివి విన్పించి- చింపి పారేసేవాడు అంచేత కాస్త ఒళ్ళు దగ్గిర పెట్టుకుని రాయడం మొదట్నుంచీ అలవాటు అబూత కల్పనలు రాయలేను కాని బాగుండు ననిపించే ఆదర్శాలకి ఊహ జతచేసి పాత్రల సృష్టి చేసి రాయడం అలవాటైంది అందుకే నిజాన్ని చదివించే కథలుగా మలవాలని నా కోరిక అంతే, ఏదో సాధించేసి పట్టం కట్టుకోవాలన్న అత్యాశ నాకింకా రాలేదు ఇక రాదు

వి వి ఎన్ హైదరాబాదు

★ మీ కెలాంటి స్నేహితులంటే యిష్టం?

● ధైర్యం కలవారు, మాట మార్చని వారు దృఢమైన అబిప్రాయాలు కలవారు లేకుంటే పిరికి స్నేహితుని కన్న ధైర్యం కల శత్రువే మిన్న అనిపిస్తుంది నాకు!

కె బి ఎస్ హైదరాబాదు

★ 24-30 జూలై సంచికలో నాకు సమాదానం యిస్తూ ముండనే నీచ సంబోదనకు సిగ్గు వేయడం లేదా అన్నారు కళాప్రపూర్ణ లతగారు కూడా అలాగే సంబోదిస్తారని మీకు తెలిసినట్టు లేదు

● లత కూడా చేసినంత మాత్రాన ఆ మాటకి ఔచిత్యం అబ్బుతుందని నేను అనుకోను శాస్త్రిగారూ ఒక రన్నారని మనం కూడా అనడంతో మన సభ్యతే దెబ్బ తినేది

బి ఎస్ భీమవరం

★ కె రా గారూ మీ దృష్టిలో నాస్తికత్వానికి కమ్యూనిజానికి సంబంధం వుందా?

● ఉండక్కర లేదని నేను బావిస్తాను కమ్యూనిజం మానవత్వానికి విలువనిచ్చే మతం కాదా?! దేవుడు వున్నాడంటే నేం? లేడంటే నేం? - మనిషిని మనిషిగా చూడకల్గిన వాళ్ళు? □




"లవంగ నూనె లేని టూత్ పౌడరు నాకు పనికిరాదు"



"నాకిష్టమైన టూత్‌పౌడరు ప్రామిస్. ఎందుకేమిటి, దీన్లో లవంగ నూనె ఉంది! అందుకే ఇది ఊరూరా పేరు మోసింది. లవంగ నూనెలో రెండు గొప్ప సుగుణా లున్నాయి. ఇది చిన్నచిన్న బాధలనుంచి పళ్లను సదా కాపాడుతుంది. పైగా పళ్లకు చెడుపుచేసే సూక్ష్మజీవులు దీనిదెబ్బకు నశించిపోతాయి.

ఇందువల్ల పళ్లు గట్టిగా ఉంటాయి. దీని మరొక గొప్ప గుణమేమిటంటే, ఇది నోటిని తాజాగా, సువాసనగా ఉంచుతుంది. అంటే మనం మాట్లాడుతుంటే ఎదుటి వాళ్లు మొహం తిప్పుకోరన్నమాట!

మరొక ముఖ్య విషయమేమిటంటే, ప్రామిస్‌లోని సద్గుణాలతో పోలిస్తే దీని వెల చాల తక్కువ. దీనిపైన పెట్టిన పైసపైసకూ మనకు ఫలితం దక్కుతుంది.




30 గ్రా పౌచ్‌లో కూడా లభిస్తుంది.

నన్నడిగితే ప్రామిస్ టూత్‌పౌడరే తెచ్చుకోమంటాను. ఇది లవంగ నూనెతో నిండినది. బల్సారా వారు ఎంతో ఆలోచనతో సృష్టించినది".

లవంగ నూనెతో అద్భుత సృష్టి

ప్రామిస్
టూత్‌పౌడర్



బల్సారా—
టూత్‌పేస్ట్ విశేషజ్ఞులు

CHAITRA B BLS 828 TEL



రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

కాలం పరుగులు తీస్తోంది

దాయమ్మని వేడించి నాలుగైదు సార్లు తోటకెళ్ళి రసన్‌తో మాట్లాడి వచ్చింది చందన అయితే తరవాత్తరవాత దాయమ్మ ఒప్పుకోలేదు అతని స్నేహాన్ని ఒదులుకోమని హెచ్చరించింది

కృంగిపోయింది చందన

రానురాను ఆమె మనసు రసన్ కోసం తపించిపోసాగింది అతని సాన్నిధ్యం ఆమెకి స్వర్గంగానూ అతను లేని చోటు శూన్యంగానూ తోచింది

ఆరోజు ఇంక ఆగలేక దాయమ్మ దగ్గరికొచ్చింది ఆమెని చూసినా చూడనట్టే వుండి పోయింది దాయమ్మ

దాయమ్మా! ఆమె కొంగు పట్టుకుని మెల్లగా పిల్చింది చందన

ఏవిఁటి? అన్నట్టు చూసింది దాయమ్మ

ఇవాళ తోటకి

వీల్లేదు! ఆపిల్ల మాట పూర్తి కాకుండానే కఠినంగా అంది దాయమ్మ

నీకు తెలియదు దాయమ్మా! పాపం! రసన్ చాలా మంచివాడు నేనంటే ఎంతో ఇష్టం! అసలు నన్ను చూడకుండా వుండలేడు ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి

ఓసారి ఆమెకేసి పరిశీలనగా చూసింది దాయమ్మ

నిజం దాయమ్మా! - పాపం రసన్!

చందమ్మా! ఒక్కటి చెప్పు! అతనెవరు? గంభీరంగా అంది దాయమ్మ

ఎవరేవిఁటి మన ఆస్థాన చిత్రకారుడు

ఆస్థాన చిత్రకారుడి మీద అంత అభిమానం ఎందుకు నీకు?

చెప్పు! అతన్ని కలిసి ఏమ్మాట్లాడతావ్? రెట్టించింది దాయమ్మ

చాలా కబుర్లు చెప్పుకుంటాం! బోలెడు మంచిమంచి కథలు కూడా చెప్తాడు రసన్! వుత్సాహంగా అంది చందన

అంతేనా?

అంతే అంటే ఆఁ! ఎందుకో అతని దగ్గరుంటే నాకు ఎంతో బావుంటుంది అమాయకంగా అంది చందన

అదే వద్దమ్మా! ఆ బాగుండడమే ఒకనాడు కొంప ముంచుతుంది బారంగా అంది దాయమ్మ

అంటే? అర్థం కానట్టు చూసింది చందన

అతను వెళ్ళి పోతే? అంది ఆపిల్ల కళ్ళల్లోకి చూస్తూ

వెళ్ళడు! నమ్మకంగా అంది చందన

తృప్తిపడింది దాయమ్మ

అవును అతనూ వెళ్ళడు నేనూ వెళ్ళను అదే ఒకవేళ అతనికి పెళ్ళయినా నాకు పెళ్ళయినా తరచూ కలుసుకుంటూంటాం ఎంచక్క కథలు కబుర్లు చెప్పుకుంటూంటాం అంది చందన

అయోమయంగా చూసింది దాయమ్మ

వాళ్ళ మధ్య వున్న అనుబంధం ఎలాంటిదో అర్థంకావడం లేదామెకి

ఏది ఏమైనా వీళ్ళిద్దర్నీ దగ్గరికీ చేరనివ్వకూడదు దూదీ, నిప్పు చేరువయితే భగ్గుమనక మానదు అందుకే చందమ్మ పట్ల కాస్త కఠినంగా వుండక తప్పదు! అనుకుంది

ఏం దాయమ్మా! తోటలోకి తీసికెళ్తావా? అంది చందన ఆశగా

దాయమ్మ మొహం కఠినంగా అయిపోయింది

తీసికెళ్ళను అంతేకాదు నువ్విలా ప్రతిరోజూ తోటకి తీసికెళ్ళమంటూ ప్రాణం తీస్తే ఈ విషయం అమ్మగారిక్కూడా చెప్తాను అంది బెదిరిస్తున్నట్టు

చందన మొహం వాడి పోయింది

వాడిపోయిన ఆ పిల్లని చూస్తే కడుపు తరుక్కు పోయింది దాయమ్మకి అయినా గుండెని రాయి చేసుకుని కోపం నటిస్తూ అక్కణ్ణించి వెళ్ళిపోయింది

రోజులు గడుస్తున్నాయి

తనకి పట్టనట్టున్నా చందన రసన్‌లు ఒకరికోసం ఒకరు ఆరాటపడ్డం దాయమ్మ గమనిస్తూనే వుంది

ఇద్దరూ తిండి నిద్రమానేశారు

జరిగిన కథ– 10 యువరాణి చందనకు చిత్రకారుడు రసన్‌కు మధ్య ఎడిపోలేనంతటి అనుబంధం ఏర్పడుతుంది చందన బావ విక్రమ్ వచ్చి చందనను తీసుకుపోతాడు చందన మూడో రోజుకే తిరిగి వచ్చేస్తుంది రజస్వల అయిన చందనను బైటికి తిరగకుండా కట్టడి చేస్తారు చందనకు రసన్‌తో స్నేహం ఉన్నట్టు మహారాణి మమతాదేవికి తెలుస్తుంది

ఇది ఎంతదూరం వెళ్ళి ఆగుతుందో అని హడలి పోతోంది దాయమ్మ

ఇదంతా ఏం తెలియనీ మమతాదేవి తోటకెళ్ళి వెళ్ళడం మానుకున్న కూతుర్ని చూసి–

చందా బుద్ధి మంతురాలయి పోయింది మునుపటిలా తోటలూ దొడ్లూ తిరగడం లేదు అనుకుంది

అయితే రానురాను కూతురి మొహంలో కళ తగ్గి పోవడం గలగల మాట్లాడుతూండే పిల్ల ముభావంగా వుండడం గమనించాక కంగారు పడి పోయింది

ఓ రోజు ఆమె భోంచేస్తుంటే దగ్గరుండి ఆ పిల్ల సరిగ్గా తినక పోవడం చూసి మందలించింది సున్నితంగా చందన మాట్లాడలేదు

చందా! ఏంతిందమ్మా అది పసిపాపలా! ఇలా తింటే ఎలా? రేపు మీ అత్త వచ్చి–

ఇదేవిటి మా కోడలు ఇలా అయిపోయింది? అంటూ మమ్మల్ని నిందించదూ? అంది తమాషాగా నవ్వుతూ

అయితే ఆమాటకి చందన నవ్వలేదు

మొహం అదోలా చిట్లించి ఓసారి తల్లి మొహం లోకి చూసి కంచంలో చెయ్యి కడిగేసి వెళ్ళి పోయింది

నిర్ఘాంత పోయింది తల్లి

ఆమె మనసేదో కీడుని శంకించింది

దీని కేమైంది? అనుకుంది పదేపదే

చటుక్కున ఆమె కళ్ళముందు రసన్ రూపం మెదిలింది ఏదో అనుమానం కూడా వచ్చింది

అంతే! ఆమె గుండె ఆగిపోతుందేమో అన్నంత వేగంగా కొట్టుకుంది

ఇటీవల కూతురిలో రవంతైనా వుత్సాహం వుండడం లేదనీ కాస్త చిక్కిందనీ కూడా గమనించింది ఇన్నాళ్ళూ గమనించనందుకు తనని తానే తిట్టుకుంది

దాయమ్మని పిల్చి తన అనుమానాన్ని చెప్పింది ఆమె మౌనం మరీ కంగారు పెట్టింది మమతా దేవిని

దాయమ్మా? ఏం చేద్దాం? అంది ఒణుకుతున్న గొంతుతో దాయమ్మ ఆలోచనలో పడిపోయింది

అతన్నిక్కడ్నుంచి పంపేస్తే? ఆశగా అంది మమతాదేవి

ఏం చెప్పి? ఎదురు ప్రశ్న వేసింది దాయమ్మ

ఏదో ఒకటి చెప్పి ముందు అతన్ని పంపేసి తర్వాత విక్రమ్‌తో పెళ్ళికి ముహూర్తాలు పెట్టించ మంటాను

సరే! ప్రయత్నించండి అంది దాయమ్మ భారంగా

ఆ ఆలోచన వచ్చాక మమతాదేవి మొహంలోకి కాస్త జీవం వచ్చినట్లయింది కానీ ఎందుకో దాయమ్మ మొహం వాడిపోయింది

విక్రమ్‌కి చందనకి పెళ్ళని వాళ్ళ చిన్నప్పుడే నిర్ణయించేశారు పెద్దలు అందుకే పెళ్ళి వంకతో సమస్యని తొలగించచ్చు అనుకుంది మమతాదేవి



మంజీరనాదం

ఆ రాత్రంతా రసన్ గురించి భర్తకి ఎలా చెప్పాలి, ఏ వంకతో అతన్నక్కణ్ణించి పంపాలీ అని ఆలోచిస్తూనే వుంది

తెల్లవారింది చందన నిన్నటికన్నా కాస్త వుత్సాహంగా కనిపించింది మమతాదేవికి కారణం తెలియక కాస్త తికమకపడింది అయినా ఏం అడగలేదు

అనుకున్నట్టే ఆ సాయంత్రం కూతురు లేకుండా చూసి భర్త దగ్గరి కెళ్ళింది

రాజా పాంథూ ఒంటరిగా చదరంగం బల్లముందు కూర్చుని ఆడుకుంటున్నాడు

ప్రభువుల వారికి ప్రణామములు! అంది మమతాదేవి

ఓ! దేవివారా! రండి రండి కాసేపు చదరంగం ఆడుకుందాం! తీరిగ్గా వున్న రాజా ఆమెని చదరంగం ఆడ్డానికి ఆహ్వానించాడు

ఆయన భార్యని దేవివారనే అంటాడు

ఆమె మౌనంగా చదరంగం ముందుకి వచ్చింది

ఇద్దరూ చదరంగం ఆడుతూ కూర్చున్నారు

విషయం ఎలా చెప్పాలా? అన్న ఆలోచనలో పడిపోయింది మమతాదేవి

ఏమిటి దేవివారు పరధ్యానంగా ఉన్నారు? అన్నాడు రాజు నవ్వుతూ

ఆఁ? అఁహఁ! మరేం లేదు! కంగారుగా అందావిడ

లేదు ఏదో వుంది నాతో చదరంగం ఆడడానికే అన్నట్టు ఇంత తీరుబడిగా వచ్చినప్పుడే అనుకున్నాను ఏదో విషయం వుంది అని! చెప్పండి! అన్నాడు

అదే మన ఏదో చెప్పబోయి కూతురు రావడంతో టక్కున ఆపేసింది మమతాదేవి

చందన ఉత్సాహంగా వచ్చి గడపకవతలే ఆగిపోయింది అక్కడ తల్లి వుంటుందని ఆపిల్ల ఊహించలేదు

ఏమిటమ్మా? అక్కడే నిల్చుండి పోయావేం? రా! ఆప్యాయంగా అన్నాడు రాజు


చందన మెల్లిగా గదిలో కొచ్చింది

రాజు లేచి కూతుర్ని దగ్గరికి తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుంటూ–

ఏమిటి తల్లీ? ఏం కావాలి? అన్నాడు బుజ్జగిస్తున్నట్టు చందన సాధారణంగా తండ్రిగదిలోకి వెళ్ళదు అందుకే ఆయనక్కాస్త ఆశ్చర్యంగా వుంది మమతాదేవి కూడా కాస్త ఆశ్చర్యంగా చూసింది కూతురికేసి

చందన మాట్లాడలేదు

చెప్పమ్మా? ఏం క్కావాలి? సందేహిస్తున్న కూతుర్ని అనునయంగా



అడిగాడు తండ్రి

చందన తల్లికేసి ఓ సారి చూసింది భయంగా మమతాదేవి ముఖం చిట్లించింది

అది చూసిన రాజు పక్కున నవ్వాడు

పరవాలేదు! నీకేం కావాలో చెప్పు! నేనిస్తాను! మీ అమ్మేమీ కాదనదు!"

నాకు నాకు

ఊఁ నీకు? నీకేంకావాలి?

నాకు చిత్రకళ నేర్చుకోవాలనుంది! గభాల్న అనేసింది చందన.

తృళ్ళిపడింది మమతాదేవి

మళ్ళీ పక్కున నవ్వాడు రాజు

దీనికింత భయపడతావేం?

"అమ్మ

దీనికి అమ్మ మాత్రం ఏమంటారు? నిజంగానే నువ్వు చిత్రకళ నేర్చుకుంటావా?

అవున్నాన్నా! నాకు చిత్రకళని అభ్యసించాలని చాలా రోజులుగా ఉంది ఉత్సాహంగా అంది చందన

ఓస్! దానికేముంది? వెంటనే నేర్చుకో! తేలిగ్గా అన్నాడు రాజు

ఏమండీ! కంగారుగా అంది భార్య

ఏమిటండీ? వింతగా చూశాడు రాజు

ఇంత పెద్దయ్యాక ఇప్పుడు నేర్చుకోవడం

విద్యకి వయసేమిటి దేవీ! అసలిన్నాళ్ళూ ఇంత మంచి ఆలోచన రాలేదేం అని బాధపడుతున్నాను మీరేం ఆలోచించకండి అన్నాడు రాజు

కానీ

ఇంకేం ఆలోచించకండి! అసలు ఇలాంటి ఆలోచన వచ్చిందంటే ఆనందించాలిగానీ బాధపడతారేమిటి – అయినా నాకు చిత్రకళంటే ఎంత ప్రాణమో మీకు తెలియదూ?

అది కాదండీ! చందన పెళ్ళీడు పిల్ల

పరవాలేదు పెళ్ళయ్యే వరకు నేర్చుకుంటుంది

ఎక్కడ? గుండెలు చేత్తో పట్టుకున్నట్టు అడిగింది మమతాదేవి

ఇంకా ఎక్కడో ఎందుకు? మన రసన్ దగ్గరే నేర్చుకుంటుంది ఓ! రసనంటే మన తోటలో వుండి చిత్రకళనొ అభ్యసించాడూ చూడు అతను మీకు చిత్రకళ మీద అభిరుచి లేదుగానీ దేశమంతా తెలుసు అతన్ని గురించి గర్వంగా అన్నాడు రాజు

ఆ రసన్ దగ్గరా? తేలిగ్గా అంది భార్య

అవును! అంతకన్న మంచి చిత్రకారుడు అంజనం వేసి చూసినా కనిపించడు! అందుకే అతని దగ్గరే నేర్పిద్దాం! తాపీగా అన్నాడు రాజు

ఆవిడ గుండెల్లో రాయి పడింది కూతురిమీద రవంత కోపం కూడా వచ్చిందామెకి –

అయినా ఎంత తెలివిగా ఆలోచించింది! అని ఆశ్చర్య పోయింది కూడా

ఏమిటి ఆలోచిస్తున్నారు? అన్నాడు రాజు

ఉఁహుఁ! మనది రాజకుటుంబం చందన పెళ్ళీడు పిల్ల! అలా పరాయివాడి దగ్గర

ఆమె మాట పూర్తి కాకుండానే తేలిగ్గా నవ్వేశాడు రాజు

అతను పరాయి వాడెలా అవుతాడు దేవీ? అతి చిన్న తనంలో మన దగ్గరి కొచ్చేశాడు మన చందనని ఎత్తుకు తిరిగాడు తోడపుట్టిన వాడిలా కథలూ కబుర్లూ చెప్పాడు విద్యాభ్యాసం పూర్తయినా, తల్లిదండ్రులెంత బ్రతిమాలినా ఇంటికెళ్ళకుండా ఆ కుటీరమే రాజభవనంలా భావించి విశ్వాసానికి మారుపేరులా వుండే అతని దగ్గర నేర్చుకుంటే తప్పేముంది?

రాణి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది ఇటీవల ఆమె గమనిస్తూనే వుంది రసన్ కోసం కూతురు పడే ఆరాటం!

"ఇది భర్త అన్నట్టు మామూలు స్నేహమే అయితే పరవాలేదు , కానీ మరోటీ మరోటీ అయితే? అమ్మో! ఇప్పుడు పరాయివాడు కాదు తోడబుట్టిన వాడిలాంటి వాడు అన్న భర్తే విషయం చూచాయగా విన్నా వెంటనే

కొత్త శీర్షిక

రచయిత్రి



జవాబులు

బి రామన్‌గౌడు కర్నూలు

ప్ర రావినూతల సువర్ణాకన్నన్ గారూ! మంజీరనాదం సీరియల్ నా కెంతో నచ్చింది మీ కలం నా కివ్వండి మీలా నేను కూడా గొప్ప రచయితని కావాలనుంది

జ సీరియల్ మీకు నచ్చినందుకు కృతజ్ఞతలు. అమ్మ బాబోయ్ నా పెన్-మీ కిచ్చేస్తే నేనెలా రాసుకోను?

టి ఎ రమణ పులివెందుల

ప్ర మంజీరనాదం చాలా బావుంది జీవితంలో సాధించలేనిది ఏది?

- జూథాంక్స్! మృత్యువుని జయించడం!

షేక్ సుబాని బాపట్ల

ప్ర మీరు సీరియల్స్ రాసేటప్పుడు పాఠకుల మన్ననలు పొందాలని రాస్తారా, లేక ఇతర రచయిత (త్రు)లకి పోటీగా రాయాలనుకుంటాం?

జ ముందు నా మనసుకి నచ్చాలి ఆపై పాఠకులు ఆదరించాలనీ రాస్తాను

కురవ రమేష్‌బాబు, కర్నూలు

ప్ర అక్కయ్యగారూ! ఎలాంటి ప్రశ్న వేస్తే మీ నుంచి మాకు బహుమతి లభిస్తుంది?

జ : ఇలాంటి ప్రశ్న మాత్రం కాదు తమ్ముడూ!

వి ఎన్ ఎస్ అండాళు నర్సపూర్

ప్ర సువర్నా కన్నన్‌గారూ! మంజీరనాదం అన్న టైటిల్ కథకి తగినట్టు లేదు అన్వేషణ అని పెడితే బావుండేది

జ ఇంకా పూర్తిగా నవల చదవకుండానే ఓ నిర్ణయానికి రాకండి మరి!

పెయ్యేటి నాగరంజని చిలకలూరిపేట

ప్ర : మా అభిమాన రచయిత్రీ! సాధారణంగా మీరు రాసే నవలల్లో హీరోయిన్ పేరు నది పేరు వుంటుంది మంజీరనాదంలో కాంతి అని పెట్టారేమిటి?

జ కాంతి నదిపేరు మీరు వినలేదా? కాంతి కూడా నదిపేరే!

ఉత్తమ ప్రశ్న

వి. బాలాజీ, తిరుపతి

ప్ర : నేడు క్షీణిస్తున్న సాహిత్య విలువలకు ఎవరు బాధ్యులు? రచయితలా పాఠకులా ఎడిటర్లా?

జ చాలా వరకు పాఠకులే! పాఠకుల ఆదరణని బట్టి రచయితలు, ఎడిటర్లు కూడా కొంత వరకు తమ తమ పరిధుల్ని దాటి పాఠకుల 'కనుగుణంగా రాస్తున్నారు, ప్రచురిస్తున్నారు అలా అని అన్నీ సాహిత్య విలువలు లేని రచనలే రావడం లేదు సాహిత్యానికి జీవం పోసే రచనలెన్నో వస్తున్నాయి వాటి నాదరించే వాళ్ళూ వున్నారు

మాడభూషి నరసింహాచారి నర్సాపురం

ప్ర (1) మీ దృష్టిలో ఉత్తమ నవలకు నిర్వచనం ఏమిటి? (2) సాహితీవేత్తకి సాహిత్యాభిమానికీ గల తేడా ఏమిటి?

జ (1) చదివిం తర్వాత కూడా ఆలోచింప చేసేది చక్కని శైలి, సున్నితమైన భాషతో సందేశాత్మకంగా వున్న నవల ఉత్తమ నవల అనుకుంటాను (2) సాహితీవేత్త కొంత వరకు పరిమితం కావచ్చు గానీ, సాహిత్యాభిమాని తో కాన్నంతటినీ చదవగలడు

డి రమణారావు ఖరగ్‌పూర్

ప్ర : ఒక్కసారిగా రచయితనైపోవాలని ఆరాటపడి పోతున్న నాలాంటి వారికి మీరిచ్చే సందేశం ఏమిటి?

జ సందేశం అంత పెద్ద మాటలు ఎందుగ్గానీ ఒక్క సలహా మాత్రం ఇవ్వగలను అప్పుడే పుట్టిన పసిపాప లేచి పరిగెత్తగలదా! ముందు బోర్లపడాలి, తర్వాత మెల్లగా పాకడం నేర్చుకోవాలి ఆపై అడుగులు వెయ్యడం నేర్చుకుని తర్వాత పరిగెత్తితే, ఆ పరుగులో పి టి ఉషని కూడా ఓడించచ్చు అలాగే సాహిత్యం కూడా ముందు మంచి సాహిత్యాన్ని చదవండి తర్వాత రచనలు ప్రారంభించండి ఏమో, మీరు శరత్ చంద్రుడంత రచయిత అవుతారేమో! ఎవరు చెప్పగలరు?

కె శివరామకృష్ణప్రసాద్, ఏలూరు

ప్ర సువర్నాకన్నన్ గారూ! ఎప్పట్నించో మిమ్మల్ని అడగాలనుకుంటున్నాను మీరు రచయిత్రి కదా సువర్ణా కణ్ణన్ అని రాసుకోవడానికి బదులు సువేర్నాకన్నన్ అని ఎందుకు రాసుకుంటున్నారు?

జ ఎందుకో నాకు సువర్నా కన్నన్ అంటేనే సున్నితంగా వున్నట్టుంటుంది మన పేర్లు మన ఇష్ట ప్రకారం పెట్టుకోవచ్చు అదే మరో సందర్భంలో అయితే సువర్ణ అనే రాస్తాను నాపేరు మాత్రం సువర్నా కన్నన్‌గానే రాసుకుంటాను ☐

అతగాడ్ని ఉరితీయిస్తాడు! అది తనకి బాగా తెలుసు!! ఒక్క మరణ శిక్షే అతనికి లభించేది! అనుకుని ఒణికి పోయింది

ఆదేశంలో రాజకుటుంబంలో ఏ చిన్నద్రోహం చేసినట్టు నిరూపించపడినా ఒక్క మరణ శిక్షే శిక్ష!

నా మాట వినండి! అంతగా అమ్మాయి చిత్రకళ నభ్యసించాలంటే మనదేశంలో చిత్రకారిణులు ఎంత మంది లేరు? వాళ్ళలో ఎవర్నయినా పిలిపించండి! బ్రతిమాల్తుతున్నట్టు అంది మమతాదేవి

ఆమె భయానికి మళ్ళీ నవ్వాడు రాజా వెంటనే మొహం గంభీరంగాపెట్టి–

ఇదిగో దేవీ! ఇంక దీన్ని గురించి అట్టే తర్కించకండి! చిన్నతనం నుంచీ ఒకేచోట అన్నా చెల్లెళ్ళలా పెరిగిన పిల్లల్ని అలా అనుకోవడం కూడా అసభ్యంగా ఉంటుంది! మీ సందేహాల్నన్నింటినీ కాసేపు అవతలికి నెట్టి చిత్రకళ ప్రారంబించడానికి మంచి రోజు నిర్ణయించండి! లేస్తూ అన్నాడు

ఆయన లేచాడంటే ఇంక మాటచాలు అని అర్థం ఉసూరుమంది మమతాదేవి

మానాన్న చాలా మంచి వారు! మరీ పసిపిల్లలా తండ్రిని చుట్టేసింది చందన

నవ్వుతూ కూతురి తల నిమిరాడు రాజా

చందన కేసి కొరకొరా చూస్తుండి పోయింది తల్లి,

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

అనుకున్న విదంగా ఓ మంచి రోజు చూసి చిత్రకళని అభ్యసించ సాగింది చందన

రాజుగారు పిల్చి చెప్పిన విషయం విని పొంగి పోయాడు రసన్ మనులోనే ముక్కోటి దేవతలకి మొక్కుకున్నాడు అమ్మాయిగార్ని తనంతటి చిత్రకారిణిని చేస్తానని రాజాగారికి వాగ్దానం కూడా చేశాడు

సాయంత్రాలు పాఠాలు మొదలు పెట్టాడు రసన్ ఎలా గియ్యాలో అసలు చిత్రీకరణకి ఏఏ లక్షణాలు పరికరాలు కావాలో మొదటి రోజే వివరించాడు

అవన్నీ నాకు తెలుసులే! నవ్వేసింది చందన రసన్ కూడా నవ్వాడు

ఊఁ! ముందు చిత్రీకరణ కానీండి! గదిమింది దాయమ్మ

నిప్పు ఒళ్ళో కట్టుకున్నట్టు బావించే మమతాదేవి దాయమ్మని వారి వెంటే వుండమని శాశించింది

దాయమ్మ మాటలకి సర్దుకున్న ఇద్దరూ చిత్రీకరణలో పడిపోయారు

కాలం శరవేగంతో పరుగులు తీస్తోంది ఆనందంగా మరో రెండు సంవత్సరాలు దొర్లి పోయాయి చందన చిత్రకళని అతి శ్రద్ధగా అభ్యసిస్తోంది అయితే ఆ చిత్రకళకన్నా రసన్ పట్ల అరాధనే ఎక్కువయిందామెకి ఆసంగతి చూచాయగా గ్రహించిన తల్లి ఆచిత్రకళని ఆపాలని శత విదాల ప్రయత్నించి ఓడిపోయింది

విషయం భర్తకి చెప్పడం కన్న మరో మార్గం లేదని పించిందామెకి కానీ వెంటనే రసన్ ప్రాణాలు పోవడం ఖాయం! ముక్కోపి అయిన భర్త కూతుర్ని

మంజీరనాదం

కూడా అంత తేలిగ్గా క్షమిస్తాడన్న నమ్మకం ఆమెకే కోశానా లేదు ఏం చెయ్యాలో తెలియక ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకు పోయింది

చివరికి ఆలోచించి ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చిన మమతాదేవి పొరుగురాజైన తన తండ్రికి కబురంపి విషయాన్ని రహస్యంగా ఆయనకి చెప్పుకుంది

ఆయన కొంత సేపు మంత్రాలోచన చేసి ఓ వుపాయం చెప్పి వెళ్ళిపోయాడు, అల్లుడి దగ్గరికి

అనుకున్న విధంగా మర్నాడు రాజాతో విషయం చెప్పాడు

ఆ మాట విని ఎంతో ఆనందించాడు రాజు ఇన్నాళ్ళకి రసన్లోని కళా నైపుణ్యం బైట పడ్డానికి అవకాశం లభించిందని పొంగి పోయాడు

తన రాజ్యంలో ఎంత చేసినా తనకి తృప్తి లేదు అదే మామగారి రాజ్యంలో కట్టబోయే బ్రహ్మాండమైన దేవాలయానికి లోపలంతా చిత్రాల్ని చిత్రీకరించే పని రసన్ మీద పడిందంటే అతనిలోని అసలైన చిత్రకారుడు బైటికొస్తాడని ఆయన నమ్మకం! అందుకే అడిగిన వెంటనే రసన్ని మామగారితో పంపడానికి ఆనందంగా అంగీకరించాడు సంవత్సరాలు పట్టినా సరే చక్కని చిత్రాలు వేయించుకోమని చెప్పాడు

మమతాదేవి మొహం వికసించింది గుండెల మీంచి పెద్ద బరువు దించినట్టు అనుభూతి చెందింది

అక్కడ చిత్రీకరణ పూర్తయ్యేలోగా కూతురి పెళ్ళి జరిపించెయ్యొచ్చు అనుకుంది

నిమిషాల మీద రసన్కి కబురెళ్ళింది

విషయం విన్న రసన్ కృంగి పోయాడు

మొహం తెల్లగా పాలిపోయింది

పరవాలేదు రసన్ ఈ రాజావారు నా కన్నా బాగా చూస్తారు నీ కళకి మరింత గుర్తింపు వస్తుంది ఈ అవకాశాన్ని ఒదులుకోకు అంటూ అనునయించాడు రాజా పాంధూ అతని మొహంలోని నీలి నీడల్ని చూసి


రసన్ తల్లిదండ్రులకి దూరం అవుతానని భయపడుతున్నాడని అనుకున్నాడాయన

మౌనంగా తలూపాడు రసన్

విషయం చందనకి తెలిసింది

ఆ పిల్ల హృదయం అల్లాడిపోయింది

ఇదంతా తల్లి ప్రయత్నమే అనిపించిందామెకి రసన్కి అక్కడి కెళ్ళటం ఏమాత్రం ఇష్టం లేదు కానీ రాజాజ్ఞ ఎలా కాదనడం?



ఎవరి కష్టనిష్టూరాలతో నిమిత్తం లేకుండా విధి రాజాజ్ఞ రూపంలో రసన్ చందనలని వేరు చేసింది

★ ★ ★ ★

రసన్ వెళ్ళిందగ్గర్నించీ చందన ప్రాణం లేని బొమ్మలా తయారయింది

తిండి నిద్ర మానేసింది

ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టు పరధ్యానంగా శూన్యంలోకి చూస్తూంటుంది బంగారు వన్నెతో మిసమిస లాడే ఆమె శరీరం నల్లకప్పేసింది

మమతాదేవి అనుమానానికి వూపిరి వచ్చింది పరిస్థితి తల్చుకుంటేనే ఆమె శరీరం మంచులా అయిపోతోంది

ఇంత ఆలస్యం చెయ్యకూడదు! అనుకుంది పదేపదే అనుకున్నదే తడవుగా భర్త దగ్గరి కెళ్ళింది అతను చిరునవ్వుతో ఆహ్వానించాడు

భార్యాభర్తలిద్దరూ తూగుటుయ్యాల మీద కూర్చున్నారు భార్య ఏదో చెప్పాలని వచ్చినట్టు గ్రహించిన రాజా పాంధూ

ఏం చెప్పబోతున్నారు దేవివారు? అన్నాడు నవ్వుతూ

ముఖ్య విషయమే బలవంతంగా నవ్వింది మమతాదేవి

చెప్పండి

మన చందన

చందన? చందనకేమైంది! అదుర్దాగా అడిగాడతను

ఏం అవలేదు అవాలనే నా కోరిక!

అంటే? కళ్ళు చిట్లించాడతను

చందనకి పెళ్ళి చేసెయ్యాలి

ఇప్పుడా? తెల్లబోయాడు రాజా పాంధూ

ఇప్పుడే!'

ఏవిటి రాణీగారికి అల్లుడు రావాలని మనసయినట్టుంది! అన్నాడు తేలిగ్గా నవ్వేస్తూ

అవును మరి! ఏ వయసుకా ముచ్చట

బావుంది! కానీ చందన ఇంకా పసిపిల్ల

పసి పిల్లేవిటండీ! దానికి పదహారేళ్ళు!

కానీ.. విక్రమ్కి

ఏం పెళ్ళి చేసే వయసు కాదా? చురుగ్గా చూసింది మమతాదేవి

అలా అనికాదు గానీ అప్పుడే పెళ్ళి చెయ్యడానికి బావ అంగీకరిస్తాడో లేదో అనుమానంగా అన్నాడు రాజాపాంధూ

అడిగి చూడండి!

అలాగే! రేపే కబురు చేస్తాను!

మమతాదేవి మొహం వికసించింది

అబ్బో! చక్రవర్తి అత్తగారి మొహం వెలిగి పోతోందే! వేళాకోళంగా అన్నాడు పాంధూ

నా మొహమేం వెలిగి పోవడం లేదు కాబోయే చక్రవర్తుల వారికి, కాబోయే మావగారవుతున్నందుకు తను మొహమే పున్నమిచంద్రుళ్ళా మిడిసి పడుతోంది! అంది ఆమె కూడా సరదాగా

నిజమే దేవీ నా అల్లుడు ఓ చక్రవర్తి అయితే మనిద్దరికీ గర్వకారణమే! తృప్తిగా అన్నాడు పాంధూ

ఎందుకో మమతాదేవి గుండె దడదడ లాడింది

ప్రభూ! ఓ చిన్న అనుమానం! అంది మెల్లగా

చెప్పండి దేవీ! చిరునవ్వుతో అన్నాడతను

మీకు ఎలాంటి అల్లుడు కావాలనుంది?

అదేవిటి వింతగా వుంది ప్రశ్న?

అది కాదు, విక్రమ్ కాక మరొకరికిద్దామనుకోండి అమ్మాయిని ఎలాంటి వాడి కోసం చూస్తారు?

అసలు ఎందుకు అనుకోవడం? వింతగా చూశాడు పాంధూ

మాట వరసకి!

అయితే విను! నాక్కాబోయే అల్లుడు! ఓ చక్రవర్తి కుమారుడై

ఇది ఎంతదూరం వెళ్ళి ఆగుతుందో అని హడలి పోతోంది దాయమ్మ

ఇదంతా ఏం తెలియని మమతాదేవి తోటకోసి వెళ్ళడం మానుకున్న కూతుర్ని చూసి–

చందా బుద్ధి మంతురాలయి పోయింది మునుపటిలా తోటలూ దొడ్లూ తిరగడం లేదు అనుకుంది

అయితే రానురాను కూతురి మొహంలో కళ తగ్గి పోవడం గలగల మాట్లాడుతూండే పిల్ల ముభావంగా వుండడం గమనించాక కంగారు పడి పోయింది

ఓ రోజు ఆమె భోంచేస్తుంటే దగ్గరుండి ఆ పిల్ల సరిగ్గా తినక పోవడం చూసి మందలించింది సున్నితంగా చందన మాట్లాడలేదు

చందా! ఏంతిండమ్మా అది పసిపాపలా! ఇలా తింటే ఎలా? రేపు మీ అత్త వచ్చి–

ఇదేవిఁటి మా కోడలు ఇలా అయిపోయింది? అంటూ మమ్మల్ని నిందించదూ? అంది తమాషాగా నవ్వుతూ

అయితే ఆమాటకి చందన నవ్వలేదు

మొహం అదోలా చిట్లించి ఓసారి తల్లి మొహం లోకి చూసి కంచంలో చెయ్యి కడిగేసి వెళ్ళి పోయింది

నిర్ఘాంత పోయింది తల్లి

ఆమె మనసేదో కీడుని శంకించింది

దీని కేమైంది? అనుకుంది పదేపదే

చటుక్కున ఆమె కళ్ళముందు రసన్ రూపం వెలిసింది ఏదో అనుమానం కూడా వచ్చింది

అంతే! ఆమె గుండె ఆగిపోతుందేమో అన్నంత వేగంగా కొట్టుకుంది

ఇటీవల కూతురిలో రవంతైనా వుత్సాహం వుండడం లేదనీ, కాస్త చిక్కిందనీ కూడా గమనించింది ఇన్నాళ్ళూ గమనించనందుకు తనని తానే తిట్టుకుంది

దాయమ్మని పిల్చి తన అనుమానాన్ని చెప్పింది ఆమె మౌనం మరీకంగారు పెట్టింది మమతా దేవిని

దాయమ్మా? ఏం చేద్దాం? అంది ఒణుకుతున్న గొంతుతో దాయమ్మ ఆలోచనలో పడిపోయింది

అతన్నిక్కడ్నించి పంపేస్తే? ఆశగా అంది మమతాదేవి

ఏం చెప్పి? ఎదురు ప్రశ్న వేసింది దాయమ్మ

ఏదో ఒకటి చెప్పి ముందు అతన్ని పంపేసి తర్వాత విక్రమ్‌తో పెళ్ళికి ముహూర్తాలు పెట్టించ మంటాను

సరే ప్రయత్నించండి అంది దాయమ్మ భారంగా

ఆ ఆలోచన వచ్చాక మమతాదేవి మొహంలోకి కాస్త జీవం వచ్చినట్టయింది కానీ ఎందుకో దాయమ్మ మొహం వాడిపోయింది

విక్రమ్‌కి చందనకి పెళ్ళని వాళ్ళ చిన్నప్పుడే నిర్ణయించేశారు పెద్దలు అందుకే పెళ్ళి వంకతో సమస్యని తొలగించచ్చు అనుకుంది మమతాదేవి



మంజీరనాదం

ఆ రాత్రంతా రసన్ గురించి భర్తకి ఎలా చెప్పాలి ఏ వంకతో అతన్నక్కణ్ణుంచి పంపాలీ అని ఆలోచిస్తూనే వుంది

తెల్లవారింది చందన నిన్నటికన్నా కాస్త వుత్సాహంగా కనిపించింది మమతాదేవికి కారణం తెలియక కాస్త తికమకపడింది అయినా ఏం అడగలేదు

అనుకున్నట్టే ఆ సాయంత్రం కూతురు లేకుండా చూసి భర్త దగ్గరి కెళ్ళింది

రాజా పాంధూ ఒంటరిగా చదరంగం బల్లముందు కూర్చుని ఆడుకుంటున్నాడు

ప్రభువుల వారికి ప్రణామములు! అంది మమతాదేవి

ఓ! దేవివారా! రండి రండి కాసేపు చదరంగం ఆడుకుందాం! తీరిగ్గా వున్న రాజా ఆమెని చదరంగం ఆడ్డానికి ఆహ్వానించాడు

ఆయన భార్యని దేవివారనే అంటాడు

ఆమె మౌనంగా చదరంగం ముందుకి వచ్చింది

ఇద్దరూ చదరంగం ఆడుతూ కూర్చున్నారు

విషయం ఎలా చెప్పాలా? అన్న ఆలోచనలో పడిపోయింది మమతాదేవి

ఏమిటి దేవివారు పరధ్యానంగా ఉన్నారు? అన్నాడు రాజా నవ్వుతూ

ఆఁ? అఁహఁ! మరేం లేదు! కంగారుగా అందావిడ

లేదు ఏదో వుంది నాతో చదరంగం ఆడడానికే అన్నట్టు ఇంత తీరుబడిగా వచ్చినప్పుడే అనుకున్నాను ఏదో విషయం వుంది అని! చెప్పండి! అన్నాడు

అదే మన ఏదో చెప్పబోయి కూతురు రావడంతో టక్కున ఆపేసింది మమతాదేవి

చందన ఉత్సాహంగా వచ్చి గడపకవతలే ఆగిపోయింది అక్కడ తల్లి వుంటుందని ఆవిల్ల ఊహించలేదు

ఏమిటమ్మా? అక్కడే నిల్చుండి పోయావేం? రా! ఆప్యాయంగా అన్నాడు రాజా


చందన మెల్లిగా గదిలోకొచ్చింది

రాజా లేచి కూతుర్ని దగ్గరికి తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుంటూ–

ఏమిటి తల్లీ? ఏం కావాలి? అన్నాడు బుజ్జగిస్తున్నట్టు చందన సాధారణంగా తండ్రిగదిలోకి వెళ్ళదు అందుకే ఆయనకాస్త ఆశ్చర్యంగా వుంది మమతాదేవి కూడా కాస్త ఆశ్చర్యంగా చూసింది కూతురికేసి

చందన మాట్లాడలేదు

చెప్పమ్మా? ఏం కావాలి? సందేహిస్తున్న కూతుర్ని అనునయంగా



అడిగాడు తండ్రి

చందన తల్లికేసి ఓ సారి చూసింది భయంగా మమతాదేవి ముఖం చిట్లించింది

అది చూసిన రాజా పక్కున నవ్వాడు

పరవాలేదు! నీకేం కావాలో చెప్పు! నేనిస్తాను! మీ అమ్మేమీ కాదనదు!

నాకు నాకు

ఊఁ నీకు? నీకేంకావాలి?

నాకు చిత్రకళ నేర్చుకోవాలనుంది! గభాల్న అనేసింది చందన

తృళ్ళిపడింది మమతాదేవి

మళ్ళీ పక్కున నవ్వాడు రాజా

దీనికింత భయపడతావేం?

అమ్మ

దీనికి అమ్మ మాత్రం ఏమంటారు? నిజంగానే నువ్వు చిత్రకళ నేర్చుకుంటావా?

అవున్నాన్నా! నాకు చిత్రకళని అభ్యసించాలని చాలా రోజులుగా ఉంది ఉత్సాహంగా అంది చందన

ఓస్! దానికేముంది? వెంటనే నేర్చుకో! తేలిగ్గా అన్నాడు రాజా

ఏమండీ! కంగారుగా అంది భార్య

ఏమిటండీ? వింతగా చూశాడు రాజా

ఇంత పెద్దయ్యాక ఇప్పుడు నేర్చుకోవడం

విద్యకి వయసేమిటి దేవీ! అసలిన్నాళ్ళూ ఇంత మంచి ఆలోచన రాలేదేం అని బాధపడుతున్నాను మీరేం ఆలోచించకండి అన్నాడు రాజా

కానీ

ఇంకేం ఆలోచించకండి! అసలు ఇలాంటి ఆలోచన వచ్చిందంటే ఆనందించాలిగానీ బాధపడతారేమిటి – అయినా నాకు చిత్రకళంటే ఎంత ప్రాణమో మీకు తెలియదూ?

అది కాదండీ! చందన పెళ్ళీడు పిల్ల

పరవాలేదు పెళ్ళయ్యే వరకు నేర్చుకుంటుంది

ఎక్కడ? గుండెలు చేత్తో పట్టుకున్నట్టు అడిగింది మమతాదేవి

ఇంకా ఎక్కడో ఎందుకు? మన రసన్ దగ్గరే నేర్చుకుంటుంది ఓ! రసనంటే మన తోటలో వుండి చిత్రకళనొ అభ్యసించాడూ చూడు అతను మీకు చిత్రకళ మీద అభిరుచి లేదుగానీ దేశమంతా తెలుసు అతన్ని గురించి గర్వంగా అన్నాడు రాజా

ఆ రసన్ దగ్గరా? తేలిగ్గా అంది భార్య

అవును! అంతకన్న మంచి చిత్రకారుడు అంజనం వేసి చూసినా కనిపించడు! అందుకే అతని దగ్గరే నేర్పిద్దాం! తాపీగా అన్నాడు రాజా

ఆవిడ గుండెల్లో రాయి పడింది కూతురిమీద రవంత కోపం కూడా వచ్చిందామెకి –

అయినా ఎంత తెలివిగా ఆలోచించింది! అని ఆశ్చర్య పోయింది కూడా

ఏమిటి ఆలోచిస్తున్నారు? అన్నాడు రాజా

ఊఁహుఁ! మనది రాజకుటుంబం చందన పెళ్ళీడు పిల్ల! అలా పరాయివాడి దగ్గర


ఆమె మాట పూర్తి కాకుండానే తేలిగ్గా నవ్వేశాడు రాజా

అతను పరాయి వాడెలా అవుతాడు దేవీ? అతి చిన్న తనంలో మన దగ్గరి కొచ్చేశాడు మన చందనని ఎత్తుకు తిరిగాడు తోడపుట్టిన వాడిలా కథలూ కబుర్లూ చెప్పాడు విద్యాభ్యాసం పూర్తయినా తల్లిదండ్రులెంత బ్రతిమాలినా ఇంటికెళ్ళకుండా ఆ కుటీరమే రాజభవనంలా భావించి విశ్వాసానికి మారుపేరులా వుండే అతని దగ్గర నేర్చుకుంటే తప్పేముంది?

రాజు గొంతులో వచ్చి వెలక్కాయ పడ్డట్టయింది ఇటీవల ఆమె గమనిస్తూనే వుంది రసన్ కోసం కూతురు పడే ఆరాటం!

'ఇది భర్త అన్నట్టు మామూలు స్నేహమే అయితే పరవాలేదు కానీ మరోటీ మరోటీ అయితే? అమ్మో! ఇప్పుడు పరాయివాడు కాదు తోడబుట్టిన వాడిలాంటి వాడు అన్న భర్తే విషయం చూచాయగా విన్నా వెంటనే

ధర్మపథం — ప్రతీక్షణ



ప్రతీక్షణ అంటే ఎదురు చూడడం దీనిని నిరీక్షణ అనికూడా అంటారు కొన్ని సందర్భాలలో ప్రతీక్షణ ఎంతో అవసరం కొన్నిటి విషయంలో ఇది ఎంత మాత్రమూ పనికి రాదు

ఏదైనా పనిని ప్రారంభించినపుడు దానిలో ని బాగోగులను గ్రహించి, కొంత కాలం నిరీక్షించవలసి వుంటే తగిన సమయానికి ఎదురు చూడవతినే కాని త్వరపడకూడదు ఒక ప్రాంతాన్ని గూర్చి తీవ్రంగా అభిప్రాయభేదాలు అంకురించి, అవి తీవ్ర రూపాన్ని పొందినప్పుడు – తొందరపడి నిర్ణయం తీసుకుంటే దాని వల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడవచ్చు కొంత కాలం నిరీక్షించి, జరుపులు పెడుతూ వస్తే – ఆ తగాదాలు సమసిపోయి ప్రశాంతి ఏర్పడవచ్చు ఇట్టి విషయాలలో మొదట ఉన్న అభిప్రాయభేద తీవ్రత కొద్ది కాలానికి తగ్గిపోతుంది దీనికి ఆంధ్ర – తెలంగాణా సమస్యను ఉదాహరణంగా తీసుకోవచ్చును

ఈ ప్రతీక్షణ కొన్ని విషయాలలో పనికి రాదు. ప్రతీక్షణ వల్ల అనర్థం కలగవచ్చును 'నేడు చేయదలచిన పనిని రేపు చేయవచ్చు నని వాయిదా వెయ్యడం తగిన పద్ధతి కాదు "అనే హిత వాక్యం ఉండనే ఉన్నది జ్వరంతో బాధపడుతున్నప్పుడు తగ్గుతుందేమో, రెండు మూడు రోజులు చూచి, తగ్గకపోతే వైద్యుని వద్దకు వెళ్లవలెన' ని నిరీక్షిస్తే – ఆ జ్వరం తీవ్రమై, అపాయానికి కూడా దారి తీయవచ్చును

ఇతరులకు సహాయం చేయుటకు సంకల్పించిన వారు ఎదుటి వారి అభ్యర్థన కోసం ఎదురు చూడరు ప్రమాదవశాత్తు ఒక యింటికి నిప్పంటుకుని, అది అన్ని ఇళ్లకూ వ్యాపిస్తున్నప్పుడు – వారి పిలుపు కోసం ఎదురు చూడక సాహసించి, మంటలు ఆర్పుటకు తోడ్పడడం మానవ ధర్మం అభ్యర్థన కోసం ఎదురు చూస్తూ దూరంగా నిలిచి ఎవ్వరూ చూస్తూ ఊరికే నిలిచి ఉండరు

ఈ విధంగానే ఆర్థికంగానూ, ఇతర విషయంగానూ కష్టపడుతున్న వారికి – వారి నుండి అభ్యర్థనను ఆపేక్షించకుండానే తోడ్పడడం సహృదయుల లక్షణం

ప్రతీక్షణలో ఉచితానుచితాలను గమనించి ప్రవర్తించడం మంచిది

–బులుసు వేంకటరమణయ్య

వుండాలి. కాబోయే చక్రవర్తి అయి వుండాలి గంభీరంగా అన్నాడు పాంథూ

మమతాదేవి మొహం కాస్త శళ తప్పింది

ఒకవేళ మీ బావగారు అదే విక్రమ్ తండ్రి సామాన్యుడే అయుంటే?

నా కూతుర్నివ్వను!" స్థిరంగా వుంది అతని గొంతు తృళ్ళి పడింది మమతాదేవి

మీకు చందనంటే చాలా ప్రేమ కదూ? ఆమె గొంతు ఒణికింది

ప్రేమకాదు! ప్రాణం! నవ్వాడు పాంథూ

మరి అలాంటి కూతురు చక్రవర్తి కొడుకుని కాదని వేరే ఎవర్నయినా అంటే ఓ సామంత రాజు కొడుకుని ప్రేమిస్తే? తమాషాగా అన్నట్టు అంది మమతాదేవి

పక్కున నవ్వాడతను

వింతగా చూసిందామె

దేవీ! యువరాణి శరీరంలో ప్రవహించేది నా రక్తమే! నా మనస్తత్వమే నా కూతురిదీను! నా కూతురు చక్రవర్తి కుమారుణ్ని తప్ప కన్నెత్తి కూడా చూడదు గర్వంగా అన్నాడు రాజాపాంథూ

ఒకవేళ మీ మాట కాదని

'ఏవిఁటి మీ మాటల్లో ఏదో అపశకునం గోచరిస్తోంది నవ్వుతున్న అతని పెదవులు ముడుచుకున్నాయి అనుమానం అతని కళ్ళలో స్పష్టంగా కనిపిస్తోంది

ఛ! ఛ! అపశకునం కాదు వూరికే మీ మనసు తెలుసుకుందామని కంగారు పడిపోయింది మమతాదేవి

మీకేమైనా యువరాణి మీద అపనమ్మకమా?

నయం! అదేం లేదు ప్రభూ! మీ పంతం, మీ ఆశయం కూతురి విషయంలో ఎంత వరకు వుపయోగిస్తాయో చూద్దామని అడిగాను నవ్వేసిందామె

అయితే విను కూతురే కాదు! ఆ దేవుడే వచ్చి మీ అమ్మాయిని సామాన్యుడికివ్వు అని చెప్పినా నేను ఒప్పుకోను అన్నాడతను గంబీరంగా

మమతాదేవి మొహం కళావిహీనమైపోయింది

అనుమానం తీరిందా! నవ్వుతూ అడిగాడు పాంథూ

ఆ! తీరింది! బలవంతంగా నవ్వింది మమతాదేవి

ఇలాంటి అనుమానాలు ఇంకెప్పుడూ రానీకండి! చందన నా కూతురు! నా మాటల్ని నా సాంప్రదాయాల్ని ఏ నాడూ శించ పరచదు! అప్రయత్నంగా అతని చెయ్యి మీసం మీదికెళ్ళింది

నాక్కావల్సింది కూడా అదే! గొణిగిందామె

రేపు మన రాజ పురోహితులే వారిక్కబురు చేస్తాను అమ్మాయి జాతకం, అబ్బాయి జాతకం చూసి లగ్నం నిర్ణయిస్తారు ఈ లోగా మనం ఓ మంచి రోజు చూసుకొని మా బావగారింటి కెళ్ళి సాంప్రదాయంగా అడుగుదాం లగ్నం సంగతి అన్నాడు రాజా పాంథూ

భగవాన్ అంతా సవ్యంగా జరిగేలా చూడు! అనుకుంది మనసులో


(ఇంకా ఉంది)

మహిళా పాఠకుల శీర్షిక!

ఈకాలం పెళ్లిళ్లు

"మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అంటారు అంటే పెళ్ళిళ్ళు స్వర్గంలో నిర్ణయింపబడ తాయని భారతీయ సంస్కృతిలో వివాహానికి ఎంతో ప్రాముఖ్యత, పవిత్రత ఉన్నాయి వివాహమనేది స్త్రీకి సాంఘిక బద్రతను కల్పిస్తుంది పురుషుడికి బాధ్యతను ఏర్పరుస్తుంది వివాహమనేది స్త్రీ, పురుషులకు జీవితంలో పరిపూర్ణత్వా-న్నిస్తుంది మారుతున్న సమాజంతో పాటు జరిగే పెళ్లిళ్లలో కూడా అభిలషణీయమైన మార్పు లొచ్చాయి గతంలో పెళ్లిళ్ళు ఐదు రోజులూ కొంత మంది మూడు రోజులూ జరిపించే వారు అంతేగాకుండా పూర్వం పెళ్లిళ్ళు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉండేవి కాని నేడు పట్టణాలతో బాటు పల్లెల్లో కూడా ఒక రోజు పెళ్లిళ్లనే జరిపిస్తున్నారు చాలా మంది విద్యావంతులైన యువతీ, యువకులు పెళ్లి పేరుతో ఆడంబరాలకి డబ్బుని వృధా చేయకుండా రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుంటున్నారు ఒకప్పటి బాల్య వివాహాలు, కన్యాశుల్కం అనేవి చాలా వరకు అంతరించి పోయి వాటిస్థానే వరకట్నం వచ్చింది

పెళ్లిళ్ళు జరిపించే విధానంలో మార్పులు వచ్చినా కట్న కానుకల పట్ల పెద్దల వైఖరిలో మాత్రం మార్పు రాలేదు వివాహాల విషయంలో నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వరకట్నం లెనిన్ కాబోలు- ప్రపంచంలో శ్రామిక వర్గం కన్నా అతి దారుణంగా దోచుకోబడు తున్నది స్త్రీ జాతే అంటారు అవి అక్షరాలా నిజమని పిస్తుంది కట్న కానుకలు ఇవ్వలేని కారణంగా ఎంతో మంది యువతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కట్నాల గురించి వేధించి కోడళ్లను



మధురమైన దివ్యానుభూతి!

కిరోసిన్ పోసి తగులబెట్టే భర్తల అత్తల అమానుష చర్యలు వార్తలుగా మనం ప్రతి రోజూ దిన పత్రికలలో చూస్తున్నాం ఈ పాశవిక అమానుష చర్యలతో స్త్రీలే భాగస్తులు కావడం ఆడదానికి ఆడదే శత్రువు అన్న నానుడిని నిజం చేస్తున్నాయి ఒక యువ కవి గారు పేర్కొన్నట్లు కన్యగా నిరసించి తల్లిగా దూషించి అత్తగా ఆశిస్తోంది ఆడది వరకట్నాన్ని వరకట్నం తీసుకోవడం చట్టరీత్యానేరం అయినప్పటికీ, ఇలాంటి నేరాలకు కఠినమైన శిక్షలు అమలు చేయక పోవడం వల్ల ఈ నేరాలు నానాటికీ పెరుగు తున్నాయి చట్టాలు శాసనాల కంటె ఈ సమాజంలో వ్యక్తుల దృక్పథంలో సామాజిక పరమైన మార్పు రావాలి అనాడే ఇవి కొంత వరకూ తగ్గుతాయి

నేడు కులాంతర వివాహాలు చేసుకున్న స్త్రీ, పురుషులు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటున్నారు కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సరియైన ప్రోత్సాహం లభించడం లేదు ఈ రకమైన వివాహాలు చేసుకున్న స్త్రీ పురుష లిరువురిలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం నెరవేరడం లేదు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలు ఏ కులానికి చెందుతారనే వివాదం తలెత్తినపుడు వారికి పుట్టిన పిల్లలకు తండ్రి కులమే వర్తిస్తుందని ఇటీవల ఒక కేంద్ర మంత్రి ఇచ్చిన వివరణ పత్రికలలో ప్రచురించ బడింది తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నపుడు కుల వ్యవస్థను నిర్మూలించాలనే సదాశయంతో, ఈ రకమైన వివాహాలు చేసుకుంటున్న వారి ఆశయం ఎక్కడ నెరవేరినట్లు?

ఈ నాడు భర్త సంపాదనకు చేదోడు వాదోడుగా ఉంటుందనే ఉద్దేశ్యంతో భార్యలు కూడా ఉద్యోగం చేసి సంపాదిస్తున్నారు ఆర్థిక పరమైన ఇబ్బందుల వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో చాలా మంది స్త్రీలు ఉద్యోగాలు చేస్తున్నారు ఉద్యోగస్తులైన భార్యా భర్తలు తమ పిల్లల సంరక్షణ చదువుల విషయంలో



శ్రద్ధ వహించలేక పోతున్నారు తప్పనిసరి పరిస్థితులలో బేబీకేర్ సెంటర్లలో పిల్లల్ని అప్పగించి ఉద్యోగాలు చేస్తున్నారు నేటి సగటు భారత స్త్రీ అటు ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించలేక ఇటు సంసారాన్ని చక్క దిద్దుకోలేక సతమత మవుతోంది

నేటి సినిమాలలో స్త్రీని చాలా నీచంగా చిత్రీకరిస్తున్నారు చాలా సినిమాలు స్త్రీల ప్రతిష్టను దిగజార్చేవిగా ఉన్నాయి స్త్రీ అందచందాల్ని అన్ని కోణాల్నుంచీ ఎక్స్ప్లాయిట్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు ఒక భర్తకు ఇద్దరు భార్యలున్న కథలు సినిమాలుగా వచ్చి ప్రజాదరణ పొందు తున్నాయి భార్యా బిడ్డలున్న హీరోగారు, ఓ కన్నె పిల్లతో ప్రేమాయణం సాగించడం ఆ విషయం మొదటి భార్యకు తెలిసి విడిపోవడం తప్పనిసరి పరిస్థితులలో ఆమెకు చేయి అందించానని హీరోగారు మొదటి భార్య దగ్గర పశ్చాత్తాప పడడంతో ఇద్దరు భార్యల భర్తగా కథ సుఖాంతమవడం ఇలాంటి చెత్త సినిమాలు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయి ఏది ఏమైనా ప్రతి మనిషి జీవితంలోనూ పెళ్ళి అనేది అతి ముఖ్యమైన మలుపు స్త్రీ పురుషుల జీవితాలలో అది ఒక మధురమైన దివ్యానుభూతి నూరేళ్ళ పంటగా నిలిచే పవిత్ర బంధం

శ్రీమతి పి ఎమ్ పి జ్యోతి,
విశాఖపట్నం

★ ★ ★

మారుతున్న సామాజిక పరిస్థితులు

సామాజిక పరిస్థితులు అతి వేగంగా మారుతున్నా యన్నది నిర్వివాదాంశం వాటి కనుగుణంగా మనం మారుతున్నామా? అనేది ప్రతి ఒక్కరు ఆలోచించ వలసిన అంశం ఏ విషయంలో మారినా మారక పోయినా వివాహ వ్యవస్థలో మాత్రం ఎక్కడ వున్నావు కంబళీ అంటే వేసిన చోటే అన్నట్లున్నాం

గ్రహాంతరవాసుల కోసం శోధిస్తున్న ఈ కాలంలో కూడా పెళ్లి మాటెత్తేసరికి వచ్చే ప్రశ్న లేమిటి? కుల మేమిటి? గోత్ర మేమిటి? జాతకాలు కలుస్తున్నాయా? కట్నం ఎంత? లాంచనాలు ఏమిస్తున్నారు? పెళ్ళి ఎంత గొప్పగా జరిపిస్తారు? ఇవే కదా? ఇది మనం ఎంతో సిగ్గుపడాల్సిన విషయం అతి ముఖ్యమైన విషయాలను వదిలేసి అనవసర విషయాలకు ప్రాముఖ్యత నివ్వటానికి అలవాటు పడిపోయాం మనం ఏమిటా అతి ముఖ్యమైన విషయాలు?

మొదటిది! ఆరోగ్యపరమైన వివరాలు కనుక్కోవటం. ఈ రోజుల్లో నాగరికత, శాస్త్ర విజ్ఞానాలతో సమంగా రోగాలు కూడా దిన దిన ప్రవర్థమాన మవుతున్న విషయం మన కందరికీ తెలుసు అంచేత సంబంధం గురించి విచారించేటపుడు ఆ కుటుంబంలో వంశ పారంపర్యమైన రోగా లున్నాయా? అబ్బాయికి దీర్ఘ వ్యాధు లేమీ లేవు కదా!

ఇద్దరి "ఆర్‌హెచ్" గ్రూపులు కలుస్తున్నాయా లేదా మొదలైన విషయాలు విచారించాలి లేకపోతే గర్భిణీలు నిలవక పోవటం, నిలిచినా పిల్లలు అవకరాలతో పుట్టటం వంటి అనర్థాలు జరుగుతాయి

రెండవది రేడియో టి వి పేపర్లు పత్రికలు మొదలైనవి ఈ రోజుల్లో మారుమూల పల్లెలకు కూడా చేరుకుంటున్నాయి వీటి మూలంగా ఆలోచనా పరిధి విస్తరించి ప్రతి వాళ్ళు తనదంటూ ఒక వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటున్నారు వ్యక్తిత్వాలు కలవని దంపతుల జీవనం దుర్భరంగా వుంటుంది అంచేత వధువు లేదా వరుని స్వభావం గురించి వాకబు చేయటం ఎంతైనా అవసరం. పిల్లని వుమ్మడి కుటుంబంలోకి ఇవ్వవలసి వస్తే కుటుంబ సభ్యులందరి గురించి కూడా కనుక్కోవటం ముఖ్యం. ఇది కనుక్కోకుండా పెళ్ళి అయిందే



చాలన్నట్టుగా చేసి, ఆపైన, మా పిల్లని రాచి రంపాన పెడుతున్నారు కాల్చి చంపారు అని రోధించటం చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందమవుతుంది

మూడవది కులగోత్రాల పట్టింపులు ఆడ పిల్లలకు పెళ్ళి చేయటం గగన కుసుమంగా వుంది అని వాపోతూనే, మన కులం కాదు అంటూ సంబంధాలను తిరగ్గొట్టే తల్లి తండ్రులను చూశాను తమంతట తాము చేయకపోతే పోనీ ప్రేమ కులాంతర వివాహాలు చేసుకోబోతున్న పిల్లలను కేవలం కుల పట్టింపులతో వారించి వేధించి చివరకు వారి ఆత్మ హత్యకు కారణ మవుతున్న పెద్దలు కోకొల్లలు ఈ మూర్ఖత్వాన్ని వదల్చుకుంటే అందరకు సుఖంగా వుంటుంది

చివరగా! రోజులు నానాటికి గట్టిగా మారుతున్నాయి ధరలు చుక్కల్నంటుతున్నాయి ఇలాంటి రోజుల్లో కూడా ఊళ్ళో వాళ్ళ క్షణికమైన మెప్పుకోసం వేలకు వేలు రెండు గంటల వివాహం కోసం ఖర్చు పెట్టటం ఏమంత సమంజసం? సత్తా లేనివాళ్ళు అప్పులు చేసి ఆర్థికంగా మానసికంగా శిథిలం కావటం మానుకోవాలి సత్తా వున్న వాళ్ళు ఆ డబ్బును నూతన వధూవరుల కోసం కొత్త సంసారాలకు కావలసిన వస్తువులు సమకూర్చుకో గల్గుతారు

పరిస్థితులను బట్టి పెద్ద వాళ్ళు చిన్న వాళ్ళు కూడా ప్రవృత్తులను, దృక్పథాలను మార్చుకో గల్గితే వివాహాలు చేయటం తేలికే కాకుండా, ఆ వివాహాలు విజయవంత మవుతాయి

– రాజ్యలక్ష్మి కొలాస్కర్,
పూనా, (మహారాష్ట్ర)

* * *

స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి!

"పెళ్ళంటే నూరేళ్ళ పంట" అన్నారు పెద్దలు. కానీ నూర్రోజుల పంటైనా కావడంలేదు ఈకాలం పెళ్ళిళ్ళు. పెళ్ళి – రెండు మనసుల కలయిక, రెండుహృదయాల స్పందన. జీవితమంతా ఒకరి కొకరు జీవిస్తున్నామనే భావన రావాలి. పెళ్ళి స్త్రీ, పురుషుల జీవితాలలో ఒక మధురమైన భావన, ముఖ్యమైన మలుపు. అంతేకాని ఈ పెళ్ళే జీవితానికి శాపంగా మారకూడదు. మరి నేటి పెళ్ళిళ్ళో ? పెళ్ళి చూపుల నుండీ మొదలన్నమాట ఆడపిల్లకు కష్టాలు చాలామంది ఉద్యోగినులు కోరి బాధలను వరించడం యిష్టంలేక కట్నం యివ్వలేక పెళ్ళి అనే సాలిగూడులోకి పోలేక అలాగే వుండిపోవాలనే నిర్ణయానికి వచ్చేస్తున్నారు (నేనుకూడా)

పెళ్ళిపై ప్రతి యువతీ, యువకుడు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి ఆదర్శం అలవరచుకోవాలి ఖచ్చితమైన అభిప్రాయాలుండాలి చదువు తరువాత యువతులైనా, యువకులైనా ఆర్థికంగా స్థిరపడాలి సాధ్యమైనంతటి వరకూ కట్నం యివ్వకుండా పెళ్ళి చేసుకోడానికి ప్రయత్నించాలి ప్రతి ఆడపిల్లా పెళ్ళి అనగానే కలల్లో విహరించడం అనుకోకూడదు 'పెళ్ళి' జీవితం కాదు పెళ్ళి జీవితంలో ఒక భాగం మాత్రమే! కట్నం యిచ్చి చేసుకోకూడదని ప్రతి యువతి, కట్నం



తీసుకొని చేసుకోకూడదని ప్రతియువకుడూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నపుడే కట్నం సమస్యకు పరిష్కారం. యిందుకు యువతీ యువకులే ముందుకు రావాలి

పైవిధంగా అమలు జరపాలన్నా ఆర్థికంగా స్థిరపడాలి. ఆర్థికంగా స్థిరపడేంతటి వరకూ పెళ్ళి మాట తలపెట్టకూడదు కానీ ఎంత పెద్ద చదువులు చదువుకున్నా విదేశాలలో వున్నా పెళ్ళిమాట అనగానే కట్నం తీసుకోవడం అమ్మా నాన్న



నిర్ణయించగానే తలలూపేయిడం, వ్యక్తిత్వం లేకపోవడం, యిలా జరుగుతున్నది నేటి యువకులు చాలావరకూ అమ్మాయి నచ్చకపోయినా (కట్నం నచ్చిందిగా) పెళ్ళిచేసుకోవడం, పెళ్ళయ్యాక ప్రేమకోసం యింకొకమ్మాయి వెంటపడటం (ఇప్పుడు చాలా ధైర్యం) ఆ పెళ్ళాం ఎటూ వాడిని వదలదుకనుక, సంఘం ఒప్పుకోదు అనే ధైర్యం మగాడు కనుక ఎంతమంది ఆడపిల్లల్తోనైనా తిరగొచ్చు నేను మగాణ్ణి ఏమైనా చేస్తాను నీవు నోరెత్తకూడదని ఫోజులుకొట్టడమూ జరుగుతున్నది

డబ్బున్న చదువుకుని ఉద్యోగం చేస్తున్న అమ్మాయి అయితే ఎదురిస్తుంది విడిపోతుంది కానీ ఏవీ లేని అమ్మాయి అయితే పడివుంటుంది సహించకుంటే ఆత్మహత్యే శరణ్యం యిదీ ఈ కాలం పెళ్ళిళ్ళు

కావున ఆడపిల్లకు చిన్నతనం నుండే ధైర్యం. స్వతంత్రంగా బ్రతికే ఆత్మస్థైర్యం విద్య, ఆర్థిక సమానత్వం వుండేలా పెంచాలి ఆర్థికంగా నిలద్రొక్కుకోడానికి పెద్దల చేయూత ఎంతైనా అవసరం ఈ అంశాలపై తల్లి తండ్రులు పెంపకంలో నే జాగ్రత్తలు తీసుకోవాలి తరువాత పెళ్ళి గురించి ఆలోచించాలి

కట్నం సమస్యే ఆడపిల్లల కన్నీటిగాథలకు ఆత్మహత్యలకు యింకా అనేకరకములైన చావులకు నిలయం కాకుండా ప్రతి యువతీ జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలి ఈకాలం పెళ్ళిళ్ళ గురించి తీసుకుంటే మనం రోజూ చూస్తున్న చావులు అభివృద్ధి చెందడానికి మనమే కారణాలౌతాము కాబట్టి పెళ్ళి నూరేళ్ళ తంటా కాకుండా చూసుకోవాలి బి స్వర్ణకుమారి,
చిత్తూరు ◘

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఈ కాలం పెళ్ళిళ్ళు

పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

పిన్ కోడ్

సస్పెన్స్!

ఇచ్ఛాపురపు రామచంద్రం

రెండో అంతస్తు- సిటేట్‌లో కూర్చుని- సీరియస్‌గా హారర్ నవల చదువుతున్న పారక్-

ఒక్కసారి చాలా త్రుళ్ళిపడ్డాడు- చిన్న శబ్దానికే

కుర్చీలోంచి- రెయిలింగ్ మీదకి వొంగి- కిందకి చూశాడు

ఒక కుక్క- పరుగెడుతూ

ఒక మనిషి తొందరగా నడుస్తూ

ఆ కుక్క- బక్క చిక్కి ఉంది ఆ మనిషి- ఎండి- ఎముకల పోగులా ఉన్నాడు

అది- ఊరకుక్క వాడు- బిచ్చగాడు అని తొందరగానే కనిపెట్టేశాడు పారక్ అంతే కాదు అక్కడేదో జరగబోతూందనీ యిట్టే పసి గట్టేసిందతని డిటెక్టివ్ మెదడు

పరుగు పందెంలో సమానంగా వొచ్చిన వారిలాగ- కుక్కా మనిషీ ఒక్క క్షణంలోనే- మునిసిపాలిటీ డస్ట్ బిన్‌ని చేరుకున్నారు

ఛీ అన్నాడు వాడు కుక్కని చూస్తూ

బౌ" అందది- మనిషిని గమనిస్తూ

అది పళ్ళు బయట పెట్టింది వికృతంగా కరుస్తా జాగ్రత్తంటున్నట్టు వాడు - కర్ర ఎత్తాడు బాదుతా జాగ్రత్తంటున్నట్టు

అది- వాడిని- అడుగు ముందుకు వేయనీయడంలేదు

వాడు- దానిని అడ్డుతున్నాడు డస్ట్ బిన్ వేపు వెళ్ళనివ్వకుండా

బౌ బౌ అని తిట్లకు లంకించుకుంది గజ్జి కుక్క

నీ యమ్మ నీ యాలి బూతులకి తగులు కున్నాడు కుష్ఠు ముష్టాడు కుక్కకి మనిషికీ మధ్య పోరాటం మొదలయింది కుక్కా మనిషీ ఫైటింగ్!

పారక్‌కి- చిన్నతనపు జ్ఞాపకం మెదిలింది మెదడులో

రోడ్ను ప్రక్కన గారడీలంటే- వెర్రెత్తి పోయేవాడు గారడీ చివర- పామూ ముంగిసల పోరాటం పెడతానని ఊరించేవాడు గారడీవాడు తను ఎన్నో గారడీలు చూశాడు కాని- ఏ గారడివాడూ ఎప్పుడూ పామూ- ముంగిసల పోరాటం పెట్టనే లేదు ఒక్కడు ఒక్కసారి కూడా

ఈ మనిషి కుక్కల ఫైటింగూ బానే ఉంది కొంచెం థ్రిల్లింగ్‌గానే ఉంది ఈ మాత్రపు సజీవ పోరాటం మాత్రం ఎందరు చూడగలరు?

పోట్లాట- ఉధృతమయినట్టుంది

కుక్క- మనిషిని అక్కడి నుండి తరిమి కొట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తూంది వాడి కాలి పిక్క అంకించుకుని అక్కడ లేని కండను పీకెయ్యాలని కోరలు బయటపెట్టి వాడి వేపుకు ఎగురుతోంది

మనిషి కూడా ఊరుకోడం లేదు బక్కగా ఉన్నా బింకంగానే పౌరుషంగానే దాని నెదుర్కొంటున్నాడు కర్రతో అదిలిస్తున్నాడు కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు

దెబ్బలాడుతున్న- కుక్క ముఖం- పరమ అసహ్యంగా ఉంది

కాట్లాడుతున్న- మనిషి మొహం- అతి వికృతంగా ఉంది

అది- వాడికి లొంగడంలేదు వాడు దానికి జడవడంలేదు

అసలీ పోట్లాట- దేనికో?- సూదుల్లాంటి కళ్ళతో పరిశోధించాడు పారక్ కనుక్కున్నాడు క్షణంలో డస్ట్ బిన్‌లో ఎంగిలాకులో కొంచెం మాంసం ముక్కలూ ఎక్కువ బొమికెలూ! ఐతేనేం

ఆ కుక్క ఆకలికాపాటి చాలు ఆ మనిషి ఆకలిని కొన్ని గంటలపాటు వాయిదా వేసి- ప్రాణాలు నిలబెట్టడానికి- అది చాలు ఆమాత్రం తిండి చాలు

ఈ పోరాటం- భూమికోసం కాదు ఓట్ల కోసం కాదు నోట్ల కోసం కాదు హీరోయిన్ కోసం కాదు అన్నం కోసం ఆకలి కోసం కడుపు నింపే ఒక కబళం కోసం! అందుచేత యిది కచ్చితంగా టెరిబుల్‌గా సీరియస్‌గా హారిఫయింగ్‌గా

ముదురుతూంది కుక్కా మనుషుల ఆకలి పోరాటం

డస్ట్ బిన్ దగ్గర గోల ఎక్కువయిపోతూంది అక్కడ చిన్న రణరంగంలాగే ఉంది కుక్క- ప్రాణాలకు తెగించి పోరాడుతోంది

మనిషి కూడా తక్కువేమీ తినడంలేదు మొండిగా ఎదుర్కొంటున్నాడు

డస్ట్ బిన్ అనుకున్న గోడ మీద తాటికాయలంత ప్రమాణంలో పౌరుషాన్ని రేకెత్తిస్తున్నట్టు రక్తాక్షరాలు

తిండి లేక చావడం కంటె తుపాకి దెబ్బకి మరణించడం మేలు అదేమో కాని- ఆకలికి అంతమవడం కంటె శునకం చేతిలో (?) శ్వాస వొదలడమే నయమని ఆ మనిషి కడుపు కాలి చావడం కంటె కర్ర దెబ్బకి కన్ను మూయడం మేలు- అని ఆ కుక్కా తీవ్రంగానూ ధృఢంగానూ నిశ్చయించేసుకున్నట్టుంది

పోరాటం జీవన పోరాటం ఆకలి పోరాటం ఉధృతమయింది కుక్క- మనిషిని కరిచేసింది పీకేసింది

మనిషి- కుక్కని బాదేశాడు మోదేశాడు

రక్తాలు కారుతూ మనిషి కాలు వేలాడుతూ కుక్క

ఆ రెండు జీవులనీ బద్ధ శత్రువులనిలాగ చేసి- ప్రాణాలకు తెగించి పోరాడేలా వొదిలి నవ్వుతున్న- మాంసపు, ఎముకల ఎంగిలాకు!

అమ్మా! అబ్బా రక్తాలు కారుతున్న ముష్టివాడు

కుయ్యో కుయ్యో కాలు విరిగిన గజ్జి కుక్క

ఏడుస్తూనే ఉన్నాడు బిచ్చగాడు రోదిస్తూనే ఉంది గజ్జి కుక్క అయినా- ఆ క్షతగాత్ర కుష్ఠువాడూ కాలు విరిగిన కుంటి కుక్కా- కయ్యం ఆపలేదు కబళం కోసం కయ్యం- మరింత తీవ్రమవుతోంది బ్రతికి యుండిన సుఖములు బడయవచ్చు- ననుకోడం లేదా యిద్దరిలో వొక్కరూ బతకడం కోసం- చచ్చయినా గెలవాలను కుంటున్నాయా రెండు జీవులూ

బక్కవానికి కోపమెక్కువన్నట్టు గాయపడిన మనిషి- మరీ చెలరేగుతున్నాడు కుక్క మీద దెబ్బతిన్న కుక్క- మరింత పౌరుషంగా వాడి మీద పడుతోంది పోరాటం బీకరతరమై-

ఎంత థ్రిల్లింగ్‌గా ఉంది అనుకుంటున్నాడు పారక్ మనసులో ఏడుస్తూనే ఓపిక లేకపోయినా దెబ్బలాడుతున్నాడు మనిషి సర్వవిదాలా ఆక్రందిస్తూనే శక్తి లేకపోయినా పోరాడుతోంది కుక్క శాయశక్తులా చూడబోతే ఏ ఒక్కరూ తగ్గేటట్టు లేరు తోక ముడిచేటట్టు లేరు విరోధిస్తూ నిరోదిస్తూ ప్రాణాలకు తెగించిన పోరాటం సలుపుతూ

ఎవరు గెలుస్తారో అనూహ్యంగా ఉంది ఓడినవాళ్ళు- చచ్చారన్న మాటే * పగతో పౌరుషంతో కసితో జరుగుతూంది దెబ్బలాట ఇద్దరిలోనూ ఎదుటి వారిని చంపి తీరాలన్నంత ద్వేషం పట్టుదల

పగబట్టిన పామౌతూంది కుక్క కసి పూనిన తోడేలౌతున్నాడు మనిషి

రక్తపాతం జరుగుతూనే ఉందిప్పటికీ ఒక శవం తథ్యం చెప్పకనే చెబుతూందది వారి మధ్య యుద్ధం జరుగుతున్న తీరు

కుక్క మనిషిని చంపేస్తుందా? మనిషి- కుక్కను చంపుతాడా?

కుక్క మనిషిని చంపితే బాగుంటుంది సెన్సేషనల్ న్యూస్ పేపర్లో పడుతుంది మనిషి కుక్కని చంపితే ప్చ్ థ్రిల్లేమీ ఉండదు నోవెల్టీ ఉండదు న్యూస్‌లో

ఫైటింగ్ బలే హారిబుల్‌గా జరుగుతూంది ముదిరిపోతూంది క్షణక్షణమూ ఇంక కొంచెం నిముషాలు కచ్చితంగా- కుక్కో మనిషో ఒకరే మిగులుతారు రెప్పవేయకుండా ఊపిరి బిగబట్టి చూస్తున్నాడు పారక్

ఏమిటండీ దీక్షగా చూస్తున్నారు వెనుక నుంచి శ్రీమతి- కాళింది

డిస్టర్బ్ చేయకు అటు చూడు బలే ఫైటింగ్ సీన్ పావు గంట కిందట ఎవరో ఆ డస్ట్ బిన్‌లోకి- మిగిలిన మాంసం ముక్కలూ ఎముకలూ పొట్లాం కట్టిన ఎంగిలాకు విసిరారు దానికోసం ఓ ముష్టివాడూ, కుక్కా అదే పనిగా ప్రాణాలకు తెగించి పోరాడుకుంటున్నారు చూడు చూడు ఎంత థ్రిల్లింగ్‌గా ఉందో! మనిషి గెలుస్తాడో కుక్క గెలుస్తుందో సస్పెన్స్

మీరు అర్జంటుగా మేడ దిగి ఆ ముష్టివాడినీ కుక్కనీ దూరంగా తరమండి వొణుకిపోతూంది కాళింది– ఆ దృశ్యం చూస్తూ

ఏం? వొద్దు ఫైటింగ్ చాలా బాగుంది థ్రిల్లింగ్‌గా

అది కాదు ఆ మాంసం ముక్కలు ఎముకలు ఎంగిలాకు నేను విసిరినదే

ఎవరు విసిరారన్నది అనవసరం: ఆ ఎంగిలాకు మంచి సీను సృష్టించింది

అది కాదండీ అది విషాహారం! ఎలుకలు న్యూసెన్స్ చేస్తున్నాయని మందు కలిపి పెట్టాను మళ్ళీ అంతలోనే మనసు మారిపోయి పాపమని– విసిరేశాను చేతులు రాక చంపడానికి చేతులు రాక అయ్యో! తొందరగా కిందకి వెళ్ళండి వాళ్ళని తరిమెయ్యండి

ఆ! అది విషాహారమా? బలే! ఐరనీ ఆఫ్ ఫేట్ అంటే యిదే కాబోలు ఎంత విచిత్రం! ఆ రెండు జీవులూ యింత సేపూ జరుపుతున్నది ఆకలి పోరాటమూ, జీవన పోరాటమూ అనుకున్నాను నేనూ వాటిలాగే కాని– అది మృత్యు పోరాటం! మృత్యువు కోసం పోరాటం! తమాషా చూడు ఆ మనిషీ కుక్కా ఎలా పోట్లాడుకుంటున్నారో గెలిస్తే తను విషాహారం తిని చావవలసి వస్తుందని తెలియదు! అదే మిస్టరీ ఏంత చూశావా! కుక్కా, మనిషీ– ఓడిపోయినా చస్తారు గెలిచినా చస్తారు ఓడినవాడు కోర్టులోనూ గెలిచినవాడు కోర్టు బయటా ఏడ్చినట్లు పోరాటంలో ఓటమిలో ఒకరు చస్తే గెలుపులో విషాహారం తిని రెండవ జీవి. రెండు మరణాలకీ మధ్య స్వల్ప వ్యవధి మాత్రమే ఓహ్!' అతని కళ్ళల్లో మెరుపు

'అదంతా తరువాత అర్జంటుగా వెళ్ళండి కుక్కనీ, మనిషినీ తరిమెయ్యండి


కలతబారిన మనసుతో కన్నీళ్ళతో వేడుకుంది కాళింది

నో! ఉండు సస్పెన్స్‌ని చంపెయ్యకు ఇంక




కొంచెం నిముషాలు మాత్రమే ఎవరు గెలుస్తారో తేలిపోతుంది ఎవరు పోరాటంలో చస్తారు ఎవరు విషాహారంతో చస్తారు అనేదే సస్పెన్స్

అతనామెకు మనిషిలా కనిపించటం లేదు. 'హారర్ థ్రిల్ సస్పెన్స్‌లతో మనసు పూర్తిగా కలుషితమయిపోయిన రాక్షసుడిలా కనిపిస్తుంటే- చూడలేక తనే కిందికి పరుగెత్తింది తడబడుతూ . □



నిత్య నూతన సీరియల్



(గత సంచిక తరువాయి)

ఊరిలో సగము నిద్ర మేల్కొను వరకు ప్రొద్దు వాటారినది అప్పుడు పెద్ద కుస్తీ ఒక వైపున ఇషాకు మరొకడు పూజారి ఇషాకు పేరు మోసినవాడు మహమ్మదీయుడు మనిసి పెద్ద పులివలె ఉండును పూజారి పొట్టివాడు పోత పోసిన ఇనుపవిగ్రహము అరగంటసేపు పోరాడిరి పూజారి ఇషాకు చుట్టును గిరికీలు కొట్టును చేతికి చేయి అందించును మరల విదల్చి దూరము పోవును నాలుగుసార్లిట్లు చేసి ఐదవసారి మెడమీద చేయి వేయును 'తలకు తలానించి ఇషాకు గుండెమీద చేయి వైచి, ఇతనిని దూరమునకు త్రోసి మరల తాను వెనుకకు పోవును ఇషాకునకు కోపము వచ్చెను అరే సువర్, మై భైర్ తాహు, తు ఆవో అని కూర్చుండెను వచ్చి పూజారిని పట్టుకొమ్మనును పూజారి ఉఠోరే! ఉఠో! అని తిరస్కరించును ప్రేక్షకులు ప్రాణములు విసిగినవి పూజారి 'చేతనైనచో నీవే వచ్చి పట్టుకొనుము అనును కలియబడినచో గొప్ప వస్తాదు కనుక ఇషాకు కొట్టునేమో తెలియదు శరీర బలమునందు పూజారి తక్కువవాడు కాదు కావున అతని నే పేచీకిని లొంగదీయలేక పోయెను ప్రొద్దు క్రుంకిన తరువాత గెలిచిన వారికీయదగిన నూటపదార్లు కేశవరావు గారు చెరి ఏబది ఎనిమిదియు ఇచ్చిరి రాత్రికి జగ్గరాజుగారు దమయంతి వేషము వేసిరి అప్పటికే అయన పెద్దవాడయ్యెను నలుబదేండ్లు దాటిన అయన వేషము, కొంచెము స్థూలకాయుడగుటచే ముదిరినట్లుండెను అతని యొద్దిక నిలుచుండుట వినయము, ఔచిత్యమునే క్రుమ్మరించెను రస దృష్టి లేక రంగము మీద పరవళ్లు త్రొక్కు రాలుగాయల వలె కాక అతని ఆంగికము బావమున కొదిగియుండెను పంచనళీ భ్రాంతి బారతి చేత పరిహరింపబడి నంతనే అతని మొగమున ఒక విచిత్ర భావము కనపడెను అభినయ మనునది దివ్యమైన గుణము రంగారోహణము చేయు ప్రతి వానికి అది చేతకాదు కోపమో ప్రసన్నతయో ఆనందమో, ఈర్ష్యయో ఏదో ఒక భావమునే విస్పష్టముగా మొగము నందుకనబరుచుట యే దుర్ఘటమైన కార్యము రెండు మూడు భావములు సమ్మిశ్రితములు చేసి ఒకసారిగా వానిని కనపరుచుట దేవతా సాధ్యమైన విషయము భారతి తనయందు బ్రసన్నురాలైన దన్న ఆనందము, నలుడు తెలియబడెను అతనిని వరింపవచ్చు నన్న ఉద్వేగము నూత్న వధూ సహజమయిన లజ్జ దేవతలు తన్నింత గాసి పెట్టిరన్న ముచ్చరము మొగమునం దొక్కసారి విజృంబించి తరిమెను ధర్మారావు ఆత్మ జగ్గరాజ శిల్పమునకు విధేయమై పోయెను వేంకటనారాయణగారు ధర్మారావు ప్రక్కనే కూర్చుండిరి ధర్మారావతని వంక జూచెను అవును బాబూ! చెప్పుకున్న విద్య కాదు ఆ మహాపురుషుని కది పూర్వజన్మ నుండి వచ్చినది భరతాచార్యులు కూడ సరిగా అట్లే చెప్పెను అని వేంకట నారాయణగారనిరి జగ్గరాజు గారు గూడు కట్టిన శోకరసమయ్యెను చివరకు ద్వితీయ స్వయంవరము చాట పంచిన తరువాత బాహుకుడైన నలుని గుర్తించి దమయంతి అతనితో ప్రసంగించుచుండెను నలుఢు ద్వితీయ స్వయంవరమునకు చాట పంచితివి కదా! నీయిష్టము వచ్చిన వానిని వరించుము వికృతిని నన్నేల" అనిన జగ్గరాజు సగమైపోయి మొగమున విషాద రేఖ సహస్రధా విజృంభించగా ఎడమచేయి కుడి మోచేయి క్రింద పెట్టి, తల వంచి, కుడి అరచేతితో శిరోగ్ర బాగమును తాడించుకొనెను శోకరసము పరమావధిని బొందెను కేశవరావు గారు జగ్గరాజునకు నటకావతంసు డని బిరుదొసంగిరి

మూడు రోజులు గారడివాండ్రు తక్కిన వారు తమ తమ విద్యలను ప్రదర్శించుచునే ఉండిరి పాములవాండ్రు మోళీ కట్టిరి దొమ్మరవాండ్రు గడ వేసిరి తాడి ఎత్తున రెండు మూడు వాసము లొకదానిపై నొకడంట గట్టిన గడ చివరకు పోయి నిలుచుండి, ఆ గడ చివర పళ్లెముంచి దానిపై దొమ్మర వాడెక్కియాడెను మిషనరీలీ విద్య నదివరకు చూచి ఎరుగరు వారు దిగ్భ్రాంతులై పోయిరి వాట్సను అను నొక దొర ఉండెను అతనికి హిందూవుల ఆచారముల మీద చాల ప్రీతి అతడనెను ఇట్టి మహా విద్యలు దేశము నందుండగా మీరు చంపుకొని మా పాశ్చాత్య పద్ధతుల వెంటబడుచున్నారు అని కేశవరావు గారనెను పొరుగింట పుల్లకూర, రుచి! దొడ్డిలో కాచిన కాకరకాయ చేదు

కళాశాలోత్సవములు అయ్యెను వేయిమంది పేద బిచ్చగాండ్రు సంతోషించిరి తెచ్చిన ఎనిమిదివేల రూపాయలను కేశవరావుగారు విరజిమ్మిరి అవి డబ్బు లేని రోజులు పుట్టి ఎనుబది తొంబది అమ్ముచుండెను ధనవంతునకు కనులు కనవచ్చుట లేదు పేదవాండ్రకు వరిగింజ కనవచ్చుటలేదు పండినచో, ధాన్యలక్ష్మి జనులెల్లరను మాడ్చి రైళ్లమీద బడి మరి ఎవరిదో అకలి దీర్చుటకు పరువెత్తుచుండెను

వేసవికాలపుటెండలు క్రమక్రమంగా ముదిరెను ఫాల్గుణము చివరకు వచ్చెను సంవత్సరాది పండుగ నాలుగైదు రోజులున్నది క్రొత్త సంవత్సరము వచ్చును జనుల అదృష్టములు మారిపోవుననుకొనిరి కేశవరావు గారికి జబ్బు చేసినది కళాశాలలో ఈ సంవత్సరములో చాల మార్పులు జరిగెను తాను నిత్యము కాదు కళాశాల తనయొక్కని మీద కాకుండా పదిమంది సంఘము మీద నడిపించినచో బాగుండునని, అప్పుడు

జరిగిన కథ 26-రంగారావుగారు బార్య మరణించిన తరువాత ఇంగ్లాండు పోయి ఒక దొరసానిని తెచ్చి వివాహం చేసుకుంటాడు పురపాలక సంఘం వారు ప్రజలపై ఎక్కువగా పన్నులు వేస్తారు ధర్మారావు హరప్పనాయనికి చదువు చెప్పడానికి ప్రతిరోజూ కోటలోనికి వెడుతూ ఉంటాడు గుండేరుకు వరదవచ్చి సుబ్బన్నపేటను ముంచెత్తుతుంది పంటలన్నీ నాశనం అవుతాయి పసిరికకు జబ్బు చేస్తుంది ధర్మారావు పుష్కరాలకి బెజవాడ వెడతాడు దర్మారావు మిత్రులను కలుసుకుంటూ పశుపతి ఇంటికి వెడతాడు స్వామికి సరిగా సేవలు జరగనందుకు దర్మారావు విచారిస్తాడు కేశవరావు జాతీయకళాశాలను నెలకొల్పుతాడు దసరా ఉత్సవాలు జోరుగా జరుగుతాయి హరప్పనాయుడు నాటకాలు చూడటానికి వస్తాడు

కళాశాలలో వున్న ఉపాధ్యాయులందరి అధికృత సంఘు మని పేరు పెట్టి ఏర్పాటు చేసెను వీనికి పైని పాలనా సంఘు మొకటి ఏర్పరచెను పాలనా సంఘములో సభ్యులైదుగురు జమీందారు, చంద్రారెడ్డి, రామచంద్రరాజు, కేశవరావుగారు అధికృత సంఘము వారి ప్రతినిధి యొకడు పాలనా సంఘంలో ఎప్పుడు నైదుగురు ఉండవలెను సర్వాధికారములును పాలనా సంఘము వారివి

రేవు సంవత్సరాది అనగా వ్యాధి అనునది లేకుండ హృదయ కోశము భిన్నమై కేశవరావుగారు చనిపోయిరి అతని చనిపోవుట దేశమునకు చెడ్డ రోజులని పెద్దలందరును భావించిరి వారము రోజుల వరకును దేశములో దుఃఖము తగ్గలేదు మొదలు నరికిన వృక్షమువోలె చేతికెదిగిన కొడుకు కీర్తిమంతుడు చనిపోవుట వలన తల్లిదండ్రు లిద్దరును కూలిపోయిరి రాజ్యలక్ష్మమ్మ గారి దుఃఖమునకు మితిలేదు నాలుగవనాడు అరుంధతీ ధర్మారావులు పోయి ఆమెను చూచి వచ్చిరి కర్మలు రంగాపురములోనే జరుపబడెను అతనితో కళాశాల పని అయినదనియే జనులందరును భావించిరి తగిన నాథుడు పోయిన తరువాత నే సంస్థయైన నంతే అయన చనిపోయిన నెల రోజులలోనే కళాశాలలో అంతః కలహములు బయలుదేరెను కళాశాలకు షాలునకు పదివేలు కావలసియుండును నిలువయున్న డబ్బు మీద నాలుగు వేల పై చిల్లర వచ్చును తక్కిన యైదున్నర వేలును వచ్చు మార్గము పోయినది దేశము మీదికి పోగలవాడెవ్వడు? తేగలవాడెవ్వడు? మహా వ్యక్తి యయిన కేశవరావునకు కళాశాలార్థము యాచన చేయుట భూషణముగా నుండెను తక్కిన వాడెవడు పోయినను దేశములో లెక్క పెట్టు వాడెవ్వడు? క్రమముగా గళాశాల పిండికి తగిన రొట్టె యున్నట్లు, వచ్చెడు నాల్గు వేలతో సరిపోవునట్లే తగ్గించబడెను శిల్ప శాఖ తగ్గించవలెననుకొనిరి కాని యది కేశవరావుగారికి ప్రియతమాతి ప్రియతమము అందు చేత అది తీసివేయరాదనిరి ఏ భాగము తగ్గించవలయునో తెలియలేదు

మొదటి రెండేండ్లును సామాన్య విద్యాశాఖలో ని యుపాధ్యాయులు జీతములు పుచ్చుకొనక పోయినను గడచిన యేడు జీతములు పుచ్చుకొనిరి కేశవరావు పినతల్లి కుమారుడు నారాయణరావను నాతడు కళాశాలకు ప్రధానోపాధ్యాయుడుగా నుండెను అయన కడచిన యేడు నెలకేబది రూపాయలుగా జీతము తీసికొనెను ఇప్పుడు తనకు వంద రూపాయలైనగాని చాలదనెను సంస్కృతము చెప్పుటకు బి ఏ సంస్కృతముతో ప్యాసైన యొక వైష్ణవుడు కలడు అయన పేరు శఠకోపాచారి, కడచిన యేడాయన గూడ ఎబది రూపాయల జీతము తీసికొనెను తెలుగు చెప్పుటకు రామశాస్త్రియని యొక పండితుడు- అతనికి ముప్పది రూపాయల జీతము పసి పిల్లలకు బాలము చెప్పుటకు సూర్యనారాయణ అని యొకడు అతనికి పాతిక రూపాయలు జీతము ఇద్దరు గుమాస్తాలు, ఇద్దరు బంట్రోతులు సంగీతోపాధ్యాయుడు ప్రతి శాఖయందును ముప్పది నలుబది మంది విద్యార్థులున్నారు మొత్తము విద్యార్థులు మూడు వందల మంది ఎవరి వద్దను జీతము పుచ్చుకొనరు బీద విద్యార్థులకు వసతి గృహములో ఊరకే భోజనములు పెట్టుచుండిరి దీనికంతయు కేశవరావు ద్రవ్యము దేశములో త్రవ్వి తెచ్చెను

పెద్ద గుమాస్తా పేరు సంగయ్య సంగయ్యయు నారాయణరావును చిన్నప్పుడు కలసి చదువుకొనిరి అందుచే వారిద్దరకు అన్యోన్యము చంద్రారెడ్డి సమర్థుడు కాని బహువ్యాపృతుడగుటచే గళాశాలకు తన శ్రద్ధయంతయు ధారపోయలేక పోయెను చైత్ర మాసమారంభమైన వెంటనే వేసగి వచ్చిన దనుకొనుచుండగా మూడు నాళ్ళు బ్రహ్మాండమైన ముసురు పట్టెను వర్షములు ధారగా గ్రుమ్మరించెను ఊరు చుట్టు పట్ల జలమయమై గుండేరు మరలసాగెను దేశమంతయు కురిసిన యీ వర్షము చేత అకాలమున ఏళ్ళు పొంగి రైళ్ళు నడచుట గూడ లేదని పత్రికా వార్తలు వచ్చెను మూడవ రోజున రెండు జాముల వేళ వర్షము విజృంభించెను నెమ్మదిగా గాలి సాగెను సాగిన గాలి క్రమ క్రమముగా వృద్ధి పొంది ఝం ఝూమారుత మయ్యెను అది సాగి సాగి ప్రళయమారుత మయ్యెను మహా వాయువు వేగ పరిఘూర్ణమాన వీచికా పరంపరలతో సుడులు తిరిగి మదపుటేనుగు వలె వృక్ష శాఖాగ్రముల హోరుమని తాకును ఫెళ ఫెళామని శాఖలు విరుచుకొని పడును మహా వేగ పరిక్రాంత గృధ్రరాజు వలె గ్రామముల మీద నుండి దూసికొని పోవును ఇండ్ల పై కప్పులు లేచిపోయి ఊళ్ళన్నియు దివాంధముల నివాసముల వలె శిథిలత వెళ్ళబెట్టెను అకాశము నుండి క్రిందికి దూకు జలపాతము వలె రంయిమని వచ్చి జల ప్రవాహముల నణచును ప్రవాహములు ఘూర్ణిల్లిపోవును హోరుమని గాలి కత్తి విసరినట్లు బయలి పొలాల మీద రివ్వుమని లాగుకొనును చలి చేత భూదేవు యొడలెల్ల ముడుచుకొని రోమాంచము కలిగినట్లు, పచ్చని అకెల్ల వంగిపోయి మరల నిలువ ద్రొక్కుకొనెను



టి. వి. సీరియల్‌గా "వేయిపడగలు"



కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి వేయిపడగలు నవలని కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు "సహస్ర ఫణ్"గా హిందీలో చేసిన అనువాదం ఆధారంగా హిందీలో "వేయి పడగలు" టెలివిజన్ సీరియల్‌ని త్వరలో ప్రారంభిస్తున్నారు.

సుహాస్ విజన్ ఇండియా, మదరాసు వారు నిర్మిస్తున్న ఈ టి. వి. సీరియల్‌కి శ్రీ బాపు దర్శకత్వం వహిస్తారు. "సహస్ర ఫణ్" ఆధారంగా శ్రీ కౌశల్ స్క్రిప్ట్ రచన చేస్తున్నారు నటీనటుల ఎంపిక త్వరలో జరుగుతుంది ☐

వేయిపడగలు

రోదోంతరాళమంతయు మంచులు పట్టినట్లు ఎడారులలో ఇసుక గాలులు వీచినట్లు దద్దరిల్లి పోయెను వంద యేండ్ల నాటి మహా వృక్షములు కూడ కూకటి వ్రేళ్ళతో పెల్లగింపబడెను సౌధములు నిర్మూలము లయ్యెను పట్టాలు తొలగి రైలు పెట్టెలు పడిపోయెను కలకత్తా నుంచిగాని చెన్నపురి నుండి గాని మెయిలులే రాలేదు ఏ దేశములో నే ఘోరము జరిగెనో తెలియలేదు అరువది యేండ్ల క్రిందట వచ్చిన యుప్పెనవలె ఉప్పెనవచ్చి తీర దేశము సముద్రము చేత పరిలీడమానమైనదని జనులు చెప్పుకొన జొచ్చిరి పేద వారి గుడిసెలన్నియు పడిపోయెను మట్టి గోడలు కూలిపోయెను కట్టుకొనుటకు పాది గుడ్డ లేక తల దాచుకొనుటకు చెట్టు క్రిందికి పోదామన్న అది విరిగిపడి చచ్చిపోదుమేమో యను బయముతో ఆ మహా వాయువులో నొక చోటి నుండి మరొక చోటికి పోవుటకైన కాళ్ళు నిలువక పేద జను లల్లాడిపోయిరి పక్షులు జంతువులు పసి పిల్లలు మరణించిరి ఆ పగలెల్ల ఈ మహా వాయువు వీచెను రాత్రి యంతయు విసరెను మహాసౌధములలో ప్రభువులు లాలిమ్లీ రగ్గులు ముసుగులు పెట్టుకొని మెత్తని పరుపుల మీద తలుపులు బిగించుకుని సుఖముగా నిద్రించుచుండిరి కాబోలు! పేదలు ఉహుహూహూయని వడకుచు పడి పోయిన గోడల మధ్య దాగుకొనిరి తాటియాకులు నెత్తిని కైచుకొని ముడుచుకొని బురదలో కూర్చుండిరి చూరు వంగిన యే గోడ వద్దనో పసి పిల్లలను గోడ వైపున నుంచి తాము రెండవ వైపున పండుకొన్న పేద తల్లుల వీపుల మీద శిశిర వాయువులు నిర్దయముగా వీచి తద్భాగములకు చైతన్యము లేకుండ చేసెను చలి చర్మ దమ్మునై రక్త దమ్మునై యస్థి దమ్మునైన పేదలను మిక్కిలి బాధ పెట్టెను అది ప్రాణ దమ్మునై చాల మంది చచ్చిరి మరునాడు తెల్ల వారు వరకు గాలి తగ్గెను నూత్నపతి విరహిత వలె ఇరువది యొక్క సార్లు బార్గవునిచే నికృత్త రాజన్య మైన యార్యావర్తము వలె పరశురామప్రీతియైన గ్రామము మీద వాన గురిసినట్లు గ్రామ మెచ్చుట జూచినను విశ్లిదమై యుండెను కళాశాలలో వేసిన పాకలు పందిళ్ళు కట్టిన సావధులు కూలిపోయెను నారాయణ రావుగారవియన్నియు మరల వేయించిరి అన్నియు మరమ్మత్తులు జరిగెను ఆషాఢ మాసము నాటికి దేశమున కళాశాలతో బాటు జాతీయ కళాశాలయు తెరువబడెను ఇంగ్లీషు పాఠశాలలో చదువరాదని ప్రచారకులు నిర్బందింప జొచ్చిరి అందుచేత కళాశాల కెక్కువ మంది విద్యార్థులు వత్తురేమో యని యాశ పుట్టెను కేశవరావుగారు చనిపోవుట చేత కళాశాల పనియైనదని చాలమందికి తెలిసి విద్యార్థులెవరును రాలేదు సుబ్బన్నపేటలో జమీందారుగారి కాలేజీ దెరువబడెను ఊరిలో నున్న హైస్కూలులోని విద్యార్థులందరు నందులో బోయి చేరిరి అచ్చటనున్న హైస్కూలును రాజాగారిదే ఉపకార వేతనములు జమీందారుగారు కొన్ని యేర్పరచెను వానికాశపడి కొందరు విద్యార్థులు వచ్చిరి బెజవాడ నుండి సుబ్బన్నపేటకు రైలు మార్గము వేయబడెను రైలు రాజాగారి సొంత ఖర్చుల మీద వేసికొనిరి ఎమ్ ఎస్ ఎమ్ వారు వీరి కా పని యంతయు చేసి పెట్టినందులకు రెండు లక్షలు తీసికొనిరి రైలు పెట్టెలు సామానులు మొదలైనవన్నియు వీరే కొనిరి లాబ నష్టము లన్నియు జమీందారుగారివే క్రొత్తగా రైలు పడుటచేత కాలేజీకి జనము వచ్చిరి ఈ యుబ్బులో జాతీయ కళాశాల పండుకొనెను పాలనా సంఘములో కేశవరావుగారి బదులు నాగేశ్వరరావు గారిని వేయుటకు చంద్రారెడ్డిగా రూహించిరి రామచంద్రరాజుగా రిష్టపడలేదు అధికృత సంఘ ప్రతినిధి శరకోపాచారి యిష్టపడెను శరకోపాచారి యే యెండకా గొడుగు పట్టు వాడు అతడు సంస్కృతములో బి ఎ ప్యాసైనను జాతీయ విద్యా వాదియైనను ఇంగ్లీషనందే యభిమానము కలవాడు పాశ్చాత్యులు పదార్థ విజ్ఞానశాస్త్రమున మహా ప్రతిభులైరి వారి జ్ఞానమంతయు ఇంగ్లీషు బాషలో నున్నది ఇంగ్లీషు బాష చదవకుండ మనకు సాగదని వాదించును పాలనా సంఘములో జమీందారుగారు సభ్యుడే కాని యాయన యే సమావేశమునకు వచ్చిన పాపాన పోలేదు. అందు చేత నింకొక క్రొత్త సభ్యుని గూడ వేసికొనుటకును, జమీందారుగారిని పోషకులుగా నుంచుటకును శఠగోపాచారి చంద్రారెడ్డులు నిర్ణయించి, యొక ప్రణాళిక వ్రాసి, దానిని రిజిష్టరు చేయించిరి. రాజాగారు పోషకుడు. రాధా కృష్ణయ్యగారు, చంద్రారెడ్డి, రామచంద్రరాజు, నాగేశ్వరరావుగారు, అధికృత సంఘ ప్రతినిధి- ఇది పాలనా సంఘము. కళాశాలలో సంగీతము, వర్ధంగము, కలంకారీ, నేత- ఈ శాఖలు తీసివేయబడెను. నారాయణరావుగారికి డెబ్బది రూపాయల జీతము చేసిరి పసి పిల్లలు గ్రామములో నున్న ప్రైమరీ స్కూలులో చదువుకొందురని సూర్యనారాయణను తగ్గించిరి ఇవి చేసిన క్రొత్త మార్పులు

చైత్ర మాసములో వీచిన గాలులకు పడిపోయిన పాకలు కట్టించుటకు మూడు వేల రూపాయలు ఖర్చు చూపించిరి సాలుకు వచ్చు నాదాయము తక్కిన యన్ని శాఖలను తీసి వేసినను ఈ సంవత్సరము చాలునట్లు లేదు ప్రతి యేట దసరా పండుగలకు దేశములో జాతీయ బిక్షకు పోవుటకు కేశవరావుగారేర్పాటు చేసిరి దసరా బిక్షల మీద వచ్చు నాదాయముతో నీ సంవత్సరము గడపవలయును దసరా కొర కెదురు చూచు చుండిరి

రామశాస్త్రిగారిది గోదావరి జిల్లా ఆయన తెలుగులో చక్కని సాహిత్యము కలవాడు వారి పూర్వులు పెద్దాపురము నాటి నుండి పండితులే! వారి వంశమున కాపైపున చాల పేరున్నది ఆ రాజ్యము చ్యుతియై తుని పిఠాపురము లక్ష్మీ నరసాపురము మొదలగు చిన్న రాజ్యములు వృద్ధినొందినను రామ శాస్త్రిగారి వంశ మర్యాద మార్పులు పొందలేదు పెద్దాపురము శాఖయైన తుని మరల తద్వంశ్యుడైన రామశాస్త్రిగారిని గౌరవించనెంచి యాయనను పిలిపించుకొనెను రామశాస్త్రి వదలలేక వదలలేక జాతీయ కళాశాలను వదలిపోయెను రామశాస్త్రికి బదులెవరిని వేయుట యని ప్రశ్న రాగా రామ చంద్రరాజు దర్మారావు పేరెత్తెను చంద్రారెడ్డికి దర్మారావన్నచో తగని అభిమానము రాధా కృష్ణయ్యగారికి మా ద్వేష్యము నాగేశ్వరరావు మౌన మవలంబించెను శరకోపాచారికి యదార్థ స్వరూపము తెలియదు గాని కోటలోనికి వచ్చుట పోవుట చేత దర్మారావున కచట పలుకుబడి యున్న దనుకొని యతడు నంగీకరించెను దర్మారావు జాతీయ కళాశాలలో ముప్పది రూపాయల మీద తెలుగు పండితుడుగా ఏర్పాటయ్యెను దర్మారావున కింగ్లీషు పాఠశాలలో కన్న ఇచట పని చేయుటయే ఎక్కువ రుచించెను అతడింగ్లీషు చదివినను చదువుచున్నప్పుడు కూడ దానిపై నతనికి ద్వేషమే బ్రతుకవలయును గనుక నేటికాలమున బ్రతుకింగ్లీషు చదువు వలన తేలిక



మూడు కావ్యాల అల్లిక

5

గాలి వానా వస్తే కథే లేదని- ఏ సి కళాశాల ఉద్యోగం పోవడం, ఆంధ్ర విశ్వ విద్యాలయం వారి బహుమతి ప్రకటనం; ఈ రెండూ లేకపోతే వేయి పడగలే ఉండేదికాదు మరేమనా ఉండేదా? అంటే మూడు పద్యకావ్యాలు ఉంటే ఉండేవి

మా నాయనగారు అనేవాడు:-

"తెలుగులో స్వతంత్ర కావ్యాలు లేవనే చెప్పాలి పెద్దన్నగారి మనుచరిత్ర కొంత స్వతంత్ర కావ్యమే అయినా అదీ ఒక పురాణ కధేకదా? అల్లా కాకుండా అధునాతన ఇతివృత్తాలుగా- దేవదాసి పసిరిక గణాచారి; ఈ మూడు విషయాల్ని తీసుకుని మూడు స్వతంత్ర కావ్యాలుగా (పద్యంలో) వ్రాద్దామనుకున్నాను సందర్భం వచ్చి ఆ మూడూ కలిపి వేయి పడగలుగా వ్రాశాను -అని

భోగం వాళ్ళు వేరు, వారకాంతలు వేరు భోగం వాళ్ళు భగవంతుని దగ్గర నృత్యగానాలు చెయ్యడానికి ఏర్పడినవాళ్ళు వారకాంతలు వాళ్ళల్లో కులం చెడినవాళ్ళు భగవంతునికి నైవేద్యం చేసిన వస్తువుల్ని, భూముల్ని "భోగము"లంటూ ఉంటాము అల్లాగే ఈ స్త్రీలు 'భోగాంగన" లయ్యారు చేతనైతే జీవితాన్ని బగవంతుని కర్పించడంలో ఉన్నంత తృప్తి దుఃఖభూయిష్ఠమైన సంసారంలో లేదు అల్లా ఏర్పడినది దేవదాసి వ్యవస్థ భాషలోని అనేక శబ్దాలలాగా కాలాన్నిబట్టి ఈ దేవదాసి అనే మాట కూడా దురర్థాన్ని ఇస్తోంది - దీనిని గురించి ఒక పద్యకావ్యము

మా నాయనగారికి కొంత లిక్కడమన్నా; అడవుల్లో తిరగడమన్నా, పొలాల వెంట షికార్లు కొట్టడమన్నా, ప్రకృతి పక్షులు చెట్లు చేమలు అన్నా- ఇవన్నీ ప్రాణం ఈ అసహజ అధునాతన నాగరకత వెర్రి తలలు వేసి ప్రకృతి శోభ ఎలా నాశనమై పోతోందో అనేది "టాల్‌స్టాయ్ ఎలా బాధపడ్డాడో విశ్వనాథ అలా బాధపడ్డాడు అంతకన్నా ఎక్కువే బాధపడ్డాడేమో కూడా! అది పసిరిక ద్వారా చెప్పాలనుకున్నాడు- ఇదొక పద్యకావ్యము

స్త్రీ బ్రహ్మచర్యము ఉపాసనా మార్గము శైవసాక్షాత్కారము భవిష్యద్విషయ దర్శనము- ఇది గణాచారి వ్యవస్థ- దీనిని గురించి ఒక పద్యకావ్యము

ఈ మూడూ మూడు పద్య కావ్యాలుగా ఎప్పుడో వ్రాస్తే వ్రాసే వాడాయన చదివితే చదివేవాళ్ళు జనం దైవ నిర్ణయం మరోలా ఉంది సందర్భం వచ్చింది ఆ మూడు విషయాలు ఒకటిగా గుచ్చి తన జీవిత గాధతో ముడిపెట్టి- "ఆంధ్రుల బంగారు పిచిక" అల్లిన ' గిజిగాని గూడు వేయిపడగలు

(ఇంకా ఉంది)

—విశ్వనాథ పావనిశాస్త్రి

కనుక నటి చదివెను హరప్పనాయని పుణ్యమాయని కోటలో నుండి సర్వ సంభారములును ముంగిటికి వచ్చుచుండెను తాను నెల కొక్క ముప్పది రూకలు తెచ్చెనా, చిన్న చిన్నయప్పులు తీసివేసి సుఖముగా బ్రతుకవచ్చుననుకొనెను ధర్మారావు ప్రవేశించిన తరువాత నెల గడచెను

అది సెప్టెంబరు మాసము కడచిన యేడాది లెక్కలు చూచుటకు 'ఆడిటరు" వచ్చెను పురపాలక సంఘము లెక్కలు సరి చూడబడెను కళాశాల పాలక సంఘము రిజిష్టరు చేయబడుటచే జాతీయ కళాశాల లెక్కలు కూడ నతనికే యీయబడెను ఆడిటరు లెక్కలన్నియు సరి చూచి నాల్గవ రోజున లెక్కలు సరిగా లేవనియు ధనము చాల భాగమన్యాక్రాంతము చేయబడెననియు చంద్రారెడ్డితో చెప్పెను చంద్రారెడ్డి పాలనా సంఘాధ్యక్షుడు, చంద్రారెడ్డి విచారించలేదు దసరాలు సమీపించెను

దసరా చందాలకు ధర్మారావు గుంటూరు జిల్లాకు పోయెను రాఘవరావు నరసారావుపేట కాపురస్తుడు ధర్మారావచటికి పోయెను రాఘవరావు చదువు మానివేసి రెండేండ్ల నుండి సహాయ నిరాకరణోద్యమములో నుండెను మనిషి గొప్ప వివేకశాలి యగుట చేత నా చుట్టు పట్లనున్న జాతీయ నాయకులలో ఇతడు నొక్కడుగా పరిగణింప బడుచుండెను అది వరకే యతనికి కారాగృహప్రాప్తి జరుగవలసినదే గాని రాఘవరావు తండ్రి యధికారులలో పలుకుబడి కలవాడగుట చేత నట్టి దింకను జరుగలేదు రాఘవరావు తీక్ష్ణవాది ఉపన్యాసములలో రాచరికము వారి మీద నిప్పులు కురిపించును అన్నియు నమోఘై యున్నవి రాఘవరావు తాఖీ దెప్పుడుబడిన నప్పుడే వచ్చునని యెదురు చూచుచుండెను అతని భార్య క్రొత్తగా కాపురమునకు వచ్చెను

ధర్మారావు నీకు కార్యమైన సంగతియే నాకు తెలియనీయలేదే యనెను

రాఘవరావు తన కార్యపు సంగతులన్నియు మిత్రునితో చెప్పెను మా నాయనగారు చనిపోయి యారు నెలలైనది నాకు మా యాస్తి నైన మేమియు తెలియదు ఆస్తి యంతయు ఆయనయే చూచుచుండెను నేనుద్యమములో తిరుగు చున్నాను మా యత్తవారిది బాపట్ల నీవెరుగుదువు కదా! పిల్ల వ్యక్తురాలై యేడాది కావచ్చినదని తొందర పెట్టిరి నేనుద్యమములో తిరుగుచున్నందుకు మామగారికి కోపము కాని పిల్లను తన యింటిలో నుంచు కొనడు గదా! నే నుద్యమమేదో తేలినగాని కార్యము చేసికొనన్నాను గాంధిగారు స్వరాజ్యము సంవత్సరములో వచ్చునని చెప్పిరి దేశములో అయన యేమో మాంత్రికుడని మన ప్రయత్నము లేకుండగనే స్వరాజ్యము తెచ్చి మన చేతులలో పెట్టునని యనుకొనిరి ఆయన చెప్పిన కార్యక్రమము సరిగా దేశమంతయు ఆచరించిన వచ్చునని యాయన యుద్దేశ్యము దేశమంతయు అట్లనుకొనలేదు ఇంగ్లీషు విద్యా శాలలయందు మానినవాడెవ్వడును లేడు మానినవాడు తిండి లేక చెడుచున్నాడు న్యాయస్థానములు యథాప్రకారముగా సాగుచున్నవి స్వరాజ్యమెట్లు వచ్చును? దేశమందరు స్వలాభపరాయణులైన తరువాత దేశమునకు విముక్తి యెచ్చటిది? గాంధిగారు పెట్టిన గడువైనంతనే దేశమున నందరకును విరక్తి జనించెను! విముఖులందరును తెచ్చినారయ్యా రాజ్య మని యెగతాళి చేయుచున్నారు నేనును కార్యము చేసికొనుట కనుమతించవలసి వచ్చినది కార్యమునకు తరలి వెళ్ళితిమి మా మామగారు పీటల మీద నాకు 'విలాయితీ' గుడ్డలు పెట్టెను నేనవి కట్టుకొన లేదు బంధువులలో కలవరము బయలుదేరెను చివరకు చేయునది లేక అప్పుడు బజారునకు పోయి ఖద్దరు బట్టలు తెచ్చిరి మా మామగారు గ్రామ కరణము అందుచేత నాయన కుద్యోగము పోవునేమో యని భయము కృష్ణా జిల్లాలో కైకలూరు తాలూకా కరణము లందరును రాజీనామాలిచ్చిరి అట్లుండవలయును దేశభక్తి యన్నచో! నా భార్యకు పీటల మీదికి మేము ఖద్దరు చీరలు కొని పోతిమి వారా చీర లట్టి పెట్టి యేవో విదేశీ చీరలు కట్టించిరి రాత్రి గదిలోనికి నా భార్య విదేశీ చీరతోనె వచ్చెను నేనామెతో మాట్లాడలేదు తెల్లవారులు నంతే! రెండువ రోజున ఖద్దరు చీర కట్టి పంపించిరి దానితో మా మామగారికి నా పెంకెతనమంతయు తెలిసినది మేము కొంచెము పేదవారము గదా! అందుచేత నన్ను లొంగదీయ వలయునని మా మామగారి యూహ కాని అదియు సాగలేదు మాకు నాలు గెకరముల పొలమున్నది అది మెట్ట పండినప్పుడు పండును లేదా పండదు మా యన్న కోటలో గుమాస్తా ఆయన కిరువది రూపాయలిత్తురు నేను సంపాదించినగాని సాగదు మా తల్లి బ్రతికియున్నది గావున నెట్లో సాగుచున్నది లేనిచో నా భార్య యేమి కావలయునో తెలియదు అని తన కథ యంతయు జెప్పెను

ధర్మారావునకు రాఘవరావునకు ప్రాణ స్నేహమని యింటిలోని వారందఱకును దెలియును దర్మారావు

వేయిపడగలు

వారి యిటనే యొకనాడుండి మరునాడు గుంటూరునకు పోయి, యచట కూడ వసూళ్ళు జరిపెను ప్రతి వారును సుబ్బన్న పేట జాతీయ కళాశాల యంతయు మార్చిరట కదా? మునుపున్న శాఖలన్నియు తీసివేసిరట ఇంకను, చందాలిందుకయ్యా! దొంగ దోపిడిగా నున్నదే వ్యవహారము!" అనిరి కొందరు చందాలిచ్చిరి

ధర్మారావు మరునాడు బాపట్లకు పోయెను బాపట్లలో కిరీటి మేనమామ డిప్యూటీ కలెక్టరు ధర్మారావునకు కిరీటి ప్రియురాలిని చూత మనిపించినది ఒకరోజున సాయంకాలమున వెళ్ళిను వాకిట నొక పదునాల్గేండ్ల బాలిక-యొళ్ళునిది బక్క పలుచనిది విషాద భావాచ్ఛాదిత ముఖ మండల- యొక కన్య గోచరించెను అతడామెయే శశిరేఖ యనుకొనెను ఏల యనగా 'వసనే పరిధూ సరే వసానా నియమక్షామముఖీ, ధృతై కవేణీ అపి నిష్కరుణస్య శుద్ధ శీలా ఘనుదీర్ఘం విరహ వ్రతం బిభర్తి' అని కిరీటి యన్నుకొదగినంత విరహిణిగా గోచరించినది ధర్మారావు తనలో మిత్రుని జన్మ సార్థకతను గూర్చి మిక్కిలియు సంతోషించెను ఏకాదశినాటికి మరల సుబ్బన్నపేట చేరుకొనెను ద్వాదశి నాటికి కళాశాలకు తదితరులెవ్వరును రాలేదు ఒక్క తానే కనబడెను తరువాత నైదు రోజుల వరకు ఇతరోపాధ్యాయులు రాకపోవుట చేత ధర్మారావు నిర్వ్యాపారుడుగా నుండెను

కోటలో ధర్మారావు నెడల యత్కించి త్సౌమనస్య మేర్పడెను చంద్రారెడ్డికి, రాధాకృష్ణయ్యగారికి చక్కని స్నేహముండెను చంద్రారెడ్డి ధర్మారావును గూర్చి యెప్పుడు ప్రసంగించినను సగౌరవముగా ప్రసంగించుట వలనను, గడచిన పదేండ్లుగా అతని సౌజన్యము, ధర్మపక్ష పాతము నిర్భయత్వము ఎరింగి యుండుట చేతను, ధర్మారావు మంచి కవి యని వారు వీరు చెప్పుకొనుచుండుట చేతను రాధాకృష్ణయ్య కతని మీద గౌరవమే యేర్పడెను రామేశ్వరముగారికి మనసులో ధర్మారావునెడ విరోధ భావమేయుండెను కాని అన్నగారి భావమున కెదురు చెప్పడు సర్వారాయుడెప్పుడో కాని సుబ్బన్న పేటకే రాడు. దివానుగారు ధర్మారావు ప్రస్తావనయే చేయడు

ప్రహ్లాద నాటకమునకు హరప్పనాయని తీసికొని పోయిన తరువాత ధర్మారావును మరల కోటలోనికి రానీయకుండుటకు ప్రయత్నములు జరిగెను ఈసారి ధర్మారావు వచ్చినప్పుడు లోనికి రానీయ వలదని కోట ద్వారపాలకులకు రంగారావుగారు చెప్పెను తరువాత నాలుగు రోజుల వరకు ధర్మారావు కోటకే రాలేదు. అయిదవనాడు హరప్పనాయడే ధర్మారావు నింటికి పోయి తీసికొని వచ్చెను నాయనితో కలసి వచ్చు ధర్మారావును వలదనవలెనో, యూరకుండవలెనో ద్వార పాలకునకు తెలియలేదు లోని కేల రానిచ్చితివని మరునాడు ప్రశ్నించిన రంగారావుగారికి వాడదే సమాధానము చెప్పెను తన కొడుకే ధర్మారావు నింటికి పోయెను. అది జమిందారులకు లాయకీ కాదు కొడుకును దోపించవలెననుకొన్నాడు

రంగారావుగారు రెండవ యంతస్తున సావడిలో కూర్చుండెను కోట ముందు భాగమంతయు కనబడుచుండెను దూరము నుండి దివానుగారు శశియు కలసి వచ్చుచుండిరి! రంగారావుగారి కొక చిత్రమైన యూహ తోచెను హరప్పనాయడు ధర్మారావు నింటికి పోవుట లాయకీ కాదు తన భార్య దివానుతో కలసి నడచి వచ్చుట లాయకీయేనా? ఆ మరునాటి నుండి ధర్మారావు కోటలోనికి వచ్చుట కెవ్వరు నడ్డంకి కలిగించలేదు

ఈట్సను హరప్పకు సంవత్సరమున్నర చదువు చెప్పిన తరువాత నతనికొక సంగతి తెలిసెను హరప్ప తన వద్ద ఇంగ్లీషు మాటలకర్థము మాత్రమే నేర్చుకొనుచుండెను ఆ భాషలో మాటాడుటకు సామర్థ్యము మాత్రమే గడించుచుండెను హరప్ప యిప్పటికి తప్పులతో నింగ్లీషు మాటాడగలడు ఒక్కొక్క చోట కావలసిన మాట దొరకక తెలుగు మాటనే యుపయోగించును అచ్చట గావలసిన యింగ్లీషు మాట ఈట్సను చెప్పును ఆ మాటను వెంటనే హరప్ప తన పుస్తకములో వ్రాసికొనును తరువాత ఎన్నిసార్లు చూచినను ఒక్కసారి విన్న మాట మరచిపోయినట్లు కనిపించడు ఈట్సనెన్ని సారులు క్రీస్తు మతమును గురించి ప్రస్తావించినను హరప్ప బదులు చెప్పడు. కాదన దవునన డు అతని మొగమున ఏ భావము నుండదు

హరప్ప మొగమున సహజముగా విషాద రేఖ యొకటుండును అది యిప్పుడు రెట్టింపుగా కనిపించజొచ్చెను ఒకనాటి సాయంకాలమున ధర్మారా వడిగెను ' అయ్యా! తమరు మరీ దిగులుగా నుండు చుండిరి కారణమేమి?"

హరప్ప మాయమ్మగారికి, నాయనమ్మగారికి కర్మలు సరిగా జరుగలేదు వారికి, ప్రేతత్వ విముక్తి లేదు నాకు అశౌచ నివృత్తి కలుగలేదు ఈ యాశౌచముతో మా వంశ ముఖ్య దైవమైన వేణు గోపాలస్వామి వారిని దర్శించుటకైన వీలు లేకున్నది మా తండ్రితో ఈ విషయము మాటలాడుదమన్న నాకు బయముగా నున్నది వారి యొద్ద నాకు చనువు తక్కువ ఈ హృదయ భారము తగ్గుటెప్పుడో?

హరప్ప మనస్సులోని దెప్పుడును చెప్పడు ఆ గుణ మతని నెత్తురులో నున్నది ఇతరుల యెడ మహా గంభీరుడైన ఆ కుఱ్ఱ వాడు ధర్మారావు నెడల స్నిగ్ధుడై తన ఠీవియే మరచిపోవును కుర్రవానికి పదుమూడేండ్లు లేవు దివానుగాని, రాధాకృష్ణయ్యగాని అతని యెదుట నేమియు ననరు హరప్ప బక్కపలుచనివాడై బలహీనుడయినను, ఆయన మొగమున రాజవర్చస్సు కొట్టవచ్చుచుండును ఆ వర్చస్సు ముందర చాలమంది నిలువ లేరు హరప్ప రోజునకు పది మాటల కన్న ఎక్కువ మాటాడడు అందులో సగము ధర్మారావుతో, సగమింగ్లీషు నేర్చుకొన్నప్పుడు, కాసావాంద్రతో నొక్క పలుకును లేదు కావలసిన దానిని కన్నుతోనే కనబరుచును అక్కరలేని వానిని మొగముతోనే చెప్పును పదు మూడేండ్ల కుర్రవానికి పరిచారకు లందరును గడగడలాడుదురు కష్ణమ నాయని ముందు గూడ-అట్లు లేదు కృష్ణమనాయని తండ్రియైన హరప్పనాయని జూచినచో జనులందరు నట్లు గడగడలాడెడివారట ముత్తాత యవతరించెనని ముసలి దాసీవాంద్రనిరి తల్లి పోక ముందు హరప్ప యింత లేదు పోయిన నాటి నుండి రోజు రోజున కాయనలో ప్రభు లక్షణములు ప్రబలుచుండెను రంగారావుగారితోనే ప్రతివాడును పోయి మనవి చెప్పుకొనుటకు వెనుదీయడు ఏ మనవి యైనను శశితో మిక్కిలి తేలికగా చెప్పుకొనవచ్చును ఆమెకు చక్కగా తెలుగు వచ్చును ఆమె యెంత చెప్పిన రంగారా వంత, పరిచారకులేదైన మనవి చేసిరేని వారి పని చేయుటయే శశి శిష్టము మొదట క్రొత్తరాణి యిట్లున్నను తరువాత తరువాత పరిచారకుల కందరకు నామె యన్నచో ప్రేమయే బలిసెను ఆమెకు తాము చేయవలసిన పని లేదు తమ కేది కావలసిన నామె చేసి పెట్టును సేవకులంద రామెను దొరసానియందురు రాణిగారనరు అమ్మగారనరు ఆమె మూలమున-రంగారావు గారు జమీందారుగా కనిపించుట మానివేసెను రంగారావుగారి ప్రస్తావనయే పరిచారకు లెవ్వరును చేయరు ఎప్పుడైన 'బాబయ్యగారు' 'దొరగా'రన్న మాటలు పరిచారకుల నోట వచ్చినచో హరప్పనాయడని యర్థము

హరప్పకు తెలుగు వ్రాయను చదువను వచ్చెను ధర్మారావు సుమతీ శతకము కృష్ణ శతకము రుక్మిణీ కల్యాణము గజేంద్ర మోక్షము అన్నియు చదివి వినిపించి, వినిపించుచు మాటల కర్థము చెప్పెను హరప్ప చదువను, వ్రాయను నేర్చుకొనుట వేరు విషయ మెరింగి కొనుట వేరుగా నేర్చుకొనెను ధర్మారావు వీలు కుదిరినప్పుడెల్ల పురాణ కథలు చెప్పెను మత విషయములు చెప్పెను హరప్ప చదివినది తక్కువ; తెలిసి కొన్నవి ఎక్కువ సంవత్సరమున్నర ధర్మారాయని స్నేహమెరింగిన హరప్పకు హృదయమును పిండుచున్న విషయములు రెండు ఒకటి తల్లికి కర్మ చేయవలయునని, రెండు గోపాలస్వామికి కల్యాణములు చేయించవలయునని

వారము రోజులైన తర్వాత జాతీయ కళాశాలో పాధ్యాయులందరు వచ్చిరి సెలవు లేకాదశితోనే యైపోయెను అందరును పున్నమ దాటిన తరువాత వచ్చిరి ఇన్నాళ్ళు సెలవు లెవరిచ్చిరో తెలియలేదు ధర్మారావునకు వారి ప్రవర్తన చూచినచో ' స్వయం రాజా స్వయం మంత్రి గానున్నది

(ఇంకా ఉంది)

అభిమాన తారలపై అభిప్రాయం

డేరింగ్ అండ్ డైనమిక్ "హీరో" సుప్రీంస్టార్ "చిరంజీవి" సినీజగత్తుకి 'పునాదిరాళ్ళు' తో పర్చయమై సాటి లేని మేటి నటునిగా పేరొందారు.

స్నేహశీలి, త్యాగసంపన్న, ప్రేమాభిమాని, అనాధులపట్ల ఆశాజ్యోతి, అభిమానులంటే ప్రీతి,





ఆదరాభిమానాలు గల చిరంజీవి కోటిరూపాయల వ్యయంతో చారిటబుల్ ట్రస్టు నిర్మిస్తున్నందుకు అభిమానిగా నాకెంతో అనందంగా ఉంది.

నేను "న్యాయం కావాలి", "కోతలరాయుడు", సినిమాలు చూసి అతని అభిమాని నయ్యాను. ముఖ్యంగా అతని వెరైటీ స్టెప్స్ అన్నా, బ్రేక్‌డాన్స్ మరియు ఫైట్స్ అన్నా నాకు చాలా ఇష్టం. తను నటించిన చిత్రాలలో పున్నమినాగు, అభిలాష, ఛాలెంజ్, శుభలేఖ, ఖైదీ, మగమహారాజు, ఆరాధన, విజేత, రాక్షసుడు, చట్టానికి కళ్ళులేవు, కొండవీటి రాజా, చక్రవర్తి, పసివాడి ప్రాణం వంటి ఉత్తమ చిత్రాలు నా హృదయాన్ని బాగా ఆకట్టుకున్నవి.

అభిమానిగా నా సలహా ఏమిటంటే, తను ఇకపై కథాబలం గల చిత్రాలలోను నటించాలని, అట్లే డాన్స్‌లో వెరైటీ చూపించాలని, వేర్వేరు పాత్రలు ధరించి థ్రిల్ చూపించాలని నామనవి. 'స్వయంకృషి'తో మరికాస్త ముందుకు రాగలరని అభిమానిగా నా అభిలాష.

–టి. ఎస్. నారాయణ, వాల్తేరు

★ ★ ★

మొదటి నుంచి తనదంటూ ఒక విలక్షణమైన పద్ధతిలో చిత్రాల్లో నటిస్తూ అతి స్వల్ప వ్యవధిలో అత్యధిక పాప్యులారిటి సంపాదించిన చిరంజీవి






గారంటే నాకెంతో ఇష్టం. చిరంజీవి నటించిన చిత్రాలన్ని మిస్ అవకుండా చూస్తాను. వెరైటి పాత్రలలో నటిస్తూ జీవించటంలో అతనికి అతనే సాటి. అనేక చిత్రాలలో అసమాన నటనా కౌశలం ప్రదర్శించి ప్రేక్షకులను ముగ్ధులను చేసిన చిరంజీవి ఇంకా క్రొత్తగా రాబోయో చిత్రాలలో కూడ అత్యధిక నటనా కౌశలం ప్రదర్శించి దేదీప్యమానంగా వెలగాలని అభిమానిగా నా కోరిక.

– టి. సుజాత, నిర్మల్

★ ★ ★

నా అభిమాన నటుడు చిరంజీవి. నేను 'పున్నమి నాగు' చిత్రం చూసి ఆయన అభిమాని నయ్యాను. అప్పటి నుండి ఇప్పటి వరకు అతను నటించిన చిత్రాలన్నీ తప్పకుండా చూస్తూ వచ్చాను. విజేత, చంటబ్బాయ్, రాక్షసుడు, దొంగ మొగుడు చిత్రములలో ఆయన నటన అమోఘమైనది. డ్యాన్స్‌లోను, ఫైట్స్‌లోను తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్‌ను ఏర్పరచుకున్నాడు మా






డైనమిక్ హీరో. చిరంజీవి జానపద చిత్రాల్లో నటిస్తే చూడాలని ఉంది.

కె. శ్రీనివాస్, పోచమ్మవాడ, జగిత్యాల

★ ★ ★

నా అభిమాన నటి సుహాసిని. 'స్వాతి' చిత్రం చూసినప్పటినుండి ఆమె అభిమానినయ్యాను. 'స్వాతి'లో ఆమె నటన అద్భుతం. సుహాసిని ఎట్లాంటి పాత్ర కైనా జీవం పోయగల నటి.






'మాంగల్య బంధం' ' ఛాలెంజ్' 'గౌతమి' 'బావామరదళ్ళు' 'ఆరాధన'. 'మంగమ్మ గారి మనవడు. 'ప్రెసిడెంటి గారి అబ్బాయి' చిత్రములు ఆమె నటనా చాతుర్యాన్ని చాటి చెప్పే చిత్రాలు. 'ముద్దుల మనుమరాలు' చిత్రంలో చాలా సిల్కీగా నటించారు. అలాగే 'సంసారం ఒక చదరంగం' చిత్రంలో ఆమె నటన వర్ణనాతీతము. 'సింధుభైరవి' ఆమె జాతీయ అవార్డు పొందిన చిత్రం. సినీ ప్రపంచంలో ఎనలేని గౌరవమున్న సుహాసిని గారు నా అభిమాన నటి అని చెప్పుకోడానికి గర్వపడుతున్నాను.

–ఎస్. మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

నా అభిమాన నటి అందాలతార, గోల్డ్‌స్టార్ "విజయశాంతి". నేను ప్రతిఘటన చిత్రం చూసి అభిమానినయ్యాను. నటించిన ప్రతి చిత్రం చూస్తుంటాను. "ప్రతిఘటన"లో ఝాన్సీగా, "నాగ దేవత"లో ఇల్లాలిగా, "కొండ వీటి రాజా"లో ఒక





పత్ని పడుచుగా, "రారాజు"లో రాజుకు మించిన రాణిగా, "ముద్దాయి" లో లాయరుగా నటించి "గోల్డ్‌స్టార్" అయింది. మరియు విశ్వనాథ్ దర్శకత్వంలో నటించడం ఇంకా చెప్పుకోదగ్గ విషయము. ఇకముందు కథాబలముకల చిత్రాలలో నటించి "జాతీయ అవార్డు" పొందాలని నా ఆకాంక్ష.


–ఎఫ్. నర్సిములు,
రేగడిమైల్వార్ (యం. నగర్)

★ ★ ★

'సామ్రాట్' చిత్రం ద్వారా సినీ వినీలాకాశములోకి ఉదయించుచున్న నూతన నక్షత్రం 'రమేష్' నా అభిమాన హీరో. రూపములో మన్మధుని వలె ఉండి అభినయములో కూడ తండ్రికి తగిన వారసుని వలే తప్పక ప్రకాశించ గలడని నా ప్రగాఢ విశ్వాసము. మొదటి చిత్రమైన 'సామ్రాట్' విడుదలకు ముందే దేశమంతటా వేలాది అభిమానులను సంపాదించు కొన్న ఘనత మా 'రమేష్' దే.

వారి తదుపరి చిత్రములైన చిన్నికృష్ణుడు, సాహసయాత్ర చిత్రములలో కూడ చక్కగా నటించి మరికొందరి అభిమానమును చూఱగొని అఖండ ఖ్యాతిని ఆర్జించవలెనని నా చిన్న కోరిక.

ఒకే రకములైన మూస పాత్రలను ధరింపక వివిధ రకములైన సకల ప్రజామోదమగు పాత్రలను ధరించి






సర్వజనావళిచే కీర్తించబడెదరని కోరుచున్నాను మరియు సలహా నిచ్చుచున్నాను.

–బి. నరసింహారావు, నర్సారావుపేట □

గమనిక:

ఈ శీర్షికని ఇంతటితో నిలిపి వేస్తున్నాము. –సం.



శత చిత్ర నటి సుమలత

సమాధానాలు!

బి రోశయ్య, వజీరాబాద్

ఈ కాలంలో కూడా భార్యలకు లొంగే భర్తలుంటారా?

ఎందరో ఉన్నా ఆ విషయాన్ని ఒప్పుకునేది మాత్రం కొందరే

కె మహేష్‌కుమార్, సికింద్రాబాద్

సుమలతగారూ! మోసం వంచన లేని లోకం ఎక్కడైనా ఉందా?

ఉంటే, అక్కడ మనుషులు ఉండడానికి ఎలా సాధ్యం?

సరోజాగౌడ్, గుత్తి

చిరకాలంగా మిమ్మల్ని చూడాలను కుంటున్న నేను మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని చూస్తే నాకేం దక్కు తుంది?

చిరకాలంగా చూడాలనుకున్న కోరిక తీరిందన్న తృప్తి కాదంటారా?

ఎస్ నాగమణి, హైదరాబాద్

ఒకమ్మాయి బస్ స్టాండ్ వద్ద నా చేతిలోని రిస్ట్‌వాచ్ వంక చూసి టైమ్ ఎంతయిందని అడిగింది ఆమె ఉద్దేశ్య మేమిటి?

మీ కసలు టయిమ్ చూడ్డం తెలుసో - తెలీదో తెలుసుకోడానికి

నూతల ఉషారాణి, ఏలూరు

ఒక చిత్రం అపజయానికి నటీనటులు బాధ్యులు కారా?

వాళ్ళు తమ పాత్రలకు న్యాయం చేయలేనప్పుడు

డి బావరాజు, మాంచిర్యాల

మిస్ సుమలతా! మనుష్యునికి అత్యావశ్యక మైనదేది?

ధనవంతులకు ఆరోగ్యం మన శ్శాంతి నిరుపేదల కాలేకడుపులకు తిండి

ఎల్ మోహనరావు, కోటబొమ్మాళి

సుమలతగారూ! మీరు నటించే ముందు చిత్రములోని మీ పాత్రను ముందుగా మీరు తెలుసుకుంటున్నారా?

తెలుసుకోకపోతే ఆ పాత్రకు న్యాయం చేకూర్చడం ఎలా సాధ్యం?

వాడేపు బానుమూర్తి, చోడవరం

రాజకీయ నాయకు డవ్వాలంటే ఉండవలసిన సామర్థ్య లేమేమిటి?

అబద్ధాన్ని నిజంగా నమ్మించడం

కొల్లి రామారావు, నర్సరావుపేట

సుమగారూ! మిమ్మల్ని ఒక క్లిష్టమైన సమస్య అడిగెదను ప్రత్యుత్తర మివ్వగలరా? అతి అమూల్య మైనదేది?

ప్రామాణికత

ఎ వజ్రగిరి, ముద్దనూరు

స్వర్గీయ మహానటి సావిత్రి గారిపై మీ అభిప్రాయం ఏమిటండీ?

జవాబు మీ ప్రశ్నలో నే ఉంది

సయ్యద్ బాషా, బొబ్బిలి

మీకు కలలో ఎప్పుడైనా దేవుడు కనిపించాడా?

కనిపించాడు గాని అప్పుడు కూడా శిలా రూపంలో నే ఉన్నాడు

కె. వెంకటేశ్వర్లు, వేములవాడ

కుమారి సుమలత గారూ! ఉపవాసముంటే దేహానికి మంచిదా?

దేశానికి కూడా.

జె. తిరుమలేశు, మంగళగిరి

నేను లోగడ అధఃపాతాళంలో ఉన్నప్పుడు సమాజం నన్ను చూసి నవ్వింది. నేనెలాగో కష్టపడి ఉచ్ఛస్థితికి వచ్చాను. ఇప్పుడా సమాజం మీద ఎలా కసి తీర్చుకోవడం?

మీరూ విరగబడి నవ్వండి. అంతేగాని కసి తీర్చుకున్నందు వల్ల ఒరిగేదేమిటి!

ఆర్ వందన, ఇచ్ఛాపురం

తప్పు చేయకపోయినా ఏదో పొరబాటు చేశానని మన్నింపు కోరే వ్యక్తి గురించి ఏమనుకోవాలి?

ముందర కాళ్ళకు బంధం వేసేవాడని

దండం సూర్యనారాయణ, కొత్తగూడెం

సుమలతగారూ! కష్టాలు ఎక్కువయ్యే కొద్దీ ఏమనిపిస్తుంది?

చివరికి గుండె బండబారి, ఇంతకు మించిన కష్టాలు ఇక ఏం వస్తాయిలే - అనిపిస్తుంది

రామవాచారి, భీమవరం

మీరు పుస్తకాలు తెగ చదువుతూఉంటారని ఒకరి ప్రశ్నకు జవాబిచ్చారు కొందరు ఆంగ్ల రచయితలు తాము చనిపోవడానికి ముందే తమ సమాధి మీద ఏమని చెక్కాలో రాసి ఉంచుతారట అది అవివేకం కదా?

నిద్ర పోవడానికి ముందు తలగడ సిద్ధం చేసుకోవడం లాంటిదే అదే ఇందులో అవివేకమేముంది! ◻

గమనిక

ఈ వారం ఉత్తమ ప్రశ్న గా ఏదీ ఎంపిక కాలేదు -సం

కూపన్


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా



స్మ్రాట్ లో రమేష్ సోనం

బాలకృష్ణ రాఘవేంద్రరావుల దొంగ రాముడు

విదేశాలనుంచి తిరిగొచ్చిన నాయకుడు దిగజారిన మన దేశ పరిస్థితులను గుర్తించి శ్రమించే వారికే ఫలితం దక్కేందుకు కృషి చేస్తాడు ఈ ప్రయత్నాన్ని కొందరు స్వార్థపరులు అడ్డుకుంటారు ఆ విఘాతాలను నాయకుడు ఎదుర్కోవడం ప్రధానాంశం అన్నారు కె రాఘవేంద్రరావు ఈయన దర్శకత్వంలో చలసాని గోపి నిర్మించే గోపి ఆర్ట్ ఎక్సర్స్ వారిపై చిత్రంలో బాలకృష్ణ రాధ మోహన్‌బాబు చంద్రమోహన్ శివకృష్ణ ఎ ఎల్ నారాయణ బాలాజీ చలపతిరావు వై విజయ కుయిలీ శ్రీదుర పండరీబాయి పాల్గొంటున్నారు పరుచూరి సోదరుల మాటలు జొన్న విత్తుల పాటలు చక్రవర్తి సంగీతం కె ఎస్ ప్రకాష్ ఛాయ సతీం నృత్యాలు భాస్కరరాజు శిల్పం రవి– అనిల్ కిషోర్ సునీల్ వర్మ సహకార దర్శకత్వం రామ్మోహనరావు సతం ప్రొడక్షన్ డి వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు

కృష్ణంరాజు బాపినీడుల మా ఇంటి మహరాజు

ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 10 వరకు జరిగిన షెడ్యూల్‌తో పాచ్‌వర్క్ మినహా షూటింగ్ దాదాపు పూర్తయినట్లే అన్నారు విజయబాపినీడు ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కృష్ణంరాజు ప్రధాన పాత్ర నిర్వహిస్తూ నిర్మించే పై చిత్రంలో జయసుధ పూర్ణిమ తులసిరాం రాజేష్ నూతన్‌ప్రసాద్ కోట శ్రీనివాసరావు వేలు సారధి రాళ్ళపల్లి నిర్మల తులసి సంధ్య పాత్రధారులు కాశీవిశ్వనాధ్ సంభాషణలకర్త బాబూరావు రచనా సహకారం అందజేశారు భువనచంద్ర గీతాలకు వాసూరావు స్వరకర్త మహీధర్ ఛాయ దిలీప్‌సింగ్ శిల్పం విక్కీ సాహసాలు ప్రమీల నృత్యాలు జ్యోతిప్రసాద్ ప్రొడక్షన్ డి వెంకటరత్నం కూర్పుతో యు వి సూర్యనారాయణరాజు నిర్మిస్తున్నారీ చిత్రాన్ని మా ఇంటి మహరాజు– కృష్ణంరాజు ఈయన సహధర్మచారిణి పార్వతి –జయసుధ సంతానం తులసిరాం రాజేష్ పూర్ణిమ అల్లుడు – శుభలేఖ సుధాకర్ అని తెలిపారు విజయబాపినీడు

చందమామ రావే లో చంద్రమోహన్



_జి.వి.జి.

కృష్ణ దర్శకత్వంలో శ్రీ వెంకట పద్మావతి పిక్చర్స్

మొదటి షెడ్యూల్ మూడు వారాల పాటు జరిగింది సెప్టెంబర్‌లో పది రోజులు అక్టోబర్‌లో పది రోజుల షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది మా రమేష్ సరసన ఓ కొత్త నాయిక నటిస్తుంది అన్నారు కృష్ణ ఈయన స్క్రీన్‌ప్లే కూర్పు దర్శకత్వంలో డి కాశీవిశ్వనాధరావు నిర్మిస్తున్న శ్రీ వెంకట పద్మావతి ఎక్చర్స్ వారి చిత్రంలో కృష్ణ రమేష్ జయప్రద మోహన్‌బాబు గొల్లపూడి కోట శ్రీనివాసరావు పద్మనాభం రాజ్యలక్ష్మి రాజసులోచన ఆదిగా గలవారు పాల్గొంటున్నారు వియత్నాం వీడు సుందరం కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు చక్రవర్తి సంగీతం వి ఎస్ ఆర్ స్వామి ఛాయ బి చలం శిల్పం సలీం- రఘు నృత్యాలు వి జగదీశ్ -

...న, కుట్టి పద్మిని, నూతన్‌ప్రసాద్





"రౌడీ బాబాయ్"లో కళ్యాణచక్రవర్తి

ధవళ చిన్నారావు నిర్వహణతో డి సత్యనారాయణరావు సమర్పణ

రాజాచంద్ర దర్శకత్వంలో కళ్యాణ చక్రవర్తి

గోదావరి గట్టు మీద పచ్చని పొలాల మధ్య పాడి పంటలతో విలసిల్లే ఒక గ్రామంలో నడిచే కథ డిసెంబర్ 1 నుంచి రాజమండ్రి పరిసరాలలో నిరవధికంగా షూటింగ్ అన్నారు రాజాచంద్ర ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో పాలడుగు సూర్యనారాయణ ధీ సత్యనారాయణ రాజా నిర్మించే ఎస్ ఆర్ మూవీస్ తొలి చిత్రంలో కళ్యాణ చక్రవర్తి సరసన స్వాతి గౌతమి నాయికలు సత్యనారాయణ నూతన్ ప్రసాద్ రాజా జయంతి పుష్పలత రాళ్ళపల్లి ఎలేశ్వరం రంగా పులిరాజా చిట్టిబాబు చంద్రిక లక్ష్మీషా మహీజ శ్రీదుర హసూజ చిడతల అప్పారావు ఇతర పాత్రదారులు జాలాది మాటలు రాజ్ కోటి సంగీతం ఎ లక్ష్మణ్ ఛాయ పేకేటి రంగా శిల్పం తార నృత్యాలు సంపాదేవ్ సంయుక్త దర్శకత్వం బాబు- మురళి ప్రొడక్షన్ ఎనర్జీ కూర్పు తాడి రంగవరప్రసాద్ సహకార దర్శకత్వంతో టి సత్యనారాయణ సమర్పణ



ఇంద్రజాల రజతోత్సవ సంవత్సరంలో అడుగిడిన ప్రముఖ మెజీషియన్ బి. వి. పట్టాభిరామ్‌కు మద్రాసు కళాసాగర్‌వారు ఘనంగా సన్మానం చేసినప్పటి చిత్రం. చిత్రంలో శ్రీ పి. బి. శ్రీనివాస్, శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి, శ్రీ పట్టాభిరామ్‌గార్లని చూడవచ్చు

జంధ్యాల దర్శకత్వంలో రామా నాయుడు చిత్రం అహ నా పెళ్ళంట

నాయికా నాయకుల ప్రేమకు ఇరువురి పెద లూ అడ్డు పడతారు ఈ అడ్డు గోడలను చేదించుకుని ప్రేమికులు కలుసుకోవడం అద్యంతం ఉత్కంఠతో హాస్య స్ఫోరకంగా సాగుతుంది ఆదివిష్ణు రచన సత్యంగారిల్లు మాతృక అన్నారు జంధ్యాల ఈయన దర్శకత్వంలో డి రామానాయుడు నిర్మించిన సురేష్ ఎంటర్ ప్రైసెస్ వారి పై చిత్రంలో

సినిమా

రాజేంద్రప్రసాద్ రజని నూతన్ ప్రసాద్, కోట శ్రీనివాసరావు శుభలేఖ సుదాకర్ వీరభద్రరావు, రాళ్ళపల్లి సాగర్ బ్రహ్మానందం సంధ్య. ఝాన్సీ, డబ్బింగ్ జానకి పాలొన్నారు రమేష్‌నాయుడు సంగీతం ఎస్ గోపాల్‌రెడి చాయ శీను నృత్యాలు, మార్తాండ్ కూర్పు నిర్వహించారు

నేటి స్వతంత్రం

స్వాతంత్ర్యం సద్ధించిన ఈ నలభై ఏళ్ళల్లో మనదేశం ఏమాత్రం పురోగమించింది? భవిష్యత్తు ఎలా ఉంటుంది – అనే అంశంతో అల్లబడిన కథ అన్నారు టి గోపాలకృష్ణ ఈయన కథ స్క్రీన్ ప్లే దర్శకత్వంలో కె సూర్యనారాయణ నిర్మించే శాలివాహన ఫిలిమ్స్ వారి పై చిత్రంలో షావుకారు జానకి దగుబాటి రాజా చిత్ర రాజా కోట శ్రీనివాసరావు మాడా లై విజయ అన్నపూర్ణ డిస్కో శాంతి పొట్టి ప్రసాద్ దమ్ చంద్రశేఖర్ కరుణ్ పాత్ర దారులు కాశర్ల మాటలు బి శంకర్ సంగీతం హరనాద్ ఛాయతో ఎ హెచ్ నారాయణ ప్రొడక్షన్ కంట్రోలర్

క్రాంతికుమార్ దర్శకత్వంలో శారదాంబ

శారదా నిలయాలైన విద్యాలయాలు రాజకీయాల విష వాయువులతో ఎలా కలుషిత మవుతున్నవో.

"అనామిక"లో కాశీనాథ్, తరంగిణి





అట్లా సుత్తారేటండీ? ఇప్పుడు నా రిక్షాలోనే గదండీ మిమ్మల్ని ఈడకి తీసుకొచ్చింది?

విద్యార్థినిగా కాలేజి ప్రాంగణంలో అడు గెట్టిన కన్నెపిల్ల కలియుగ కీచకుల్ని ఎలా ఎదుర్కొన్నదీ వగైరా అంశాలతో అబలలను జాగృత మొనరు స్తుంది, అన్నారు మహిళాభ్యుదయ చిత్రాలను రూపొందించడంలో తనకు తానే సాటి అనిపించు కున్న శ్రీ క్రాంతి చిత్ర అదినేత క్రాంతికుమార్ ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన పై సంచలన చిత్రంలో ఊర్వశి శారద మోహన్ జె వి సోమ యాజులు పి జె శర్మ ప్రదీప్ శక్తి సాక్షి రంగారావు స్రవంతి, డబ్బింగ్ జానకి నవ నాయిక స్వాతి నవ నటులు గుంటూరు శాస్త్రి శ్యామ్ డి అప్పారావు రచయిత తనికెళ్ళ భరణి పాత్రదారులు వేటూరి చక్రవర్తి కె ఎస్ హరి రామచంద్రసింగ్ నాగండ్ల రామచంద్ర సారిక ప్రభృతులు తెర వెనుక కృషి చేశారు.



"ఆత్మబంధువులు"లో అక్కినేని, జయసుధ



"దొంగగారూ! స్వాగతం!!"లో కృష్ణ, విజయశాంతి

కాశీనాధ్ దర్శకత్వంలో అనామిక

టైటిల్‌ని బట్టే ఊహించుకోవచ్చు ఇందులో ఎంతో సస్పెన్స్ ఉందని -- మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించే రీతిలో కేవలం ఉత్తరాలే ఈ చిత్రంలో అనూహ్యమైన మలుపులు తీసుకొస్తాయి కర్నాటకలో అఖండ విజయాన్ని సాధించిన ఈ చిత్రాన్ని తెలుగు వారికి మరింత నచ్చేలా పతాక సన్నివేశాలను రీ షూట్ చేశాం అన్నారు పి జనార్దనరెడ్డి ఈయన అనుభవం అనంతరం కాశీనాద్ దర్శకత్వంలో నిర్మించే అనామిక చిత్రంలో కాశీనాధ్ అభినయ తరంగిణి జయగణేశ్‌తో పాటు స్వాతి అనే నవనటిని పరిచయం చేస్తున్నాం రాజశ్రీ రచన ఎల్ వైద్యనాదన్ సంగీతం ఎ సుబ్రహ్మణ్యం కూర్పు నిర్వహిస్తున్నారు

దొంగ కాపురం లో వ్యర్థ ప్రయత్నం

సీసా సుందరమూర్తి (గొల్లపూడి మారుతీరావు) క్రీగంట చూశాడు అల్లుడూ! నీ బుర్రలో బుద్ధి తక్కువరా. మొగ్గ పువ్వు అవబోయే టైముకి తెంపేయడం చాలా తెలివి తక్కువనుకో అన్నాడు

ప్రభు (కల్యాణ చక్రవర్తి) నొసలు చిట్లించాడు "ఏ విషయం మావయ్యా నువ్వు మాట్లాడేది?

'భారతి విషయమేరా నాలుగైదు రోజులు నీకు దగ్గరగా ఉండేటప్పటికి ఆ అమ్మాయిలో కాస్త మార్పొచ్చిందిరా మరో రెండు రోజులు బ్రతిమాలైనా నువ్వు ఉంచావనుకో ఖచ్చితంగా మారిపోయేది అలా అనుకోడం నీ భ్రమ మావయ్యా? ఆడదాని కోపాన్ని పోగొట్టొచ్చు బాధను పోగొట్టొచ్చు కాని పొగర్ని మాత్రం తేలిగ్గా పోగొట్టలేం భారతి లాంటి పొగరుబోతు ఆడది – ఆ పొగరు పోతే తప్పమారదు ఏదో ఎదురు దెబ్బ తినాలి ఏది మంచో ఏది చెడో తనకు తెలుస్తుంది అంత వరకూ ఎంత ప్రయత్నించినా లాభం లేదు అన్నారు ప్రభు

సీసా సుందరమూర్తి గుటక వేశాడు

కోడి రామకృష్ణ కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం వహించే నవభారత్ ఆర్ట్ మూవీస్ దొంగ కాపురం చిత్రానికి డి ప్రతాపరాజు నిర్మాత □




'మా ఇంటి మహారాజు"లో తులసీరాం, తులసి

"పుష్పక విమానం"లో కమల్‌హాసన్, అమల



"శ్రీమతి ఒక బహుమతి"లో జయసుధ, చంద్రమోహన్




నైసర్గిక పుష్పాలతో ఏది కాదో సాధ్యం
నైసర్గికమైన స్వస్తిక్ శీకేకాయ్ సబ్బుతో అది సాధ్యం
అధికమవుతుంది మీ కేశ సౌందర్యం
SWASTIK
SHIKAKAI
BEAUTY SOAP FOR THE HAIR
స్వస్తిక్ శీకేకాయ్ సబ్బు ఇప్పుడు మళ్లీ లభిస్తోంది.

వ్యక్తిగతం

అలీబాబా లేకపోయినా 40 దొంగలు!



ఫిలిప్పైన్స్ నుంచి నియంత మార్కోస్ పారిపోయినా లంచగొండి తనం అవినీతి పారిపోయి నట్టు కనబడడం లేదు స్వయంగా అధ్యక్షురాలు అక్వినో సోదరుడు, కాంగ్రెస్ సభ్యుడు జోస్ కొజా జూనియర్ మీద అవినీతి ఆరోపణలు వస్తున్నాయి పీఎంగ్ అని పిలవబడే జోస్ టింగ్ టింగ్ అని ఎలవబడే ఆయన భార్య మార్గరిట అనేక అవినీతి చర్యలకు పాల్పడు తున్నారు విలాసవంతమైన భారీ కోడి పందాల పట్ల ఆసక్తి గల కొజావాంకో తన బంధుత్వాన్ని ఉపయోగించుకుని తన స్నేహితులకు అక్రమ సహాయాలు చేస్తున్నారు దక్షిణ ఫిలిప్పైన్స్ మలేషియా సింగపూర్ల మధ్య వినియోగ వస్తువుల వాణిజ్యంలో టింగ్ టింగ్ జోక్యం చేసుకుంటున్నది ఇప్పుడిప్పుడే ఈ జంటను దూరంగా ఉంచడానికి శ్రీమతి అక్వినో ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది అలీబాబా వెళ్ళిపోయాడు గానీ 40 దొంగలు మిగిలే ఉన్నారు అని ఈ పరిణామాల గురించి ఆదేశపు రోమన్ కాథలిక్ నాయకుడు ఎన్ వ్యాఖ్యానించారు

అమెరికాలో భారతీయ 'భూషణం'




అమెరికాలో కెల్లా అత్యుత్తమ విజ్ఞాన శాస్త్ర విద్యార్థులుగా ఎంపికయిన ఆరుగురిలో ఒకరు భారతీయ బాలిక వర్జీనియాలోని మెక్ లీన్ హైస్కూల్లో 11వ గ్రేడ్ చదువుతున్న కేష్ని భూషణ్ ఈ అత్యున్నత గౌరవాన్ని మరి నలుగురు అమెరికన్ విద్యార్థులతో ఒక దక్షిణ కొరియా విద్యార్థి తో కలిసి పంచుకుంది కేష్ని తండ్రి శ్రీ భూషణ్ భారత దౌత్య కార్యాలయం (వాషింగ్టన్)లో ఫస్ట్ సెక్రటరీగా పని చేస్తున్నారు 1988 మార్చి 21 న వైట్‌హవుస్‌లో జరిగే ఉత్సవంలో అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ ఈ బాలికకు గౌరవ పత్రం ప్రదానం చేస్తారు కేష్ని వెయ్యి డాలర్ల విద్యా పారితోషికంతో పాటు అనేక బహుమతులను ఈసరికే గెలుచుకుని ఉన్నది ఫెయిర్ ఫాక్స్ కౌంటీ ఎడ్యుకేషన్ బోర్డుకు విద్యార్థి ప్రతినిధిగా ఎంపికయిన మొదటి భారతీయురాలు కేష్నియే ఆ బోర్డు ఆమెకు విజ్ఞాన శాస్త్రంలో గల అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా గౌరవ పత్రాన్ని అందజేసింది

విమానం నడపటంలో రికార్డులు సృష్టించిన మహిళ!



ఎనిమిది సంవత్సరాల క్రితం విమాన యానమంటే భయపడుతూ ఉండే బ్రూక్ నాప్ ఇప్పుడు ప్రపంచ ప్రసిద్ధ విమాన చోదకురాలయింది 41 సం రాల వయస్సు గల బ్రూక్ నాప్ ఇప్పటికి విమానం వేగంగా నడపడంలో 111 రికార్డులు స్థాపించింది జెట్ ఎయిర్‌వేస్ ఇన్ కార్పొరేటెడ్ అనే చార్టర్ విమాన కంపెనీకి యజమానురాలయింది 1984 లో ఆమె 45 గంటల 32 నిమిషాల 53 సెకన్లలో భూప్రదక్షిణ చేసి రికార్డులను బద్దలు కొట్టింది ఇంకా చిన్న విమానంలో ప్రదక్షిణ చేసి కొత్త రికార్డు సృష్టించడం తన లక్ష్యమని ఆమె ప్రకటించింది!

అరుణ్‌సింగ్‌కి కేంబ్రిడ్జి ఆహ్వానం!



రాజీవుని కటాక్ష వీక్షణాలు కరవైన స్థితిలో మంత్రి పదవిని కోల్పోయిన అరుణ్ సింగ్ ఇప్పుడు పార్లమెంటు సభ్యత్వాన్ని వదులుకోవడమా దీర్ఘకాలం సెలవు తీసుకోవడమా అనే విచికిత్సలో పడ్డారు ఈ విచికిత్సకు కారణం ఆయన ముందున్న మరొక ఆకర్షణీయమైన అవకాశం కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తి స్వీకరించమని ఆయనకు ఆహ్వానం అందిందట ఆయన ఆ ఆహ్వానాన్ని అంగీకరిస్తా రనడానికే అవకాశాలున్నాయట మీమాంస పూర్తయి ఆయన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేస్తే రాజీవ్ గాంధీ డూన్ స్కూలు నేస్తాలలో ప్రభుత్వ సహచరులయిన వాళ్ళ సంఖ్యలో మరొకటి తగ్గుతుంది

నవ్రతిలోవా పునర్విజయం



మార్టినా నవ్రతిలోవా ఐదు సంవత్సరాలలో నాలుగవసారి అమెరికా ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌ను గెలుచు కుంది బలమైన ప్రత్యర్థి పశ్చిమ జర్మనీకి చెంది నటువంటి స్టెఫీగ్రాస్‌ను ఓడించిన నవ్రతి లోవా 1987 సంవత్సరంలో రెండో గ్రాండ్ స్లామ్‌ను గెలుచుకుంది ఓపెన్ ఛాంపియన్ షిప్‌తో నవ్రతిలోవా 35 ఆటలలో పాల్గొనగా ఈ సారితో కూడా కలుపుకొని 34 ఆటలలో విజయాన్ని సాధించింది ఈ గెలుపుతో నవ్రతిలోవా రెండు లక్షల డాలర్ల నగదు బహుమతి కూడ పొందుతుంది దీనితో ఇప్పటివరకు టెన్నిస్ క్రీడాకారు లందరిలోకీ ఎక్కువ సంపాదించిన వ్యక్తి నవ్రతిలోవా అవుతుంది ఆమె మొత్తంగా ఆటలో బహుమతుల రూపంలో రే 1 25 50 243 డాలర్లు సంపాదించింది!

సాహసానికి నాలుగేళ్ల శిక్ష!



సరదాగా చిన్న విమానంలో మాస్కోలో దిగిన మాథియాస్ రస్ట్ నాలుగు సంవత్సరాల శిక్షకు గురయ్యాడు ఈ 19 సంవత్సరాల పశ్చిమ జర్మనీ యువకుడు గత మే 28న అనుమతి లేకుండా సోవియట్ గగనసీమను దాటి మాస్కో నగరం మీద చక్కర్లు కొట్టి క్రెమ్లిన్ ప్రాసాదం ముందర దిగాడు రస్ట్ చేసిన దుస్సాహసానికి అంతర్జాతీయ విమానయాన సూత్రాలను ఉల్లంఘించి నందుకు సోవియట్ ఆకాశ సరిహద్దుని దాటినందుకు సోవియట్ సుప్రీం కోర్టు నాలుగు సంవత్సరాల పాటు నిర్బంధశ్రామిక శిబిరంలో శిక్షను అనుభవించాలని తీర్పు చెప్పింది ☐

డాడీ, వియ్ నీడ్ లవ్!

తిరుమలశ్రీ

పిల్లలు బయట క్యారమ్స్ ఆడుతున్నారు వారి అరుపులతో కేరింతాలతో వరండా దద్దరిల్లి పోతోంది

ఆ అల్లరికి తనలో తానే నవ్వుకుంటోంది వంట వసారాలో కాఫీ కలుపుతున్న శశికళ

గదిలో పడక కుర్చీలో పడుకుని ఆనాటి దిన పత్రికను చదువుతున్న ప్రతాపరావుకు పిల్లల గోల వినిపిస్తూనే వుంది

అయినా విసుక్కోలేదతను రవి అతని మిత్రులూ చిన్న పిల్లల్లా అరచి గోల చేయడం వింతగా అనిపిస్తోంది సరదాగానూ వుంది

రవికి పదిహేనేళ్ళు టెన్త్ చదువు తున్నాడు అతని స్నేహితులు కిరణ్ రాజేష్ సతీష్‌లదీ అదే వయసు అంతా క్లాస్ మేట్సు

ఆ రోజు ఆదివారం కావడంతో రవి ఇంటి దగ్గర సమావేశమయి క్యారమ్స్ ఆడుకుంటున్నారు అందుకే ఆ అరుపులూ కేరింతాలూను

ఆ టీనేజ్డ్ పిల్లల సరదా సంతోషమూ - ప్రతాపరావుకి శశికళకూ ఆనందాన్నీ వుత్సాహాన్నీ కలిగిస్తూ వుంటాయి

ఆ వయసులోని తమ అనుభవాలను నెమరు వేసుకుని మురిసి పోతూంటారు

ఆ పసి వయసు - మనిషి జీవితంలో పసిడి వయస్సు!

చీకూ- చింతా కుళ్ళూ - కల్మషము లేకుండా స్నేహ మాధుర్యాల స్రవంతిలో మునిగి తేలుతూ ఫ్రీ బర్డ్స్‌లా తిరిగే బంగారు ప్రాయమది

అదేమాట ప్రతాపరావు అంటే - ఆ బంగారు ప్రాయంలో అంతిమ సోపానమే - టీ నేజ్ అంటుంది శశికళ టీనేజ్‌కి ముందు సంవత్సరాలను తలచుకుంటూ

అయితే-

ఒకే ఒక విషయం ప్రతాపరావుని తరచు బాధిస్తూ వుంటుంది రవి తన స్నేహితుల్ని ఇంటికి తెచ్చినా తన స్నేహితులను గూర్చి ప్రస్తావించినా ఆ బాధ ఇనుమడిస్తూ వుంటుంది

ప్రతాపరావు గవర్నమెంటు ఆఫీసులో ఓ సాధారణ గుమస్తా ఒక గది వసారా గల ఓ ఇరుకు కూపంలో కాపురం అతనిది ఏకైక సంతానమయినా కొడుక్కి కాస్త ఖరీదయిన బట్టలు కొని పెట్టే స్తోమత కూడా లేనంత పేద జీవితం అతనిది వాడికి తాము ఇవ్వగలిగింది పుష్కల మయిన ప్రేమాను రాగాలు మాత్రమే!

అయితే - చదువులో ఫస్టున వుండే రవికి స్నేహమంతా ధనవంతుల పిల్లలతో నే

కిరణ్ తండ్రి ఓ బిజినెస్ మాగ్నేట్ కిరణ్ స్కూలుకి ఓడల్లాంటి కార్లలోనే వస్తూంటాడు అత్యంత విలువయిన దుస్తులు ధరిస్తూ వుంటాడు పుష్కలంగా డబ్బు ఖర్చు చేస్తూ వుంటాడు

రాజేష్ తండ్రి ఓ పెద్ద ఆఫీసర్ అయితే సతీష్ ఓ కంట్రాక్టర్‌కి ముద్దుల పట్టి ఖరీదయిన జీవితం ఆ పిల్లలది అలాగని అల్లరి చిల్లరగా తిరిగే రకం కాదు వాళ్ళు తెలివయిన వాళ్ళు బాగా చదువు కుంటారు

ఆ నలుగురూ మంచి స్నేహితులు అయితే ఆ నలుగురిలోనూ అన్ని విధాలా నాసిగా కనిపించేది రవి ఒక్కడే ఖరీదయిన దుస్తులలో నవ-నవలాడే మిత్రుల మధ్య సాధారణపు వెలిసిపోయిన కాటన్ దుస్తులలో వేర్పాటుగా కనిపించే కొడుకును చూస్తూంటే మనసు చివుక్కుమంటూ వుంటుంది ప్రతాపరావుకి ఒక్కగా నొక్క కొడుకైనందుకు వాడికి ఓ మంచి గుడ్డయినా కొనలేకపోతున్నానే అన్న వ్యధ కలచి వేసేది అతన్ని

స్నేహితులతో వున్నపుడు రవి యొక్క ప్రవర్తనను ఫీలింగ్సునీ చాటుగా గమనిస్తూంటాడు ప్రతాపరావు కుర్రాడు తనను స్నేహితులతో పోల్చుకుని కించపడుతున్నాడేమో నన్న అనుమానం పీడించేది వారి ఐశ్వర్యం ముందు తన పేదరికానికి న్యూనత చెంది లోలోపల బాధపడుతున్నాడేమో ననిపించేది అయితే తెలివయిన కుర్రాడు కావడంతో బయటకు తేలడం లేదు అనుకునేవాడు

స్నేహితులు వెళ్ళాక తల్లి దగ్గరకు వచ్చాడు రవి

మమ్మీ! కిరణ్ డాడీ వాడికి సరికొత్త స్కూటర్ కొన్నారట రేపు స్కూలుకి దానిమీదే వస్తాడట వాడు అంటూ చెప్పాడు వుత్సాహంగా

తనకే కొన్నంత సంబరంగా వాడు చెబుతూంటే ఆలకిస్తున్న ప్రతాపరావుకి మనసు చివుక్కుమంది- రోజూ మూడు కిలో మీటర్ల దూరంలో వున్న స్కూలుకి కాలి నడకను వెళ్ళొచ్చే రవిని తలచుకుని

మమ్మీ! ఇవాళ సతీష్ తొడుక్కున్న బట్టలను చూసావుకదూ? వాళ్ళ డాడీ ఫారిన్ నుంచి తెప్పించారట అవి! బావున్నాయి కదూ? అని రవి తల్లితో చెబుతూంటే - కూర్చున్న చోటు నుంచే కొడుకు వంక చూసాడు ప్రతాపరావు

రవి వదనం సంతోషంతో వెలిగి పోతోంది అయితే వాడు తొడుక్కున్న దుస్తులు మాత్రం రంగు వెలసి పోయి వెల -వెల పోతున్నాయి

తనకు తెలీకుండానే గిల్టీగా ఫీలయ్యాడు అతను

★ ★ ★ ★ ★

ఆ రోజు-

రవి స్కూలు నుంచి వస్తూనే కాళ్ళూ- చేతులూ కడుక్కో కుండానే సరాసరి తల్లి దగ్గరకు పరుగెత్తాడు

కొడుకు వరుస చూసిన శశికళ వాడేదో వార్త మోసుకు వచ్చినట్లు గ్రహించింది

ఏమిటి రవీ? మీస్కూల్లో ఈ రోజు ఏదయినా విశేషం జరిగిందా? అంటూ ప్రశ్నించింది చిరునవ్వుతో

ఔను మమ్మీ! మా క్లాసు పిల్లల్ని మద్రాసు ఎక్స్కర్షన్‌కి తీసుకు వెళతారట మనిషికి మూడు వందలు అవుతుందట అన్నాడు రవి వుత్సాహంగా

మాట్లాడలేదు శశికళ

మద్రాసు ఎంతో బావుంటుందటకదు మమ్మీ? అక్కడ చక్కగా మెరీనా బీచ్ ఎయిర్ పోర్ట్ సి పోర్ట్ హార్బరులో పెద్ద -పెద్ద ఓడలూ మహా బలిపురం ఓహ్! చూడాల్సిన ప్రదేశాలు చాలా-చాలా వున్నాయట! ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు వాడు మా క్లాసు పిల్లలంతా తప్పక వెళతారట మమ్మీ! కిరణ్ రాజేష్ సతీష్‌లు అప్పుడే మాస్టారికి తమ పేర్లు కూడా ఇచ్చేసారు

జాలిగా మందహాసం చేయడం మినహా ఏమీ అనలేక పోయింది శశికళ తమ పరిస్థితి ఏమిటో తనకు బాగా తెలుసును మూడు వందలు కట్టి కొడుకును ఎక్స్కర్షన్‌కి పంపే స్తోమత తమకు ఎక్కడిది!?

నెమ్మదిగా మాట మార్చి వాష్ చేసుకుని రా నాన్నా కాఫీ ఇస్తాను అంది

కాఫీ త్రాగేసి రోజూలా ఆటలకు వెళ్ళిపోకుండా ఇంకా అక్కడే తచ్చాడుతూన్న కొడుకుని చూసి ఏదో అర్థమయిందానిలా లోలోపలే జాలి పడింది శశికళ

ఇంకా ఆటలకు వెళ్ళలేదా రవీ? అని అడిగింది మామూలుగా

ఇవాళ వెళ్ళడం లేదు మమ్మీ! అని జవాబిచ్చాడు వాడు

ఏమీ అనలేదామె

కొంతసేపాగి మళ్ళీ తల్లి దగ్గరకు వచ్చాడు వాడు

"మమ్మీ! పిక్నిక్ గురించి డాడీని అడగమంటావా? అని అడిగాడు మెల్లగా

ఏం చెప్పగలదు తాను?

అయినా, చెంబుడు చన్నీళ్ళు వాడి వుత్సాహంపైన గుమ్మరించడం ఇష్టం లేక చెప్పి చూడు" అంది తెచ్చిపెట్టుకున్న నవ్వుతో

తల్లి అలా అనడంతో కొంత ధైర్యం వచ్చింది వాడికి

కాసేపు తండ్రి కూర్చున్న చోటనే తచ్చాడాడు

అంతకుముందే ఆఫీసు నుంచి వచ్చి పడక కుర్చీలో విశ్రాంతి తీసుకుంటూన్న ప్రతాపరావు అంతా అలకిస్తూనే వున్నాడు చేతిలోని న్యూస్ పేపర్ని అడ్డు పెట్టుకుని అంతా గమనిస్తూనే వున్నాడు కొడుకు అక్కడక్కడే తచ్చాడడం తెలుస్తూనే వుంది కొడుకు తనను అడగాలనుకుంటూన్న దేమిటో తానెరుగును అడగడానికే ధైర్యం చాలక తచ్చాడుతూ వున్నాడన్న సంగతీ గ్రహించాడు కాని ఏం చేయగలడు తాను? ״

ఎలాగైతేనేం కొంత సేపటికి ధైర్యం పుంజుకున్నట్లున్నాడు, మెల్లగా తండ్రిని సమీపించాడు రవి

"డాడీ! అన్నాడు

పేపర్ ప్రక్కకు తొలగించి, 'ఏమిటన్నట్లు' చూసాడు ప్రతాపరావు

స్కూల్ పిక్నిక్ గురించి చెప్పాడు రవి వుత్సాహంగా

మనంతట మనం వెళ్ళాలంటే రెట్టింపు ఖర్చవుతుందట, డాడీ! పైగా నలుగురితో కలిపి వెళితే ఎంచక్కా ఎంజాయ్ చేయొచ్చునని మా మాస్టారు చెప్పారు" అన్నాడు

ఊఁ" అన్నాడు ప్రతాపరావు

లోలోపల బాధగా వున్నదతనికి పసివాడి కోర్కె తీర్చలేని తన అశక్తతకు.

"నా ఫ్రెండ్సు అంతా వెళతారట నేనూ వెళ్ళనా, డాడీ?"

చివరకు తెగించి అడిగేసాడు రవి

'ఔను, కాదు' అనలేక పోయాడు ప్రతాపరావు

సాలోచనగా కొడుకు ముఖంలోకి చూస్తూ వుండిపోయాడు కొన్ని క్షణాలపాటు

తండ్రి చూపులకు అర్థం తెలీక ఏదో తప్పు చేసినవాడిలా తల వంచుకున్నాడు రవి

భర్త ఏం చెబుతాడో అన్న కుతూహలంతో వంటింట్లోంచి చెవులు అప్పగించింది శశికళ

చేయి చాపి కొడుకును ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు ప్రతాపరావు

'చూడు, నాన్నా! ఈ ఏడాది టెన్త్ పాసవుతావు నువ్వు ఆతరువాత నిన్ను కాలేజ్‌లో చేర్పించాలంటే తగినంత సొమ్ము కావాలిగా మరి? ఇప్పుడు పిక్నిక్స్ అంటూ వందలు ఖర్చు చేసేస్తే తరువాత నీ కాలేజ్ ఫీజులకు సమస్య రాదూ? నువ్వు బాగా చదువుకుని వృద్ధిలోకి వస్తే మద్రాసే ఏమిటి – బొంబాయి, ఢిల్లీ వగైరా మహా నగరాలు ఎన్నయినా చూడొచ్చును పిక్నిక్‌కి వెళ్ళడం లేదని నిరుత్సాహపడకు పరీక్షలకు బాగా ప్రిపేరయి ఫస్టు మార్కులతో పాసవ్వు

అంతకంటే ఏం చెప్పాలో, ఎలాచెప్పాలో తెలీలేదు ప్రతాపరావుకి

అంతవరకు వుత్సాహంతో ఆశతో వెలిగిపోయిన రవి వదనం, తన పలుకు లతో ఫ్యూజు పోయిన బల్బులా అయిపోవడం చూసి, మదిలో కలుక్కుమంది అతనికి

అప్రయత్నంగా వంట గది వైపు చూశాడు చాటుగా కన్నులు తుడుచుకుంటూన్న భార్య కనిపించింది

అపరాధిలా ముఖాన్నికి న్యూస్‌పేపర్ అడ్డు పెట్టేసుకున్నాడు

రవి ఇంకేమీ అనలేదు తండ్రి పలుకులకు బుద్ధిమంతుడిలా తల వూపి అక్కడినుంచి వెళ్ళిపోయాడు గదిలో మూలనున్న చాప తెచ్చుకుని పరచుకుని పుస్తకాలు ముందు వేసుకుని కూర్చున్నాడు, హోమ్ వర్క్ చేసేందుకు

రవిని చూస్తుంటే ప్రతాపరావు మస్తిష్కంలో రక – రకాల ఆలోచనలు, వూహలు చెలరేగాయి

రవి ఏమీ అనడేం?

తన కోర్కె తీరని ప్రతిసారీ ఎందుకలా–



మౌనంగా వుండిపోతాడు?

తనకోర్కె తీర్చి తీరాలంటూ ఎదురు తిరగడేం?

కనీసం ప్రొటెస్ట్ చేసినా బావుండు ననిపిస్తోంది

అందువల్ల ఆకుర్రాడిలో అణగివున్న ఆగ్రహం వేడి బయటపడతాయి ఆతరువాత మనసు తేలికవుతుంది

అంతేకాదు- వాడి మనసులో ఏమున్నదో తెలుసుకునే అవకాశమూ వుంటుంది

కాని-

రవి మౌనం ప్రతాపరావును ఎంతో బాధిస్తోంది

బాధకంటె ఎక్కువగా భయపెడుతోంది!

కారణం - ఏళ్ళ తరబడి లోలోపల పేరుకు పోయిన అసంతృప్తి నిరాశ నిస్పృహలు కాల క్రమంలో కొడుకును ఏం చేస్తాయో నన్న ఆందోళన!

పైగా-

ఎందుకు వీలుకాదు? నాకిది తెచ్చి ఇవ్వాల్సిందే! అంటూ రవి ఎదిరించి గొడవ చేసినట్లయితే తండ్రిగా కన్న కొడుకు కనీసావసరాలను సయితం తీర్చలేని అసమర్థుడిగా తనతో నిండుకున్న అసంతృప్తి ఆవేదన- ఎదిరించి వొత్తిడి చేసే కొడుకు పైన ఆగ్రహంగా వెలువడి తన మనసు కూడా తేలిక పడేది!

కాని- తనకు ఆ అవకాశాన్ని ఇవ్వడం లేదు రవి

తండ్రి చేతకాని తనాన్ని మౌనంతో అంగీక రించడం నేర్చుకున్నాడు

వాడి మనసులో నా పట్ల ఈ ఇంటి వాతా వరణం పట్ల అసంతృప్తి బాగా నిండుకుని వుంటుంది అది ఏదో ఒకనాడు లావాలా ప్రేలు తుంది పొంగి పొరలుతుంది అయితే అది ఏ రూపం దాల్చుతుందో! తమను తమ కుటుంబాన్నీ ఏ విధంగా ముంచుతుందో! అన్నదే భయంగా వుంది అనుకున్నాడు ప్రతాపరావు

ఆ ఆలోచనల మూలంగా వెలువడ బోయిన నిట్టూర్పును బలవంతంగా అణచు కున్నాడు

* * * * * *

రవి వాడి స్నేహితులూ టెన్త్ క్లాస్ ఫస్టు

డాడీ, వియ్ నీడ్ లవ్!

క్లాసులో పాసయ్యారు అందరికీ మంచి మార్కులు రావడంతో కాలేజీలో సీట్లు దొరకడం కష్టం కాలేదు

రవి కాలేజ్ స్టూడెంటు అయినా వాడి స్థితిలో మార్పు లేదు వాడి మదిలో ఏమున్నదో కాని పైకి మాత్రం వాడు ఏనాడూ తేలలేదు-

కాని-

నిత్యమూ కొడుకును చూసి లోపల్లోపల గిల్టీగా ఫీలవడం మానలేదు ప్రతాపరావు

ఇలా వుండగా-

ఒకనాటి సాయంత్రం కాలేజ్ నుంచి తిరిగి వస్తూనే రవి చెప్పిన వార్త నిర్ఘాంత పరచింది ప్రతాపరావు శశికళలను

కిరణ్ ఇంటి నుంచి పారిపోయాడట మమ్మీ! విచారంగా అన్న రవి పలుకులు వింటూనే తెల్ల బోయాడు ప్రతాపరావు

కిరణ్ నగరంలో పేరున్న బిజినెస్ మాగ్నెట్ ఏకైక పుత్రుడు పెద్ద భవనం నౌఖర్లు ఓడల్లాంటి కార్లు విలువయిన దుస్తులు పుష్కలంగా డబ్బు చక్కని తెలివి తేటలు మంచి చదువు ఖరీదయిన జీవితం నోరు తెరచి అడక్కుండానే అన్నీ అమర్చే తల్లి దండ్రులూ అన్నీ వున్న కిరణ్ ఇంటి నుంచి చెప్పా చేయకుండా పారిపోవలసిన ఖర్మ ఏమిటి?'

రవిలాంటి కుర్రాడు వయసుతో పాటు ఎదిగే తీరని కోర్కెలతో అవసరాలతో చెలరేగే అసంతృప్తితో రగిలే నిరాశతో ఇల్లు విడిచి వెళ్ళిపోయాడన్నా అర్థం వుంటుంది!

కాని కిరణ్‌లాంటి బంగారం లాంటి కుర్రాడి కేమిటి ఈ అవస్థ అవసరమూను? అనిపించింది ప్రతాపరావుకి

తన ఆశ్చర్యాన్నీ అపనమ్మకాన్నీ బయట పెట్టకుండా వుండలేక పోయాడు అతను

"బంగారు చెంచాతో పుట్టిన కిరణ్ వంటి కుర్రాడు డబ్బూ - దస్కమూ మందీ - మార్బలమూ పుష్కలంగా వున్న కుర్రాడు ఇంటి నుంచి పారిపోయాడంటే నమ్మశక్యం కాకుండా వున్నది శశీ! మన రవిలాంటి కుర్రాడయితే తీరని కోర్కెలతో సతమత మవుతూ పెరుగుతూన్న అసంతృప్తిని తట్టుకోలేక అలిగి వెళ్ళిపోయాడన్నా అర్థం వుంది! అన్నాడు భార్యతో

తీరా అనేసాక తన తప్పు గ్రహించి నాలుక కరచుకున్నాడు రవి పేరు ఎత్తి వుండకూడదేమో ననిపించడంతో గిల్టీగా భార్య ముఖంలోకి చూసాడు

శశికళ ఏదో అనబోయేంతలోనే రవి నవ్వి ఇలా అన్నాడు- కిరణ్‌కి ధనం పుష్కలంగా వుంది లేనివి ప్రేమానురాగాలే డాడీ! నాకు ధనం లేకపోవచ్చును కాని ప్రేమానురాగాలు పుష్కలంగా వున్నాయి!!

ఆ మాట అంటూంటే కొడుకు వదనంలోని వెలుగు, తేజస్సు కన్నులలో విరిసిన సంతృప్తి మెరుపూ- ఆ తల్లిదండ్రుల దృష్టిని తప్పించుకో లేదు

రవి పలుకులు ప్రతాపరావులో ఎనలేని ఆనందాన్ని కలిగించాయి

ఎంత చక్కగా వివరించాడు - తన మనస్సును!

ఇన్నాళ్లూ రవిని గురించి ఏవేవో వూహించుకుని ఎంతటి అపోహకు గురయ్యాడు తాను! ఎంతగా మథన పడ్డాడు!!

హఠాత్తుగా గుర్తు కొచ్చింది అతనికి- అప్పుడప్పుడు కిరణ్ గురించి రవి చెప్పిన విషయాలు

కిరణ్ తండ్రికి బిజినెస్సే జీవితం!

తల్లికి తన మహిళా మండలి మీటింగులే లోకం!

ఒక్కనాడూ కొడుకును గురించి వారు శ్రద్ధతో పట్టించుకున్నదే లేదు ఒక్క పూటా కొడుకుతో కలిసి భోజనం చేసిందే లేదు

ఆకుర్రాడికి ఏలోటూ లేకుండా అన్నీ అమర్చడంతో తమ బాధ్యత తీరిపోయినట్లు భావించే ఆ తల్లిదండ్రులకు సంతాన మయిన కిరణ్ వంటి మంచి కుర్రాడు సయితం తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు దూరమయి గుండెలలో అసంతృప్తిని పెంచుకోవడంతో విరక్తితో ఇల్లు విడిచి వెళ్ళిపోవడంలో ఆశ్చర్య మేముంది? అనిపించింది ఆలోచిస్తే ప్రతాపరావుకి


డాడీ!

సాలోచనగా వున్న తండ్రిని వుద్దేశించి మళ్ళీ అన్నాడు రవి

వియ్ నీడ్ లవ్- నాట్ రిచెస్! ఎస్ డాడీ! మా పిల్లలు కోరేది తల్లిదండ్రుల ప్రేమానురాగాలు వాటి తరువాతనే తక్కినవన్నీను!

బాబూ! రవీ! అంటూ పట్టరాని ఆనందంతో, అనురాగంతో కొడుకును కౌగలించుకున్నాడు ప్రతాపరావు

కొడుకు భావాన్ని అర్థం చేసుకున్న శశికళ ప్రేమగా వాణ్ణి వక్షానికి హత్తుకుని నుదుటిపైన ముద్దాడింది ◻



డాక్టర్ సలహాలు

జి ఎ. డి సి , కడప

నా వయస్సు 45 సంవత్సరములు. నా కన్ను ఈ మధ్యనే శుక్లం అయినది ఆది ఇంకా ముదర లేదు ఈ శుక్లం కరగటానికి అపరేషన్ ద్వారా కాక మరేదైనా మార్గం వున్నదా?

శుక్లాలు కరగటానికి మందు లేమి లేవు, అవి ముదిరేంత వరకూ అప్పుడప్పుడూ కళ్ళ అద్దాలు మారుస్తూ రావలసి వుంటుంది అవి ముదిరిన తర్వాత అపరేషన్ చేసి తీసి వేయవలసి వుంటుంది

ఎ. యస్ జి , ఆదోని

నా వయస్సు 30 సంవత్సరములు కుడి వైపు కడుపు నెప్పిగా వుండుటచేత 2 సంవత్సరముల క్రితం డాక్టర్‌కి చూపించు కున్నాను బేరియంమీల్ ఎక్సరే తీసి క్రానిక్ డుయెూడినల్ అల్సర్ అని చెప్పారు మూడు నెలలు మందు వాడినాను జీర్ణశక్తి సరిగ్గా లేదు కారము, పులుపు తగ్గించినాను అల్సర్‌కి తప్పక అపరేషన్ చేయించు కోవాలా?

ప్రతి డుయోడినల్ అల్సర్‌కీ అపరేషన్ అవుసరం లేదు. క్రమబద్ధమైన ఆహార అలవాట్లతో, మందులతో చాలా మటుకు నయమవుతాయి. అరుదుగా అంటే నెప్పి చాలా కాలం అధికంగా వున్నా, ఎక్కువ వాంతులు వున్నా ఆపరేషన్ అవసరం అవుతుంది.

ఎస్ ఆర్ ఎల్ , అద్దంకి

నా వయస్సు 24 సంవత్సరములు 8 సంవత్సరముల క్రితం నా కుడి కాలుకి కుష్ఠు వున్నదని డాక్టర్ చెప్పారు పాదం అంచులో స్పర్శజ్ఞానం లేదు పాదం వెనుక నుండి కాలు, గజ్జలో, మెడ వెనుక భాగములో నరము అక్కడక్కడ ఉబ్బి వున్నది అప్పటి నుండి డాప్‌సోన్ 100 మి గ్రా, అన్‌సిప్రాన్ వాడు తున్నాను. వ్యాధి పూర్తి నివారణకు మందులు ఇంకా ఎంత కాలం వాడాలి? ఇంకా మంచి మందులు ఏమైనా వున్నాయా? ఇది ఏ రకమైన లెప్రసి? ఇది అంటు వ్యాధా? డాప్‌సోన్ రెసిస్టెన్సి రాకుండా వుండటానికి ఏమి చెయ్యాలి?

రోగం నయమయినదీ, లేనిదీ వైద్యులు ప్రత్యక్షంగా పరీక్షించి తెలియ జేయ్యవలసి వుంటుంది డాప్సోన్ రెసిస్టె లకి శరీరంలో క్రిముల సంఖ్య అధికంగా ఉన్న వారికీ రిఫామైసిన్, లాంపిరిన్ అనే మందులు వాడటం జరుగుతుంది మీకు వున్నది "నాన్‌లెప్రోమేటస్ రకం అనిపిస్తున్నది లెప్రమేటస్ రకం అంత అంటు రోగం కాదు క్రమ బద్ధంగా డాప్సోన్ మాత్రలు వాడుతూ వున్నప్పుడు రెసిస్టెన్స్ ఏర్పడే అవకాశం లేదు ,

డి. కె ఎమ్ , కాకినాడ

నా వయస్సు 16 సంవత్సరములు నేను చాలా సన్నగా వుంటాను ఏ వ్యాధీ లేదు కొంత కాలం క్రితం డాక్టర్ సలహాపై రక్త పరీక్ష, మల పరీక్ష చేయించుకొని మందులు వాడాను నా శరీరం పెరగటానికి గ్రుడ్లు, పాలు తీసుకుంటే ప్రయోజనం వుంటుందా?

లావు అవటానికి గ్రుడ్లు, పాలు తిన్నంత మాత్రాన ప్రయోజనం వుండదు కొందరు ఎంత తిన్నా సన్నగా వుంటారు కొందరు మొదట సన్నగా వున్నా వయస్సు మీరిన కొద్దీ లావవుతారు లావుగా కనబడే వారందరికీ అధిక శక్తి, ఆరోగ్యం వుందనుకోవటం పొరపాటు, ఏ రోగం లేనప్పుడు సన్నగా వున్నంత మాత్రాన నష్టమేమీ లేదు □

సీరియల్

డి.ఎస్.పి. విజయ్

ఆమారి సావిత్రి



(గత సంచిక తరువాయి)

"ఈ రోజు మళ్ళీ వెళదాం అక్కడికి" అన్నాడు శ్రీధర్

అస్తమానం అలా ఒద్దు నిశ్చలమైన అనుభూతికి ఒక్క అనుభవం చాలు

క్షీణో పాంత ప్రయోజన సూత్రం తెలుసా మీకు? ఆకలిగా ఉన్నప్పుడు తిన్న మొదటి ఆపిల్ ఎనలేని తృప్తిని కలిగిస్తుందిట ఇంకోటి తింటే ఆ తృప్తి ఇహ పెరగదు మూడోది తిన్నప్పుడు తృప్తి కొంత తగ్గుతుంది అలా తింటూ పోతే ఆఖరు పండు ప్రయోజనం పూర్తిగా క్షీణించి అదంటేనే అసహ్యం పుడుతుంది దాన్నే మొహం మొత్తటం అంటారు

ఇది మనకూ వర్తిస్తుంది అందుకే నేను రాను ఖచ్చితంగా అన్నది సౌందర్య

రేపు పెళ్ళయిం తరవాత కూడా ఈ సూత్రాన్నే గుర్తు చేస్తుంటావా?"

చెయ్యను అప్పుడిహ సూత్రాలు నిలబెట్టుకోటాలు పోయి బాధ్యత అభిమానం చోటు చేసుకుంటాయి

ఇప్పుడు మాత్రం బాధ్యత అభిమానం లేవా?"

ఇప్పుడు కోరికా ఉద్రేకమే వాటిని డామినేట్ చేస్తుంటాయి అందుకే ఆ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోక తప్పదు

నీ వాదనతో నేను ఏకీభవించటల్లేదు

ఎందుకని?"

ఎందుకో నేను నీ అంత స్పష్టంగా చెప్పలేను కానీ

అదేలా? ఇంతకన్నా మంచి వాదన మీరు చెయ్యలేనప్పుడు నేను ఒప్పించలేనప్పుడు నేను చెప్పిన దాన్ని అంగీకరించాల్సిందే

నా మీద నీకు నమ్మకం లేదు కదూ?"

మీరు ఆ రూట్లో రాకండి నమ్మకం లేకపోతే మొదటి సారి మాత్రం ఎలా ఒప్పుకుంటాను?

ఆ తృప్తిని అనుభూతిలో తీపిని అలాగే ఉండనివ్వండి ఆ అనుభవం మళ్ళీ ఇంకోసారి పొందాలనే బలమైన కోరిక అందుకు అడ్డుగా ఉన్న 'పెళ్ళి' అనే చర్యను త్వరగా ఆచరించి తొలగించుకోవాలనే తహతహను కలిగిస్తుంది

నేను చెప్పేది అర్థం చేసుకోండి

నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాననే నమ్మకం నీకు లేదు గనకనే ఇలా వాదిస్తున్నావు

ఇలా వాదించే అవసరం మీరు నాకు కలగనివ్వకండి మరి

అతని మొహంలో ఆశాభంగం స్పష్టంగా కనిపిస్తోంది వాదులాడ్డం మానేసి బ్రతిమాలటంలోకి దిగాడతను

సౌందర్యా ప్లీజ్ అంతేనా? నా మీద జాలి కలిగటం లేదూ? అన్నాడు శ్రీధర్

జాలి దేనికి? ఏం కష్టమొచ్చిందని?

అతని మొహం చూస్తుంటే నిజంగా నవ్వొస్తోందామెకు

ఇది కష్టం కాక సుఖమా?

ఇలాంటి చిన్న చిన్న కష్టాల్ని అధిగమించగలగటమే విజ్ఞుల లక్షణం

ఇది చిన్న కష్టమా?"

నా దృష్టిలో అంతే

నా దృష్టితో చూడు

అదెలా? మీరు నేనవుతానా? మీ దృష్టి నాకెలా వస్తుంది? అప్పుడిహ నా దృష్టి మీ కొచ్చేస్తుందిగా? ఇహ అది మీకూ చిన్న కష్టంగానే తోస్తుంది నో ప్రాబ్లం!

రావు గదూ?"

రాను

సరే నీ ఇష్టం నువ్వేం నా భార్యవుగావుగా బలవంతాన లాక్కుపోవటానికి అదే నీ ధైర్యం మొహం గంటు పెట్టుకుంటూ అన్నాడు శ్రీధర్

భార్యనయితే మీ చేత ఇలా బలవంతం చేయించుకోనుగా? అన్నది సౌందర్య

నువ్వే నన్ను బలవంతం చేస్తావా!

చూద్దురు గాని

ఈ ఒక్కసారి

నో!

విసురుగా లేచి వెళ్ళిపోయాడు శ్రీధర్

తరవాత రెండు రోజులు ఆఫీస్‌లో కూడా ముభావంగానే ఉన్నాడు సౌందర్యతో

ఆమెను డ్రాప్ చేస్తానని అటెండర్‌తో చెప్పి పంపాడు తను తరవాత వస్తాను మీ రెళ్ళమని జవాబిచ్చిందామె

ఇద్దరికీ చెడ్డట్లుందే సంతోషాన్నాపుకోలేక ఈల వేశాడు సుబ్బారావు

చెడక? ఆయన గారీవిడని ఉద్ధరిస్తాడా? వాడుకున్నాడు మోజు తీరి మొహం మొత్తింది విసిరేశాడు అన్నాడు రాంబాబు

సౌందర్య ఏమిటి రాంబాబుగారూ చెవులు కొరుక్కుంటున్నారు? ఆ రోగమలా ముదరటం మంచిదికాదు దీనికి మన ఎమ్ డి గారి దగ్గర మంచి మందు ఉన్నదట రేపు అడిగి ఇమ్మంటారా? అనటంతో తడబడి పోయి అదికాదు సౌందర్యగారూ సుబ్బారావు కేదో ప్రాబ్లం వచ్చి పడిందట పర్సనల్‌గా మాట్లాడాలి ఇంటికి రానా? అని అడుగుతున్నాడు అన్నాడు రాంబాబు ఖంగారుగా

వెధవ నవ్వొకటి మొహాన అతికించుకుని మరే సౌందర్యగారూ అన్నాడు సుబ్బారావు

వాళ్ళ తడబాటు అసందర్భపు సంజాయిషీ నవ్వు పుట్టిస్తున్నా బలవంతంగా అణుచుకుంది సౌందర్య

"ఇది పోయి ఆ ఎమ్ డి గాడికి ముట్టించెనా వాడిహ ఎందులో నే ఇరికించి

జరిగిన కథ– 11– విజయ్ రహస్యంగా రంగారావు గదిలోకి వెళ్ళి భూగృహం లోంచి నానీని విడిపించుకొస్తాడు నానితో విజయ్‌కి గాఢమైన అనుబంధం ఏర్పడుతుంది విజయ్‌కు సమాచారం అందజేస్తుండే సరితను దుండగులు ఎత్తుకు పోతారు నానీతో విజయ్ సంబంధం పట్ల అనుమానాలు వ్యాపిస్తుంటాయి. కొండిగా వచ్చిన శ్రీధర్‌తో సౌందర్య స్నేహం శారీరక సంబంధం దాకా సాగుతుంది శ్రీధర్ సౌందర్యను పెళ్ళి చేసుకుంటానంటాడు

పారేస్తాడు మనని ఎందుకొచ్చిన గొడవ" అని సర్దుకున్నారు ఆఫీస్‌లో ఎవరికి వారే

* * * *

ఇవిగో అర్జెంటు ఫైల్స్ టైపు చేసుకొచ్చాను సంతకాలు చేస్తే

అక్కడ పెట్టి వెళ్ళు నేను చేసి పంపుతాను ఆమెకు మధ్యలో నే అడ్డొస్తూ ముభావంగా అన్నాడు శ్రీధర్

అంత హోదాలో ఉన్న ఆ పెద్ద మనిషి చిన్నపిల్లాడిలా తన మీద అలుగుతుంటే నవ్వొచ్చింది సౌందర్యకి దాన్ని అపుకునే ప్రయత్నం చెయ్యలేదామె

నీకు నవ్వుగానే ఉంటుంది నా బాధ నీకేం తెలుస్తుంది?" ఉక్రోషంగా అన్నాడు శ్రీధర్

ఏం పాపం! ఏమయింది మీకు?

తెలియని వాళ్ళకు చెప్పగలం తెలియనట్టు నటించే వాళ్ళకేం చెపుతాం?"



డి. ఎస్. పి. విజయ్

నిజంగా నాకు తెలీదు మరి

అయితే నాతో రా చెపుతాను

రావా!"

మరీ అంత నిగ్రహం లేకపోతే ఎలా?!

నిన్ను చూస్తూ నిగ్రహించుకోటం కష్టం సౌందర్యా ఈ ఒక్కసారీ రామ్మా ఇంత బ్రతిమాలించుకోవాలా! ఇంకో సారిలా అడగనుగా నువ్వన్నట్టు పెళ్ళయ్యాకే ఇంక

ఆమె కంఠంలో మెత్తదనాన్ని కనిపెట్టి ప్రాధేయపడుతున్నట్టుగా అన్నాడు శ్రీధర్

సరే కానీ ఈ ఒక్కసారే తరవాత చచ్చినా రాను మీరు అలిగినా కోపగించినా మాట్లాడ్డం మానేసినా ఏం చేసినా రాను అన్నది సౌందర్య

ఓకే ఓకే ఓకే

మరి రేపు ఉదయం మొన్నటిలా వచ్చేస్తావుగా? ఈ సారి వైట్ డ్రస్ వేసుకో సౌందర్యా ఉందా? లేకపోతే సాయంత్రం ఇద్దరం షాపు కెడదాం మంచి చీర నేను కొనిస్తాను అన్నాడతను సంతోషంగా

ఒద్దులెండి నా దగ్గరుంది అయిందా అలక?

నిజానికి అలకేం లేదు నీ మీద అలగటం కూడా కష్టమే అలా నటించకపోతే నువ్వు రావని

గొప్పేలెండి

రేపు ఏం?

ఊఁ!

థాంక్స్

* * * *

'సౌందర్యా

ఊఁ!

నువ్వు చాలా మంచిదానివి

మళ్ళీ దేనికైనా టెండర్ పెట్టబోతున్నారా?"


మరే

దేనికట?

శ్రీధర్ తగ్గు స్వరంలో చెప్పింది విని అదిరి పడింది సౌందర్య ఆమె కళ్ళు అపనమ్మకంతో పెద్దవయ్యాయి

అంతవరకూ మొహంలో మెరుస్తున్న నవ్వు చటుక్కున మాయమయింది

ఛీ! నాకసహ్యం! అన్నది బలవంతాన ఆమెకు కడుపులో భగ్గున



మండుతున్నట్టుంది

అసహ్యం దేనికి? అన్నాడు శ్రీధర్

ఇలా అడుగుతున్నందుకు మీరు సిగ్గు పడాలి

ఇందులో సిగ్గుపడాల్సినంత వింత విషయం నాకేం కనపడ్డం లేదు

మీ భార్యనయితే ఇలాగే అడుగుతారా?

నువ్వు నా కాబోయే భార్యవేగా?

ఈ తియ్యని మాటని నమ్మే ఇంత వరకూ దిగాను

కోపం బాధ ఉక్రోషం ఒక్కసారిగా తన్నుకొస్తున్నాయి సౌందర్యకి లక్షల కొద్దీ అనుమానాలు భయాలు కాలనాగుల్లా మీద పడి బుస కొడుతుంటే తనకు తెలియకుండానే ఏడి చేస్తోంది

ఆసలిదంతా నిజమేనా? ఇలా మాట్లాడుతున్నది శ్రీధరేనా?! అతను తనను పెళ్ళి చేసుకోవటమనేది ఎంత పచ్చి అబద్ధమో ఆమెకు ఇప్పుడు అర్థమవుతోంది

అతని మాటలని ప్రయత్నాలని ఆమె తీవ్రంగా ప్రతిఘటించటంతో ఆ గదిలో విపరీతమైన టెన్షన్ ఏర్పడింది

ఆఖరు సారిగా అడుగుతున్నాను నువ్వు ఒప్పుకుంటావా ఒప్పుకోవా? విసుగ్గా అన్నాడు శ్రీధర్

చచ్చినా ఒప్పుకోను

నిన్నెలా ఒప్పించాలో నాకు తెలుసు

మీ తరం కాదు చావనయినా చస్తాను గానీ మీ కోరిక మాత్రం తీర్చను " అన్నది సౌందర్య

ఆమె కతన్ని చూస్తుంటే చెప్పలేనంత అసహ్యంగా ఉంది ఎడం కాలి చెప్పూడదీసి ఎడాపెడా బాది పారెయ్యాలనిపిస్తోంది

ఇదిగో ఇవి చూడు అంటూ ఓ తెల్లని కవరు తెరిచి ఆమె మీదకు విసిరాడతను

అందులో నుంచి చెల్లాచెదురుగా బెడ్ మీద జారి పడ్డ ఫోటోలు చూడగానే కళ్ళు బైర్లు కమ్మాయామెకు కాళ్ళ కింద భూమి కంపిస్తున్నట్టనిపించింది

వీడు ఈ వెధవ తనని పెళ్ళి చేసుకోనక్కర్లేదు ఇందులో నుంచి తను బయట పడగలిగితే చాలు ఇంత ఘాతుకమా!

ఆడపిల్లలని పెళ్ళి చేసుకుంటానని నమ్మించి, సర్వం దోచుకుని పిరికి వెధవల్లా మొహం చాటు చేసుకునే రోగ్స్ గురించే విన్నది గానీ, అంతకన్నా దుర్మార్గుడైన ఈ శ్రీధర్ గాడి లాంటి వాళ్ళ గురించి తను వినలేదు

వీడు వీడు

పరపరా ఆ ఫోటోలను చించేసిందామె కసిగా

నీ మొహం! అంతా నీలాంటి దద్దమ్మలే ఉందరు ఆ ఫోటోల తాలూకు ఇంకో సెట్, నెగెటివ్‌లు నా దగ్గర భద్రంగా ఉన్నాయి

వీటిని మన ఆఫీసులో ఏ వెధవ కిచ్చినా చాలు ఇహ మిగిలిన వాళ్ళంతా కలిసి నిన్ను తలా కొంచం నంచుకు తింటారు అన్నాడు శ్రీధర్

ఆవేశాన్ని పట్టలేక పోయిందామె బాస్టర్డ్ అంటూ శ్రీధర్ని ఎడంకాలితో ఈడ్చి తన్ని, కాండ్రించి ఉమ్మేసింది అవమానంతో మండి పోయిన శ్రీధర్ రాక్షసుడిలా మారాడు అతని నడుముకున్న బెల్ట్ ఆమె నగ్న శరీరం మీద విచక్షణా రహితంగా నాట్యం చేసింది

తను ఎదురుగా నిలబడి, అజంతా ఎంటర్ ప్రయిజెస్ ఓనరు నరహరిని ఆమె మీదికి ఉసి గొలిపాడు

ఇద్దరూ కలిసి రేచుకుక్కల్లా పీక్కు తిన్నారామెను

ఇహపో బయటికి అందరికీ ఏమని చెప్పుకుంటావో చెప్పుకో రోడ్డున పడు

ఇంకోటి కూడా గుర్తుంచుకో! మేం ఎప్పుడు కావాలంటే అప్పుడు నువ్వొచ్చి మా ఎదురుగా నగ్నంగా నిలబడాల్సిందే త్వరలో నే బ్యూస్సార్‌ని కూడా పావనం చేద్దుగాని అంటూ సౌందర్యను బయటకు గెంటేశాడు శ్రీధర్

ఆ బిచ్ రోడ్డునపడి అందరికీ చెపితే . అనవసరంగా ఇరుక్కోమూ? అన్నాడు నరహరి

ఏడిసింది అన్నీ దిగమింగి చచ్చినట్టు పడుంటుంది లేదా ఎందులో నన్నా దూకి చచ్చూరు కుంటుంది

మన మీద దెబ్బ తియ్యటానికి అది హైక్లాస్ లేడీ కాదు రోడ్డునపడి అల్లరి పెట్టటానికి లోక్లాస్ అడది కాదు పరువు, ప్రతిష్ఠ అంటూ పడి చచ్చే మధ్య తరగతి స్త్రీ అది పిరికితనం దాని ఊపిరి

మన బెదిరింపులకు జడిసి తిరిగి మన కాళ్ళ దగ్గరకే వస్తుందది ఇలాంటి వాళ్ళ గురించి మనం వర్రీ అవక్కర్లేదు అదీగాక మనం చెప్పినట్టు వినేటట్లయితే దానికి నేను కొంత ఎమౌంట్ ఆఫర్ చేశాను ఆ ఆకర్షణ కయినా అది లొంగి వస్తుంది

కాకపోతే నా మీద చాలా ఆశలు పెట్టుకుందది హఠాత్తుగా అవి తిరగబడేసరికి అలా పిచ్చి కుక్కలా అరుస్తోందంతే అన్నాడు శ్రీదర్ నిర్లక్ష్యంగా

* * * * * * * * *

కళ్ళు తెరుచుకుని చీకట్లోకి దెయ్యంలా చూస్తూ పడుకుంది సౌందర్య

వచ్చీ రాగానే జ్వరం తగిలిందంటూ మంచ మెక్కేసింది ఒళ్ళంతా పచ్చి పుండులా వుంది మనసు అంతకన్నా పచ్చిగా ఉంది

భయం జుగుప్స నిస్సహాయత ఆమెను వివశురాల్ని చేస్తున్నాయి

పగతో రగిలి పోతోందామె

ఆ శ్రీధర్ గాడిని హత్య చేస్తే?

తను ఉరికంబ మెక్కినా కొందరు ఆడపిల్ల లయినా వాడి బారి నుండి రక్షింప బడతార్డు గదా?

వాడిని ముక్కలు ముక్కలుగా నరకనైనా నరకాలి లేదా కటకటాల వెనక వాడు కుళ్ళి కుళ్ళి చచ్చేలాగా నయినా చెయ్యాలి

అప్పటికి గానీ తన పగ చల్లారదు

నిశ్శబ్దంగా ఇలా ఏడుస్తూ పిరికి దానిలా పడుండటం తన చేత కాదు

ఎవరో ఒకరు తిరగబడాలి అలాంటి వాళ్ళ మీద

ఆ పని తనే చేసి విజయం సాధిస్తుంది

కానీ ఎలా?

ఇరవైనాలుగ్గంటలూ ఇదే ఆలోచన సౌందర్యకు

ఆ తెల్లారి కూడా ఆఫీస్ కెళ్ళ లేదు మంచం దిగలేదు

తమ కూతురు కేమయిందో ఆ జ్వర మేమిటో అర్థం కాలేదామె తల్లి దండ్రులకి

డాక్టర్ దగ్గర కెడదాం పదమ్మా అన్నారు వాళ్ళు ఆందోళనగా

డాక్టరూ ఒద్దు పాడూ వద్దు ఈ మధ్యన ఆఫీస్‌లో పని ఒత్తిడి ఎక్కువయి అలసట మీద జ్వర మొచ్చినట్లని పిస్తోంది విశ్రాంతి తీసుకుంటే అదే తగ్గి పోతుంది మీరు ఖంగారుపడి నన్ను ఖంగారు పెట్టకండి అని సౌందర్య విసుక్కోటంతో ఏదో తనకు తోచిన వైద్యమే చేస్తోందామె తల్లి

శ్రీధర్ని సాధించే మార్గాల కోసం రకరకాలుగా ఆలోచిస్తోంది సౌందర్య

కానీ ఒక్కటీ తృప్తికరంగా లేదు

వాడిని సాధించటానికి తన ఒక్కదాని తెలివి తేటలూ సరిపోవు పథకం బెడిసి కొట్టిందో తనే చావు దెబ్బ తినాలి వాడిహ తనకు దొరకడు

ఈ ఆవేశంలో దుఃఖంలో తనకేం తోచటల్లేదు

సమర్థుడైన ఇంకో వ్యక్తి సలహా సహకారాలు కావాలి తనకి ఆ వ్యక్తి తనకు సపోర్ట్‌గా ఉండాలి

ఈ విషయం ఎవరికి చెప్పుకుని సలహా అడుగుతుంది తను? ఆడవాళ్ళయితే మాటలతో కుళ్ళ బొడిచి తమ నుంచి వెలివేసి హేళన చేస్తారే గానీ ఏ విధమైన సహాయమూ చెయ్యరు

మగవాళ్ళయితే సలహా సంగతి దేముడెరుగు తామూ ట్రయల్స్ వెయ్యటం ప్రారంభిస్తారు

తన వెనుక ఎవరూ నిలబడరు!


తనిలా ఎవరికీ చెప్పుకోలేదనే అహంబావంతోనే ఆ వెధవ అంతకు తెగించాడు

చప్పున ఒక ఆలోచన మెరిసిం దామెలో


ఒక వ్యక్తి ఆమె మనోఫలకం మీద తళుక్కు మన్నాడు అతని గురించి తను చాలా విన్నది అతని సహాయమే కోరాలి అతనే సమర్థుడు

కొత్త శీర్షిక

నాకు నచ్చిన సన్నివేశం



"డి. ఎస్ పి విజయ్ సీరియల్లో నాకు నచ్చిన సన్నివేశం విజయ్ రంగారావుని, అలాంటి సంఘ ద్రోహుల్ని నాశనం చేయాలి అని ఛాలెంజ్‌గా తీసుకోవడం రంగారావులా పెద్ద మనుష్యులుగా చెలామణి అయ్యేవారి సంఖ్య బాగా పెరిగింది రంగారావు లాంటి నీచుల్ని అణచి వేయడానికి, వైజయంతి లాంటి అబలలను



రక్షించడానికి ఒక్క పోలీసు డిపార్టుమెంటు వారే కాకుండా ప్రతి మనిషి విజయ్ లాగా ఎంతో ధైర్యంతో ముందడుగు వేయాలి ఎవరైనాసరే ఎవరికైనా ఏదైనా అన్యాయం జరుగుతుంటే మాకెందుకులే మానెత్తి మీదకి వస్తుంది బాబోయ్ అని చూస్తూ ఊరుకోక తమకి తోచిన విధంగా విజయ్‌లాగా ధైర్య సాహసాలతో న్యాయాన్ని, ధర్మాన్ని మనదేశంలో నిలబెట్ట టానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను

—ఘంటా కృష్ణకుమారి,
కలవపాముల (కృష్ణా)


* * *

డి. యస్ పి విజయ్ కాస్త ఆధారం దొరకగానే ముందు వెనుకా ఆలోచించకుండా అతిభయంకరమైన బిలంలోకి దూకటం మంచి టెన్సన్‌తో కూడిన సంఘటన అలాంటి బిలంలో ఈదటం సాధ్యమేనా? అన్న ఆలోచన వచ్చినా చావుని ఎదురించే వారు ఎలాంటి పనినైనా ధైర్యంగా చేస్తారు అనడం సత్యం యిలాంటి పని అసాధ్యులకి మాత్రమే సాధ్యం సుమా! బిలంలో ఈదుతూ స్పృహ కోల్పోయే పరిస్థితి వరకూ వచ్చి మళ్ళీ సరైన మార్గంలోకి చేరుకోవడం వరకూ సన్నివేశం మంచి టెన్షన్‌తో కూడుకొని ఉంది అందుకే ఈ సన్నివేశం నాకెంతో నచ్చింది

– సాహుకార బిల్లేశ్వరరావు,
నౌపడా (శ్రీకాకుళం)

* * *

విజయ్ మారు వేషంలో రంగారావు స్థావరంలో ప్రవేశించి నానీని చూసి అతడు వైజయంతి కొడుకేనని గుర్తుపడ్తాడు ఆ స్థావరం నుంచి తప్పించుకొని పోవడానికి మార్గం లేక చివరకు ప్రాణాలు సైతం లెక్క చేయక బండలు తొలగించి నానీని వీపుమీద ఎక్కించుకొని బిలంలో ప్రవేశిస్తాడు అక్కడ నుండి విజయ్ నానిలు చెంచుగూడెం చేరి అక్కడి కోయదొర పరి చర్యలు అందుకొని ఇద్దరు బ్రతికి బట్టకట్టడం వరకు రచయిత్రి భయానక అద్భుత రసాలను మేళవించి హృద్యంగమంగా చిత్రించారు ఈ సన్ని వేశం ఈ నవలకే ఓ



హైలెట్ రచయిత్రి మనోభావాలు వెంట్రుకవాసి పరిమాణమంత తేడా లేకుండా, ఊహించినది ఊహించినట్టుగా చక్కటి శైలీ విన్యాసంతో రచించి చదివే పాఠకులను తన్మయత్వంలో ఓలలాడించారు

మాడభూషి నరసింహాచారి,
నర్సాపురం (పశ్చిమ గోదావరి, □

డి. ఎస్. పి. విజయ్

సౌందర్యకు మనసులో బరువు సగం తగ్గినట్లని పించింది

* * * * * * * * * *

మీ రెవరో చెప్పండి డి ఎస్ పి గారితో ఏం పనో కూడా చెప్పాలి అంటున్నాడు అటెండరు

'నా పేరు వివేక వర్ధని పనేమిటో చెప్పను . ఆయనతో పర్సనల్‌గా మాట్లాడాలి, అంటోందామె

అడిగి వచ్చి చెపుతాను అంటూ లోపలి కెళ్ళాడు అటెండరు

రమ్మను అన్నాడు విజయ్

ఆమె వచ్చి విష్ చేసి అతని ఎదురుగా కుర్చీలో కూర్చుంది అతనికి సమీపంగా అటూ ఇటూ తిరుగుతున్న పోలీసుల్ని, నౌకరు కుర్రాళ్ళని ఇబ్బందిగా చూస్తూ నేను మీతో పర్సనల్‌గా మాట్లాడాలి సర్ అన్నదామె నెమ్మదిగా

తల తిప్పి వాళ్ళ వేపు సాభిప్రాయంగా చూశాడు విజయ్ వాళ్ళు వరండాలో కెళ్ళిపోయారు బిర్యానీ మాత్రం అక్కడే ఉండి కోరగా చూస్తూ

అది కరవదూ? భయంగా అన్నదామె

నేనున్నాను గదా! మీరు మీ సీటులో నుంచి కదలనంత వరకూ మీ మనసులో ఏ దురూహలూ మొదలవనంత వరకూ అది మిమ్మల్నేం చెయ్యదు ఏదైనా తేడా వచ్చిందంటే మాత్రం ఎగిరి మీద పడి మిమ్మల్ని రెండుగా విరిచేస్తుంది అంటూ నవ్వాడు విజయ్

ఆమె కళ్ళముందో దృశ్యం మెదిలింది

ఈ కుక్క తన ఎదురుగుండానే శ్రీధర్‌గాడి మీద పడి నిలువునా చీల్చేస్తుంటే వాడు ప్రాణభయంతో వెర్రి కేకలు పెడుతుంటే


ఓహ్! ఎంత ఫెంటాస్టిక్‌గా ఉంటుంది!

భయం లేదు చెప్పండి ప్రోత్సాహంగా అన్నాడు విజయ్ జరిగిందంతా నెమ్మదిగా చెప్పసాగింది సౌందర్య ఆమె హృదయం చీలి ఆ విషాద సంఘటనల్ని బయటకు చిమ్ముతోంది

ఆవేశం దుఃఖం ఈ రెంటిలో దేన్నీ అణుచుకునే ప్రయత్నం చెయ్యలేదామె .

సిగ్గుపడకుండా అన్ని విషయాలూ పూసగుచ్చినట్టు చెప్పింది నరహరి శ్రీధర్‌ల గుర్తులు శ్రీధర్ అలవాట్లు ప్రవర్తన ఉనికి సవివరంగా చెప్పింది

నేనిలా వచ్చి మీకు చెప్పానని గాని మీరు చర్య తీసుకోబోతున్నారని గానీ



గాలి కబురులా తెలిసినా ఒక్క సాక్ష్యాన్ని కూడా మిగల నివ్వడు వాడు అంత తెలివి తక్కువగా ట్రాప్‌లో పడడు

పైగా వాడి కేదో ధైర్యం అండ ఉన్నాయి

వెనక ఏ దన్నూ లేని ఒక ఉద్యోగస్థు డెప్పుడూ ఇంత తెగింపుతో ప్రవర్తించడు అన్నదామె

ఇంత తెలివైన వారయి ఉండి, ఆ దరిద్రుడి చేతికి అంత అమాయకంగా ఎలా చిక్కారమ్మా! జాలిగా అన్నాడు విజయ్

ఆ దురదృష్ట ఘడియల్లో తెలివి తేటలు విచక్షణా జ్ఞానం వివేకం ఎందుకూ కొరగావు కేవలం ఉద్రేకం ఉద్వేగం అంతే! అవి పురుషుడి పట్ల వరాలైతే స్త్రీకి శాపాలు!

శ్రీధర్ మిమ్మల్ని బయటకు పంపేస్తూ ఏమన్నాడు? జాగ్రత్తగా గుర్తు చేసుకుని మళ్ళీ చెప్పండి

ఆమె చెప్పింది ఒక్క అక్షరం పొల్లు పోకుండా చెప్పింది అందులో 'బ్లూస్టార్' అనే మాట విజయ్ నాకర్షించింది శ్రీదర్ వెనకున్న దెవరో అర్థమయింది

నేనో పద్ధతి చెపుతాను బాధ కలిగించినా ధైర్యంగా మీరు దాన్ని అమలు పరచ గలగాలి అప్పుడయితే శ్రీధర్‌కి మీరు కోరుకున్న శిక్ష పడుతుంది సాక్ష్యాలు సాక్షులు తప్పించుకునే వీలు దొరకదు అన్నాడు విజయ్

అలాగే ఎంత ధైర్యాన్నయినా ప్రదర్శిస్తాను దేనికైనా తెగిస్తాను నేనెలాగా నాశన మయ్యాను ఇంతకన్నా చెడేందు కేం లేదు చెప్పండి ఏం చెయ్య మంటారో! అన్నది సౌందర్య దృఢంగా

కొద్దిగా ముందుకు ఒంగి తగ్గు స్వరంతో ఆమె ఏం చెయ్యాలో వివరంగా చెప్పాడు విజయ్

అతను చెప్పింది జాగ్రత్తగా విని మరోసారి మననం చేసుకుందామె

మీ రీ విషయాన్ని రహస్యంగా ఉంచగలరా? అన్నది అర్థింపుగా

ఒక దశవరకే నేను దీన్ని మీరు కోరినట్టు రహస్యంగా ఉంచగలనమ్మా! కానీ వాళ్ళు అరెస్టయ్యాక మీ పేరు బయటకు రాక తప్పదు కేసు కోర్టు కెక్కాక మీరొచ్చి సాక్ష్యం చెప్పక తప్పదు అక్కడ ఆ లాయర్లు వేసే ఛండాలపు ప్రశ్నలు శ్రీధర్‌గాడు మీకు చేసిన అవమానాన్ని మించిన బాధను వేదననూ మీకు కలిగించినా భరించటం కూడా మీకు తప్పదమ్మా

ఆడపిల్లలకున్న ఇలాంటి దుర్బలమైన మానసిక స్థితిని అడ్డం పెట్టుకునే వాళ్ళు అలాంటి ఘాతుకాలని ధైర్యంగా చెయ్య గలుగు తున్నారు

నేరస్థులకు తగిన శిక్ష పడాలంటే మీ రీ పరిస్థితిని సాహసంతో ఎదుర్కోక తప్పదు

సరే! నేనేమయినా ఫర్లేదు వాడు మాత్రం సర్వనాశనం కావాలి ఇంకోసారిలా చేసే అవకాశం వాడికి రాకూడదు రేపట్నుంచీ మీరు చెప్పిన వన్నీ అమలు జరుపుతాను

ఎక్కువగా ఫోన్ చేసి మాట్లాడకండి నాతో వాళ్ళు పసిగట్ట గలరు అజ్ఞాతంగా నేనెప్పుడూ మిమ్మల్ని వెన్నంటే ఉంటాను సమయం చూసి నేనే రంగంలోకి దిగుతాను మీరు ఫోన్‌లో మీ ప్రోగ్రెస్ గురించి చెప్పక్కర్లేదు ఎప్పటికప్పుడు నేనే తెలుసుకుంటూ ఉంటాను అన్నాడు విజయ్

ఒక్కమాట! నాపేరు వివేకవర్ధని కాదు

తెలుసు సౌందర్య మీ ముందు చూపుకు అభినందనలు

థాంక్స్ ఇహ నే వెళ్ళొచ్చు గదా?

ఉండండి టీ తాగి వెడుదురు గాని అంటూ రామూ టీ పట్రా అన్నాడు విజయ్

టీ తాగి లేచి నిలబడిం దామె

వచ్చేటప్పుడున్న దిగులు బాధ భయం ఆమెలో ఇప్పుడు మచ్చుకు కూడా లేవు

పొగలు కక్కుతున్న పగ ద్వేషం ఆమెలోని దిగులును, బాధను అణిచేస్తే విజయ్ తన వెనకున్నాడనే ధైర్యం ఆమె భయాన్ని తరిమేసింది.

కర్తవ్య దీక్షతో ఆమె మొహం ఎర్రగా మెరుస్తోంది

(ఇంకాఉంది)

మన సంస్కారాలు విశేషాలు

—ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి

సంస్కారాల ద్వారా దుష్ట కామాదుల తొలగింపు—

'స్వయం తీర్ణః పరాంస్తారయతి"

అనే సూక్తిని అనుసరించి మానవుడు ముందుగా తనను తాను ఉద్ధరించుకొన గలిగినప్పుడే లోకాన్ని కూడా ఉద్ధరించ గలుగుతాడు "లోకోద్ధరణము" అనే మహా కార్యసాధనకు కావలసిన యోగ్యతలను శక్తులను మానవులలో ప్రవేశ పెట్ట గల్గినవి "సంస్కారాలు మాత్రమే అని తెలుసుకొన్నాం ఈ విధంగా కామ క్రోధాదులనబడే మన మనోగత మాలిన్యాదులను మీది సంస్కారాల ద్వారా తొలగించుకొన్న మీదటనే మన మనస్సులోని చెడు కోరికలన్నీ పోతాయి ఇట్టు దోషరహితమైన మన మనస్సు విశుద్ధము, నిర్మలము నిశ్చలము ఐ అటు పిమ్మటనే అట్టి మనస్సులో "స్వస్థత" (శాంతి) అనే పరిణతి ఏర్పడుతుంది నిజానికి మన నిత్య జీవితంలోని మన శాంతి సౌఖ్యానందాలన్నీ మన మనస్సు యొక్క "శాంతి సౌఖ్యాల' మీదను, "స్వస్థత" మీదను ఆధారపడి ఉన్నాయి ఇట్టు మన మనశ్శాంతి మన మనశ్శుద్ధి మీదను, ఆ మనశ్శుద్ధి, సంస్కారాల మీదను ఆధారపడి ఉన్నట్టు తెలుసుకున్నాం మీద చెప్పిన విధంగా మానవుని మనస్సులోని దుష్ట కోర్కెలు పోయిన పిమ్మట అట్టి వాడు పరమేశ్వర తత్వాన్ని తెలుసుకొని మోక్షాన్ని పొందగల్గుచున్నాడని కఠోప నిషత్తు ఇలా చాటుతూంది

"యదా సర్వే ప్రముచ్యంతే కామా యేస్యహృది స్థితాః

అథమర్త్యో మృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే!!"

శాస్త్రీయ సంస్కారాలు— వాటి ప్రయోజనాలు:—

గర్భాధాన సంస్కారం

ఇది మొట్ట మొదటి సంస్కారం ఇది దంపతుల ఉత్తమ 'సంతాన ప్రాప్తికై ఉద్దేశించబడింది వివాహానికి ముందు స్త్రీ పురుషుల యొక్క నియమ రహిత ప్రవర్తన చేత చెడు సంకల్పాల చేత సంక్రమించిన వారిరేతో బీజాలకు చెందిన దోషాలు, ఈ గర్భ సంస్కారానికి చెందిన హోమాల చేతను జాతకర్మ, చౌల, ఉపనయన సంస్కారాల చేతను తొలగి పోతాయని మనుస్మృతి చాటి చెప్పింది

"గార్భైర్హోమైః జాతకర్మ చౌలమౌంజీని బంధనైః

బైజికంగార్భికం చైనో ద్విజా నామప మృజ్యతే"

ఈ విధంగా సంస్కారముల నిర్వహణ ప్రభావంతో విశుద్ధరేతో బీజములు కల ఉత్తమ దంపతుల సంతానమునకు ఆ జన్మ విశుద్ధత, దీని ద్వారా ఉదార భావ సంపద వంటి సుగుణ సంపద, సంస్కారాల ద్వారానే సంప్రాప్త మౌతుంది ఇట్టి సుగుణములు కల మానవోత్తములతో కూడిన సంఘం సర్వ విధాలా శక్తిమంతమై దేశాభ్యుదయ సంపాదనకు సామర్థ్యం కల దౌతుంది ఇట్టు, సాంఘికాభ్యుదయం దేశాభ్యుదయం అనే ఉత్తమ ప్రయోజనాలు ఈ సంస్కారముల కారణంగానే సిద్ధిస్తున్న విషయం విశద మయింది కదా! ఇంకా తండ్రికి మూడవ ఋణముగా మిగిలి ఉన్న "పితృఋణం" అనేది ఉత్తమ పురుష సంతాన లాభం చేతనే తీరి పోతుంది ఇంకా ఈ ఉత్తమ పుత్ర సంతాన ప్రాప్తి చేతనే తండ్రికి పుమ్ అనే నరకం నుంచి విముక్తి లభిస్తుంది పుమ్ అనే నరకం నుంచి తండ్రిని కాపాడడం చేతనే కొడుకునకు 'పుత్రుడు అనే పేరు ఏర్పడిందని—

పున్నామ్నో నరకాత్ త్రాయత ఇతి పుత్రః అనే వ్యుత్పత్త్యర్థం తెలుపుతూంది

ఈ విధంగా, మీది గర్భ సంస్కారం మానవులకు వంశాభ్యుదయం నుండి దేశాభ్యుదయం వరకూ సంపాదించి పెట్ట గల్గిన వంశ దేశాభ్యుదయ కర విశిష్ట సంస్కార రాజము అనే విశిష్ట విషయం విశద మయింది

పుమ్ సువనము—

పుమన్ సూయతే అనేన సంస్కార కర్మణా ఇతి పుంసువనం సూయతే అనే క్రియను బట్టి పుంసువనము అనే వ్యవహారం ఈ సంస్కారానికి వచ్చి ఉండ వచ్చును ఇక చంద్రుడు పురుష నక్షత్రాలతో కూడి ఉన్న రోజున ఈ సంస్కారం చేయవలెనని పార స్కర గృహ్య సూత్ర కారుడు తెలిపినాడు భార్యకు 3వ మాసంలో ప్రథమ గర్భమునకు మొదటిసారిగా భర్త చేసే సంస్కార మిది ఇందు భర్త 8 వైదిక మంత్రాలతో హోమాలు చేసి, సహదేవరసంతో కలిపి నూరిన మర్రి చిగుళ్ళ రసాన్ని భార్య యొక్క కుడి వైపు ముక్కు రంధ్రంలో ఉంచుతాడు ఆ రసం క్రమంగా స్త్రీ గర్భాన్ని చేరి పురుష సంతానం కలిగిస్తుందని — ఆపస్తంబ గృహ్య సూత్రం కర్మణా అనేన సంస్కృతా నారీ పుమాంసం జనయతి అని తెలిపింది ఇదీ గర్భ సంస్కారమే


సీమంతం:—

భార్యకు 6 లేక 8వ మాసంలో ఈ సంస్కారాన్ని భర్త చేస్తాడు సీమంతం అనగా స్త్రీల పాపిడి ఆ పాపిడిలో సంస్కారం చేయడం ఇందు ముఖ్యంగాన దీనికీ పేరు వచ్చింది

భర్త భార్య పాపిడిలో గల సఖ భాగం జుట్టును పైకి ఎత్తి పట్టి అక్కడ సంస్కారం చేస్తాడు కనుక ఈ తంత్రాన్ని సూచించే ఈ సంస్కారాన్ని సీమంతోన్నయనం అని కూడా అంటారు

ఆ సురీ శక్తులు అనబడే దుష్ట రాక్షస శక్తులు మానవుల వినాశానికి విశిష్ట కారణమగు చుండగా, దైవీ శక్తులు మానవుల జీవితాభ్యున్నతికి అది కారణా లౌతూంటాయని భగవద్గీతలో దైవా సుర సంపద్వి భాగయోగం లోని ఒక సూక్తి—

దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా అని విశదం చేస్తుంది




తెల్ల ఏనుగుగా మారిన రైలు!

విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షించే ముఖ్యోద్దేశ్యంతో రాజసం ఉట్టిపడే ఓ రైలును భారత రైల్వే నడుపుతూంది. రాజస్థాన్ ప్రాచీన ప్రాభవాన్ని ప్రదర్శించే ఈ రైలు పేరు "పాలెస్ ఆన్ వీల్స్" (పట్టాలపై రాజమహల్) సర్వాంగ సుందరంగా అలంకరించుకున్న ఈ రైలు జనవరి 26, 1982 నుండి పట్టాలపై పరుగెడుతూంది. మన మహారాజులు, నవాబులు, బ్రిటీష్ వైస్రాయిలు ఉపయోగించిన రైల్వే సెలూన్లను వెతికి పట్టుకుని పన్నెండు పెట్టెలు గల రైలుగా "పట్టాలపై రాజమహల్"ను తీర్చి దిద్దారు.

విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించే ఆశయంతో ప్రయోగాత్మకంగా ప్రారంభించబడ్డ ఈ రైలు భారత రైల్వే పాలిట ఓ "తెల్ల ఏనుగు" అయి కూర్చుంది. ఇంతవరకు దీనివల్ల రెండున్నర కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. అక్టోబరు నుంచి మార్చి వరకు రాజస్థాన్‌లో వాతావరణం చాలా అహ్లాదకరంగా ఉంటుంది. ఈ ఆరు నెల్లు 26 చక్కర్లు కొట్టి 2652 మంది పర్యాటకులకు రాజస్థాన్ చూపిస్తుంది. ఆ తర్వాత రాజస్థాన్‌లో ఎండలు మండిపోతాయి కాబట్టి ఇది రైల్వేయార్డ్‌లో విశ్రాంతి తీసుకుంటుంది.

ఈ రైలు అనుకున్నంతగా విదేశీయులను ఆకర్షించలేక పోయింది. ఎప్పుడూ సగం సీట్లు ఖాళీగా వుండి పోవటం వల్ల ఏటా నష్టం వస్తూనే ఉంది. వారానికి 2500 కి. మీ. ప్రయాణం చేసే ఈ రైలు ప్రతి కి. మీ.కు మూడు లీటర్ల డీజిల్ ఆయిల్ తాగేస్తుంది. సగటున రెండున్నర లక్షల మంది



పాలెస్ ఆన్ వీల్స్ రైలు బండి



రాజభోగాలు అమర్చబడిన రైలు పెట్టె

పర్యాటకులు ఏటా రాజస్థాన్ దర్శిస్తారు. అయినా 2652 సీట్లు ఉన్న ఈ రైలు "హౌస్‌ఫుల్" కావడం లేదు. షుమారు 138 నుంచి 152 డాలర్లు రోజూ ఖర్చు పెడుతూ పర్యాటకులు ఆనందించలేక పోవటమే ముఖ్య కారణం అయి వుంటుంది.

ఇందులో ఒక రాత్రి ప్రయాణం చేయాలంటే రూ. 1,535లు టికెట్టుకే అయిపోతుంది. వారానికి రూ. 10,800లు ఖర్చు పెట్టటం ఎంత డబ్బున్న వారికైనా సాధ్యపడదు. ఎలాగైనా లాభాలు ఆర్జించి పెట్టాలని మన అధికారులు విదేశీ ఏజన్సీలతో మంతనాలు జరిపారు. అయినా లాభం లేకపోయింది. కనీస ఖర్చులు కూడా సంపాదించుకోలేని ఈ రైలు నడిచి ఏం ప్రయోజనం– అధికార్లకీ, సంపన్నులకీ తప్ప!

– అపరాజిత

"అసురీ శక్తులు" అనబడే కొన్ని దుష్ట శక్తులు భార్య యొక్క మొదటి గర్భాన్ని పాడు చేయడానికి పని పట్టి రాగా భర్త, కొన్ని వేద మంత్రాల పఠనంతో ఆ దుష్ట శక్తులను తరిమి వేసి భార్య యొక్క ప్రథమ గర్భాన్ని కాపాడుతాడు. ఆ సందర్భంలో అశ్వలాయన మహర్షి చెప్పిన వాక్యాల భావమిది.

"భార్య మొదటి గర్భాన్ని కబళించాలనే పూనికతో, రక్తపాన తత్పరలైన కొందరు రాక్షస స్త్రీలు రహస్యంగా భార్య వద్దకు వస్తారు. కొన్ని వేద మంత్రాల పఠన సాధనంతో ఆ దుష్ట శక్తులను తరిమి వేయడానికి భర్త "సీమంతకరణి" అనే దైవీ శక్తిని సమంత్రకంగా ఆహ్వానించి ఈ సీమంత సంస్కారంలో ఆరాధిస్తాడు. ఈ విషయాన్ని

మన సంస్కారాలు విశేషాలు

విస్పష్టం చేస్తున్న అశ్వలాయన మహర్షి వాక్యాలివి.

–"పత్న్యాః ప్రథమజం గర్భం అత్తుకామాః సుదుర్భగాః


అయాంతి కాశ్చిద్రాక్షస్యః రుధిరాశన తత్పరాః

తాసాం నిర్హరణార్థాయ శ్రియా మావాహయేత్పతిః

సీమంత కరణీ లక్ష్మీః తామావ్హయతి మంత్రతః!!

ఆ దైవీ శక్తి ప్రభావం చేత, తత్పత్నీ గర్భం రక్షితమౌతుంది. "దైవీశక్తులు" లోక సంరక్షణం కోసమే సహాయ పడుతూంటాయి కదా! మన హైందవ ప్రజల యొక్క దైనందిన కర్మాచరణంలోని వైదిక సంప్రదాయాలు సదాచారాలు నేడు సన్నగిల్లి పోవడం కలికాల ప్రభావమే అనాలి. ఐనా ఆస్తిక్య బుద్ధితో భక్తి శ్రద్ధలతో వీలున్నంత వరకు "స్వధర్మాచరణం" శ్రద్ధగా చేసే వారికి ఏ కాలంలో ఐనా శ్రేయస్సులు తప్పక లభిస్తాయి. అనే విషయాన్ని ఋజువు పర్చ గలిగిన శ్రుతి స్మృతి ప్రమాణాలు మన పవిత్ర సంస్కృతిలో విరివిగానే లభిస్తాయి. ప్రస్తుతంలో 5 లేక 7వ మాసంలో స్త్రీకి గాజులు పెట్టడం వరకే ఈ "సీమంత" సంస్కారం మిగిలి ఉంది.

(ఇంకా ఉంది)



మాజీ ప్రియులని కోర్టుకీడుస్తున్న మహిళలు!

లైంగిక సంబంధం ద్వారా తన నుంచి అవతలి మనిషికి ఏవైనా వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉన్నదని తెలిసినప్పుడు ఆ విషయం ముందుగానే హెచ్చరించాలా, లేదా?! ఇవాళ ఈ ప్రశ్న అమెరికాలో చాలా ఎక్కువగా వినబడుతున్నది జననాంగాల చర్మవ్యాదుల నుంచి ఎయిడ్స్ దాకా ఎన్నెన్నో వ్యాధుల ఉదంతాలతో ఇటువంటి ప్రశ్నలు వేస్తూ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో చాలా మంది న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు ఇటువంటి వ్యాజ్యాలు ముందుకు తెస్తున్న వారిలో అత్యధిక సంఖ్యాకులు స్త్రీలే

జననాంగాల మీద పొక్కులతో వచ్చే చర్మవ్యాధి దాదాపు రెండు కోట్ల మంది అమెరికన్లకు ఉన్నదని అంచనా వేస్తున్నారు ఈ వ్యాదికి పూర్తి నిర్మూలన లేదు అటువంటి పరిస్థితిలో ఆ వ్యాధి గురించి ముందే హెచ్చరించకపోవడం లైంగిక భాగస్వామి పట్ల నిర్లక్ష్యం వహించడమేనని బాధితులు న్యాయ స్థానాల ముందు వాదిస్తున్నారు న్యూయార్క్‌లోని ఒక అపిలేట్ కోర్టు ఇటువంటి వ్యాజ్యాలు వేయవచ్చునని అనుమతించడంతో ఇక అన్ని రాష్ట్రాలలోనూ ఇటువంటి వ్యాజ్యాలు వస్తున్నాయి జేన్ మహరమ్ అనే 56 సంవత్సరాల స్త్రీకి ఆమె భర్త రాబర్ట్‌పై వ్యాజ్యం వేసే హక్కు ఉన్నదని ఆ కోర్టు తీర్పు ఇచ్చింది 31 సంవత్సరాల కాపురం తర్వాత 1984 లో విడిపోయిన జేన్ భర్త నుంచి 25 లక్షల డాలర్ల నష్ట పరిహారం కోసం వ్యాజ్యం వేసింది


మన్‌హట్టన్ సుప్రీం కోర్టు ముందుకి వచ్చినటువంటి మరొక కేసు బాగా ప్రచారంలోకి వచ్చింది ,60 సంవత్సరాల గాయకుడు టోనీ బెనెట్‌పై 24 సంవత్సరాల లిండా ఫెల్డ్‌మన్ తొమ్మిది కోట్ల డాలర్ల నష్ట పరిహారం కోరుతూ కేసు వేసింది తనకు ఆ వ్యాధి సంక్రమించిందని గుర్తించి టోనీని అడిగినప్పుడు ఆయన నాకది ఎన్నాళ్ళుగానో ఉంది నీకు కూడా అలవాటయిపోతుంది నీ లైంగిక జీవితాన్ని ముగించటానికి భగవంతుడు ఎంచుకున్న మార్గం అది అన్నాడని లిండా పేర్కొంది మరో వైపు నుంచి టోనీ తనకు వ్యాధి లేదని చూపే పత్రాలు సమర్పించి లిండాపై పరువు నష్టానికిగాను 10 కోట్ల డాలర్ల కేసు వేశాడు

న్యూయార్క్ నగరంలోని మరొక ఉదంతంలో మార్టిన్ అనే ఎలక్ట్రిక్ వర్కర్, డెబ్బీ అనే సెక్రటరీ 1 19,052 డాలర్ల నష్ట పరిహారానికి ఒప్పందం కుదుర్చుకున్నారు ఐతే ఇక్కడ మార్టిన్ తరఫున భీమా కంపెనీ ఆ డబ్బు చెల్లించవలసి వచ్చింది ఇటువంటి ప్రమాదం ఎదురు కావడంతో భీమా కంపెనీలు ఇప్పుడు లైంగిక వ్యాధులను తమ పరిధి నుంచి తొలగిస్తున్నాయి

ఐతే ఈ చట్టపరమైన వివాదాల నలా ఉంచి ఇటువంటి కేసులకు సంబంధించిన విచారకరమైన అంశాలు ఒకటి రెండున్నాయి ఈ కేసులలో న్యాయ స్థానాల ముందు అసహ్యకరమైన అసభ్యకరమైన ప్రశ్నలకు కూడా సిద్ధపడవలసి వస్తుంది

చర్మవ్యాధుల క్రిములు రెండు - వారాలలోనే వ్యాపిస్తాయి గనుక దాన్ని త్వరగానే గుర్తించ వచ్చును గాని ఎయిడ్స్ క్రిములు నాలుగైదు సంవత్సరాల దాకా ప్రభావం చూపవు అటువంటప్పుడు నిందితుణ్ణి వేలెత్తి చూపడం కష్టమవుతుంది ఈ ఇబ్బందిని కూడా అధిగమించి మార్క్ క్రిస్టియన్ అనే 33 సంవత్సరాల స్త్రీ రాక్ హడ్సన్ ఎస్టేట్‌పై ఒక కోటీ పది లక్షల డాలర్ల నష్ట పరిహారానికై దావా వేసింది సుప్రసిద్ధ హాలివుడ్ నటుడు రాక్ హడ్సన్ ఎయిడ్స్ వ్యాధితో 1985లో మరణించాడు

మానభంగం విషయంలో ఒక్కసారితో అయిపోతుంది కాని ఇది ఎల్లకాలమూ కొనసాగుతుంది అని ఇటువంటి వ్యాధుల గురించి ఒక స్త్రీ తనతో చెప్పిందని ఈ కేసులు నడుపుతున్న న్యాయవాది స్టివార్ట్ పెత్రీ అన్నాడు సృష్టి కార్యంలో, ఆనందంలో భాగం పంచుకునే మరొక మనిషికి ప్రతిఫలంగా ఆరోగ్యం పట్ల, ప్రాణం పట్ల, భద్రత పట్ల నిరంతర భయాన్ని, ఆందోళనను అందజేయడం ఎంత ఘోరం! కనీసం ఆ విషయమై హెచ్చరిక చేసే బాధ్యత తీసుకోక పోవడం ఎంత దుర్మార్గం" (ఒ.వి)



భంగపాటు.

భమిడి వెంకటేశ్వర్లు

హోటల్ సప్తపదిలో రూము నెంబరు పదహారు అందంగా అలంకరించబడి వుంది పదకొండు గంటలకు అక్కడ పెళ్ళిచూపుల కార్యక్రమం ఏర్పాటు చేయబడి వుంది అందుకోసం పదిహేనుమంది వరుళ్ళు రాబోతున్నారు వారి కోసం కుర్చీలు టేబుళ్ళు -నిర్వాహకుల కోసం వేదిక కూడా సిద్ధం చేయబడి వుంది రంగు రంగుల విద్యుత్తు దీపాలతో పాటు వింతైన ఫ్లవర్ వాజులు కూడా చూపరులని ఆకర్షించేట్టుగా వున్నాయి వేదిక ప్రక్క వున్న ఓ స్టూలు మీద బ్రీఫ్‌కేసు వుంది అందులో వివిధ పరిమాణాల్లో వున్న కరెన్సీ నోట్లు పెద్ద సంఖ్యలో చోటు చేసుకున్నాయి

ఆ కార్యక్రమానికి పెళ్ళికూతురు గాయత్రి ఆమెకు ఓ డిగ్రీతో పాటు పాతికేళ్ళ వయసుంది అయిదు అడుగుల ఆరంగుళాల ఎత్తు వుంది ఉద్యోగం వస్తే చేసేందుకు అభ్యంతరం లేదు ఆమెకు వచ్చిన పదహారు సంబంధాల్లో ఏదీ కుదరలేదు అందం, చదువు, ఉద్యోగంతో పాటు పెద్ద మొత్తంలో కట్నం యివ్వగలిగితేనే ఆడపిల్లలకు వివాహాలు జరుగుతున్న అసభ్య సమాజం యిది గాయత్రికి వరుళ్ళ మీద జాలి సానుభూతి, లేకపోలేదు ఎందుకంటే వారికేం కావాలో నిర్ణయించుకో లేకపోతున్నందుకు ఏ విషయంలో గ్రీన్ సిగ్నల్ యివ్వాలో నిశ్చయించుకొని బలహీనతల పట్ల బలహీనతలు పెంచుకోవడం

ఈ వ్యవహారంతో విసుగు చెందిన గాయత్రి పత్రికల్లో వరుడు కావలెను అని ప్రకటించింది. ఇది ఆమె తల్లిదండ్రులకు యిష్టం లేదు. అయితే కొందరి సలహా, ప్రోత్సాహం ఆమెనిలాముందుకు నడిపించింది

ఈ పేపరు పెళ్ళిళ్ళు పెద్ద ఫార్సు అన్నాడు తండ్రి.

పేపరు మొగుడు మాత్రం తక్కువ కట్నాని కొస్తాడా అంది తల్లి

డబ్బు ఖర్చు; టైము వేస్టు అన్నారు సోదరులు

నిన్ను చూచిన వరుళ్ళు రకరకాల వ్యాఖ్యానాలు చేస్తారు అప్పుడు వచ్చే సంబంధాలు కూడా రావు అక్కయ్యలు చెప్పారు

గాయత్రి వారి మాటలు పట్టించుకో లేదు ప్రకటనకు ఇరవైమంది బదులిచ్చారు వారిలో పదిహేనుమందికి ఆమె ఉత్తరాలు వ్రాసింది ఇప్పుడు ఆ ప్రకటన చూసి ఎంపిక కాబడ్డ వరుళ్ళు సప్తపది హోటలు కొచ్చారు

రూము బయట ఒక నోటీసు బోర్డు వుంది అందులో గాయత్రి వివిధ భంగిమల్లో తీయించుకున్న ఫోటోలు పాస్‌పోర్టు కార్డు సైజుల్లో పేర్చారు

వరుళ్ళు ఫోటోలకేసి గుటకలు మింగుతున్నారు ఎవరికి వారే ఆమెను సొంతం చేసుకోటానికి ఆలోచనలు చేస్తున్నారు వీలయితే తమ కోరికలన్ను తగ్గించుకొనేందుకు ప్రయత్నించాలను కుంటున్నారు ఊహాగానాలు తారాస్థాయిలో ఉన్నాయి

మీతో పాటు ఉద్యోగం, జీతం, వయసుకు సంబంధించిన సర్టిఫికెట్లు తెచ్చారా అక్కడ నిలబడ్డ ఏభై అయిదేళ్ళ వీరభద్రయ్య అడిగాడు వరుళ్ళ వైపు పరిశీలనగా చూస్తూ

గది ముందర ఓ రిజిష్టరువుంది అది చూపిస్తూ మీ పేరు అడ్రస్సు వ్రాసి సంతకం చేయండి వెళ్ళేటప్పుడు మీకిస్తామన్న ఏభై రూపాయల పారితోషికం తీసుకోండి అంది నలభై ఆరేళ్ళ వసుంధర

'ఇది కొత్త ప్రయోగంలాగుంది అమ్మాయి నచ్చకపోయినా ఏభై రూపాయలు దక్కుతాయి రెండు మూడు రోజులు జల్సాగా గడపచ్చు కొందరు వరుళ్ళు అనుకున్నారు

టైము పదకొండు అయింది అభ్యర్థులు రిజిష్టర్లో వివరాలు రాసి సంతకం చేసాక లోపలకు ప్రవేశించారు వారిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు వీరభద్రయ్య, వసుంధర

కుర్చీలు నిండాయి

వేదిక మీద వసుంధర, వీరభద్రయ్య కూర్చున్నారు

మా ఆహ్వానం మన్నించి యిక్కడకొచ్చిన మీ అందరికీ మా అభినందనలు అన్నాడు వీరభద్రయ్య

వసుంధర బజ్జరు నొక్కింది పరదా వెనుకవున్న గాయత్రి ముందుకొచ్చి- వరుళ్ళకెదురుగా ఒక కుర్చీలో కూర్చుంది 'నమస్కారం అంటూ

గాయత్రి చాలా బాగుంది నడక కూడా సూపర్బ్ గొంతు శ్రావ్యంగా వుంది ఈ ఏర్పాట్లే యింత ఘనంగా చేయిస్తే యిక పెళ్ళి మరెంత గొప్పగా చేస్తారో అనుకోసాగారు వరుళ్ళు

హోటల్ బోయ్ అందరికీ కూల్‌డ్రింక్స్ యిచ్చి వెళ్ళాడు

మీరే మాత్రం కట్నం, కానుకలు కోరుతున్నారు? ఇందులో మొహమాటం లేదు దాపరికం అసలే వద్దు ఈ రోజుల్లో యిది చాలా సింపుల్ మా పరిధి లోపల వుంటే ఆలోచిస్తాం. చట్టవిరుద్ధమే అయినా కట్నాలు తీస్కుంటూనే ఉన్నారు నేటి వరుళ్ళు, నిర్మొహమాటంగా చెప్పండి వసుధర అందరి వైపూ చూస్తూ అంది

ముందు మీరేం యిస్తారో చెప్పండి అన్నారు నలుగురైదుగురు వరుళ్ళు మిగిలిన వారి వైపు

గాయత్రి లేచి చెప్పింది నా గురించి మీకు తెలుసు మేము పది పదిహేను వేల కట్నం యివ్వాలనుకుంటున్నాం పెళ్ళి ఖర్చులు మరో పదివేలయినా అవుతాయి కదా

ఏదో సణుగుడు వినిపించింది

కట్నం తీసుకోవటం అంత అవసరమా? వీరభద్రయ్య ప్రశ్నించాడు

ఓ వరుడు లేచి నిలబడి నవ్వుతూ చెప్పాడు కట్నం అవసరమా అని అడుగుతారేమిటి! మనిషి గాలి నీరు లేక పోయినా బతగ్గలడేమో ఉప్పు లేని పప్పుని తినవచ్చునేమో ఎన్నికల్లో వల్లించిన వాగ్దానాలని నాయకులు అమలుపరచక పోయినా ప్రజలు పట్టించుకోరు కాని కట్నం లేకుండా పెళ్ళాడితే అందరూ ముక్కు మీద వేలేసుకుంటారు వారి కోసమైనా కట్నం తీసుకో వాల్సిందే అని

ఆడదానికీ, మగాడికీ వున్న తేడాకు గుర్తింపు నిచ్చేది కట్నం మగాడి చదువు, ఉద్యోగంకు పెట్టుబడి కట్నం జీవితాంతం పెళ్ళాన్ని పోషించేం దుకు తీసుకొనేదే కట్నం మరో వరుడి అభిప్రాయం

అయితే కొందరు ఆదర్శంగా వివాహాలు చేసుకుంటున్నారే? ప్రశ్నించింది గాయత్రి

రెండో వరుసలోని వరుడు నవ్వుతూ చెప్పాడు ఎవరిష్టం వారిది ఆదర్శాలు ఆవేశాల్లో వల్లించేవి ఆదర్శ వివాహం చేసుకున్నారని పత్రికల్లో ప్రకటిస్తున్నారే గాని వారిలో ఎంతమంది సుఖంగా సంసారాలు చేస్తున్నారు? రెండు పూటలా భోజనం చేస్తున్నారు? కట్నం అని నీచంగా అనడమేమిటి! బంధువుల్ని, స్నేహితుల్ని సాగనంపేందుకు మనం బస్టాండులకి, రైల్వేస్టేషన్‌కి వెళ్ళటంలేదూ! వారికి కాఫీ, భోజనాలు, బహుమతులు చూడటం లేదూ! అందుకు మనం బాధపడుతున్నామా అధికార పక్షంలోని నాయకులు, మంత్రులు ఎన్నో అవినీతి పనులు చేసి, కోట్లు స్వాహా చేస్తున్నారు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి పత్రికలు రాస్తున్నాయి ప్రజలు చదువుతున్నారు మరి అవినీతికి అనకట్టపడిందా! కాబట్టి దేని దారి దానిదే అని సరిపెట్టుకుని మన దారిలో నడవడమే అసలైన నిజాయితీ

ఈ రోజుల్లో డబ్బుల్లేకుండా ఏం జరుగుతోంది ఎవరు ఏం చేసినా, చూసినా, ఆలోచించినా డబ్బు గురించే! పుట్టినప్పట్నుంచీ చచ్చేవరకూ డబ్బు ప్రతి

విషయంలో నూ అవసరం కనిపిస్తుంది మంచికీ చెడుకీ, న్యాయానికీ, అన్యాయానికి ధర్మానికీ, అధర్మానికి కొలబద్ద దబ్బు ఒక్కసారి ఖర్చు చేస్తే దాని గురించి ఆలోచించే పని వుండదు భోజనం అయ్యాక వక్కపొడి వేసుకున్నట్టుగా, నెలయ్యాక జీతం తీసుకున్నట్టుగా పెళ్ళి ముందు కట్నం తీసుకోడం ఓ అవసరం ఓ సరదా ఓ సాంప్రదాయం ఓ ఆచారం కాలేజీల్లో ఎన్నో పదవులు పొంది యిప్పుడు కట్నం మీద పరిశోధన చేస్తున్న ఓ వరుడి అభిప్రాయం యిది

ఈ విధంగా చాలామంది వరుళ్ళు కట్నాన్ని సపోర్టు చేస్తూ మాట్లాడేరు దాని అవశ్యకతని వక్కాణించారు

మరింక మన కార్యక్రమం ఆరంభిద్దామా అంటూ వీరభద్రయ్య బ్రీఫ్ కేస తెరిచాడు

కానివ్వండి అంది వసుంధర

ఆయన బ్రీఫ్‌కేసు తెరిచి వరుళ్ళకు చూపిస్తూ అన్నాడు ఇందులో దబ్బు అయిదు నిముషాల్లో లెక్క పెట్టాలి అయిదో నిముషంలో అలారం మోగుతుంది అప్పటికి మీ లెక్కింపు పూర్తవాలి

అంత దబ్బు చూడగానే వరుళ్ళ కళ్ళు బైర్లు కమ్మాయి

లెక్కింపు మొదలయింది

కాని ఎవరూ గడువు లోపల పూర్తి చేయలేక పోతున్నారు

ఆ దబ్బు ఎంతో మీకు తెలియదు పోనీ మీరు లెక్కించినంత వరకైనా సంపాదించగలరా ప్రశ్నించింది వసుంధర

చాలా తేలిక అందుకేగా ఆఫీసుల్లో లంచాలు పట్టేది! మా బావ కమర్షియల్ టాక్స్ ఆఫీసులో క్లార్కు ఇప్పుడు రెండిళ్ళు కొని, మరో స్థలం కొనబోతున్నాడు

మా అన్నయ్య బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఆరు లక్షలు సంపాదించాడు

మా కజిన్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఉద్యోగం చెరి రెండేళ్ళు అవుతోంది ఓ లక్ష పట్టేసాడు

ఈ విధంగా జవాబులు చెప్పారు వరుళ్ళు ఆ దబ్బు లెక్కిస్తున్నప్పుడు వారి గుండెలు, కాళ్ళు, చేతులు, కళ్ళు వణుకుతూ అదిరిపోయాయి. అయితే కనబడనీయకుండా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి

చూసారా, మీరు యిప్పుడు పెట్టినపరీక్ష కూడా దబ్బుకు సంబంధించినదే ఇక్కడకొచ్చినందుకూ పారితోషికం కూడా యిస్తున్నారు మేము ఎన్నో పెళ్ళిచూపులకెళ్ళి కాఫీ ఫలహారాలు లాగించేము కాని యిలా చూడలేదు, వినలేదు మీరు కట్నం యివ్వగలరు ఎంతిస్తారో చెప్పండి, అనవసరంగా టైము వేస్టు దేనికి" చివరి వరుసలోని ఓ వరుడు చిరాకుపడ్డారు

ఈ కట్నం దబ్బంతా గాయత్రి ఇస్తుంది అయితే మీరు పదిహేనుమంది వున్నారు ఇది పురాణకాలం కాదు కలియుగం ఒక్కరితో మాత్రమే తను కాపురం చేయగలదు మీరే చెప్పండి, ఏం చేయమంటారో నిర్ణయం మీది ఆచరణ మాది" అంది వసుంధర అందరి వైపు చూస్తూ

లెక్క పెట్టినంత వరకూ ఎనభై తొంభైవేల దాకా వుంది దబ్బు. ఇంక ఎంత లేదన్నా నలభై వేలదాకా వుండచ్చు ఇది దబ్బుతో ముడిపడ్డ వ్యవస్థ దబ్బు కోసం అత్యాచారాలు, మర్డర్లు, దారుణాలు జరుగుతున్న కాలం వీళ్ళని ఎలా వదిలించుకోవాలి? ఎవరికి వారే తమలోని భుజ బలాన్ని, దౌర్బల్యాన్ని ప్రశ్నించుకుంటున్నారు

ఈ పోటీ ఎందుకు సార్! నేను కాలేజీ ఎన్నికల్లో ఓ ప్రత్యర్థిని అడ్రస్సు లేకుండా, కేసు రాకుండా చూసుకున్నాను ఏ క్షణంలో ఎవరిని ఏం చేయమన్నా చేయగలను చేయించగలను నా దృష్టిలో స్త్రీకి గౌరవం ఉంది ప్రేమ వుంది అనురాగం చూపిస్తాను 'ఆప్యాయత



భంగపాటు

పంచిపెడతాను మాటలు, చేతల్లోను నేను దుర్మార్గుణ్ని కాని యిప్పుడు నేను ఆ జీవితానికి గుడ్‌బై కొట్టేసాను నాకే మీ గాయత్రినివ్వండి అంటూ అర్థించాడు అరడుగుల వరుడు

మిగిలినవాళ్ళు అతని వైపు గుర్రుగా చూసారు

నో సార్ నేనే ఆమెను వివాహం చేసుకుంటాను వాళ్ళ నెవరినీ నమ్మకండి మీరు చూపిస్తున్న డబ్బుకి ఆశపడి ఏదో చెప్తున్నారు ఆ డబ్బులో సగం నాకివ్వండి నేను సిద్ధం ఘురో వరుడు ముందుకు వచ్చాడు

గౌరవనీయులైన పెద్దలారా చిన్నారి గాయత్రీ నేను నిజం తప్ప మరొకటి చెప్పను చిన్నప్పట్నుంచీ తెలుగులో నే చదువుకున్నవాణ్ని తెలుగు గడ్డ మీద పుట్టినవాణ్ని తెలుగు భాష పట్ల నాకు అశేష ప్రేమాభిమానాలున్నాయి నేను కమ్మగా మాట్లాడతానని, నా మాటల్లో చేతల్లో కమ్మదనం వుందని నాకు చదువు నేర్పిన గురువులు అనేవారు నా గురించి ఎవరినైనా అడిగి తెలుసుకోండి గాయత్రిని నేను ఏభై వేలకు స్వీకరించగలను అంటూ చేతులు జోడించాడు తెల్లటి పైజామా జోడించిన వరుడు

అయ్యో తెలుగు వరుడా, థాంక్స్ ముందు మీరు నిర్ణయించుకోండి నేను ఎవరికైనా భార్యనవ గలను గాయత్రి- వసుంధర, వీరభద్రయ్యల వైపు చూస్తూ తన ఉద్దేశ్యాన్ని చెప్పింది

అవును అన్నట్లు చూసారు వేదికమీది పెద్దలు

ఈనాటి వివాహాల మీద మీ అభిప్రాయం ఏమిటి? వసుంధర ప్రశ్నించింది

ఎవరూ జవాబు చెప్పలేదు

తెలుగు వరుడు లేచి నిలబడ్డాడు మగాడిగా పుట్టినందుకు ఆ జన్మకు న్యాయం చేకూర్చేందుకు

మగజాతికి గొప్పతనం చూపడానికి కన్నవాళ్ల ఆశలు ఫలింపజేసేందుకు మగాడు పెళ్లి చేసుకోవాలి వాడి రూపం, చదువు ఉద్యోగం ఆస్తిపాస్తుల ననుసరించి కట్నం తీసుకోవటం తప్పే అయినా, యితరుల కోసం తృణమో ఫణమో తీసుకోవాల్సిందే లేదంటే ఆ వరుడికి ఏదో అవకరమో అవలక్షణమో వుందని ముద్ర వడేస్తోంది సమాజం ఆ శాపం నుంచి బైటపడేందుకే చిరు కానుక అదే కట్నం రూపంలో మీరంతా పెద్దలు నన్ను ఆశీర్వదించండి

ఇంతకీ మీరెవరో చెప్పలేదు ఒకడడిగాడు

నిజమే బాగా గుర్తు చేశారు అంటూ బజ్జరు నొక్కాడు వీరభద్రయ్య

గుమ్మం దగ్గర నలుగురు పోలీసు అధికారులు నిలబడ్డారు వారిని చూడగానే వరుళ్ళు కంగారుగా లేచి పారిపోయేందు కుపక్రమించారు- వారు చాటుగా తమ మాటలని విన్నారేమోనన్న భయంతో

ఎందుకంత కంగారు, భయం మీరు చెప్పిన మాటలు, అభిప్రాయాలు అన్నీ రికార్డు ప్లేయర్‌లలో రికార్డయాయి పైగా యీ గదిలో జరిగిన కార్యక్రమాన్ని ఆటోమేటిక్ వీడియో కెమెరాలు చిత్రీకరించాయి మీరు రిజిస్టర్లో వివరాలు వ్రాసి సంతకాలు చేసారు బైదిబై నేను పోలీసాఫీసర్ని వసుంధరగారు స్త్రీ సమస్యల్ని, వివాహ వ్యవస్థను మెరుగుపరచేందుకు ఏర్పరచిన సంస్థకు కార్యదర్శి దీని పర్యవసానం ఏమిటో బతుకులు ఏమవుతాయో ఒక్కసారి ఊహించు కోండి అంటూ సహోద్యోగుల వైపు చూసాడు వీరభద్రయ్య

వసుంధర రికార్డు ప్లేయర్ని, రిజిస్టరుని తెచ్చి బ్రీఫ్ కేసులో పెట్టింది పక్క గదిలోని వెంటిలేటర్‌కు అమర్చిన రెండు ఆటోమేటిక్ వీడియో కెమెరాలని తీసుకొచ్చాడు వీరభద్రయ్య అప్పటికే మరికొందరు అధికారులు, అనధికారులు గుమ్మం దగ్గరకు చేరారు వరుళ్లకు చెమటలు పడ్తేస్తున్నాయి పగలే అయినా వారికేమీ కనిపించటంలేదు. ధనదాహంతో నోటికొచ్చినట్లు వాగిన నాలుకల్ని స్వగతంలోనే తిట్టుకున్నారు చదువుకున్నా సంస్కార హీనంగా ప్రవర్తించినందుకు సిగ్గు పడ్డారు మగాధిక్యతను డబ్బుతో పెంచుకోవాలన్న తమ దురాశను, అహంకారాన్ని ఆలస్యంగా గుర్తించారు ఇప్పుడేమనుకుంటే ఏం లాభం!

గాయత్రీ ఎంత పనిచేసావు అన్నాడు తెలుగు వరుడు

'ఏం చేసాను తెలుగు వరుడా నీ కోసం జైలు ఎదురు చూస్తోంది మీ ఫ్రెండ్స్‌ని కూడా తీసుకెళ్లి తెలుగు పాఠాలు నేర్పు మీకోసం వాళ్ళు ఎదురు చూస్తున్నారు అంది గాయత్రి కసిగా కోపంగా అసహ్యంగా

అప్పటికే అంతా రిసెప్షను కౌంటరు దగ్గరకు చేరారు

పోలీసులు వరుళ్లని వానులోకి ఎక్కించారు

వీరభద్రయ్య వసుంధర కెమెరాలని, రికార్డు ప్లేయర్లని రిజిస్టర్లని భద్రంగా పట్టుకొన్నారు

థాంక్యూ మిస్ గాయత్రీ. మీ సహాయాన్నీ ధైర్యాన్నీ మేము అభినందిస్తున్నాం మీలాగా ప్రతి యువతీ ముందుకొచ్చి ధైర్యంగా నిలబడినప్పుడు స్త్రీ జాతికి తప్పక మంచి రోజులు వస్తాయి అవసరమయినప్పుడు కబురు చేస్తాం మాతో సహకరించి సాటి స్త్రీలకు సాయపడండి అన్నారు వసుంధర, వీరభద్రయ్య

తప్పకుండా అంది గాయత్రి


పోలీసు వ్యాను ముందుకు సాగిపోయింది

గాయత్రి ఆ వ్యాను వైపే చూస్తోంది ఆ చూపుల్లో ఏదో తృప్తి అనుభూతి కనిపిస్తోంది ఓ మంచి పనికి తాను వేసిన తొలి పునాదిరాయిగా బోధపడింది □

ఓ స్త్రీ నేదురా!

ధరిత్రి పొరలలో
గార్గి, మైత్రేయివై
చరిత్ర పుటలలో
రజియా ఝాన్సీ వై
వెలసిన ఓ స్త్రీ!
కదలిరా! కదలిరా!
హిమాద్రి కరిగేలా!
సముద్రం రగిలేలా!
ఆత్మహత్య బురఖాలో
నిఖార్సయిన హత్యలకు
కంచే చేను మేసే
దారుణ మానభంగాలకు
నిలువు దోపిడి వ్యవస్థలో
విలాస వ్యాపార ప్రకటనలకు
చరమగీతం ఆలపిస్తూ
'సబల శక్తి నిరూపిస్తూ –
కదలిరా! కదలిరా!
మానవతా నిర్ణేతవై
మహాభావి నిర్మాతవై
ఓ స్త్రీ నేదురా!
మంచు గుండె కరిగేలా!
యువరక్తం రగిలేలా!
ఓ స్త్రీ – రేపు కాదు –
నేడే రా!
ఓ స్త్రీ నేడు రా!

– కస్తల వేంకట విజయబాబు



ఫాల్గుణి డైరీ

మాస్కో వీధుల్లో మద్యపాన ప్రియులు!


మాస్కో ప్రజలిటీవల తెలివి మీరుతున్నారని అక్కడి అధికారులు మథనపడుతున్నారట ఈ జనవరి నుంచీ జులై వరకూ సుమారు లక్షా ఎనభైయ్యయిధు వేల మంది త్రాగుబోతులు రోడ్ల మీద తూలుతూ దొరికారట మాస్కోలో త్రాగుడు మీద తీవ్రమైన నిషేదాలూ చట్టాలూ, శిక్షలూ వున్నా ఇటీవల జనులు వాటిని కాతరు చైటం లేదని ప్రభుత్వాదికారులు బుర్ర బాదుకుంటున్నారట

నిద్రకు మందు!

నిద్ర పట్టని వారికి అద్భుతమైన పరమౌషద ఉపదేశమిచ్చారట బ్రిటీష్ జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షుడయిన ఓ మేదావి డాక్టర్ ఆయన తన ఉపదేశంలో నిద్ర పట్టకపోతే నిద్రమాత్రలూ నల్ల మందూ ఇంజక్షన్లూ వగైరాలు వాడద్దని హెచ్చరిస్తూ నిద్ర పట్టకపోతే వెంరనే లేచి చన్నీళ్ళ స్నానం తలారా చేసి పడక చేరి రతి సుఖంలో పడి దొర్లి సంతృప్తి చెందితే చాలు నిద్ర దానంతటది ముంచుకు వస్తుందని ఆయన మగా ఆడలకు కలిపి శలవిచ్చారట

జిల్లేడు పాలతో తిరిగి వచ్చిన జ్ఞాపకం!

థైస్ అనే వో దేశంలో వో యువకునికి మోటారు సైకిలు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలి అతనికి జ్ఞాపకశక్తి తానెవరయినదీ కూడా జ్ఞాపకం పోయి మూగవాడుగా అయిపోయాడట అతన్ని రక రకాలుగా పరీక్షించి వైద్యం చేసిన డాక్టర్లు కూడా యిప్పటికి ఎప్పటికీ యిహ యింతే



అన్నారట ఆవేదన తీరని అతని తల్లి ఆ తనయుడు ముక్కు రంద్రాలలో జిల్లేడు రసం పిండేసరికా తనయుడు కచ్చ్ కచ్చ్చి అని బోలెడు తుమ్ములు తుమ్మాడట ఆ తుమ్ముల్లో అతని ముక్కులోంచి రక్తం రక్తపు ముద్దల వంటివీ పడ్డాయట తుమ్ములన్నీ ఆగాక అతను తన మాతృ దేవతని గుర్తు పట్టి తన మాతృ బాషలో ఆ విషయం వెల్లడి చేశాడట అతనికి జ్ఞాపక శక్తి వగైరాలన్నీ వచ్చేశాయట

వరకట్నపు కోరలుకి మరో అబల బలి

ఏలూరు గ్రామానికి చెందిన పుబ్బంజాన్ రాజా అనే అతను తన పెళ్ళి 1980 లో అయిన లగాయితు తన కిచ్చిన ఆరు వేల కట్నం చాలదని భార్యను వేదించేవాడట ఈ శుబ కార్యంలో అతనికి తల్లి కూడా సహాయం చేసేదట ఇద్దరు పిల్లలు పుట్టినా ఈ కట్నం వేధింపు మానకపోవడమేగాక దాన్ని పెంచ్చేశాడట ఓరోజు గొడవలో తన తల్లి అన్నగారు వదినగారి సహాయాలతో అమెను రోకలిబండతో కొట్టి చంపేసి ఆత్మహత్యగా పోలీసుల సహాయంతో నిరూపించాడట

నగలు దొంగలించిన స్నేహితురాలు

హైదరాబాదు పంజాగుట్టకు చెందిన ఆఫీసర్స్ కాలనీలో వున్న విజయ అనే ఒకామె యింటికి అమె స్నేహితురాలు చంద్రకుమారి వెళ్ళిందట అక్కడ అమె బెడ్‌రూముకు అనుకునివున్న టాయిలెట్‌కు వెళ్తానని చెప్పి చంద్రకుమారి లోపలకు వెళ్ళి అక్కడ బీరువాలో వున్న 90 వేల కిమ్మత్తు చేసే నగలు ఎత్తుకుపోయిందట. స్నేహితురాలు వెళ్ళిన కాస్సేపటికి తన నగలు కనబడక విజయ తన బర్త ద్వారా పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదుచేస్తే వారొచ్చి చంద్రకుమారిని అరెస్టు చేశారట చంద్రకుమారి ఐ పి యస్ పరీక్ష వ్యాసయి సర్వీస్ కమిషన్ ద్వారా పోలీసు శాఖలో వున్నత పదవి కోసం సిద్ధంగా వున్నదట

వింత కోరిక తెచ్చిన విపత్తు!


రాసరంగయ్య పల్లి అనే గ్రామానికి చెందిన చంగల్రాయుడు అనే వో యువకుడు తిరుపతిలో పూలు అమ్ముకుని జీవిస్తూ వుండేవాడట ఒక రోజు తప్ప తాగి రోడ్డు పక్కన పడున్న సునిల్ అనే కాలేజి విద్యార్థిని రక్షిస్తే ఆ సునిల్ కృతజ్ఞతతో తన గది ఖాళీ చేసి చెంగల్రాయుడు రూములో చేరాడట అనక సునిల్‌కో వింత కోరిక పుట్టి, చెంగల్రాయుణ్ణి వొప్పించి మదనపల్లి తీసుకు వెళ్ళి అక్కడో డాక్టరు సహాయంతో పురుషావయవం తీసి, స్త్రీని చేయించి నిర్మలగా పేరు. మార్చి పెళ్ళి చేసుకున్నాడట కొన్నాళ్ళిద్దరూ భార్యాబర్తలుగా జీవించాక యీ విషయం సునిల్ తండ్రికి తెలిసి కొజ్జాను పెళ్ళాడడం ఏమిటని నిలదీస్తే ఆ సునిల్ తన స్నేహితుల సహాయంతో నిర్మలను చంప ప్రయత్నించాడట ఆ చావు వాత తప్పించుకు బయటపడి తన బ్రతుకిలా చేసిన సునిల్ తనను ఏలుకునేలా చేయమని ఏలినవాడైన ముఖ్య మంత్రికి ప్రధానమంత్రికి విన్నవించిందట

జీవితేచ్ఛ కలిగించిన బీరు!

శాన్‌ఫ్రాన్సిస్కోలో రిచ్ అనే వో 21 ఏళ్ళ యువకునికి జీవితం మీద విరక్తి కలిగి బంధుమిత్ర పరివారానికి తన కోర్కె వెల్లడించి రివ్వున వో బవనం పైఅంతస్థు ఎక్కి పిట్టగోడ మీద నిలబడ్డాడట ఇది చూసిన అతని మిత్రుడు రిచ్ తత్వం తెలిసిన వాడవడం వల్ల వో బీరు తెచ్చి రావ్వున కార్కు తీసి బుసబుసా పొంగే బీరు చూపుతూ మిత్రమా! ఇది కాస్త త్రాగు అనక ఆలోచిద్దుగాని అంటూ ఆ బీరు సీసా చూపాడట దాంతో ఆ రిచ్ అటు గంతేయడం మానుకుని చంగున ఇటు గంతేసి ఆ బీరు సీసాని తిరగేసి నోట్లో పెట్టేసుకున్నాడట

కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య!

కొత్తపల్లికి చెందిన 25 ఏళ్ళ



తురకా బాలమ్మ అనే వివాహిత తన కడుపు నొప్పి బరించలేక మీద కిరసనాయలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నదట కొన్ని ఏళ్ళుగా కడుపు నొప్పితో అమె బాధ పడుతోందట □

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



సీరియల్

(గత సంచిక తరువాయి)

దేవాలయం దగ్గర కొచ్చాడు దీప్! విజయరాఘవన్ అనుచరులు తనను పలుకరిస్తే సమాధానం చెప్పాలి! సమాధానం చెబితే తన గొంతు గుర్తు పడతారు!

దేవాలయం పది గజాల దూరంలో వున్నదనంగా నేలమీద పడిపోయాడు దీప్!

అరె! పడి పోయాడు అనుకుంటూ బురఖాలు రెండూ దీప్ దగ్గరగా వచ్చాయి వాళ్ళిద్దరూ బాగా దగ్గరకు వచ్చాక జేబులో నుండి డార్ట్‌గన్ తీసి గురి చూసి ట్రిగర్ నొక్కాడు దీప్

ఆశ్చర్యం నుండి తేరుకునే లోపల బురఖా తగిలించుకున్న విజయరాఘవన్ అనుచరు లిద్దరూ మరణించారు!

విజయరాఘవన్ అనుచరులు కింగ్‌కాంగ్ మరణించారు అన్న ఆలోచన దీప్ మనసును ఆనందంతో నింపి వేసింది

లేచి పరుగెత్తుకుంటూ దేవాలయంలోకి వెళ్ళాడు దీప్

ముఖ ద్వారం దాటి లోపలకు పరుగెత్తుకు వెళ్ళసాగాడు నెత్తి మీద పడ్డ బలమైన దెబ్బతో విలూ అని అరుస్తూ కుప్పగూలి పోయాడు దీప్

దేవాలయంలో పడి వున్న మూరెడు కొయ్య ముక్కతో దీప్ నెత్తిన బాదింది విలూ ! బురఖా మనుష్యుల బారి నుండి తప్పించుకుందామని దేవాలయం లోపల గాలించి ఆ కొయ్య ముక్కను సంపాదించ గలిగింది విలూ!

బురఖా లిద్దరూ దేవాలయం బయటపడి పోవడం మూడో వాడు లోపలకు రావడంతో ముఖద్వారం పక్కన నుల్చున్న విలూ బురఖా బుర్రమీద కర్రతో బాదింది

విలూ అని అరుస్తూ కిందపడ్డతని మీది బురఖా తొలగించింది రాణి

అక్కా! ఎంత పని చేసావు! నా దీప్ తలమీద బాదావు! చూడు స్పృహ తప్పిపోయింది

పోతే పోనీ! వెళ్దాం రా రాణీ!

నేను రాను! నేను నీతో వచ్చి! దీప్ ఎంచక్కా సిల్వెస్టర్ స్టాలోన్‌లా వుంటాడు! ఇక్కడే వుండి అతనికి పరిచర్య చేస్తాను!

జరిగిన కథ– 19 దీప్‌ను వెతుకుతూ వచ్చిన నాగరాజు కోటి ట్రిగర్‌లు చనిపోతారు విజయరాఘవన్ కూడ కంచికి చేరతాడు రాణి డివైన్ గ్రూప్‌ను తప్పించుకుని విలూ దీప్‌లను చేరుతుంది దీప్ ఎవరో తెలిసిన విలూ రాణితో పాటు దీప్‌కు చెప్పకుండా వెళ్ళిపోయి కింగ్ కాంగ్ ముఠాకు చిక్కుతుంది దీప్‌ను బంధించిన డివైన్ గ్రూప్‌కు కింగ్ కాంగ్ ముఠాకు ఘోర యుద్ధం జరిగి దీప్ మినహా అందరూ చచ్చిపోతారు దీప్ మారు వేషంతో విలూను బంధించిన చోటికి వస్తాడు

రాణీ! నీకు మతి పోయిందా? అతను నా మేనమామ కొడుకు!

నీ మేనమామ కొడుకు మీద నీకు కోపం వుండవచ్చు! కాని నాకేం కోపం లేదే! అదీగాక నేను దీప్‌ను లవ్ చేస్తున్నాను!

రాణీ! పిచ్చెక్కినట్లు ప్రవర్తించకు! వెళ్దాం రా!

ఉహు! నేను రాను! నువ్వెళ్ళు! దీప్‌కు స్పృహ రాగానే నువ్వతన్ని అన్న మాటలు అతనితో చెబుతాను! అతన్ని కర్రతో బాదింది నువ్వేనని చెబుతా! అప్పుడతనికి నీ మీద ద్వేషం పుడుతుంది నన్ను ప్రేమిస్తాడు! ఎంచక్కా హనీమూన్ సినిమాలో లా మేము హాయిగా వుంటాం!

రాణీ! ఇదా నీ ఆలోచన! నీ అక్కను దురవస్థల పాలు చేసిన అతని కొడుకును నువ్వెలా ప్రేమించ గలవు రాణీ!

అవన్నీ నాకు తెలియదు! నాకు దీప్ కావాలి! అంతే!

రాణి మాటలకు తల రెండు చేతులతో పట్టుకుని కూలబడి పోయింది విలూ! చెల్లి సంగతి పూర్తిగా తెలిసి వుండీ ఆ క్షణాన ఆమె విపరీతంగా ఆశ్చర్య పోయింది అమాయకంగా కనిపిస్తూ ఎంత దురాలోచన చేసింది రాణి అనుకుంటూ బాధపడ సాగింది విలూ!

విలూ! దీప్ స్వరం నుండి నెమ్మదిగా శబ్దం వస్తుండడం వినపడింది విలూకు దీప్ జేబు నుండి వెలికి వచ్చిన కాగితం తీసి చదువ సాగిందామె!

విలూ! నేనెవరో నీకు చెప్పలేదు విలూ నేను నీ మేనమామ కొడుకుని! ప్రమాదవశాన జరిగిన అక్క మరణానికి తను కారకుడను అన్న నిజం డాడీని జీవితాంతం నిప్పులా కాల్చి వేసింది! ఏక్సిడెంట్‌లో గాయాలు తగిలి చనిపోబోయే ముందు పక్కన వున్న నాకు యీ భయంకర సత్యం చెప్పాడు డాడీ! అప్పటి వరకు తనలో తనే కుమిలి పోతూ వుండి పోయాడే గాని ఎవరకూ అఖరుకు మమ్మీకి కూడా యీ సంగతి తెలియ జేయలే దాయన

ఎవరికీ తెలియ జేయకుండానే ఆయన నీ కోసం ఎనిమిది లక్షల రూపాయలు బాంక్ లాకర్‌లో వుంచాడు త్వరలో సరివాడ వచ్చినీకు ఆ డబ్బు అందించి నీ యోగక్షేమాలు విచారించి వెళదాం అనుకున్నా డాయన డాడీ అకాల మరణంతో ఆయన ఆఖరి కోర్కె తీర్చుదామని నేను విజయవాడ వచ్చాను నీ పేర బాంక్ ఎకౌంట్‌లో ఎనిమిది లక్షలు జమ చేసాను! బాంక్ మేనేజర్‌తో ఎవరు డబ్బు జమ వేసింది నీతో చెప్పొద్దన్నాను!

అందువలన లాటరీలో నీకు డబ్బు వచ్చిందన్న అసత్యపు వార్త ప్రచారంలోకి వచ్చింది!

నిన్ను చూచిన క్షణం నుండి నా మనసు నా వశం తప్పింది! అప్పటివరకూ డాడీ ఆవేశంలో చేసిన పాప ఫలంగా అనాథలై దిక్కు లేకుండా జీవితం వెళ్ళబుచ్చుతున్న నీ మీద జాలి మాత్రం వుండేదినాకు! ఆ క్షణం నుండి నిన్ను వదలి వెళ్ళలేక పోయాను!

నిజానికి బాంక్‌లో నీ పేరన డబ్బు జమ వేసిన క్షణానే డాడీకి ఆఖరి క్షణాలలో నేను యిచ్చిన వాగ్దానం నెర వేరింది! కాని డాడీ చేసిన పాపానికి ఎనిమిది లక్షలు పరిహారం కాదనే ఆలోచన వొకటి దయనీయ స్థితిలో వున్న నిన్ను ఆ స్థితిలో నేను

వదలి వేసి వెళ్ళితే నీ చుట్టూ వుండే రాబందులూ నాగు బాములూ మొసళ్ళు, గుంట నక్కలు నిన్ను క్షేమంగా వుండనివ్వరని అనిపించి ఢిల్లీ వెళ్ళలేక పోయాను!

రక్త స్పర్శను మించిన మమతాపాశం నన్ను కట్టి వేసింది! నాన్న నీ కోసం పంపిన డబ్బు నీ పాలిట వరంగా కాక శాపంగా మారి అనేక ఆపదలకు గురి చేసింది నా వలన నిన్ను చుట్టు ముట్టిన ఆపదలకు నిన్ను అహుతి చేసి వెళ్ళటం ఇష్టంలేక నీతో నే వుండి పోయాను

నేను ఎన్ని సార్లు డాడీ ప్రస్తావన నీ వద్ద తెబోయినా మేనమామ మీద నువ్వు పెంచుకున్న ద్వేషం వలన నువ్వు నన్ను మాట్లాడ నివ్వలేదు!

డాడీ మీద నీకు కోపం ద్వేషం కసి వుండటంలో నాకు ఆశ్చర్యం ఏమీ కనపడ లేదు రక్త స్పర్శ మమతా స్పర్శ నన్ను నీ దగ్గరకు తెస్తే ప్రేమ బంధం నన్ను నీ దగ్గర నుండి వెళ్ళ నివ్వలేదు!

క్షణక్షణానికి దిన దినానికి వృద్ధి చెందిన మన ప్రేమసరాగం మనసును వూహా లోకాలలోకి తీసుకు వెళ్తే - నేను నీ మేనమామ కొడుకుని అన్న భయంకర సత్యం నీకు తెలిసిన క్షణం నీవు నన్ను ప్రేమించటం మానివేసాషేమోననే భయం నా మనసును అధో లోకాల లోకి లాక్కు వెళ్ళేది!

నిజం చెప్పి నీ నుండి దూరం అవటం యిష్టంలేక ఆ ప్రస్తావన నీ దగ్గర తేవడమే మానుకున్నాను!

నా నోటితో నేను యీ విషయం చెప్పలేక వుత్తరం వ్రాసాను! సమయం చూసి నీ కోపం తగ్గాక యీ వుత్తరం నీకు యిస్తాను

నేను నీ మేనమామ కొడుకు నన్న నిజం నీ నుండి దాచినందుకు నన్ను క్షమించవూ?

ఎలూ! వున్న వాస్తవం తెలియ పరిచాను!

నువ్వు నాకే శిక్ష విధించినా సంతోషంగా భరిస్తాను నాకు ఒకే ఒక కోరిక వుంది! నన్ను క్షమించానని నీ ముఖతః వినాలనదే ఆ కోరిక

దీప్ దస్తూరితో తన పేర రాసి వున్న వుత్తరం చదివిన ఎలూ దీప్ అని ఎద్దగా అరచి అతని ఛాతిపై తలవుంచి ఎలు గెత్తి విలపించ సాగింది!

దీప్! నన్ను క్షమించేవూ! ఒక్కసారి నాతో మాట్లాడవూ! దీనంగా అడుగు తున్న ఎలూ దీప్ వద్ద నుండి ఏ సమాధానమూ రాకపోయేసరికి

నిన్ను అంతులేని మనోవేదనకు గురి చేసాను దీప్! నా పాపానికి నిష్కృతి లేదు! అని తల బాదుకో సాగింది

ఏడువు! ఇంకా పెద్దగా ఏడువు! కుళ్ళి కుళ్ళి ఏడువు! చేసేదంతా చేసి యిప్పుడు అఘో రిస్తా వెందుకు?

నీదంతా బూటకపు ప్రేమ!



ప్రేమసాగర మథనం

నువ్వు నిజంగా దీప్‌ను ప్రేమిస్తే అతని తలమీద బది తెతో అలా బాదుతావా!

దీప్‌కు స్పృహరానీ! నీ పిచ్చి వేషాలన్నీ అతనితో చెబుతా! అంది రాణి ఆవేశంగా!

రాణి నా పాపానికి నిష్కృతిలేదు! నా కంటే నీచురాలు యీ లోకంలో లేదు!

కాని చెల్లీ! దీప్ బతకాలి!

అంతకు మించిన కోర్కె నాకేమి లేదు! అంధి విలూ దీనంగా

ఆ! పాపం! ముందేమో చావ గొడతావు! తర్వాత ఎలాగయినా బతకాలి అంటావు! నీ దంతా వో వెర్రి మా లోకంలా వున్నది! అంది రాణి ఎగతాళిగా

విలూ మాట్లాడక పోయేసరికి నిశ్శబ్దంగావూరుకుంది రాణి రెండు నిముషాలాగి–

అక్కా! దీప్ కదులు తున్నాడు! వంటికి సరిగా గాలి ఆడకుండా వుంది పద అతన్ని కాస్త అరుబయలు ప్రదేశంలోకి ఎత్తుకు వెళదాం! అంది రాణి

సగం ఎత్తుకుని సగం యీడ్చుకుని దీప్‌ను దేవాలయం బయటకు తీసుకుని వచ్చారు రాణి విలూ!

దేవాలయం పక్కన వున్న నీటి చెలమలోని నీటితో చీర కొంగు తడుపుకుని తెచ్చి దీప్ ముఖం తుడిచింది విలూ!

విలూ! అని తన పేరే హీనస్వరంతో ఉచ్చరిస్తున్న దీప్– శరీరాన్ని అపాదమస్తకం విలోకిస్తూ వెక్కి వెక్కి ఏడ్వడం మినహా మరి ఏమీ చేయలేక పోయింది విలూ!

సముద్రపు టొడ్డున వెళ్తున్న బెస్తవాళ్ళను కేకలు వేసి ఎలిచింది రాణి

సైగల ద్వారా వాళ్ళకు విషమ పరిస్థితి వివరించింది రాణి నలుగురు కలసి దీప్‌ను మోసుకుని మహాబలిపురం తీసుకు వచ్చారు అక్కడవున్న టాక్సీలో అతన్ని పడుకోబెట్టారు బెస్తవాళ్ళు

స్పృహ లేకుండా వున్నాడు గనుక అతన్ని మద్రాసు జనరల్ హాస్పటల్‌లో జేర్చటం మంచి దన్నారు చుట్టూ జేరిన వాళ్ళు


కాని టాక్సీ అతను ముందు రెండు వందలు డబ్బు కడితేగాని కదలను అని మొరాయించాడు

దీప్‌ను టాక్సీలో పడుకోబెట్టేప్పుడు అతని పాంటు జేబులో నుండి కింద పడ్డ వంద రూపాయలనోట్ల పొత్తి చూచిన రాణి–

పదవయ్యా! నీక్కావలసింది డబ్బేగా! ఇదుగో రెండొందలు! అంటూ రెండు నోట్లు డ్రైవర్ చేతిలో వుంచింది

డబ్బు చేతిలో పడ్డాక డ్రైవింగ్ వీల్ ముందు కూర్చున్నాడు డ్రైవర్

* * * * * * * *



టాక్సీ మద్రాసు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ కాషువాలిటీ వార్డు ముందాగింది

దీప్‌ను కాషువాలిటీలో జేర్పిస్తూ రాణి ఇతని పేరు సందీప్! దీప్ ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రయిటర్ ఈమె వెనుక నుండి యితన్ని బడితెతో బాదింది! ఆ క్షణం నుండి ఇతనికి స్పృహ లేదు! అని చెప్పింది

వార్డులో దీప్‌ను జాయిన్ చేసుకుని రివాజు ప్రకారం పోలీసులకు నోటిఫై చేసాడు కాషువాలిటీ మెడికల్ ఆఫీసర్

డాక్టర్! దీప్ కేమయింది అని అడిగింది విలూ ఆయనను

బడితెతో బాది పైగా ఏమయింది అని అడుగుతుంది అని మనసులో అనుకుని ఇతని మెదడు లోపల రక్తస్రావమై స్పృహ తప్పింది! అవసరమైతే ఆపరేషన్ చేయవలసి వుంటుంది! అన్నాడాయన

విలూ మాట్లాడక పోయేసరికి నీ కేమవుతాడమ్మా ఆ అబ్బాయి? అని అడిగాడాయన మళ్ళీ!

తల దించుకుని దీనంగా మేనమామ కొడుకు అంది విలూ

అరగంట వున్నాక దీప్‌ను ఎక్స్‌రే డిపార్ట్‌మెంట్ వద్దకు తీసుకు వెళ్ళగానే పోలీసులు కాషువాలిటీ దగ్గరకు వచ్చారు విలూను ఏమమ్మా! సందీప్ అనే ఆయన తల మీద బడితెతో బాదావా? అని అడిగాడు పోలీస్ కానిస్టేబిల్ విలూ అవును! బాదాను! అని చెప్పిన తర్వాత ఆమెను అరెస్టు చేసి తీసుకు వెళ్ళారు

* * * * * * * * *

రాణి సంతోషానికి మేరలేకుండా పోయింది! అక్క విలూని పోలీసులు పట్టుకు పోయారు నేనింకా ఎంచక్కా డెత్ బెడ్ సినిమాలో హీరోయిన్లా దీప్ పక్కన వుండి అతనికి కావలసిన సపర్యలు చేస్తాను

దీప్‌కు నయమయ్యాక ఆ డర్టీక్రీచర్ విలూ అతన్ని ఎలా హత్య చేయాలని ప్రయత్నం చేసిందీ చెబుతాను!

దాంతో దీప్ మనసులో విలూ అంటే వున్న ప్రేమ కాస్తా పోతుంది!

ఎంచక్కా అతనప్పుడు నన్ను లవ్ చేస్తాడు అనుకుంటూ దీప్ మంచం పక్కనే వుండి పోయింది రాణి!

* * * * * * * *

దీప్‌కు ఎమర్జన్సీ ఆపరేషన్ చేసి మెదడు లోని రక్తస్రావం ఆపు చేసారు న్యూరో సర్జన్!

ఆపరేషన్ చేసిన మూడో రోజున స్పృహ వచ్చింది దీప్‌కు

విలూ! విలూ అంటున్న దీప్‌తో –

ఆ డర్టీక్రీచర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకు వెళ్ళారు అంది రాణి!

ఎందుకు? అని అడిగాడు దీప్

నిన్ను హత్య చేయటానికి ప్రయత్నించి నందుకు! అంది రాణి

నిర్ఘాంతపోయి చూస్తున్న దీప్‌తో జరిగిన విషయాలన్నీ– మహాబలిపురంలో దేవాలయంలో దీప్ దెబ్బ తిన్న దగ్గర్నుండీ మద్రాసులో జేరిన వరకూ ఆ తర్వాత జరిగినవి– చెప్పింది

దీప్! ఆ డర్టీక్రీచర్ విలూ బురఖా వేసుకునే దేవాలయం లోపలకు వస్తున్న నీ నెత్తిమీద బడితెతో బాదింది! నువ్వు స్పృహ తప్పి కిందపడుతూ విలూ అన్నావు అప్పుడు బురఖా తీసింది నిన్ను గుర్తుపట్టాక నీ జేబులో నుండి యీ వుత్తరం బయటకు వస్తే తీసిచదివింది! అంటూ దీప్ విలూకి రాసిన వుత్తరం తీసి చూపింది

ఆ వుత్తరం చూడగానే దీప్ ఆతురతతో ఉత్తరం చదివి విలూ ఏమంది? అని అడిగాడు

నెత్తి బాదుకుని ఏడ్చింది! దీప్ నన్ను క్షమించవూ అనీ నా పాపానికి నిష్కృతిలేదు అనీ నెత్తీ నోరూ కొట్టుకొని ఏడ్పు గోల చేసింది!

నేనే ధైర్యం చేసి సముద్రపు టొడ్డున వున్న బెస్తవాళ్ళను పిల్చి నిన్ను మహాబలిపురం జేర్పించి టాక్సీలో యిక్కడకు జేర్చాను

నీ తల మీద బాదింది విలూనేనని చెప్పాను! పోలీసులు ఆమెను అరెస్టు చేసి తీసుకు వెళ్ళారు

రాణి మాట్లాడు తున్నంతసేపూ దీప్ ముఖంలో రంగులు మారాయి

వేల్చూరి బాలాజీ తిరుపతి

ప్ర హీరో గంటపట్టుకుని పదిమందిని కొట్టడం రాసారు దాన్ని మరో విదంగా రాయవచ్చుగా?

జ హీరోకు గుడిలో శత్రువులెదురయ్యారని మర్చిపోకండి

కె మంగతాయారు గొల్లప్రోలు

ప్ర అహంకారం అహంబావంలలో తేడా వుందా?

జ మొదటిదాంట్లో ఎక్కువవుంది

/ప మతపరమైన గ్రంథాలు మగవారే రాసారెందుకు?

జ ప్రవక్తలు మతగురువులుగా మగవారే ఎందుకున్నారని అడగలేదు సంతోషం!

అల్లూరి పద్మలత నల్లూరివారిపల్లె (చిత్తూరు)

ప్ర రచనలలో నాటికీ నేటికీ చాలా మార్పులు కనపడుతున్నవి

జ తెలుగు జీవ బాష అనేక శతాబ్దాలుగా అనేక మార్పులు కూర్పులు చేర్పులతో గలగల మంటున్న సజీవ స్రవంతి ఆంధ్రబాష

ల వెంకటనారాయణ మల్లవరం (ప గో జి)

ప్ర మీకు జీవితంలో ఏది ఎక్కువ తృప్తి నిస్తున్నది? రచయితగానా డక్టరుగానా?

జ ఇదివరలో సమాదానంచెప్పాను

శ్రీనివాసరావు నందిగామ

ప్ర మారుతున్న సమాజానికి అద్దం పట్టేట్టుండాలి నవలలు కాని వుండడంలేదు

జ సమాజంలోవున్న చెడంతా యింకా మన సాహిత్యంలోకి దిగటంలేదని సంతోషించండి ఆ విధంగాచూస్తే ఆంధ్రసాహిత్యం ఆంగ్లసాహిత్యం కంటేనయం

వి శ్రీనివాసరావు ఒంగోలు

ప్ర: ప్రేమసాగరమథనంలో తమిళపదాలు వాడారు మీకు తమిళంవచ్చా? ఈ సీరియల్ చాలా యింటరెస్టింగ్‌గావుంది

జ ఒక అరవతను పదేళ్ళపాటు మా యింట్లో వంటపనిచేసేవాడు (కుక్)

ఎ ప్రసన్నలత కొత్తపేట

ప్ర: ప్రేమసాగర మథనం చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది

జ: థాంక్యూ

బి రాంబాబు లింగాల

ప్ర: మీ నవల చాలా బాగుంది

జ: థాంక్యూ

రచయిత



జవాబులు

ఉత్తమ ప్రశ్న

పి బాబూ కనకేంద్రగుప్త అనంతపురం

ప్ర: ఇన్స్పరేషన్‌తో రాసిన కథ బాగుంటుందా లేక ఎటువంటి సంఘటన ఆధారం లేకుండా రాసిన రచన బాగుంటుందా?

జ నా దృష్టిలో కేవలం కల్పిత రచన అయిన కళా పూర్ణోదయం మిగిలిన కావ్యాల్లో కెల్ల విశిష్ట మైనది స ఆర్ రెడ్డిగా రా కావ్యాన్ని తెలుగులో మొదటి నవలగా మెచ్చుకొన్నారు

కె శేషతల్పరావుగారు లింగాల

ప్ర విలాసిని యింటి నౌకరు ప్రవర్తన అర్థం కావడంలేదు

జ: వాయరిజం అనే వింతప్రవృత్తి అతనిలో పరాకాష్టకు చేరుకున్నది

స శ్రీనివాస్ కడప

ప్ర స్త్రీ గురించి అసభ్యంగా రాసే రచయితలపై మీ అభిప్రాయం ఏమిటి? స్త్రీ గురించి మీ అభిప్రాయం ఏమిటి?

జ: అసభ్యంగా రాసే రచనలు పరిత్యజించ వలసినవి హితంగా రాసేదే లేక చెప్పేదే సాహిత్యం! కుసుమ కోమల సదృశమైన స్త్రీ బుద్ధి ప్రళయాంతకంగా మారుతుందన్న లోకోక్తి మరువకండి భారత దేశంలో స్త్రీని గౌరవించే వారెక్కువ (ఇతర దేశాలతో పోలిస్తే)

డి రమణారావు ఖరపూర్

ప్ర సాహిత్యం అంటే ఏమిటి?

జ హితంగా నీతిని చెప్పేదే సాహిత్యం అని యిదివరలో చెప్పాను

వి రత్నకుమారి

ప్ర భార్య ముఖ్యమా? తల్లి ముఖ్యమా? వరకట్న పిశాచం అంత మొందే రోజు వస్తుందా?

జ: తల్లా పెళ్ళామా తేల్చుకోవాల్సి రావాల్సిన అవస్థ కలిగిన పురుషుని స్థితి కడు దయనీయం

పురుషుల జనాభా పెరిగి కన్యాశుల్కం వచ్చే రోజులు దగ్గర్లో వున్నాయని గణాంక వివరాలు చెబు తున్నవి

టి ఝాన్సీలక్ష్మి నంబూరు

ప్ర ప్రేమకు మరణం లేదంటారు

జ ప్రేమికులు మరణించినా వారి ప్రేమ అమరమై చిరకాలం ప్రకాశించిన సంఘటనలు అరుదుగానైనా వున్నాయి

ఎన్ యశోధర పొన్నూరు

ప్ర నాటి సాహిత్యం సమాజానికి మేలు చేసింది నేటి సాహిత్యం వలన సమాజానికి ఏం శ్రేయస్సు జరుగుతున్నది?

జ పాత అంతా మంచిది కొత్త అంతా చెడ్డది అని నమ్మే వారు కొందరు అందుకు విరుద్ధంగా ఆలోచించే వారు కొందరు

కె రవి పెదపులిపాక

ప్ర మాయకు మర్మానికి తేడా ఏమిటి?

జ మాయ లోగుట్టు తెలిపేది మర్మం

ఎస్ శ్రీనివాసరావు ఖర్గపూర్

ప్ర: ఇంట్లో కూర్చుని సీరియల్ రాయటం గొప్పదా? ప్రకృతి పరిసరాలు గమనించి రాయటం గొప్పా?

జ: బయట ప్రపంచాన్ని గమనించి అంతర్ముఖుడై రాయటం గొప్ప విషయం

జాగృతి కిరణ్ నాగపూర్

ప్ర: కమ్మర్షియల్ ప్రపంచంలో తట్టుకుని సాహితీ విలువలున్న సాహిత్యాన్ని ఎలా అందిచగల్గుతున్నారు మీకు జ్ఞానపీఠం అవార్డు వస్తే ఎలా ఫీలవుతారు (రావాలని నా ఆకాంక్ష)

జ: నాకు అటువంటి గొంతెమ్మకోరికలు లేవు ☐

ముందు ఆనందం, తర్వాత ఆవేదన తర్వాత అదుర్దా అతని ముఖంలో ప్రతిఫలించాయి

రాణీ! దయచేసి డాక్టరు గారిని పిలుస్తావా? అన్నాడు దీప్

ఓ! అంటూ వెళ్ళి డాక్టరును పిలుచుకు వచ్చింది రాణి!

డాక్టర్! వెంటనే పోలీస్ ఇన్స్పెక్టరు గారిని పిలిపిస్తారా! ఆయనకు నేనో విషయం చెప్పాలి! అన్నాడు దీప్

అలాగే! వీలయినంత త్వరలో మీ స్టేట్‌మెంట్ తీసుకోవాలని చెప్పాడు యిన్స్పెక్టర్! అంటూ ఫోన్ చేయటానికి వెళ్ళాడు డాక్టరు

* * * * * * * * *

పోలీస్ ఇన్స్పెక్టరు దీప్ స్టేట్‌మెంట్ తీసుకు వెళ్ళిన గంట లోపల విలూ దీప్ మంచం దగ్గరకు పరుగెత్తుకు వచ్చింది

దీప్ విలూ కంఠం నుండి వెలికివచ్చిన పిలుపు దీప్ శరీరంలోని ప్రతి అణువునూ పులకింపజేసింది

విలూ! దీప్ పిలుపు దివ్యామృతం చిప్పిల్లే వీణారవళిలా విలూ చెవులకు సోకింది

ప్రేమమూర్తితో దగ్గరవుతున్న విలూ దీప్‌లను చూసి సహించలేక బయటకు వెళ్ళిన రాణి ముఖం మాత్రం అమావాస్య నిశిలా మసక బారింది!

విలూకే పిచ్చను కున్నాను! దీప్‌కూ పిచ్చెక్కింది అనుకుందామె మూతి విరుస్తూ!

(అయిపోయింది)

పత్రికా లోకంలో విశిష్ట తారక ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విద్యా ప్రపంచంలో విశేష దీపిక రవి కళాశాల వేదిక

సంయుక్త ఆధ్వర్యంలో

సరి కొత్త సైన్స్ క్విజ్!

తెలుగు పాఠక లోకానికి ఎనిమిది దశాబ్దాలుగా సేవ చేస్తూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక, విద్యార్థి లోకానికి మూడు దశాబ్దాలుగా వెలుగు చూపిస్తూ ఒక నిర్దిష్ట స్థానాన్ని పొందిన రవి కళాశాల బ్రాడీపేట, గుంటూరు- కలిసి తెలుగువిద్యార్థి పాఠక ప్రపంచం కోసం ఒక సరి కొత్త సైన్స్ క్విజ్‌ను నిర్వహిస్తున్నాయి

ప్రముఖ విద్యావేత్త రవి కళాశాల డైరక్టర్ శ్రీ సి వి ఎన్ ధన్ ఈ క్విజ్‌కి సంబంధించిన ప్రశ్నలను ఇస్తారు బహుమతులు కూడా వారే ఇస్తారు సైన్స్ ప్రోగ్రామ్‌లు క్విజ్‌లు ఎగ్జిబిషన్‌లు సెమినార్‌లు వంటివి ఎన్నో నిర్వహించిన శ్రీ ధన్ ఈ క్విజ్ వేదిక ఆలోచనాపరులకు ఏ పనినైనా దీక్షగా కొనసాగించే కార్యశీలురకు ఎంతయినా ఉపకరిస్తుందంటున్నారు శక్తి సామర్థ్యాల పరిశీలనకి ఇదొక అవకాశం కాగలదు

ఈ క్విజ్‌లో ఇరవై ఏళ్ళు నిండని స్త్రీ పురుషులు ఎవరైనా పాల్గొనవచ్చు క్విజ్‌కి సంబంధించిన మొత్తం 25 ప్రశ్నలు ఒక్కొక్క వారం 5 ప్రశ్నలు చొప్పున వరుసగా 5 వారాలపాటు ఇవ్వబడుతాయి. ప్రతి వారం క్విజ్‌కి సంబంధించిన ఒక ప్రత్యేక కూపన్ ఉంటుంది

అయిదు వారాలూ పూర్తయ్యాక పాఠకులు 25 ప్రశ్నలనూ వాటి సమాధానాలను సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక గాంధీనగరం విజయవాడ 520003 అనే చిరునామాకు పంపాలి ప్రతి 5 ప్రశ్నల సమాధానాలతో పాటు ఆ వారపు క్విజ్ ప్రత్యేక కూపన్ జతపరచి తీరాలి అంటే మొత్తం 25 ప్రశ్నల సమాధానాలతో వాటికి సంబంధించిన 5 కూపన్‌లు విధిగా ఉండాలి కూపన్‌లు జత చేయకుండా వచ్చిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు మొత్తం అన్నీ కలిపి ఒకేసారిగా గడువు తేదీలోగా పంపాలి

గడువుతేది: 31 అక్టోబరు, 1987

పాఠకులు పంపిన సమాధానాలను నిష్ణాతులైన విద్యావేత్తలకు పంపి వారి అభిప్రాయాలకు అనుగుణంగా ఉత్తమమైన సమాధానాలను రాసిన వారికి ఈ కింది బహుమతులను ఇవ్వడం జరుగుతుంది

మొదటి బహుమతి రు. 750/-

రెండవ బహుమతి రు. 500/-

మూడవ బహుమతి రు. 300/-

రెండు నాలుగవబహుమతులు ఒక్కొక్కటి రు. 200/-

మూడు ఐదవబహుమతులు ఒక్కొక్కటి రు. 100/-

15 ప్రత్యేక బహుమతులు- పత్రిక ఇయర్‌బుక్‌లు 15

నిబంధనలు

ఈ క్విజ్‌లో పాలొ నే వారు ఈ కింది నిబందనలను విధిగా పాటించాలి :

- ★ క్విజ్‌లో పాల్గొనే వారి వయస్సు కచ్చితంగా 20సం లోపే ఉండాలి ఈ మేరకు ఒక ధ్రువ పత్రాన్ని విధిగా జతపరచాలి
- ★ క్విజ్‌లో గెలుపొందిన వారు ప్రచురణ నిమిత్తం తమ జీవిత విశేషాలను తెలుపుతూ తమ ఫొటోలను పంపడానికి సిద్ధపడి ఉండాలి
- ★ ప్రతి వారం ప్రచురించే 5 ప్రశ్నలకు సంబందించిన కూపన్ మరచిపోకుండా జత చేయాలి ఈ లెక్కన 5 వారాలకు 5 కూపన్‌లు ఉండాలి ఏ ఒక్క కూపన్ లేకపోయినా వారి సమాదానాలను పరిశీలించడం జరగదు అన్నీ కలిపి ఒకేసారి గడువు తేదీలోగా పంపాలి
- ★ క్విజ్‌కి సంబందించిన సమాధాన పత్రాలు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు కాబట్టి తగిన టపా ఉన్న తిరుగు కవర్లను జత చేయనక్కర లేదు
- ★ సమాధానాలు స్పష్టంగా పూర్తి తెలుగు లిపిలోనే ఉండాలి కాగితానికి ఒకే వైపున రాయాలి అర టావు సైజు కాగితాల మీద అయితే అనువుగా ఉంటుంది వ్రాత ప్రతిపై పూర్తి చిరునామా రాయాలి చిరునామా పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి
- ★ ఉత్తమ సమాధానాల ఎంపికలో బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది తీర్పు ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు
- ★ గడువు తేదీ దాటాక అందిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు
- ★ క్విజ్ ఫలితాలను గడువు తేదీ తర్వాత సాధ్యమైనంత త్వరగా వీలును బట్టి ప్రచురించడం జరుగుతుంది ఈ విషయంలో కూడా ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు

—సం

ఈ వారం ప్రశ్నలు

16 నీరు మంచు గడ్డగా మార్పు చెందునప్పుడు జరుగు రసాయన చర్యను పూర్తిగా వివరింపుము?

17 మనిషీ నీ మన పరిమాణమెంత? అంటే ఏం చేస్తావు?ఎలా లెక్క గడతావో వివరించు?

18 ఏరా అప్పుడే పడుకున్నావు వెదవా? కాదండి, నీరసంగా ఉందండి ఈ వయసుకు నీరసం? పడుకోండి. ఏమండీ, ఆ ఏమండీ ఆ పడుకో నాకూ నీరసంగా ఉంది. నీరసం అంటే ఏమిటి? దీన్ని ఎవరైనా ఎక్కడ అంచనా వేసారు? వివరాలు వ్రాయండి?

19 ఆవులు బర్రెలు మొదలైన జంతువుల శ్వాస, మూత్రం, మలం మానవుని ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని మన పూర్వులు నమ్మారు నేటి శాస్త్రజ్ఞులు ఋజువు చేసారు. ఎలా? వివరించండి?

20 సంతోషంలాగానే ఏడుపు గూడా ఏడ్వటానికి కారణాలున్నాయా? ఏ మనిషైనా మాగ్జిమమ్ ఎన్ని సి.సి.లు ఏడ్వగలడు ఒక్కసారికి?

కూపన్-4

ఆంధ్ర సచిత్ర వారపత్రిక - రవి కళాశాల

సరికొత్త సైన్స్ క్విజ్

పేరు...

వయస్సు...

చిరునామా...


....

....

సంతకం...

గడుసులోకం

—బాబు



ఎండలు

పాలడుగు వెంకటేశ్వరరావు

ఒరేయ్! వెంకటీ చమట్లు తుడుచుకుంటూ బిగ్గరగా గొంతెత్తి ఎలిచాడు సాంబయ్య

ఆ పిలుపులో అథార్టీ వుంది ఆయాసమూ వుంది

నిన్నేరా! వినపట్టంలేదా? ఎక్కడ వున్నావ్? వెంకటీ

మళ్ళీ ఎలిచాడు సాంబయ్య ఈసారి సాంబయ్య గొంతులో నీరసం వుంది

అర్రేయ్ ! అసహనంగా అరిచాడు సాంబయ్య ఇక తాళలేను అన్నట్లుగా

మూడోసారి ఎలుపు పూర్తయ్యేలోగానే పీచులాంటి వక పదేళ్ళ అకారం సాంబయ్య ఎదుటికి వచ్చి నిలబడింది మాసిన చొక్కా నిక్కరూ అమాయికమయిన చూపులూ

ఎక్కడ చచ్చావ్‌రా? గొంతెండిపోయేటట్లు ఇందాకట్నుంచి అరిచి గీ పెట్టున్నానా? నీకు లెక్కా పత్తరం వుందా? నిన్ను తొక్కినార లాగినా పాపం లేదురా తర్జనిని చూపుతు బెదిరించాడు సాంబయ్య ఆ కుర్రాడ్ని

సర్లె అదేమంటే నిలువుగుడ్లు వేసుకు దయ్యంలాగా చూస్తావ్! ఇట్టా తగలడు ఇదుగో ఈ పైసలు తీస్కెళ్ళి చుట్టలు పట్టుకురా ఇక్క డున్నట్లు వచ్చెయ్యాలి ఆఁ! ఈ సంగతి అమ్మగార్కి చెప్పేవో నీ వీపు [illegible] అని హెచ్చరించి [illegible] చేతులో పెట్టా[illegible] జుట్టు ఎగరేసుకుం[illegible] గ పరుగెత్తాడు వెంకటి

ఎండ మాడిపోతావుంది జ్యేష్ఠమాసపు సూర్యుడి ప్రతాపానికి కాగి వేగినదయిన భూమి పొయ్యిమీద పెనంలాగా పేల్చిపోతావుంది

సాంబయ్య తాగే లంక పొగాకు చుట్టలు వూరి చివర్న రోడ్డు దగ్గరున్న సుబ్రాయలు కొట్లోనే దొరుకుతాయి అక్కడికి పోయి రావలెనంటే రెండు మైళ్ళయినా వుంటుంది

ఎండని చీల్చుకుంటూ వేడిమిని అభిమన్యుడు లాగ ఎదుర్కొంటూ బాణంలాగా పరుగెత్తాడు వెంకటి వెంకటి అట్లా వెళ్ళాడో లేదో ఒరేయ్ అన్న గర్జన ఇంట్లోంచి వచ్చింది సాంబయ్య ఇరుకున పడ్డట్టు మొహం పెట్టాడు వెనక వరండాలో పట్టెమంచంమీద పవ్వళించిన పాంచాలమ్మ నిద్రా భంగమవగా చిరాకుగా ఒక అరుపు అరిచింది చమట్లూ అయాసం వగర్చున్నా

ఏడీ వెధవ!? ఎక్కడ చచ్చాడూ? అంటూ కోపంగా స్వగతాన్ని ప్రకాశమానం చేసింది పాంచాలమ్మ అమెకు వక గ్లాసు అయిస్‌వాటర్ కావాలి అర్జంటుగా

ఒరే వెంకటీ! వెంకటీ? అని గర్జనలు చేసింది చిడిముడిపాటు చిరాకుగా చిరాకు అసహ్యంగా అసహ్యం ప్రళయ ఝంఝామారుతంవంటి కోపంగా చరచరా రూపాంతరం చెందింది పాంచాలమ్మలో

ఆపసోపాలు పడ్తూ ఐరావతంలాంటి శరీరాన్ని లేవదీసి గున గున నడుచుకుంటూ ముందు వరండాలోకి వచ్చింది పాంచాలమ్మ రూక్షేక్షణ అయి

ఇందాకట్నుంచి అరిచి చచ్చేటట్లు కేకలు పెడ్తుంటే బెల్లం గొట్టిన రాయిలాగ మాట్లాడవేం? అని రొక్కించి సూటిగా ప్రశ్నించింది సాంబయ్యని

అయితే ఒరేయ్ వెధవా అంటూ ఇంతసేపూ నువ్వు ఎల్చింది నన్నేనా?! పాంచాలం! హిందూస్త్రీవయి పుట్టి ఇంత ఖరితెగించటం నీకు తగదు సుమా అన్నాడు సాంబయ్య ఒక హిందూ భర్తగా తన హక్కుల్ని ఆమెకు జ్ఞాపకం చేస్తూ

చతుర్లు చాలు గాని నోర్మూయ్యండి ఇంతకీ ఏడీ ఈ వెధవ వాడ్ని ఎక్కడికి పంఎంచావ్ నువ్వు? అని అడిగింది పాంచాలమ్మ నిర్మోహమాటంగా

నాకేం తెల్సు? పైగా ఇదో హటా? వురుము వురిమి ముంగలంమీద పడినట్టూ? అని గొణిగాడు సాంబయ్య నిర్లజ్జగా

అయితే ఆటలకి చచ్చాడన్నమాట రానీ వెధవని చెప్తాను అంటూ రొప్పుతూ ఐస్‌వాటర్ తాగటానికి ఫ్రిజ్ దగ్గరికి నడిచింది పాంచాలమ్మ

ఉక్కకి శరీరం తడిసి ముద్దగాఅవ్వగా చొక్కా తీసి అవతలకి విసిరేసి టాప్‌లెస్ స్టేజిలో కూర్చునివున్న సుబ్రాయలు వెంకటి అందించిన డబ్బులు తీసుకుని చుట్టలు ఇవ్వగా వాటి లాగూ జేబులో పెట్టుకుని వెనక్కి తిరిగి ఇంటివయిపు పరుగు తీయబోయేడు వెంకటి

ఒరేయ్! వెంకటీ

వెంకటి టక్కున ఆగిపోయాడు

నీకు బెల్లం ముక్కపెడతాను ఈ పొట్లం తీసకెళ్ళి మమ్మాయాళ్ళ ఇంటిలో ఇచ్చిపో జాగర్త మా ఇంటిది చూడకుండా పోవాలి చూసిందంటే అది కళ్ళల్లో నిప్పులు పోసుకుని గొడవ పెట్టుద్ది బాబ్బాబు అని బ్రతిమిలాడి బెల్లం ముక్క చేతులో పెట్టి పొట్లం అందించాడు సుబ్రాయలు సుబ్రాయలు మొదటి భార్య కూతురు వూరికి ఆ చివర వుంటుంది సుబ్రాయలు అందించిన పొట్లాన్ని చంకలో పెట్టుకుని బెల్లం ముక్కని బుగ్గన బెట్టుకుని పరుగు లంకించుకున్నాడు వెంకటి

ఎండ దంచేస్తూవుంది అయినా లెక్కలేదు కుర్రతనానికి పరుగే పరుగు పరుగుమీద వెంకటి కల్లు పాక దగ్గర మలుపు దిరిగి తూరుపు దిక్కుగా దిరిగేడుగదా

ఎదురుగా మిడిగుడ్లతో రేగిన జుట్టుతో తప్ప త్రాగి బయంకరంగా చూస్తూ ఎదురయిన ఏకాంబరం వెంకటిని గుర్తుపట్టి అతని చేతిలో వున్న పొట్లాన్ని గమనించినవాడై అరేయ్! ఆగరా అని గర్జించాడు ఏకాంబరాన్ని తప్పించుకొనటానికి బాణంలాగా వెనక్కిదిరిగి పరుగందుకున్నాడు వెంకటి

నీకు బయ్యం బక్తి లేకుండా పోయిందిరా దొంగనాయాలా అని తిట్టుకుంటూ వెనక పడ్డాడు ఏకాంబరం వెంకటిని పట్టుకొనాలని పట్టుదల కొంగలాగ దూకాడు వెంకటికి అలుపు వచ్చింది గొంతు ఎండినట్టయింది కాళ్ళు పీకుతున్నయ్ అట్లనే పరుగెత్తాడు వెంకటి వెనక దయ్యంలాగ ఏకాంబరం తరుముతూనే వున్నాడు

అరేయ్! ఆగరా చంపుతానురోయ్ నా మాట వినకుండా ఎంతదూరం బోతావో చూస్తానుగా అని బెదిరిస్తూనే వున్నాడు ఏకాంబరం పరుగు పరుగు వెనకాల పరుగు ఎకాంబరం కాళ్ళు కొంగకాళ్ళు ఆపైన తాగిన వుషారుమీదున్నాడు అటు జేసి ఇటుజేసి చివరికి రావిచెట్టు దగ్గర వెంకటిని జుట్టు అందిపుచ్చుకుని పట్టుకున్నాడు వెంకటి చంకలోంచి సుబ్రాయలు కూతురికిమ్మనిచ్చిన పొట్లాన్ని లాగేసుకున్నాడు లాగూ జేబులోదికి సాంబయ్యకని కొన్న చుట్టల్ని తీసుకున్నాడు వెంకటిని జుట్టు పట్టుకుని వంగదీసి వీపుమీద ఫెడీ ఫెడీ గుద్దాడు బుగ్గలు సాగదీసి చంపలమీద ఛళ్‌ఛళ్‌మని వాయించాడు వెంకటిని కసిగా శిక్షించి తన అథార్టీని ఋజువు చేసుకున్నాడు ఏకాంబరం

గాడ్దె కొడుకా! కన్న తండ్రినే ఎదిరిస్తావట్రా?! ఇంటికిరారా నీ పని చెపుతాను అని హెచ్చరించి వదిలేసాడు అప్పటికి

పీకేసిన తోటకూర కాడలాగా మొహం వ్రేలాడేసుకుని తిరిగి వచ్చిన వెంకటిని చూసి సాంబయ్య మొహం వెలిగి పోయింది త్వరగా దగ్గరికి రమ్మని చేత్తోనే సైగ చేసాడు చుట్టలకోసం సాంబయ్య నాలుక పీకుతూ వుంది మరి

ఏవిరా? ఇట్లా ఇవ్వు నాలుక పీకి చస్తా వుంది గుసగుసగా అన్నాడు సాంబయ్య

అంతలోనే పాంచాలమ్మ పసిగట్టింది వెంకటి రాకని ఇంట్లోనుంచే

ఒరే వెధవా ఇలా రా అంటూ గర్జించింది అది సుగ్రీవాజ్ఞ!

గజగజలాడ్తూ దరి చేరాడు వెంకటి ఒక అరగంటపాటు పైశాచికత్వపు పరిష్వంగంలో అమాయకత్వం వుక్కిరి బిక్కిరి అయ్యింది అకారణంగానే దొడ్లో ప్రహరీగోడ మూలనున్నటిరి వెక్కి వెక్కి ఏడుస్తున్న వెంకటి దగ్గరికి చేరాడు సాంబయ్య దొంగలాగా

ఏరా ఏవీ? చుట్టలు ఇలాతే వెదవని వెధవ! అసహనంగా అడిగాడు

లేవన్నట్టు చేతులు తిప్పాడు వెంకటి

'లేవూ?' ఏం చేసావురా? చుట్టలు కొని కాల్చి వచ్చావా దర్శాగా? రాస్కెల్

వెంకటి తల అడ్డంగా వూపాడు అయితే ఏవిరా? చుట్టలు ఏవి?

కోపోద్రిక్తుడై జుట్టు పట్టుకుని దౌర్జన్యానికి వుపక్రమించాడు సాంబయ్య

ఒక్క వూపులో సాంబయ్య పట్టు వదిలించుకుని పరుగు దీసాడు వెంకటి

వెనకాల సాంబయ్య కేకలు పెట్టూనే వున్నాడు వెంకటి విన్పించుకోకుండానే పరుగు 'దీశాడు చెరువుగట్టు దగ్గర నిశ్శబ్దంగా వుంది ఇంట్లో ఎవరూ వున్నట్టు లేరు వేపచెట్టుక్రింద నులక మంచం వాల్చి వుంది దానిమీద - సుబ్రాయలు కూతురు కిమ్మనిచ్చిన పొట్లం దాని ప్రక్కనే చుట్టలూ పొందిగ్గా పెట్టివున్నయి వాట్ని అందుకుని వెనక్కి తిరిగాడు వెంకటి వాట్ని వాటి స్వంతదారులకి అప్పజెపుదామని

కాని ఎదురుగా - బయంకరంగా చూస్తూ దొడ్లో నుండి వస్తూ ఏకాంబరం కనిపించాడు 'ఒరేయ్' అగరా అవి అక్కడ పెట్టు లేకపోతే నువ్వు ఇవాళ నా చేతుల్లో చస్తావు అని గర్జించాడు ఏకాంబరం కోపంగా

ఆగుతాగాని ఈ చుట్టలు మా యజమాని సాంబయ్యగారివి ఈ పొట్లం సుబ్రాయలు కూతురిది అన్నాడు వెంకటి నిశ్చితమైన స్వరంతో

అయితే ఏంటంటావ్?' డొక్క చించి డోలు కడతాను పిచ్చి పిచ్చిగా వాగేవంటే' మర్యాదగా వాటిని అక్కడ పెట్టు గర్జించాడు ఏకాంబరం

నాన్నా' మనిషి అన్నాక నీతీ నిజాయితీ వుండాలి డబ్బు కోసమని చదువుకొనవలసిన వయస్సులో నన్ను పనికి పెట్టావు మా అమ్మే వుంటే ఇలా జరగదు నీకు నీ తాగుడూ జూదమూ తప్ప మరేం అక్కర్లేదు అధ్ది నీ ఖర్మ కాని నాన్నా ఇట్లా నువ్వు దొంగగా మారటం నేను సహించలేకుండా వున్నాను' అన్నాడు వెంకటి

ఏకాంబరం మొహం కందగడ్డలాగా అయింది ఎర్రగా అగ్ని గోళాల్లాగ అయ్యాయి కన్నులు కోపంతో శరీరం వూగిపోతూ వుండగా - ఏంట్రా కూస్తున్నావ్? కుర్రకుంకా అంటూ చంపి పారేద్దామన్నంత కసితో వెంకటి వయిపు భీకరంగా చూస్తూ దగ్గరకి రాసాగాడు ఏకాంబరం


ఆగునాన్నా హెచ్చరించాడు వెంకటి తండ్రిని మొదటిసారిగా

ఏంట్రా ఆగేది? ఏకాంబరం ఆగలేదు లెక్కా చెయ్యలేదు

వక నిర్ణయానికి వచ్చి చటుక్కున క్రిందికి వంగి ఏవో అందుకుని వింటిని వదిలిన దనుస్సులా నిలబడ్డాడు వెంకటి నిటారుగా

ఏకాంబరం మీది మీదికి వచ్చేస్తున్నాడు దయ్యంలాగ

ఫట్ పట్ గురి చూసి సూటిగా విసిరిన గులక రాళ్ళు ఏకాంబరం కళ్ళకి తగిలి అమ్మో అంటూ కూలబడ్డాడు నేలమీద బాధగా




అదేమీ పట్టనట్టు - తన దార్ని తను సాగిపోయాడు వెంకటి ఎర్రగా ఎండలు ఇంకా ప్రపంచాన్ని పేల్చి వేస్తూనే వున్నాయి, కండెల్ని కాలుస్తూ వున్న నిప్పుల్లాగా □

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

"చక్కగా చిన్నారిని కూడా స్కూలులో చేర్పించేశారట కదా! ఎంత చెప్పినా మీ అన్నయ్య మా వాడ్ని చేర్పిస్తానంటే ససేమిరా అన్నారు. అందరూ చక్కగా వెడుతున్నారండీ, వీడ్ని కూడా పంపిద్దామంటే ఒప్పుకుంటేనా! మళ్ళీ సంవత్సరం వేద్దాములే అంటారు అప్పటికి మొండికేసి స్కూలుకి వెడతాడో వెళ్ళడో అని బయపడినా ఏం చెయ్యను? మీ అన్నయ్య సంగతి తెలుసుగా! అందుకని నోరు మూసుకొని ఊరుకున్నాను" అంటూ ప్రవేశించిన సుశీలను నీరసంగా లోపలికి ఆహ్వానించింది మాధవి. మాదవి కంఠంలోని నీరసాన్ని గుర్తించిన సుశీల "ఏమయిందే, అలా ఉన్నావేమిటి? అంటూ ప్రశ్నించింది.

తల్లిదండ్రులు ఆలోచించాలి



మాధవి. "మా చిన్నికి వారం రోజుల నుంచి ఒకటే జ్వరం పెద్ద పాప వెడుతున్న స్కూల్లోనే చేర్పిస్తే ఇద్దరూ కలిసి రావడానికి వీలుంటుంది కదా అని దూరమయినా డొనేషన్ కూడా యిచ్చి అక్కడ చేర్పించానా దీనికేమో తొందరగానే అయిపోతుందనుకో, కాని అక్కతో కలిసి రావాలంటే ఇంకా 2 గంటలు ఎక్కువ కూర్చోవడం అవుతుంది నేను మొదట్లో వెళ్ళి తీసుకు వచ్చేదాన్ని రోజూ వెళ్ళడం కష్టం కదా అని ఒక రిక్షాని మాట్లాడేను వాడు ఒక రోజు తొందరగా వస్తాడు ఇంకొక రోజు ఆలస్యంగా వస్తాడు పట్టుమని నాలుగు రోజులు వరుసగా స్కూలుకి వెళ్ళలేదనుకో స్కూలులో చేర్పించిన రెండు నెలల్లోను జ్వరం రావడం ఇది నాలుగోసారి. ఈసారి పిల్ల చాలా నీరసపడి పోయింది. 'పిల్లని స్కూలుకి పంపిస్తున్నట్టు చెప్పలేదేమండి ఇంత చిన్న పిల్లని అంత దూరము స్కూలుకి పంపిస్తున్నారా? పిల్ల ఎలా నీరసించి పోయిందో చూడండి నిన్న డాక్టరు గారు బాగా చివాట్లు వేశారు ఏమి చెయ్యాలో తోచడంలేదని విషయాన్ని వివరంగా చెప్పింది మాధవి దిగులుగా

తగ్గిపోతుందిలే బయపడకు ఈ ఏడాదికి ఇంక స్కూలుకి పంపకు మళ్ళీ ఏడాదికి స్కూలుకు పంపిద్దువు గానిలే అంటూ ధైర్యం చెప్పింది సుశీల


ఒక చిన్ని తల్లిదండ్రులే కాదు చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను రెండున్నర సం లు 3 సం ల వయస్సులో నే స్కూళ్ళలో చేర్పించేస్తున్నారు అవయినా దగ్గరగా ఉన్న స్కూళ్లా అంటే అదీ కాదు ఏదో పెద్ద పేరున్న స్కూలనో ఎక్కువ డొనేషన్ ఇచ్చి చేర్పించామంటే గొప్పనో బావించి ఎంతో దూరంగా ఉన్న స్కూలులో చేర్పించి బస్సులలోనో రిక్షాలలోనో పంపుతున్నారు అది పిల్లలకు ఎంత అలసటని ఆందోళనని కలిగిస్తుందో అర్ధం చేసుకోవడం లేదు హాయిగా ఇంటిలో కావలసిన టైములో నిద్రపోతూ అల్లరి చేస్తూ ఆడుకోవలసిన వయస్సులో హడావిడిగా తయారయ్యి స్కూలుకు వెళ్ళడమంటే వారికి ఎంత బాదాకరమయిన విషయమో ఎంతమంది గ్రహించ గలుగుతున్నారు ఇంక స్కూలు ఒకటి చాలదన్నట్టు కొంతమంది ట్యూషనుకి కూడా పంపిస్తూ ఉంటారు అది మరీ ఘోరమైన విషయం ఎంత చిన్నతనంలో స్కూలుకి పంపితే పిల్లల పట్ల తాము అంత బాధ్యతను నిర్వహిస్తున్నామని అనుకొంటున్నారు కాని పసిపిల్లలను శిక్షణ రూపములో శిక్షిస్తున్నామని గుర్తించడం లేదు ఈ నిజాన్ని ఎప్పుడైతే తల్లిదండ్రులు గుర్తించి అవలంబిస్తారో అప్పుడే పిల్లలు ఆనందంగాను ఆరోగ్యంగాను పెరుగుతారనడంలో సందేహంలేదు

-శ్రీమతి ఏ వి సరోజినీదేవి,
సికిందరాబాదు

* * *

అందరమూ కలసి సంస్కరిద్దాం

డప్పుల మోత విని నేను కూడా అటు నడిచాను అక్కడొక పెద్ద గుంపు.... మధ్యలో అతడు... అతడి



నోటి నుంచి నిలువుగా బాలెన్స్ చేస్తూ పొడవాటి కర్ర కర్రకి ఆ చివర్న ఏడాది పసికందు అతడు కర్రని తల మీదకి తర్వాత భుజాల మీదికి చేతుల మీదకి మార్చి ఒక్క సారి వదిలేసాడు ఆ పసికందు వచ్చి అతడి రెండు చేతులలో పడింది ఒక వేళకిందపడితే ఆ ఆలోచనకి గుండె జల్లుమంది

తర్వాత ఓ నాలుగేళ్ళ బాలుడు విల్లులా వెల్లకిలా వంగి నోటితో నేలమీద ఉన్న పది పైసల నాణెం తీసాడు తర్వాత ఓ పదేళ్ళ బాలిక నిలువుగా పాతిన కర్ర మీదకెక్కి

---- కూపన్ ----

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా :

పిన్ కోడ్

దానిమీద రకరకాల ఫీట్లు చేసింది అన్నీ కీళ్ళని విరిచేసే ఫీట్లు అది మనిషి శరీరం కాక, ఎటువంచితే అటు ఎలాపడితే అలా చెయ్యడానికి పనికొచ్చే ఆకారం అని భ్రమింప జేసే ఫీట్లు


భగవాన్ ఏమిటిది ముక్కు పచ్చులారని ఈ వయసులో కీళ్ళు విరిగిపోయేలా ఎముకలు నజ్జు అయ్యేలా గారడీ చెయ్యవలసిన అవసరమే మొచ్చింది వాళ్ళకి చిన్న తనంలోనే కీళ్ళు విరిచేస్తారని ఎముకలు గట్టిపడనివ్వరని వాస్తవాన్ని గుర్తొచ్చి వొళ్ళు మండి పోయింది

వాళ్ళ దేహాలని పణంగా పెట్టి సంపాదిస్తున్న ఆ తల్లితండ్రుల మీద అసహ్యం వేసింది

ఇక్కడే కాదు ఎక్కడ చూసినా ఈ దేశంలో ఈ ప్రపంచంలో కళ్ళ నిండా దైన్యంతో వదనాలనిండా విషాదంతో ఆకలితోనే కడుపునింపు కుంటూ మమతకు, ఆదరణకు దూరంగా పెరుగుతున్న కొద్దీ వ్యవస్థ మీద కసి పెంచుకుంటూ వేలాది లక్షలాది అనాదలు దీనులు చిన్నారి బాలలు వీళ్ళనిలా వదిలేస్తే రేపటితరం ఏమవుతుంది ఎటుపోతుంది? వీరి శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, అవి అవినీతిపరుల చేతుల్లో పడి విఫలమవుతున్నాయి ఎంతమంది సంఘ సంస్కర్తలు వీరి క్షేమం ఆశించి ఉద్యమాలు రేపినా, అవి వారితో పాటే కాలంలో కలసి పోతున్నాయి

వీరికి జరుగుతున్న అన్యాయాల్ని నివారించాలంటే ఏం చేయాలి? ఆలోచిస్తే పరిష్కారం లేకపోలేదు

తల్లితండ్రులు ఆర్థిక స్తోమతను అంచనా వేసుకుని సంతానాన్ని పరిమితం చేసుకోవాలి ఎందుకంటే ఆర్థిక సమస్యలే మనిషిని వక్రమార్గాన నడిపిస్తాయి ఏదో ప్రతిఫలాన్ని ఆశించి వారిని పెంచుతున్నారన్న భావం ఆ పసి మనసులలో రానీయ వద్దు వీలయినంత వరకూ వారికి ప్రేమాభిమానాలు అందజెయ్యాలే తప్ప నిర్లక్ష్య వైఖరి ఉండకూడదు ఇంటా బయట కూడా వారిని చెడు మార్గాన నడిపే పరిస్థితులుంటే చక్కదిద్దాలి అనాథలు కూడా



మనుషులేనని ఎవరో ఆవేశంలో చేసిన తప్పుకి ఫలితమే వారి పుట్టుక అనీ గ్రహించండి కొందరి దృష్టిలో వీరు అభివృద్ధి చెందుతున్న సమాజం మాపు మీద అసహ్యకరమైన మరకలు కాని సంస్కరించగలిగితే వీరి నుంచే ఓ గాంధీ ఓ నెహ్రూ ఓ సుభాస్ ఉదయించి, యావత్ప్రపంచాన్ని జాగృత పరుస్తారు.

ఏ తారతమ్యాలూ లేని, ఓ నవశకానికి పూలబాటలు వేస్తారు కాదంటారా?

—ఎస్ సాయిప్రసాద్
విజయనగరం □

వారఫలం

9-10-1987 శుక్రవారం నుండి 15-10-1987 గురువారం వరకు

★ **మేషం** మీరు వ్యాపారస్తులా? అనుకూల సమయం పత్రికారంగాన ప్రతిభ రాణిస్తుంది గౌరవం లభ్యమవుతుంది ఇక వ్యాపారమా, సర్వానుకూలం కానున్నది వృత్తియందు చెప్పదగిన వికాసమున్నది స్త్రీలకు రచనావిధానంగా ఉద్యోగరీత్యా మేలు

★ **వృషభం** మేలు జరుగనున్నది అనుకొన్న వ్యవహారాలు, ఆనందదాయకంగా సానుకూలం కాగలవు ఏనాడో రావలసిన సైకం, శ్రమిస్తే ఈ వారం లభ్యం కాగలదు రాజకీయంగా అనుకూలం యత్నిస్తారుగా! స్త్రీలకు సుఖానందం సంతానానికి చేసిన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి

★ **మిథునం** రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది రాదు యత్నకార్యమందు విజయమున్నది నూతన విద్యాన నిమిత్తం చేసే యత్నాలు సానుకూలం వ్యాపారం చేపట్టాలని ఉబలాటపడే వారికి సర్వానుకూలం జాయింటు వ్యాపారమయినా మేలే స్త్రీలకు నగలు కొనుగోలు చేయుటకు గాని, దూర ప్రయాణాలకు గాని సదవకాశాలుంటాయి.

★ **కర్కాటకం** వృత్తియందు అనుకూలముంటుంది క్రొత్తగా ఎక్కడైనా ఉద్యోగించాలని యత్నిస్తే మేలే శ్రమకు తగిన ఫలితం లభ్యమవుతుంది రాజకీయ కల్లోలాలలో జోక్యం పుచ్చుకోకండి ఏమంత మేలైన సమయంగాదు కార్యానుకూల వారం స్త్రీలకు ,: ఆదాయం, ఉద్యోగస్థుల సహకారం చేకూరుటయందు ఆక్షేపణలేదు

★ **సింహం** -విశేష విద్యా పాటవం గలవారి సహాయం లభిస్తుంది సుఖ శాంతులకు ఆస్కారం రాజకీయంగా మేలు చేకూరుతుంది వ్యవసాయ రంగాన వృద్ధిగలవారం ధనాదాయమున్నది గ్రహించండి స్త్రీలకు వృత్తిరీత్యా అనుకూలం గౌరవాధిక్యత

★ **కన్య** వారమంతా హాయిగా ఆనందంగా జరుగనున్నది ధనవిషయంగా ఎలాంటి ఇబ్బంది రాదు ఒకవేళ, అప్రయత్న ధనాదాయానికి ఆస్కారం లేకపోలేదు కొందరకు స్పెక్యులేషన్ ఫలదాయక మవుతుంది స్త్రీలకు ధన కనక వస్తువాహన అనుకూల సమయంగా గుర్తించ కోండి శ్రమించండి మేలు పొందండి

★ **తుల** . మీది రాజకీయరంగమా! శ్రమించి అభివృద్ధి సాధించండి వ్యవసాయ రంగమా! అభివృద్ధి గలదు గనులందు కార్ఖానాలందు పని చేస్తారా సర్వానుకూలం స్థితియందు వికాసమున్నది స్త్రీలకు బంధువులతో పరిచితులతో గొడవలు రాకుండా చూసుకోండి

★ **వృశ్చికం** వృత్తి ఉద్యోగాలందు గాని మీ రచనా వ్యాసంగమందు గాని ఎంత జాగ్రత్త వహిస్తే అంతమేలు ఒకవేళ మీరు కళారంగానికి సంబంధించిన వారయితే అనుకూలమే నిర్మాణ కార్యక్రమంలో జోక్యం పుచ్చుకోవాలనుకుంటే కొంచం ఆగండి స్త్రీలకు సుఖానందం ఆదాయం ఉద్యోగరీత్యా అభివృద్ధి

★ **ధనుస్సు** రాజకీయంగా అనుకూల సమయం మీమాటకు అనుకూలత యున్నది వారమంతా తగాదా తంటాలు రాకుండా చూచుకోండి విలాస వస్తుసేకరణకు ఆస్కారమున్నది మహనీయులనో సత్పురుషులనో కలసికొనుటకు ఆస్కారం గలవారం స్త్రీలకు అభిమానుల ఆదరణ కార్యరంగాన ప్రసిద్ధి కళారంగాన వృద్ధి చేకూరుతుంది

★ **మకరం** విదేశయానానికి యత్నిస్తున్నారా? మేలే సంతానం పెంపుకై ఉద్యోగసేకరణకై ప్రయత్నిస్తారా? అనుకూలమే వ్యాపార వ్యవసాయాలు మీకు అనుగుణంగా సాగుతాయి రాజకీయాలు అనుకూలంగా సాగిపోతాయి యత్నలోపం చేయకండి స్త్రీలకు స్థితిగతులందు వృద్ధి కొందరకు ఆరోగ్యరీత్యా అభివృద్ధి

★ **కుంభం** దూరభారాలకు వెళ్ళుతారా? అనుకూల కాలం రచన విధానాన తలదూర్చుతారా? అనుకూలమే చిత్ర నిర్మాణ కార్యక్రమంలో జోక్యం పుచ్చుకోదలచినారా శుక్ర, గురు' గ్రహాల అనుకూలత చేకూరుతుంది అనుకూల వార్తా శ్రవణం స్త్రీలకు ఉద్యోగం చేయాలని చేసిన యత్నాలు ఫలవంతం అవుతాయి, యత్నించండి

★ **మీనం** . సర్వరంగాలలో అనుకూలం ముఖ్యంగా కళారంగానుకూలత లభిస్తుందని చెప్పనవసరం లేదు దూరదేశాలకు పోవాలని యత్నించే వారికి అనుకూల సమయం విద్యా వ్యాసంగంలోని వారికి అనుకూలం విశ్వాసముంచి, 'రాశిఫలం' చదువుకుంటే, అలా అనుసరిస్తే మేలే చేకూరుతుంది స్త్రీలకు రాజకీయ వాదులకు అనుకూలం విశిష్ట వ్యక్తుల సహకారం లభిస్తుంది గ్రహించండి

-విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి



దూరదర్శనం

లత

అమృత

దినకర్ – శ్రీరామధారీసింగ్ దినకర్ – అనేపేరుతో హిందీలో చాలా సాహిత్యం వచ్చింది – భక్తి అయన ప్రత్యేకత అంటారు బుద్ధుడిని గురించీ క్రిష్ణుడిని గురించీ అయన కవితలు వ్రాశారుట అలాగే అనేక పల్లె పదాలు సేకరించారు అన్ని పాటలూ బాగున్నాయి కవిత – అమృత ఇది అఖరి ప్రోగ్రాం

దేశంలో ఈ రోజు

మాటలు యర్రంశెట్టి శాయి – వెన్నెల వేట అయిపోయిన వెంటనే మళ్లీ ఇదొకటి శాయి తప్ప టి వి కి మరెవరూ లేరులాగుంది

స్టోరీ డైరెక్షన్ కరుణ ఈ నాటకంలో చిత్రం ఏమిటంటే పిల్లలకి మొగ గొంతుకలు నిరుద్యోగుల్లో ఒకడికి రాజబాబు గొంతుక ఇద్దరు నిరుద్యోగులు – ఎక్సైజు శాఖ వాళ్ళమని ఆ ఆఫీసరు ఇంటికి వెడతారు అయన కాళ్ళ మీద పడి త్రోసి పోలీసులు రాక మునుపే పారిపోతారు తరువాత ఇద్దరు పిల్లల్ని కిడ్‌నాప్ చేస్తారు కాని వాళ్ళ తండ్రి ఆ పిల్లలు తనకు వద్దనేస్తాడు – ఇదీ కథ శాయికి టి వి నాటికని అపభ్రంశంగా వ్రాయటం వచ్చును ముందు మాట్లాడి నావిధ ఇది నిరుద్యోగుల గురించి అన్నది నిరుద్యోగులు కిడ్‌నాపర్సా?

నికోలస్ నికోల్‌బీ

కిందటి సంవత్సరం ప్రసారం చేశారు ఛార్లెస్ డికెన్సు నవల అధారంగా నిర్మింపబడిన నాటకం – కిందటి శతాబ్దంలో ఇంగ్లండులో పిల్లల్ని ఎంత శ్రద్ధగా యోగ్యంగా చూశారో? పిల్లల పేరిట ఎన్ని దొంగ విద్యాలయాలు డబ్బు కోసం స్థాపించారో ఈ నికోలస్ నికోల్‌బీ ద్వారా ఛార్లెసు డికెన్సు మనకి తెలియపర్చారు పిల్లల్ని హాస్టళ్ళల్లో పారేసి డబ్బు కట్టి గొప్ప ఫీలయ్యే నేటి తల్లితండ్రులు కూడా దీన్ని చూసి ఆలోచిస్తారని ఆశిస్తాను గంధకం నీళ్ళు చల్లిన ఆహారం పెడితే పిల్లలు ఎక్కువ తినలేరనీ ఖర్చు కాదనీ ఆ నాటి హాస్టలు వాళ్ళు అలా చేసేవారు దుర్మార్గులు ఇప్పుడూ సున్నపు నీళ్ళు అన్నం మీద చల్లుతారు పేదపిల్లల హాస్టల్లో – ఇండియాలోనే

రామాయణ్

అగస్త్యాశ్రమంలో అగస్త్యుని వలన కొన్ని దివ్యాస్త్రాల్ని పొంది – పంచవటి కొచ్చే దారిలో జటాయువు పరిచయం పొంది పంచవటిలో కుటీరం నిర్మించుకుంటారు లక్ష్మణుడి కార్య కౌశలాన్ని మెచ్చుకుంటాడు రాముడు నేను వస్తున్నానమ్మా అని అంటాడు తల్లిని తల్చుకుని

అక్కడ కౌసల్య రాముడి ఊహ హృదయానికి తాకి రాముడొస్తున్నాడు అని వెళ్ళబోతుంటే సుమిత్ర అపి రాముడు రావటానికి ఇంకా ఏడాది కాలం ఉంది అని ఓదారుస్తుంది

ఇక్కడ శూర్పణఖ రామలక్ష్మణు లిద్దర్నీ కామించినందువల్ల లక్ష్మణుడు ముక్కు కోస్తాడు శాంతుడైన రాముడు – స్త్రీ గదా జాలి చూపవలసింది అంటే దుష్ట స్త్రీని ఏం చెయ్యాలి? అంటాడు లక్ష్మణుడు – సంబాషణలు చాలా బాగున్నాయి

ప్రథమ ప్రతిశృతి

అశాపూర్ణాదేవి బెంగాలీ నవల ఆధారంగా నాటిక – సత్యవతి పెద్దదయి ఇద్దరు పిల్లల తల్లి అవుతుంది అమె తల్లి చనిపోతుంది దినం అయి తిరిగి వచ్చేసరికి భర్తకి జబ్బుగా ఉంటుంది అత్త ఆ మంచం దగ్గరికి రానివ్వదు అంత మటుకు అయిందీ కథ

సింహాసన బత్తీసె

సింహాసన సాలభంజిక ఒక తల్లి తన కొడుకు మీద హత్యా నేరం ఒచ్చిందని విక్రమాదిత్యుడితో చెప్పుకుంటుంది విచారణలో ఆ యువకులిద్దరూ పిచ్చుకల భాష స్టడీ చేయటానికి అడివికి వెళ్ళారు ఇక్కడొక శవం ఉందని పిచ్చుకలు చెపుతాయి శవాల్ని చూడటానికి వెళ్ళి అసలు హంతకుడి చేత హంతకులనిపించుకుంటారు ఆ పిచ్చుకల భాష పరీక్షించి వారిని నిర్దోషులంటాడు విక్రమాదిత్యుడు ఇందులో అంతర్గతంగా ప్రకృతి కూడా నేరాల్ని సహించదనే సందేశం ఉంది

"దమాల్"లో ఒక దృశ్యం



బాడీ లైన్ –

అంగ్ల నాటిక కిందటి వారం కరెంటు పోవటం వలన చూడలేదు ఈ నాటిక – డగ్లస్ అనే క్రికెట్ అతని జీవితం – చిన్నప్పటి నుంచీ అతను క్రికెట్ అంటే ఇష్టంతో క్రికెట్‌లో గొప్పవాడైనాడు

రాగతరంగిణి

బాల మురళీ గారి సంగీతం అప్పుడప్పుడు టి. వి నుంచి జిహ్వ తుప్పుడుల్ల అమెతలు వస్తుంటయి ఈ రోజు అదృష్టం అలాటిది మృదంగం ఎల్లా వెంకటేశ్వరరావు కాని అతని మృదంగానికి అవకాశంలేదు ఎందుకనో మరి?

తెనాలి రామకృష్ణ

విజయనగరంలో చుక్కనీళ్ళు లేవు బావి తవ్వించాలంటే శివయ్య ఏభయికాసులు తీసుకుంటాడు అయినా రామకృష్ణుడు ఒప్పుకుని బావి తవ్విన తరువాత డబ్బు లేదంటాడు పొలం అమ్మినా బాకీ కట్టమంటాడు కొబ్బరికాయను వెయ్యి బంగారు నాణాలకీ పొలం రెండు దమ్మిడీలకీ బేరం పెట్టి పొలం అమ్మగా వచ్చిన రెండు దమ్మిడీలూ ఇస్తాడు కేసు రాయలవారి దగ్గరికి వెడుతుంది శివయ్యని కోప్పడిపంపి రామకృష్ణుడు చేసిన పనికి నవ్వి వెయ్యి బంగారు నాణాలు ఇస్తాడు రాయలు

జాబులు జవాబులు

మీతో కలిసి ఉండ్రాళ్ళు తినలేనందుకు చింతిస్తున్నాం అని రాధ చిట్టిలాటి వాళ్ళు ఉత్తరం వ్రాస్తే తప్పకుండా తింటామండీ అని సమాధానం–

శోధ్

సత్యజిత్ రాయ్ సమర్పణ రచన ఓం పురిమీద అనుపమ ఖేర్‌కి అనుమానం కలుగుతుంది ఆ గలాటాలో టార్చిలైట్ పెట్టి కొడతాడు– అది కణతమీద తగిలి అనుపమఖేర్ చనిపోతాడు అతని శవాన్ని అతని కార్లో పడేయాలని లాక్కొడతాడు కరెంటు పోయింది వానకురుస్తోంది కాని కారుతాళం చెవిలోపలఉంది అది వెదుకుతుండగా ప్రమోద్ గుప్తా అత్మవచ్చి ఇతను వ్రాసుకొన్న నోట్‌బుక్ తీసుకు పోతుంది ఓంపురి కిందపడి ప్రాణం వదలి నట్టున్నాడు ఈ కథ సైన్సు ఫిక్షన్ కన్నా బాగుంది నేను సైన్సునీ దెయ్యాల్నీ నమ్ముతాను నాది ఓపెన్ మైండ్ అని సత్యజిత్ రాయ్ చెప్పాలనుకున్నాడు బాగుంది కాని సైన్సు కథా– ఈ కథా కూడా అద్భుతంగా ఏంలేదు నటులు ఆ మాత్రం ప్రాణం పోయక పోతే ఇవి ఫెయిల్యూర్ అలాకాకుండా అయుర్దాయాన్ని పొడిగించే మందు వలన ఏమవుతుంది? సమాజంలో పుట్టుకలే గాని చావు లేనప్పుడు సమాజంలో మనిషిని డెబ్బయి ఏళ్ళురాగానే గాని కుటుంబంలో ఒక బిడ్డపుడితే గాని చంపక తప్పదు అలా చూపిస్తే కొంత బాగుండేది మరణం మనిషికి మిత్రుడని ఋజావు చేసి ఉంటే? సత్యజిత్ రాయ్ కాలం అయిపోయింది వృద్ధుడు □

ప్రాకృత – తెలుగు నిఘంటువుకు నాంది

ప్రాకృత బాషకు, తెలుగుకు దాదాపు మూడు వేల యేండ్ల నుంచి సంబంధం వుంది ఈ సంబంధం జైన బౌద్ధమత వ్యాప్తితో ఘనిష్టమయింది ఉబయ బాషలూ ఆదాన ప్రదానాలు జరుపుకున్నాయి కనుకనే ప్రాకృతంలో తెలుగు మొదలైన బాషల పదాలు చేరాయి అట్లాగే తెలుగు మున్నగు భాషలలోకి ప్రాకృత పదాలు చేరి ఆయా బాషల పదాలలాగే వ్యవహృతమయాయి రాజకీయంగాను సాంఘికంగాను కూడ తెలుగుదేశంపై ప్రాకృత బాషల ప్రబావం పడింది ఈ దృష్టితో ప్రాకృత అకాడెమీ జరుపుతున్న పరిశోధనకు దోహదంగా వివిధ ప్రణాళికల్ను సెప్టెంబర్ 16 వ తేదీ సాయంకాలం జరిగిన ప్రాకృత అకాడెమీ కార్యవర్గ సమావేశంలో చర్చకు వచ్చాయి ప్రాకృత తెలుగు బాషల సంబంధాన్ని సమగ్రంగా పరిశోధించడానికి ఒక ప్రాకృత – తెలుగు నిఘంట్వు నిర్మాణం అవసరమని ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృతాచార్యులు డాక్టర్ పి. జి లాల్యే, డాక్టర్ రవ్వ శ్రీహరి (హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ రీడరు) అభిప్రాయ పడ్డారు ఆ నిఘంటు నిర్మాణానికి వెంటనే పూనుకోవాలని కోరారు సంవత్సరాని కొకమారు హాలాడే – హాల సాతవాహన దినోత్సవం జరుపాలని డాక్టర్ కె కమల (ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖ రీడరు) సూచించారు ఆ విధంగానే హాలుని పరిపాలన ప్రారంబ ధినాన్నో విశేష విజయ దినాన్నో, గాథా సప్తశతిలోని వర్ణనలు ఆధారంగా ఒక దినాన్నో హాల దినోత్సవంగా నిశ్చయించాలని తీర్మానించారు ఏటా ఒక విశిష్ట ప్రాకృత విద్వాంసుని యావద్భారత దృష్టితో ఎంపిక చేసి బహుమతి ఇచ్చి సత్కరించాలని శ్రీ కౌరాజు కృష్ణఫణి (టెక్నికల్ ఆఫీసర్, ఆంధ్ర బ్యాంకు) సూచించారు చిన్న చిన్న బహుమతులు ఏవరినీ ఆకర్షించవని కనీసం ఐదు వేల రూపాయలతో ప్రారంభించి క్రమంగా పది వేల కైనా పెంచాలని దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ తిరుమల రామచంద్ర తెలిపారు వెంటనే ప్రాకృత – తెలుగు నిఘంటు నిర్మాణం ప్రారంభించాలని, గాంధీనగర్‌లోని శ్రీ తిరుమల రామచంద్ర బస తాత్కాలికంగా ఆ నిఘంటు కార్యాలయంగా వుండాలని నిర్ణయించారు నిఘంటు నిర్మాణానికి అవసరమైన సామగ్రి సేకరణకు ప్రయత్నించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు ప్రాకృతంలో ఉన్న అపూర్వ సాహిత్యాన్ని పరిచయం చేస్తూ తెలుగులో వ్యాసాలు వ్రాసి, ప్రజలలో ప్రచారం చేయాలని, ఆ వ్యాసాలను తర్వాత పరిష్కరించి, ప్రాకృత అకాడెమీ పక్షాన ప్రచురించాలని డాక్టర్ లాల్యే సూచించారు. తదనుగుణంగా కొందరు కొన్ని వ్యాసాలు వ్రాయడానికి అంగీకరించారు నిఘంట్వు నిర్మాణం విజయదశమి నాడు ప్రారంభమయింది

హైదరాబాద్ నోట్‌బుక్

ఇద్దరు రాష్ట్రపతి అవార్డు గ్రహీతలకు సన్మానం :–

ఈ సంవత్సరం సంస్కృతానికి అరబ్బీకి రాష్ట్రపతి అవార్డు పొందిన డాక్టర్ పుల్లెల శ్రీ రామచంద్రుడు ప్రొఫెసర్ సయ్యదా మెహరున్నీసా బేగంలకు సెప్టెంబర్ 9న నిజాం కళాశాల భాషా విభాగం పక్షాన ఘన సన్మానం జరిగింది సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ లక్ష్మీరెడ్డి (అర్థికశాఖ) ప్రసంగిస్తూ తన ఆనందాన్ని వర్ణించడానికి మాటలు చాలడం లేదన్నారు ఒక ఉపాధ్యాయుడు ఏ విషయాన్ని బోధించినా, అతడు అందరు విద్యార్థులకు గురువేనని, విషయ బోధనతో పాటు ప్రవర్తనను చక్కబరచడం కూడ గురుశిష్య సంబంధానికి మూలస్తంబమని ఇదే సనాతన ధర్మమని అన్నారు

డాక్టర్ పి జి లాల్యే (ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాచార్యులు) తమ ప్రసంగంలో వీరిద్దరికీ జరిగిన సన్మానం బాషా విభాగాల వారందరికీ గర్వకారణమన్నారు నిజాం కళాశాల బాషా విభాగాధ్యక్షులు డాక్టర్ గిరిజా శంకర్ శర్మ స్వాగతం పలుకుతూ ఏ భాషా రచనలయినా ఆ భాషలకే పరిచితాలు కావని విశ్వజనీనాలని షేక్‌సాధీ కాళిదాసు, షేక్ స్పియర్ తులసీదాస్ వంటి వారు అన్ని భాషల వారికీ ఉపాదేయులని అన్నారు. డాక్టర్ కమల (ఉస్మానియా విశ్వవిద్యాయం సంస్కృత శాఖ రీడర్) సంస్కృత భాషలో సన్మాన పత్రం సమర్పిస్తూ, భాషా సేవే భారతీయ సంస్కృతి సేవ అన్నారు పిదప డాక్టర్ శ్రీ రామచంద్రుడు గారిని పరిచయం చేశారు ఉరుదూ శాఖ రీడర్ డాక్టర్ రఫీ రవూఫ్ తమ ప్రసంగంలో ప్రొఫెసర్ మెహరున్నీసా అరబ్బీ వైదుష్యాన్ని వివరించారు స్త్రీలకు అందరాని పండైన అరబ్బీ భాషా వైదుష్యాన్ని ఆమె సంపాదించడానికి కారణం ఆమె విద్వత్కుటుంబానికి చెందడమేనని, దాయరత్ – ఉల్ – మారిఫ్ అనే అరబ్బీ పరిశోధన సంస్థకు ఆమె డైరెక్టర్ కావడం స్త్రీ జాతికే గర్వకారణమని అన్నారు డాక్టర్ సుల్తాన్ మొహియుద్దీన్ (అరబ్బీ శాఖ) ప్రసంగిస్తూ, మెహర్ బేగం దాదాపు 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహఫిల్ – బినాతీన్‌ను గురించి ముచ్చటించి, ఈ సంస్థ స్త్రీలలో సాహిత్యాభిరుచిని పెంపొందించడానికి ఎనలేని కృషి చేసిందన్నారు ఈమె వైదుష్యం వల్ల పురుషులు బుజాలు ఎగుర వేసుకోడం తగ్గిందని, స్త్రీలంతా ఆమె లాగే వుంటే ఇక కావలసినదేమని అంటూ ఒక సమకాలిక అరబ్బీ కవి కవితను ఉదాహరించారు సన్మానితులిద్దరూ ఈ సన్మానం వలన తమ బరువు బాధ్యతలు పెరిగాయన్నారు శ్రీ కాశీ విశ్వనాథశర్మ యజుర్వేద పారంతో ప్రారంబమైన సభ శ్రీ తిరుపతయ్య (తెలుగు శాఖ రీడరు) వందన సమర్పణతో సమాప్తమైంది ఈ ఇద్దరూ గురు శిష్య సంబంధం, పరిశోధన రెండింటిని జీర్ణించుకొన్న వారని అన్నారు (డాక్టర్ పుల్లెల శ్రీరామచంద్రుడు గారిని గురించి హైదరాబాద్ నోట్‌బుక్ ఇది వరకే పరిచయం చేసింది సెప్టెంబర్ 11 వ తేదీన సురబారతీ సమితి పక్షాన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో డాక్టర్ శ్రీ రామచంద్రుడు గారికి సన్మాం జరిగింది అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రదాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి వక్తలు శ్రీయుతులు ఎ ఎల్ శివరామ్ (ఐ ఏ ఎస్) జగన్నాదరావు కోదండరామయ్య (రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు) దేవులపల్లి రామానుజరావు అనంతరామశర్మ డాక్టర్ రవ్వ శ్రీహరి డాక్టర్ శశిరేఖ గారలు డాక్టర్ శ్రీ రామచంద్రుడు వైదుష్యాన్ని రచనా వైవిద్యాన్ని ప్రశంసించారు పిదప తేనీటి విందు జరిగింది.

నల్లగొండ మాండలిక పదకోశం ఆవిష్కరణ

హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ రీడరు డాక్టర్ రవ్వ శ్రీహరి సంకలనం చేసిన నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం ఆవిష్కరణను సెప్టెంబర్ 10 వ తేదీన సారస్వత పరిషత్తు హాలులో డాక్టర్ నాయని కృష్ణకుమారి జరిపారు ఇది సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి నారాయణరెడ్డికి అంకితం ఈయబడింది శ్రీ దేవులపల్లి రామానుజరావు డాక్టర్ వి వి ఎల్ నరసింహారావు డాక్టర్ కులశేఖరరావు, డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం సంకలనకర్తను ప్రశంసించారు తలిదండ్రాజులు (తల్లిదండ్రి మొదలయిన వారు), ఇంట్రాజులు (ఇంటిల్లిపాది), జాంబు (చెంబు), తెలికెడితొట్లి (వడ్డించేప్పుడు చేతులు కడుక్కొనే ముంత) గైండ్ల (గవనిలో – ద్వారంలో) మొదలయిన పదాలను వక్తలు వివరించారు కోశకర్త, కోశభర్తల పరస్పర సన్మానాల తర్వాత డాక్టర్ శ్రీహరి కృతజ్ఞత తెలిపారు

ఉపశ్రుతి :–

రవాణామంత్రి గారిని ఒకసారి బస్సులో గాంధీనగర్‌లో తిరుగమంటే సరి, ప్రయాణీకుల కష్టాలు తెలిసి వస్తాయి – అన్నాను బస్సు హఠాత్తుగా గుంతలో పడి గతుక్కు మన్నప్పుడు బస్సులు బాగులేకపోతే, రవాణా సిబ్బంది పని చేయకపోతే రవాణామంత్రి గారి బాధ్యతా సార్? కాని రోడ్ల విషయం రోడ్ల మంత్రిని ప్రయాణం చేయనండి – అన్నాడు కండక్టర్ సత్యనారాయణ

–తిరుమల రామచంద్ర

ప్రపంచ టెన్నీసు రంగంలో రికార్డులు

ఆధునిక యుగములో మానవుడు కోరేది ప్రత్యేక గుర్తింపు ఏదో విధముగా తన పేరు చిరస్థాయిగా ఉండాల్లి అనేది అది ఒక బలహీనత లేక వెఱ్ఱి అనవచ్చు గుర్తింపు పొందాలంటే ఏదో చేయాలి తనకి అందుబాటులో యుండి, తాను చేయగలను కొంత కృషి శ్రమపడితే అనిపిస్తే దాని కొరకు ప్రయత్నము చేస్తాడు అందులో ఒకటి రికార్డులు సృష్టించటం గిన్నీస్ బుక్‌లో తమ పేరు ముద్రించ బడాలి అనే తపన ఒకడు ఇడ్లీలు తినుటలో రికార్డు నెల కొలుపుతే మరొకడు నిద్రపోవుటలో రికార్డు సృష్టించాడు లతామంగేష్కర్ ఎక్కువ పాటలు, ప్రతాప్‌ఘర్‌కు చెందిన మసూరియాడిన్ 84 అడుగుల మీసాలు, పూనాకు చెందిన శ్రీధర్ చిల్లాల్ 12 అడుగుల వేలిగోళ్ళు, బ్లాక్‌లియోపార్డ్ కరేటి క్లబ్‌కు చెందిన 15 మంది సభ్యులు 7 గదులు కలిగిన రైతు చెక్క ఇంటిని ... గోరా) 1982 జూన్‌లో 3 గం 18ని ... శ్రీలంకకు చెందిన కపీలాకుమారి ...రించి కొలొంబోలో 159 గంటలు ...న్డాడి నందుకు యు ఎస్ ఎలో ...ఖన్సాస్‌కు చెందిన రాండీ ఓబర్ 47అ 7 ...రము ఉమ్మి మన దేశ సన్యాసి మస్తరాం ... 22 ఏళ్ళు బహిరంగ ప్రదేశములో నీడ లేకుండా, 4 అగష్టులో బ్రిష్టల్ వాసి క్రిస్‌లాల్ 27 మైళ్ళు కలిగి రికార్డులు నెల కొల్పారు

క్రీడారంగములో ప్రతి రోజు ఏదో ఒక చోట ఒక క్రీడలో క్రొత్త రికార్డులు సృష్టించ చున్నవి మన గవాస్కర్ క్రికెట్ ఆటలో ...త్త రికార్డులు నెల కొల్పాడు అమెరికన్ ...రులు ఎథలిటిక్ పోటీలలో అగ్రగాములుగా ...వు పొందారు



క్రిస్ ఎవర్ట్

...ద్ది రోజుల క్రితం అగ్రగామి మహిళా టెన్నీసు ...రిణి క్రిస ఎవర్ట్ టెన్నీసులో రికార్డు ...రచినది ఇప్పటికి ఆమె 1200కు పైగా ...లో (మ్యాచెస్) విజయం పొందినది. మార్టినా ...వ్రతిలోవా 1052 గెల్పులతో ద్వితీయ స్థానములో యున్నది. ఇన్ని విజయాలు యింతవరకు టెన్నీసు ఆటలో ఏ యితర మహిళ సాధించ లేదు

క్రిస ఎవర్ట్ 1974, 1976, 1981 వింబుల్డన్ మహిళల సింగిల్స్, 1976 డబుల్స్ గెలిచినది ఫ్రెంచ్ టెన్నీసు పోటీలలో ఆది 1974, 1975, 1979 1980, 1983, 1985 1986లలో సింగిల్స్ 1974, 1975 డబుల్స్‌లోను విజయం పొందింది

ఇప్పటికి 1052 మ్యాచెస్‌లో విజయం పొందిన మార్టినా 1982 నుండి వింబుల్డన్ సింగిల్స్ మహిళల పోటీలలో విజేత 1976, 1979 1981 నుండి 1984 1986 వరకు డబుల్స్‌లో గెలుపు పొందినది 1985లో మిక్సెడ్ డబుల్స్ విజేత ఫ్రెంచి ఛాంపియన్‌షిప్‌లో 1982 1984 సింగిల్స్ 1975 1982 84 86లో డబుల్స్, 1974 85లలో మిక్సెడ్ డబుల్స్‌లో గెలుపొందినది

బిల్లీ జీన్ కింగ్ వింబుల్డన్ మహిళల సింగిల్స్ పోటీలలో 20 సార్లు గెలుపు పొంది రికార్డు సృష్టించినది యు ఎస టెన్నీస్, ఆస్ట్రేలియన్ ఓపెన్, జర్మన్ ఛాంపియన్‌షిప్‌ల కన్న నేడు వింబుల్డన్ అంటే ఆటగాళ్ళకు ఆసక్తి ఎక్కువ పురుషుల సింగిల్స్ విజేతకు 1 55 000 పౌనులు, మహిళల విజేతకు 1,44,000 పౌనులు లభిస్తాయి వ్యక్తిగత పోటీలలో ఇది రికార్డు బహుమతి 25 దేశాల నుండి 1500 ప్రొఫెషినల్ టెన్నిస్ క్రీడాకారులు, 20 దేశాల నుండి 500 టెన్నిస్ క్రీడా కారిణులు వింబుల్డన్ పోటీలలో ఆడ్తారు పురుష క్రీడాకారులకు 24 మిలియన్ డాలర్లు, మహిళలకు 15 మిలియన్ డాలర్లు ఖర్చు పెడ్తారు టెన్నీసు రంగములో యివి రికార్డులు

సుమారు రెండు శతాబ్దముల నుండి టెన్నీస్ ఆడబడు చున్నది 1793 సెప్టెంబరు 29 స్పోర్టింగ్ మ్యాగజైన్ యిందుకు ఆధారము 1872లో మేజర్ హరీ జెమ్‌చే పెరోటా లేక లాన్ రాకటిర్స్‌లో నెలకొల్పబడిన టెన్నీసు క్లబ్ ప్రాచీన మైనది ఆధునిక లాన్ టెన్నీసుకు ఇంగ్లాండుకు చెందిన మేజర్ వాల్టర్ క్లాప్టన్ వింగ్‌ఫీల్డ్ కనిపెట్టిన స్పెయిర్‌స్టయిక్ ఆట ఆధారము ప్రపంచములో, అతి ప్రాచీన టెన్నీసు కోర్టు పారీస్‌లో గల రాయల్ టెన్నీసు 1496లో రూపొంద బడినది హంప్టన్ కోర్టు ప్యాలెస్‌లో గల 17 టెన్నీసు కోర్టులు 1529–30ల్లో ఇంగ్లాండు రాజు ఎనిమిదవ హెన్రీచే నిర్మించ బడ్డాయి 1660లో చార్లెస్ రాజా ఉత్తర్వుల ప్రకారం తిరిగి నిర్మించ బడ్డాయి

1973 సెప్టెంబరు 20న టెక్సాస్‌లో గల హూస్టన్ ఆస్ట్రోడోమ్‌లో బిల్లీ జాన్ కింగ్ బాబీ రిగ్స్ మధ్య జరిగిన పోటీని 30 472 మంది తిలకించుట రికార్డు, 1954 డిసెంబరు 27న సిడ్నీ (ఆస్ట్రేలియా)లో జరిగిన డేవిస్ కప పోటీని 25,578 మంది చూచారు యు ఎస్ ఎ డేవిస్ కప్‌ను అత్యధిక సార్లు గెల్చినది డేవిస్ కప్ పోటీలలో ఇటలీవాసి నికోలా పెట్రంగలీ 164 రబ్బర్స్, 1954– 1972 మధ్య ఆడి 120 విజయాలు పొందాడు సింగిల్స్‌లో 78 డబుల్స్‌లో 42 విజయం పొందాడు 66 పోటీలు (టైస్)లో ఆడాడు

ఫ్రెంచ్ టైటిల్, వింబుల్డన్, యు ఎస్ ఆస్ట్రేలియా టైటిల్స్‌ను ఒకే ఏడు అనగా 1934లో ఫ్రెడ్రిక్‌జాన్‌ఫెర్రీ (యు కె) కైవసం చేసుకున్నాడు

ఇంగ్లాండు వాసి ఆర్థర్ డబ్ల్యు గోర్ (1968–



మార్టినా నవ్రతిలోవా.

1928) 36 సార్లు వింబుల్డన్ పోటీలలో 1888–1927 మధ్య కాలములో ఆడాడు 1908లో 41వ ఏడు సింగిల్స్ విజేత మరుసటి సంవత్సరము కూడా గెల్చాడు వింబుల్డన్‌లో గెలుపు పొందిన వృద్ధ ఆటగాడు యితడు 1909 డబుల్స్‌లో బ్యారెట్ పార్టనర్‌గా గెల్చాడు

టెన్నీస్ పోటీలలో అత్యధిక నగదు బహుమతి గెల్చినది జిమ్మి కానర్స్ (యు ఎస్) 5 00 000 అమెరికన్ డాలర్లు 1975 ఏప్రిల్ 26న నవాడాలో గల సీజర్స్ ప్యాలెస్ హోటల్ లాసవేగాస్‌లో జాన్ న్యూకోంబ్‌ను ఓడించుట వలన లభించినది

మారథాన్ టెన్నీసు సింగిల్స్ పోటీ 1979 నవంబరు 7 నుండి 11 వరకు నార్త్ కరోలినా, కిన్స్టన్ బిల్ షై పార్క్‌లో 105 గంటలు రిక్కి టాల్స్టన్ జీఫ సట్టన్‌ల మధ్య జరిగినది డబుల్స్ పోటీ 77 గంటలు రైన్‌ఫోర్డ్ పీటర్‌వాచల్– రోనాల్డ్ వాచల్ దరోగ్గల మధ్య ఆస్ట్రేలియాలోని టియాల్‌గమ్‌లో 1978 సెప్టెంబరు 14 నుండి 17 వరకు జరిగినది

– ముకరమ్



ఇటీవల శ్రీకాకుళంలో బేబి మణిమాల ముప్పయి తొమ్మిది గంటలు నిర్విరామ నృత్య ప్రదర్శన చేసి ప్రపంచ రికార్డు స్థాపించిన సందర్భంగా శ్రీకాకుళం జేసీస్ అధ్యక్షుడు శ్రీ బీమశంకరరావు బేబి మణిమాలను పట్టు వస్త్రాలతో సత్కరిస్తున్నప్పటి చిత్రం

అవీ ఇవీ అన్నీ


ఇండోర్‌లో వినాయక చవితి వేడుక

తెలుగు విజ్ఞాన సమితి ఇండోర్ వారు వినాయక చవితి కార్యక్రమమును శ్రీ కె వి ఆర్ దుర్గాప్రసాద రావుగారి అధ్వర్యమున మహారాష్ట్ర సాహిత్య సభ (ఇండోర్) యందు వినాయక చవితి నాడు సాయంత్రం గం 7 00 లకు కనుల పండుగగా జరుపుకున్నారు కార్యదర్శి శ్రీ ఎ వి రామయ్య నూతన సభ్యులకు సమితి యొక్క పురోభివృద్ధిని గూర్చి వివరించారు

శ్రీ వై ఎస్ ఆర్ శాస్త్రిగారు మంత్ర పఠనము చేయగా కార్యదర్శి పూజా కార్యక్రమమును నిర్వహించారు శ్రీ శాస్త్రిగారు వినాయక చవితి పండుగ యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు కుమారి మంజుశ్రీ, శ్రీమతి శాస్త్రిగార్లు భక్తి కీర్తనలు పాడి సభను ఆనందపరిచారు కార్యవర సభ్యులు శ్రీ వి వి ఎస్ రామారావు తీర్థప్రసాదములు పంచి సభకు వీడ్కోలు చెప్పారు

ఆంజనేయ స్తోత్ర మంజరి

విశ్వ వ్యాప్తంగాగల హనుమద్భక్తులయిన ఆంధ్ర సోదర సోదరీమణుల వినియోగార్థం హిందూ ధర్మ ప్రచారకులైన శ్రీ పురాణపండ రాధాకృష్ణ మూర్తిగారు దాతల సంపూర్ణ సహకారంతో అంజనేయ స్తోత్ర మంజరి లక్షల ప్రతులు ప్రచురించి వితరణ చేయదలచినట్లు ప్రకటిస్తున్నారు ఈ మహోద్యమానికి రూ 25-00ల నుండి విరాళాలు స్వీకరించదలచినట్లు 50 పైసల పోస్టలు బిళ్ల పంపువారికి ఉచితంగా తిరుగు టపాలో ఒక కాపీని ఉచితంగా పంపదలచినట్లు తెలియజేస్తున్నారు ప్రతులకు ఎ మూర్తి ఎడిటర్ పరమార్థవాణి రాజమం(అనే చిరునామాకి రాయాలి



అతి చిన్న కెమేరా
న్యూ మినీ హాట్‌షాట్

ప్రపంచంలో అతి చిన్నదైన కెమేరాను ఫొటో ఫోన్ పరిశ్రమల కంపెనీ తయారు చేసింది

చూడటానికి చిన్నదిగా ఉన్నా నమ్మకంగా పని చేస్తుంది 110 పార్మాట్ ఎల్మ్ తీస్తుంది ఉపయోగించడం తేలిక డబుల్ ఎలిమెంట్ లెన్స్ సెకండులో 200 వంతు షై షట్టర్ స్పీడ్‌తో పోస్ట్ కార్డు సైజు ఫొటోలు చక్కగా వస్తాయి వెల కూడా తక్కువే

రు 75/ స్లింగ్‌బాగ్‌లో వస్తోంది విందులు వినోదయాత్రలకు సునాయాసంగా తీసుకెళ్లవచ్చు కెమేరా ఉన్నవాళ్లకి కూడా కొనాలని ఉంటుంది

సతీ సహగమనం..

(13 వ పేజీ తరువాయి)

స లంగా ప్రకటించి అక్కడ పూజలు జరుపుతూ ఉండగా ఒక చట్ట వ్యతిరేకమైన చర్య పట్ల జరుగుతున్న ఆరాధనను ఆపడానికి ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోలేదు రూప్ కన్వర్‌ను ఎవరూ బలవంతంగా చితి ఎక్కించక పోయినప్పటికీ అమె చితి ఎక్కి ఆత్మహత్య చేసుకున్నప్పటికీ చట్ట ప్రకారం చూస్తే ఆత్మహత్యను ఆపడానికి ఏ ప్రయత్నం చేయనివాళ్లు శిక్షార్హులే అవుతారు కాని ప్రభుత్వం ఛున్రీ ఉత్సవం జరిగేవరకూ మాన్‌సింగ్ బంధువులను గాని చితికి నిప్పంటించిన మాన్‌సింగ్ తమ్ముడిని గాని అరెస్టు చేయలేదు చివరకి పదమూడో రోజున పెద్దయెత్తున ఛున్రీ ఉత్సవం జరపడానికి కుటుంబం ప్రయత్నిస్తుండగా కొన్ని మహిళా సంఘాలు ఈ చట్ట వ్యతిరేక చర్యను ఆపమని కోర్టుకు వెళ్లాయి రాజస్థాన్ హైకోర్టు ఉత్సవంపై స్టే యిచ్చింది ప్రభుత్వం దేవ్‌రాల గ్రామానికి వెళ్లే రవాణా సర్వీసుల్ని రద్దు చేసింది కాని ఉత్సవం ఆపడానికి ఏ చర్యలు తీసుకోక పోవడం వల్ల రెండు లక్షలమంది ఈ ఉత్సవానికి హాజరయ్యారు వెయ్యిమంది రాజపుత్ర యువకుల కత్తులు పట్టుకుని సతీ స్థలాన్ని పరిరక్షిస్తూ తిరిగారు చట్ట వ్యతిరేక చర్యలు ఇం బహిరంగంగా పెద్ద ఎత్తున జరుగుతు ప్రభుత్వం ఏమీ చేయలేక పోయింది

కారణాలేమయినప్పటికీ విజ్ఞత మూగబోయింది మూర్ఖత్వం పడగవిప్పి తాండవ నృత్యం చేసిం(భర్త మరణం మహా విషాదమే కావచ్చు ఆయ లేని జీవితం ఎందుకనిపించేటంత అనో దాంపత్యం వారిద్దరి మధ్య ఉండవచ్చు కాని ర కన్వర్ కేవలం మాన్‌సింగ్ భార్య మాత్రమే సమాజంలో ఒక వ్యక్తి ఒక సంపూర్ణ వ(సృజనాత్మక వ్యక్తిగా అమె జీవితం ఆమెదే సమాజానికి ఉపయోగపడవలసిన జీవితా(చేయడాని ఎ ఒక్కరికీ హక్కులేదు రూ తెలిసి చేసినా తెలియక చేసినా స్త్రీల ప్ర కేవలం భర్త మీద ఆధారపడేదిగా దిగజార్చే(

మానవత్వానికి మాయని మచ్చ తెచ్చే ఇ దారుణమైన దురాచారాల పట్ల ప్రముఖ ర నాయకులు మౌనం వహించటం అన్నది ఎ(ఆశ్చర్యాన్ని కలిగించక మానదు అటువంటి వా(వారు తీవ్రంగా ఖండించక పోవటం శోచనీయం!

(ఒ ~

ఫలితంగా డల్హౌసీ బెంటింక్ వంటి ఉదార వాద బ్రిటిష్ పాలకుల ముందు చూపు ఫలితంగా సతీసహగమన నిషేధ చట్టం 1829లో అమలులోకి వచ్చింది

అప్పటి నుంచి చెదురుమదురుగా సతీసహగమనం జరిగినా ప్రధానంగా ప్రభుత్వం తన చట్టాన్ని కాపాడడానికి ప్రయత్నించి సతిని అరికట్టగలిగింది ఇప్పుడు రూప్ కన్వర్ సహగమన సంఘటనలో సంస్కరణ వాదులు ప్రభుత్వం విఫలమయి ఈ ఘనమయిన సంస్కరణ చరిత్రకు మచ్చ తెచ్చారు రాజస్థాన్‌లో బలమయిన సంఘ సంస్కరణ ఉద్యమాలు లేకపోవడం వల్ల ప్రజా చైతన్యంలో సతీసహగమన దురాచారం గురించి వ్యతిరేక అభిప్రాయాలు బలంగా లేవు కనుక ప్రభుత్వమే ఎక్కువ శ్రద్ధ తీసుకుని ప్రజల మత విశ్వాసాలకు దెబ్బ తగలకుండానే సహగమనం ఎటువంటి క్రూరమయిన సాంఘిక ధర్మమో ప్రచారం చేసి ఉండవలసింది అటువంటి ప్రచారమేదీ జరగనందు వల్ల స్వాతంత్ర్యానంతరం కూడా రాజస్థాన్‌లో సహగమనాల సంఖ్య ఎక్కువగానే ఉంది

రూప్ కన్వర్ సహగమనం చేసిన స్థలాన్ని పవిత్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 520 003 Acting Editor M Madhava Rao Chief Editor S Radhakrishna
Phones Business 61247 61248 75569 Editorial 75667